UNIVERSAL
LIBRARY

OU_204836

UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83 R16 K Ot II Accession No. T 4

Author రామచంద్ర రావు

Title [illegible] 1955

This book should be returned on or before the date last marked below.

ప్రచురణ 7.

కర్మభూమి

2వ భాగము.

పోడూరి రామచంద్రరావుగారు

వాణీ గ్రంథమండలి
రాజమహేంద్రవరము.

2-0-0

ప్రథమ

ముద్రణము

1955

అక్టోబరు

శ్రీనివాసా ప్రెస్

రాజమహేంద్రవరము.

అభిమానులు

శ్రీ రాజా వెంకటమురళీమనోహరరావు & బ్రదర్సువారు, మంచిరాల
శ్రీ G. గంగారెడ్డిగారు ,,
శ్రీ కొత్త పుల్లయ్యలింగం & బ్రదర్సువారు ,,
శ్రీ పెండ్యాల చిన్నయ్యగారు ,,
శ్రీ నాగుబంటి చినకృష్ణయ్యగారు వరంగల్
శ్రీ రాజా వెంకట ముత్యమరావుగారు పెదపల్లి
శ్రీ జవ్వాది సత్యనారాయణగారు ,,
శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు పెనుగొండ
శ్రీ నూలి లక్ష్మినారాయణ జమీందారువారు ,,
శ్రీ తడవర్తి వెంకటస్వామి & బ్రదర్సువారు రాజమండ్రి
శ్రీ జూపూడి వెంకటేశ్వరరావుగారు ,,
శ్రీ కారుమూరి సర్వేశలింగంగారు ,,
శ్రీ ,, సత్యంగారు ,,
శ్రీ పెత్సా వెంకటరత్నంగారు ,,
శ్రీ శ్రీమూర్తి సుబ్బారావుగారు ,,
శ్రీ అన్నం వెంకట్రాజుగారు ,,
శ్రీ ఆలమూరి సీతారామస్వామిగారు ,,
శ్రీ బచ్చు సత్యానందంగారు ,,
శ్రీ జి. వరదారావుగారు ,,
శ్రీ జిల్లా సుబ్బారావుగారు ,,
శ్రీ నూలి నాగేశ్వరరావుగారు ,,
శ్రీ యడవల్లి రామారావుగారు ,,
శ్రీ పచ్చిగోళ్ళ వెంకటభోగేశ్వరరావుగారు ,,
శ్రీ బచ్చు శ్రీరామ గోపాలకృష్ణమూర్తి బ్రదర్సువారు ,,
శ్రీ పుడత్తు నారాయణమూర్తిగారు ,,

శ్రీ గుండు వెంకటేశ్వరరావుగారు	రాజమండ్రి
శ్రీ యిన్నమూరి చెంచయ్యగారు	,,
శ్రీ సుగ్గుల అక్షయ్యలింగం గుప్తగారు	కంభంమెట్టు
శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారు	విజయనగరం
శ్రీ వెత్సా శ్రీరామమూర్తిగారు	,,
శ్రీ వుసిరికల సోమసత్యనారాయణగారు	,,
శ్రీ పొట్నూరి స్వామిబాబుగారు	నరసన్నపేట
శ్రీ కొండా శంకరయ్యగారు	సికిందరాబాదు
శ్రీ బెల్లు జగదీశ్వరయ్యగారు	,,
శ్రీ కైలాసం శరభయ్యగారు	,,
శ్రీ పైండా వెంకటనారాయణగారు	కాకినాడ
శ్రీ ఉప్పల శ్రీరామమూర్తిగారు	అనకాపల్లి
శ్రీ గ్రంధి కన్నయపంతులుగారు	,,
శ్రీ అన్నవరపు సుబ్బారావుగుప్తగారు	బెజవాడ
శ్రీ కాకరపర్తి భావనారాయణశ్రేష్టిగారు	,,
శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు	,,
శ్రీ డాక్టర్ ఉరిటి సూర్యనారాయణమోహన్‌గారు	,,
శ్రీ చుండూరి శ్రీరాములుగారు	ఏలూరు
శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు	పిప్పర
శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావుగారు	ఆకివీడు
శ్రీ పాదర్తి కృష్ణమూర్తి & బ్రదర్సువారు	రాజమండ్రి
శ్రీ వువ్వాడ నరసింహమూర్తిగారు	రాజమండ్రి
శ్రీ వైశ్యరాజు కేదార్‌నాద్‌రాజుగారు	బరంపురం
,, కాశీరాజుగారు	,,
శ్రీ మిరియాల వెంకటరత్నం & బ్రదర్సువారు	రాజమండ్రి
శ్రీ ధూడ వీరాస్వామిరెడ్డిగారు	రాజమండ్రి

కర్మభూమి

2 వ భాగము

★

1 వ ప్రకరణము

★

ఉత్తర పర్వతశ్రేణిమధ్య రమణీయమగు నొక కుగ్రామము కలదు. ఆపల్లెకెదుట నొక యపూర్వ లావణ్యమయియగు బాలిక వడువున, గంగాస్రవంతిహసించుచు, మహ్వొంగుచు, గానమొనర్చుచు, నాట్యముసల్పుచు, పఱుగువాఱుచుండును. ఆ జనపదము వెఱుంద నున్నత పర్వతమొండు, శ్యామలము. గభీరము, విచారమగ్నమునై, యా గ్రామ మర్దాని వినోదామోదరంజిత బాల్యస్మృతియో, లేక, యువావస్థయందలి సౌవర్ణ్య మధురస్వప్నమో యనుమాడ్కి, నొకా నొక వికృత జటావిభూషితుడగు వృద్ధయోగి చందమున్ నిలచి యుండును.

ఈ పల్లెటూరునం దిరువది ముప్పది కుటీరము లుండును. ఆ గుడిసెలు గండశిలల కుడ్యములపై, పలకలు పఱచియుండును. వాటి ద్వారములయందు వెదురుతడకల తలుపులుండును. ఆ చిన్నగుడిసెల యందాయూరి ప్రజలు తమ తమ గోమహిషాదిపశు సముదాయము వెట్టుకొని, యనంతమునుండి విశ్రాంతి వడయుచుందురు.

ఒకనాటి సంధ్యాసమయమున నొక చామనఛాయగల, బక్క పలుచని, యువకుడు, ముతకచొక్కా, ముతకకండువా, వీపునమూట, ప్రక్కనొక సంచీ, గలిగి, యా గ్రామమును ప్రవేశించి, యొక వృద్ధ స్త్రీని "ఏమ తల్లీ! ఒక పరదేశికిచట నీ రాత్రికి తలదాచుకొనుట కొక్కింత తావు దొరుకునా!" యని పృచ్ఛించెను.

ఆ ముక్కాలి ముదుసలి, నెత్తినొక కట్టెలమోపు పెట్టుకొని, పచ్చికబయలునుండి యొకముసలియావును దోలుకొని వచ్చుచుండెను. ఆమె వానినా పాదమస్తకము పరిశీలింప దొడగెను. ఒడలు స్వేదజల సించితమై మోము ధూళిధూసరితమై, కన్నులొకటి బాధచే నకనక లాడుచున్నవై, జీవితమున నాతడెద్దియేని యాశ్రయాన్వేషణార్థియై చనుదెంచినవాడని తోపజేయుచుండెను. హృదయము కరుణార్ద్రమగుట నా వృద్ధురాలు "ఇచ్చట నెల్లరు రైతుదాసులు నివసించుచుందురని" చెప్పెను.

అమరకాంతుడీరీతిగ పల్లెలవెంట తిరుగుచు వచ్చుచుండెను. చిన్నవి, పెద్దవి, యేబది గ్రామములవఱకు నతెడు చూచియుండెను. వానికి పలువురి పరిచయము లభించెను. పెక్కండ్రాతనికి సాయము నర్చిరి. చాలమంది యతనిభక్తులునయిరి. నగరవాసియగు నా సుకుమార యువకుడొకింత శుష్కించినను, శీతోష్ణములు, అతివృష్టి యనావృష్టులు, ఆకలిదప్పులు, సహించుశక్తి వానికి నిశితమగుచుండెను. వాని భవిష్యజ్జీవనమున కిదియే శిక్ష. ఇదే తపస్సు. అతెడు గ్రామీణుల సరళత్వము, సహృదయత, ప్రేమ, ప్రమోదములను గాంచి ముగ్ధుడైపోయెను. అట్టి యకుటిల, యమాయక ప్రజలపై జరుగునత్యాచారములను గాంచి వానిరక్తము ముడికిపోవుచుండును. జనపద సీమల లభ్యమగునని వాని నీడ్చుకొనివచ్చిన యీప్సితమగు నా శాంతి యిచ్చట నామమాత్రమైన నగపడలేదు. ఘోరమగు నన్యాయమే యిచ్చట రాజ్యము సేయుచుండెను. అమరుని హృదయ మీయన్యాయమును విరోధించుచు పతాక మెగురవైచుచు వానిని దిప్పుచుండెను.

సవినయముగ నతడు "మాతా! నేను జాతిమత విభేదములను పాటింపను. సచ్ఛీలుడగు మాదిగవాడైనను మాన్యుడు. కపటి,

యనృతవాది, లంపటుడు నగు బ్రాహ్మణుడును మన్నన కనర్హుడు. తెమ్మా! కట్టెలమోపు నేను మోచుకొనివత్తు" నని పల్కెను.

వృద్ధురాలు వాని నాశీర్వదించుచు "ఎచటికి పోవలెను నాయనా!" యడిగెను.

"ఊరకే యాచించుచు తిరుగుచుందును. పోవుటకు వచ్చుటకు నేదీలేదు. రేయి పండుకొనుటకు చోటు దొరుకునా?"

"చోటు కేమి లోటు నాయనా! దేవళపు టరుగుపై పడుకో వచ్చును. ఏసాధువుల మాయలలో నైనను పడిపోలేదుకదా? నాకొడుకు కొందరు వారి జాలములలో చిక్కుకొనెను. మఱి వానిజాడ లేదు. ఈసరికి పిల్లలతండ్రియై యుండవలసినవాడు."

ఇరువురును పల్లెకు చేరిరి. అవ్వ తనగుడిసెతడక నొత్తిగించుచు "తెమ్మా! ఆపుల్లమోపిచట పడవెయ్యి. అలిసిపోయినావు. కొంచెము పాలున్నాయి. త్రాగు. తక్కిన పాడిపశువులన్నీ చచ్చిపోయినాయి తండ్రీ. ఈగొడ్డొక్కటేక్ మిగిలింది ఒక పావుసేరు పాలు మట్టుకిస్తుంది. తగినంత మేత లేదు. పాలెచటనుండి వస్తాయి?" అనెను.

అమరకాంతుడట్టి పరశ స్నేహముచే నొసగబడిన యివి నిరాకరింపనేరడయ్యెను. గుడిసెలో ప్రవేశింపగనే వానిహృదయము కంపింపజొచ్చెను. దారిద్ర్యమచ్చట గుండెలుబాదుకొని ఏడ్చుచున్నట్లుండెను.

ఇక మన యీ యనంతసమాజము విలాసమగ్నమై యున్నది. దానికి వసించుటకు రమ్యహర్మ్యములు వలయును. పయనించుటకు మోటార్లు కావలెను. ఈ యకటా వికటపు సంసారవిధ్వంస మేటికి జరుగదు?

వృద్ధురాలు పాలొక యిత్తడిగిన్నెలో తిరుగబోసి.కుండనెత్తుకొని, నీరు తెచ్చుటకు బయలుదేరెను. అమరుడు "నేను తోడుకొని వచ్చెదను తల్లీ! చేద, త్రాడు నూతివద్దనే యుండునా" యనడిగెను.

"వద్దు నాయనా! నీరు తెచ్చుట కెక్కడికని పోతావు. ఒక్క రాత్రికి వచ్చినావు. నీచేత నీళ్లు తెప్పింపనా?" అనెను.

వృద్ధురాలా ఆ ఆ' యనుచునే యుండెను. మఱరుడు కడవ తీసుకొని బావికి సమీపించెను. ముసలిది యూరకుండలేకపోయెను. ఆమెయు వానివెనుకనే వచ్చి చేరెను.

బావియొద్ద పలువురు వనితలు నీరు చేదుచుండిరి. అమరకాంతుని గాంచి యొక యువతి "సలోనీపిన్నీ! అల్లుడు కాడుగదా?"యని ప్రశ్నించెను.

అవ్వ నవ్వుచు "అల్లుడు కాకుంటే నీరుతోడుట కెందుకువచ్చునమ్మా? మీ యింటికికూడా యిలాంటిఅల్లుళ్ళు వస్తారా" అనెను.

ఆ యువతి వాలుకన్నులతో నమరకాంతునివంక చూచుచు,

"మాఅల్లుళ్లు మా చేతినీరైనా త్రాగరు పిన్నీ! ఇటువంటి అమాయకపు అల్లుణ్ణి మాయింటికి తీసుకుపోతాను" అనెను.

అమరునిగుండె కొట్టుకొనసాగెను. ఆ యువతి హాత్యానేరము నుండి విముక్తిగాంచిన మున్నీయే! ఆమె యిప్పుడంత సుకుమారముగా చింతా వివశయై లేదు. రూపమున మాధుర్యము గలదు. అంగములయందు వికాసమును, మోమున హాసముయొక్క మధురచ్ఛవియు గలవు. ఆనందమే జీవితతత్త్వము! ఆమెకు గతించినదానికి లక్ష్యములేదు. అతని ని మున్నీప్రాయశః పోల్చుకొనలేదు. అతనియాకారము పూర్తిగా మారిపోయినది. పట్టణముల వసించు సుకుమార యువకుడు. పల్లెలయందు కష్టించు కూలివాడుగ మారిపోయెను.

అమరకాంతుడు సిగ్గుపడుచు "నేనల్లుణ్ణికాను దేవీ! పరదేసిని. నేడీపల్లె చేరినాను. ఈబంధువు గ్రామమంతటికిని అతిథి" అనెను.

ఆయువతి మందస్మితె మొనరించుచు "అయితే ఒకటిరెండు కడవలతో ముగియదు. రెండువందల కుండలు నింపవలె. లేనిచో కుండ నిటులిమ్ము. అబద్ధములాడుటలేదుకదా పిన్నీ?"యని పలికెను.

ఆమె యమరకాంతుని చేతినుండి కడవలాగుకొని, యురిత్రాటిని తగిలించి, నూతవైచి, మాటమాటల్లోనే కుండను తోడి, లాగి, బయట దించెను.

అమరుడు ఘటము నెత్తుకొనిపోయెను. మున్నీ "ఎవరో కులీనుడులాగున్నాడు పిన్నీ! చూచినావా? ఎంతసిగ్గుపడ్డాడో? మా యింటిలోనుంచి పచ్చడి తీసుకొనివెళ్ళు. పిండి, గిండి ఉన్నవా?" యనెను.

సలోనీ "జొన్నపిండికలదు. గోధుమపిండి ఎక్కడినుంచి తేను?"

"అయితే నేను గోధుమపిండి తెస్తాను. లేకుంటే నాతోరా. ఇస్తాను. అక్కడ పనిపాటలలో నిలుచుకుంటే జ్ఞాపకముండదు"

మున్నీని మూడేండ్లక్రిత మాయూరి నాయకుని కుమారుడు హరద్వారమునుండి తీసుకొనివచ్చెను. అప్పటికి వారముదినములనుండి యామె యొకసత్రముముంగిట జీర్ణదశలో పడియుండెను. గొప్ప గొప్ప వారాసత్రమునకు వచ్చుచుండిరి. దానధర్మములు సేయుచుండిరి. కాని యేరికినీ పేదరాలిపై దయ గలుగదయ్యెను. ఆ మాదిగ యువకుడు చెప్పులజోళ్ళమ్ముకొనబోయి యుండెను ఆమెపై వానికిజాలి పుట్టెను బండిమీద వైచుకొని యిచ్చటికి దీసుకొని వచ్చెను. మందు మాకు లొసగిరి. చౌదరీ! యీశవము నేటికి తెచ్చితివని కోపించెను. కాని యువకుడుమాత్రము తంటాలుపడుచునే యుండెను. అచట డాక్టరులు వైద్యులు నెట్లు వత్తురు? విభూతి, యాశీర్వచనములు నే యాశ్రయములు. చనిపోయినవారిని కూడ పునర్జీవితుల నొనర్పజాలిన యొకానొక మంత్రవేత్తనుగూర్చి యా యువకుడు వినియుండెను. ఆ నిశీథమం దాతనిని పిలుచుకొని రాబోయెను. 'తెల్లవారనిమ్ము. పోదువు గాని' యనెను చౌదరీ. తనయుడు వినిపించుకొనలేదు. రేయి యందే బయలుదేరెను. గంగనిండుగ పొంగియుండెను. దానిని దాటి పోవలసియుండెను. 'ఏమంత వెడల్పు పాయ? ఈదుకొని పోదును. ఎన్నివందల పర్యాయములీరీతిని వచ్చుచు పోవుచు నుండలేదు.' అని

తలంచెను. నిశ్శంకగ నీటజొచ్చెను. కెరటములు విసురుగనుండెను. కాళ్లు తేలిపోయెను. సంబాళించుకొన యత్నించెను. కాని లాభం లేక పోయెను. మఱునటిదినమున నచటికి రెండుక్రోశముల దూరమున వాని శవము దొరికెను. అది యొక గండశిలకు దగులుకొని యుండెను. అతడు మరణించుటతోనే మున్నీ బ్రతికి లేచెను. అప్పటినుండియు నిచటనే యుండెను. ఈయిల్లే మున్నీకి యిల్లయ్యెను. ఇచ్చోట నామె కాదరణ కలదు. మర్యాద కలదు. ఆమె తన జాతి, పంక్తి, యాచార విచారములు, విస్మరించెను. అగ్రజాతికి చెందిన క్షత్రియాంగన. అస్పృశ్యులతోపాటస్పృశ్యయై సంతోషపూర్వకముగ నివసింప జొచ్చెను. ఆమెయింటికి పెత్తనము వహించెను. బయట పనులెల్ల నీమె చేయు చుండును. ఇంట వంట చేయుట, నీరు తెచ్చుట, దంచుట, మొదలగు పనులింటి కోడండ్రుసేతురు.

సలోనీని తనవెంట గొనిపోయి మున్నీ యొకపళ్లెములో గోధుమపిండి, యూరగాయపెట్టి యొకగిన్నెలో పెఱుగునైచి యిచ్చెను, కాని సలోనీ యా పళ్లెరమును దీసికొని పోవుటకు బిడియ పడుచుండెను. అతిథి గుమ్మములో కూర్చుని యుండును. చూచి తన యింట గోధుమపిండియైన లేదనుకొనుచు కొంచెము చీకటిపడిన తరువాత వెళ్లెదనను కొనుచుండెను.

మున్నీ 'ఏమిటాలోచిస్తున్నావు పిన్నీ?' యని యడిగెను. 'కొంచెము చీకటిపడ్డాక పోవాలను కొంటున్నాను. అతడుచూస్తే యేమనుకుంటాడు?'

'నడుపు నేను నప్పగించి వస్తాను. ఏమౌతుంది. ఏమనుకుంటు న్నాడు. ఇక్కడెవరేనా ధనికులగు సాహుకార్లున్నారనుకొంటున్నాడా? ఇదే చెప్తున్నా చూడు. జొన్నరొట్టెలే తింటాడు. గోధుమరొట్టెలు ముట్టుకోనే ముట్టుకోడు'

వారిరువురు గుడిసె సమీపించునప్పటికి అమరకాంతుడు చీపురు తీసికొని, గుమ్మముముందు తుడుచుచుండెను. నేలలనుండి చీపురు వేయలేదు. అతని తుడుపు చిందర వందరగా చిక్కువడినజుట్టు దువ్వెనతో దువ్వినట్లున్నది.

సలోనీ పాత్రలుపట్టుకొని వడివడి లోనికి వెళ్ళెను. మున్నీ ఇట్టి యాతిథ్యమభిలషిస్తే యిచటినుండి యెన్నటికి వెళ్ళిపోవుటే తటస్థించదు. అని నవ్వుచు నమరకాంతుని సమీపించి, చేతిలోని చీపురుకట్ట లాగివేసికొనెను. అమరుడు కసవు కాలితో నొకమూల ప్రోగుచేసి 'శుభ్రపడినది. వాకిలి యెంతచక్కగ నున్నది' అనెను.

'రేపు వెళ్ళిపోతే నీమాటే జ్ఞాపకము వస్తూంటుంది. పరదేశులకు విశ్వాస మేముంటుంది? తిరిగి యిచటి కెందుకు వస్తారు?'

మున్నీ వదనమున సౌదసీనిచ్ఛాయ లలముకొనెను.

'ఇక్కడికి తిరిగి యెన్నడైన రావడము తటస్థిస్తే తప్పక నీదర్శనము చేసుకొంటాను. ఇంత చక్కనియూరు నా కెచ్చటా కనబడలేదు. నది. పర్వతములు. అరణ్యము, నీటిశోభ విలక్షణమై యున్నది. ఇచటనే ఉండిపోవాలనీ, యెక్కడికినా పోవడంమాట యెత్తకుండామనీ బుద్ధి పుట్టుతోంది.

మున్నీ యుత్సుకతతో "అయితే యిక్కడనే ఉండిపోరాదూ? 'అనెను కాని తిరుగ కొంచెమాలోచించి మీయింటిలో మీవారుంటారు. వారు మిమ్ములనిచట నేటికుండనిత్తురు?' అనెను.

"నేను చచ్చినా బ్రతికినా విచారించేవారులేరు. నేనీ ప్రపంచములో నేకాకిని'' అనెను అమరుడు.

మున్నీ యనురోధ పూర్వకముగ 'అయితే ఇచట నేయుండుడు మీరెవరి సంతానము? అని ప్రశ్నించెను.

'అది మఱచిపోయాను. ఎవరుపిలిచి ప్రేమతో నొక కబళమిడురో వారి వాడనేనేను'

'అయితే రేపు నన్ను రానియ్యండి. అంతవఱకు చెప్పకుండా పారిపోవద్దు సుమండీ'

అమరుడు లోనికేగిచూడగా ముసలిది పొయ్యి నూదుచుండెను. తడికట్టెలగుటచే నంటుకొనుట లేదు. ఆమె బోసినోటితో నూదుట కూపిరికూడా లేదు. అతనినిచూచి 'ఈ పొగలో కెందుకొస్తావు నాయనా? బయట కూర్చుండు. ఈచాప తీసుకువెళ్ళు' అనెను సలోని.

అమరుడు ప్రొయ్యిదగ్గరకేగి 'నీవాగుము. నేనుమంటచేసి వేస్తాను' అనెను.

సలోనీస్నేహముతోడి కటికముతో 'బయటికేల వెళ్ళవు? మగవారికి వంటయింట్లోకి వచ్చుట బాగుండదు. అమరుడు రెండురకముల పిండి చూచునేమో యని ముసలిదాని భయము. తానుకూడ గోధుమ రొట్టెలే తినుచుందునని వానికి చూపవలెనని దలచియుండ బోలును, అతడీరహస్య మేమి యెఱుగును?

'అయితే సరే! పిండి నిటు తే! నీట తడిపి మర్దించెద' ననెను.

సలోనీ వ్యాకులపడి 'ఏం పిల్లాడవు? బయటికిపోయి కూర్చొ వెందుకు?' అనెను.

ఆమెకు తన తనయుడీరీతినే 'అమ్మా! యని సంబోధించుచు ముట్టడించుచుండుట, వానినామె యీాకరణినే యదలించుచుండుటయు జ్ఞాపకము వచ్చెను. పాడువడినట్లున్న యాకుటీరమున నేడొక దీపిక వెలుగుచుండెను. కాని మరునాడిది తిరుగ నంధకారమైపోవును. అదియే సఖ్యత! ఈయువకునిపై తన కేటికింత మమత కలుగుచున్నది? ఎచటి నుండి వచ్చెనో, ఎచటి కేగునో యెవ్వడెఱుగును? అమరుని బాలకుల కుచితమగు సరళ ప్రవర్తన, మాటిమాటికి వంటయిల్లు చొచ్చుట, అన్ని పనులయందు జోక్యము కలుగచేసికొనుటకు దలపడుట, యాది గాగల నామెకు తన తనయుని ప్రతిధ్వని. యెందుండియో, దవ్వుల

నుండి, తన కర్ణకుహరముల జొచ్చుచున్నట్లుతోచి, యామెకు మాత్రు భావన నీవు నరార్ద్రిము గావించుచున్నట్లు తోచెను.

ఒకబాలకుడొక లాంతరును చేతగొని, యొక జంబుకాణమును మోచుకొనివచ్చి, వాని సన్నిధి నుంచి కూర్చుండెను.

అమరుడు 'జంబుకానా నెచటినుండి తెచ్చినా' వని ప్రశ్నించెను.

బాలుడు 'పిన్ని మీకోసము పంపింది. ఇప్పుడు వచ్చినదే ఆ పిన్ని' అని చెప్పెను.

అమరుడు నెయ్యముతో వానిశిరముపై చేయి నిడి నిమురించుచు 'సరే! నీవామె అప్పకొడుకువా? మీపిన్ని నిన్నెన్నడైనా కొట్టుతుంటుందా లేదా?' అని ప్రశ్నించెను.

బాలుడు తలయూచుచు 'ఉహుఁ ఎన్నడూ కొట్టదు. ఆవిడ మమ్మాదరిస్తుంది. దుర్జనుణ్ణి ఆడించదు. వాడు చాల చెడ్డవాడు' అనెను

అమరుడు మందస్మితము సేయుచు 'ఎక్కడ చదువుకుంటున్నావు?' అని యడిగెను.

బాలుడు క్రిందిపెదవి చేతితో లాగుకొనుచు 'ఎక్కడి కెళ్ళను! మా కెవరు చెబుతారు! బడికెవరినీ పంపరు. ఒకనాడు మా తాత మా యిరువురినీ బడికి తీసుకెళ్ళాడు. పంతులు పేరు వేసుకున్నారు, కాని మమ్మల్ని దూరంగా కూచోబెట్టారు, పిల్లలంతా మమ్మలి చూచి 'మాదిగలు మాదిగలని' ఎగతాళి చేశారు. అంత తాత మా పేర్లు తీయించివేశాడు' అని చెప్పెను.

అమరునకు చౌదరీని కలుసుకొనవలెనని కోర్కె పుట్టెను. ఆత డెవ్వడో చాల యభిమానము గలవానివలె నున్నాడు. ఆ బాలుని 'మీ తాత యేమి చేస్తుంటాడ' ని యడిగెను.

బాలకుడు లాంతరుతో నాడుకొనుచు 'సీసా పెట్టుకు కూచున్నాడు. సాతాళింపు సెనగలు దగ్గర పెట్టుకున్నాడు. సరి. ఇక 'వాగు

తాడు. కేకలేస్తాడు. ఒకర్ని కొడతాడు. ఒకర్ని తిడతాడు. పగలంతా యేమీ అనడు. సీసా యెత్తితే సరి ప్రేలాపన మొదలెడతాడు' అని చెప్పెను.

అమరు డిట్టి సమయములో వానిని కలసికొనుట యుచితము కాదని గ్రహించెను.

సలోనీనుండి 'రొట్టెలు కాలినాయి. వేడి వేడివి తిందువుగాని లోనికి రా!' యని వినవచ్చెను.

అమరకాంతుడు ముఖము, కాళ్లు, కడుగుకొని లోనికివచ్చెను. ఆమె యిత్తడిపళ్ళెములో రొట్టెలు, రాతిచిప్పలో పెరుగు, ఆకులో నూరుగాయ, గ్లాసుతో మంచితీర్థము పెట్టి యుంచినది. విస్తరిముందు కూర్చుండి యమరుడు 'నీ వెందుకు తిన' వని యడిగెను.

'నువ్వు తిను, నాయనా! తరువాత నేను తింటాను' అనెనుసలోనీ.

'అట్లు కాదు. నే నొప్పుకోను. నాతో కూడా తినాలి.'

'వంట యుచ్ఛిష్టమైపోవదా?'

'పోతే పోనీ! తినేవాణ్ణి నేనుకదా?'

"అన్నము పరబ్రహ్మస్వరూపము" అందులో దేవుడుండును. పదార్థము లుచ్ఛిష్టము చేయరాదు.

"అయితే నేనూ తినక కూర్చుంటాను."

"అబ్బాయీ! నువ్వు చాలా చెడ్డవాడివిలా గున్నావు"

వంటయింట రెండవకంచ మెక్కడున్నది? సలోనీ యడచేత రొట్టెలు పట్టుకొని, వంటింటివెలుపటికి వచ్చెను. అమరుడు జొన్న రొట్టెలు చూచెను. "ఇది తగదుపిన్నీ! ఈ యపక్వపురొట్టెలు నాకు పెట్టి మంచివి నీ వెగురవేస్తున్నావా?" యనెను.

"జొన్నరొట్టెలు నీ వేమితింటావు నాయనా! ఒక్కపూటకు మా యింటికి వచ్చావు. జొన్నరొట్టెలు పెట్టనా?"

"నేను అతిథినికాను. పోయిన నీ పిల్లవాడే వచ్చినాడనుకో!"

"తొలుత వానికికూడా ఆతిథ్యము చేయబడును. నీకు నేనేమి సత్కారము చేయను నాయనా! మాడినరొట్టెలు కూడా సత్కార మేనా? మద్యమూ లేదు, మాంసమూ లేదు" అనెను సలోనీ.

"మద్యమాంసములు నేను ముట్టను పిన్నీ!"

అమరుడు జొన్నరొట్టెలుకొఱకు విశేషము నిర్బంధము చేయ లేదు. ముసలిదానికి కించగలుగును. ఇరువురు తినదొడగిరి. వృద్ధు రాలతని మాట విని "ఈవయసులో మాంసము తినకుండుట మంచిది కాదు. తిని త్రాగవలసినరోజులు. భక్తికియుక్తవయసు వృద్ధాప్యము' అనెను.

'వైరాగ్యము కాదుపిన్నీ! కాని నాకు మాంసము హితవుకాదు'

'తలిదండ్రులు భక్తులే కాబోలు"

"అవును. వారు వైష్ణవులే"

'ఇద్దరూ బాగున్నారా?'

'లేదు. తల్లి మరణించినది. తండ్రి యున్నాడు. వానికీ నాకూ పడదు.'

'అయితే నింట్లో నలిగి వచ్చినావా?'

'ఒకవిషయంలో వారికీ నాకూ మాటామాటావచ్చింది. నేను వచ్చివేశాను,'

'ఇల్లా లున్నదా?'

'ఆవిడా వున్నది'

'పాపము బెంగపెట్టుకొని యేడుస్తున్నది కాబోలు! ఎన్నడైన జాబులు వ్రాస్తూంటావా?'

'ఆవిడకు నా లక్ష్యములేదు పిన్నీ! గొప్పయింటి ఆడబడుచు, తన భోగవిలాసాలలో మునిగి ఉంటుంది. పద! ఏదైనా పల్లెలో

పొలమూ బుట్ట దున్నుకొందమంటూను. ఆమెకు పట్టణ జీవనమే కాని రుచింపదు.'

అమరుడు భోజనము ముగించి, కంచము బయటికి పట్టుకొని పోయి తోమసాగెను. సలోనీ వాని వెనుకనే వచ్చి, 'ఈకంచము నేను కడిగినంత మాత్రాన్ని తక్కువదాన్నైపోతానా? అనెను'

అమరుడు నవ్వుచు, 'అయితే నాకంచము నేను కడుక్కుంటే తక్కువవాణ్ణయిపోతానా?' అనెను.

'ఒక్కనాటికి వచ్చినవారు కంచము కడుక్కోడం బాగుండదు. ఈముష్టిదాని కిల్లెక్కడున్నదనుకుంటున్నావు కాబోలు?'

అమరకాంతుని హృదయమున నిది నాటలేదు. కనుక నతడు నవ్వెను. అమరుడు ముగ్ధుడై "ముష్టిదాని పవిత్ర సరళస్నేహమున లభించినసుఖము తల్లియొడిలో దక్క నెందును లభింపజాలదు పిన్నీ!' యనెను.

అతడు కంచము కడిగి, లోన నిడి, జంబుకానా పఱచుకొని నేలపై పరుండబోవుచుండగా పదిహేను, ఇరువదిమంది బాలురదళము వచ్చి యచ్చట నిలచెను. ఇద్దరు ముగ్గురు పిల్లలకుగాక, తతిమ్మా పిల్లలకొడళ్ళపై చాలినంత వసనమైన లేకుండెను. అమరుడేదో విచిత్ర ప్రదర్శనము చూడబోవుచున్నట్లు లేచి కూర్చుండెను.

జంబుకాణము కొనితెచ్చిన బాలకుడు ముందు కరుదెంచి, 'ఇంతమందిపిల్లలు మావూళ్ళో నున్నారు. ఇంకా ఇద్దరు ముగ్గురు రాలేదు. వాళ్లుమీరు చెవులుకోసివేస్తారని చెప్పుకుభయపడుతున్నా' రని చెప్పెను.

అమరుడు లేచినిలిచి, వారినెల్లరనొక వరసలో నిలవబెట్టి యొక్కొక్కని నామధేయమడుగ జొచ్చెను. పిదప

'మీలో నెవరెవరు రోజూ ముఖమూ చేతులూ కడుగుకుంటారో వారు చేతులెత్తండి' యనెను.

ఒక్కబాలుడైన చేయనెత్తలేదు. ఆప్రశ్న వారికెవ్వరికి నర్థము కాలేదు.

అమరు డాశ్చర్యముతో 'ఏమిటీ? మీలో నెవడూ కాళ్ళూ చేతులూ కడుగుకొనడా?' అని ప్రశ్నించెను.

వారెల్లరు నొకరివంక నొకరు చూచుకొనదొడగిరి. జంబుకాణము తెచ్చిన కుఱ్ఱనాడు తనచేతి నెత్తెను? అది చూచుటతోడనే మిగిలినవారును చేతులెత్తిరి.

అమరుడు మరల 'మీలో నెవడు రోజూస్నానము చేస్తాడు? అట్టివారు చేతులెత్తు' డనెను.

మొదటినొక్కడును చేతినెత్తలేదు. పిదప నొకనివెనుక నొకడుగ నెల్లరును చేతులెత్తిరి. వారందరు నిత్యముస్నానము సేయుదురని కాదు కాని,

యేయొక్కడును రెండవవానికి తీసిపోవ నిచ్చగింపమిచేత మాత్రమే.

సలోనీ నిలువబడియుండెను. 'నువ్వు నెలలతరబడి ఒళ్లు కడుక్కోవు జంగిలియా! చేతులెందు కెత్తేవురా?' అని యడిగెను.

జంగలియా అవమానితుడై 'అయితే చినిగినగుడ్డలు రోజూ ఎవరు తడుపుతారు? భులాయూ, పున్నూ, ఘసీటా, ఎవ్వరూ ప్రతీ రోజూ స్నానము చేయరు' అనెను.

ఒక్కొక్కడును రెండవవానిసంగతి బయట పెట్టసాగిరి. అమరుడు వారిని వారించి, 'చాలు! మీరు తగవులాడుకోవద్దు. నే నొకటి అడుగుతాను చెప్పండి! దినదినము చేతులు, ముఖము, కడుగుకొనుట మంచిదా? కాదా?' అని అనెను.

ఎల్లరు 'మంచిపని' అనిరి.

'మరి స్నానముచేయుట?'

అందరునైక్యకంఠమున 'మంచిదే' యనిరి.

'ఇది మనసులోనుండి చెప్పుతున్నారా లేక నాలుకచివర నుండియా?'

'మనస్సులో'

'సరే పొండి! నేను పది పదిహేను రోజుల్లో తిరిగి వస్తాను. ఎవడు నిజము చెప్పినాడో, ఎవడు అబద్ధము చెప్పినాడో అప్పుడు చూస్తాను.'

ఆ పిల్లలందరు వెళ్ళిపోయిరి. అమరుడు నడుము వాల్చెను మూడు నెలలనుండి తిరిగి తిరిగి వానిప్రాణములు విసిగిపోయెను.

కొంచెము విశ్రాంతికై మనసు పరితపించుచుండెను. తానీ యూరనేటికుండి పోరాదు? ఇచట తన్నెవరెఱుగుదురు? ఇదే వాని కుటీరమైపోయినది. సకీనా యిల్లు చేరెను, గొడ్లు, గోదలు...తుద కాతడు నిద్రావశుడై పోయెను.

2వ ప్రకరణము

★

అమరకాంతుడు తరువాతనె లేచి ముఖప్రక్షాళన మొనరించుకొని, గంగానదీసలిలముల గ్రుంకులిడి చౌదరీని సందర్శింప బయలు దేరిపోయెను. చౌదరీపేరు గూఢడ్. ఈ గ్రామమున జమీందారు లెవ్వరు వసియించుటలేదు. చౌదరీయిల్లే రచ్చచావడి. వేపచెట్టునీడ నొక యాసనము, రెండు మూడు వెదురుకర్రల నులకమంచములు, రెండు మూడు గడ్డితలగడలు నుండుట వానికి గానవచ్చెను. గూఢడ్ వయసు డెబ్బదియేండ్లుండును. కాని యింకను దార్ఢ్యముతో నుండెను. వానిసమీపమున నతని జ్యేష్ఠపుత్రుడు పయాగ్ కూర్చుండి చెప్పుల

జతనొకటి కుట్టుచుండెను. మున్నీ గోమయము తీసివేయుచుండెను. తేజా, దుర్జనులు బావినుండి వడివడిగ జలము తెచ్చుచుండిరి. అచ్చటికి కొంచెము తూర్పున నిరువురు యువతులు కుండలు కడుగుచుండిరి. వారు చౌదరీ కోడళ్లు,

అమరుడు చౌదరీ కభివందన మొనర్చి రొంక ప్రారిక డెక్కి కూర్చుండెను. చౌదరీ వానికి పితృభావముతో స్వాగత మిచ్చెను.

"సుఖంగా మంచముమీద కూర్చో తమ్ముడా! మున్నీ రాత్రి చెప్పింది. నీవిప్పుడే పోవుటలేదుగదా? రెండు మూడు రోజులుండు. తరువాత వెళ్ళవచ్చు. నీ కేదేనా పనిదొరికితే ఇచటనే ఉండిపోవచ్చు నంటుంది మున్నీ' అని చెప్పెను చౌదరీ.

అమరుడు సంకోచించుచు 'నిజమే! ఆఉద్దేశమూ ఉన్న' దనెను.

గూధడ్ కొబ్బరిబుఱ్ఱలోనుండి పొగపీల్చుచు "పనికేమికొఱత? గడ్డి కోసుకొంటే దినానికి రూపాయి కూలి గిట్టుతుంది. లేకుంటే చెప్పులుకుట్టుఉన్నది. జోళ్ళుకుట్టు, ఏతములకు బుంగకుట్టు, ఏపనిచేసినా కూడు లేకపోలేదు. రోజూ ఎట్లైనా అర్ధరూపాయి కళ్ళబడకమానదు. ఈపనులు రెండు వానికి నచ్చలేదని గ్రహించి, గూధడ్ వానికి మూడవ యుపాయము సూచింపసాగెను. 'వ్యవసాయముచేయ నిష్టముంటే అది చేయవచ్చు' సలోనీవదినెకు పొలముంది. అందాకా అదేనా కవులుకు దున్ను.

పయాగ్ కంఠానితో కుట్టుసాగించుచునే 'వ్యవసాయపు జంజాటములు పడకు సోదరా! పొలంలో ఏదైనా పండనీ, పండకపోనీ. కష్టముమాత్రము చెల్లదనెను. ఒకప్పుడు ఎండు, ఒకప్పుడు మురుగు, ఒకప్పుడు ముంపు, ఒకమారు తడుపు. ఒకవేళ మంచు. ఏదో ఒకటని తలమీద పడుతూనేఉంటుంది. దానికితోడు మెట్ట చావడమో, కళ్ళంటు నగ్గి తగులుటో తటస్థిస్తే అంతా స్వాహా! గడ్డిపనే అన్నిటి కంటె మంచిది. ఒకనికి నౌకరీ చాకిరీరాదు. ఒకరివ్వనక్కరా లేదు.

ఒకరినుండి పుచ్చుకోనక్కరా లేదు. ప్రొద్దుటే తవ్వుగోల తీసుకు బైలు దేరితే మధ్యాహ్నానికల్లు చేసుకోవచ్చు' అనెను.

కాశీయనెను. 'కూలిపని కూలిపనే. వ్యవసాయము వ్యవసాయమే. కూలి లక్షాధికారికైనా కూలే అందురు. గడ్డిమోపు నెత్తుకుపోతున్నవ్వాడు ఒకడు పిలుస్తాడు. 'ఓగడ్డిఅబ్బీ!' అని. ఇంకొక డటునుండి కేక వేస్తాడు. ఎవరిగట్టునేనా గడ్డికోస్తుంటే చూస్తే తిట్లు తప్పవు. వ్యవసాయములో గౌరవమున్నది. పయాగ్ కంతాని నడకయాగిపోయెను. 'మర్యాద చూసుకు బ్రతుకు! ఇక్కడా అక్కడా ఆర్జించి పట్టుకు రా! వ్యవసాయంలో తగలబెట్టు' అనెను.

చౌదరీ తేల్చివైచెను. 'లాభనష్టాలు ప్రతిపనిలోనూ వుంటాయి. తమ్ముడూ! పెద్దపెద్ద సాహుకార్లే దివాళా తీస్తుంటారు. అదృష్టం బాగుంటే వ్యవసాయాన్ని పోలిన వృత్తిలేదు. మీ వేపుకూడ నజరు, నజరానాల స్థితి యిలాగే వుందా?'

అమరుడు 'ఔను తాతా! అన్నితావులా స్థితి యిట్లే ఉన్నది. కాని సుంత హెచ్చు. కొంత లొచ్చు, ఇదే తేడా. ఎచ్చోటా పేదల రక్తము పీల్చుటే జరుగుచున్నది' అని బదులుచెప్పెను.

చౌదరీశంక నూతగొని 'భగవంతుడు చిన్న, పెద్ద తారతమ్యమెందుకు పెట్టెనో, దీనిమర్మ మెవరికీ తెలియదు. ఆయనకంతా బిడ్డలే కదా? ఆయన ఎల్లరను ఒకేదృష్టితో నెందుకు చూడడు?' అనెను.

పయాగ్ సందేహనివృత్తి కావించెను. 'తొల్లిటిపుట్టువున నెవ డిట్టికర్మ చేసినాడో అందుకుతగిన ఫలమే పొందుచున్నాడు.' అనెను.

చౌదరీ దీనిని ఖండించెను. "అవన్నీ మనసును తృప్తిపఱచుకొనుటకు చెప్పే మాటలు. పేదవారికి తమదైవమునుగూర్చి అసంతృప్తి కలుగకుండునట్లు, ధనికులకు తమ రాగభోగములందెట్టి బాధ కలుగకుండునట్లును, ప్రజలు భగవంతుడు మనల నిట్లు పుట్టించినాడు.

దోసము మనదే యనుకొనుచుందురు. 'కాని, మన బాలబాలిక సైతము పనిచేసినను కడుపునిండ కూడు దొరకకుండుట న్యాయముకాదు. పైగా ఒక్కొక్క అధికారికి పదివేలకుమించి వేతనము లభిస్తుంది. పది సంచుల రూపాయిలైంది. గాడిదకూడ మోయలేదు' అని.

అమరుడు సన్నసన్నగ నవ్వుచు 'తాతా! నీవు నాస్తికుడ' వనెను.

చౌదరీ దైన్యముతో 'అబ్బాయీ! నాస్తికుడనను. మూర్ఖుడనను కాని హృదయమున గాయముతగిలిన, నోట నిట్టూర్పు వెడలక మానదు. నీవు చదువను. వ్రాయను నేర్చుకొన్నావా?'

'ఆఁ! కొంచెము చదువుకున్నాను'

'ఇంగ్లీషు చదువుకొలేదుకాబోలునే?'

'అదీ కొంచెం చదివినాను'

చౌదరీ ప్రసన్నుడై 'అట్లయితే తమ్ముడూ! మేము నిన్ను పోనివ్వము. భార్యనూ. పిల్లలనూ పిలిపించుకొని ఇక్కడనే ఉండిపో. మాపిల్లలు జల్లలూ కాస్త చదువుకుంటారు. తరువాత పట్నానికిపంపవచ్చు. అచ్చట జాతి పంక్తు లెవ్వరడుగుతారు? వ్రాసిఉన్నది మేము క్షత్రియులమని.'

అమరుడునవ్వుచు 'అటుపిమ్మట రహస్యము బయలుపడితేనో' అనెను

చౌదరీ ప్రత్యుత్తరము సిద్ధముగనుండెను. 'అట్లుజరిగితే మేము చెప్పతాము. మేమూ క్షత్రియులమే. కాని మేము క్షత్రియ వంశ్యులమని చెప్పుకొనుటకు లజ్జించుచున్నాము, మహమ్మదీయ పాదుషాలకు క్షత్రియకన్నెలనిచ్చి పెళ్ళిచేసిరట యని వినియున్నా'మని. ఇంతవఱకు చల్లి కుడువలేదు కాబోలు తమ్ముడా? తేజా! ఎచటికివెళ్ళావు?. పోయి కోడలినడిగి ఫలహారము తీసుకురా! అబ్బాయీ! భగవన్నామము పఠిస్తూ ఇందే ఉండిపో. మూడునాల్గు బీగలు సాగునీకున్నాయి. రెడు

బీగలు మూవి కవులుకుచేయవచ్చు, ఇవిచాలు. భగవంతుడిస్తే తిండికి లోపము రాదు'

కాని సలోనీని పిలిచి యడుగగా నామె భయపడిపోయెను. కటువుగ 'మీకోరిక నా పొల మీయనపేర వేయించవలెననా? నేను గాలి తినాలనా?' అని యడిగెను.

చౌదరీ నవ్వుచు 'కాదు కాదు. పిచ్చిదానా! భూమి నీపేరే ఉంటుంది. ఇతడూరికే కవులుకు దున్నుతాడు. అంటే వానికి పాలి కిస్తున్నావన్నమాట. తెలిసిందా?' అని యడిగెను.

సలోనీ చేతులతో తనచెవులు మూసికొనుచు 'తమ్ముడూ! నాభూమి ఎవరిపేరా రాయను. ఊరికే మనఅతిథిగా వచ్చాడు. రెండు మూడు దినములుండి పోతాడు. నా చేతనైనంతవరకు సేవ, సత్కారములు చేస్తాను. నువ్వు కవులుకు తీసుకుంటే తీసుకో. అంతేనేగాని ఎవనిముఖమైనా ఇదివరకు చూచిఉండలేదు, ఎవరి యెఱుక, పరిచయము లేదు అట్టివానికి నాభూమి కవులుకిస్తానా?' అనియడిగెను.

చౌధరీవంక తిరిగి పయాగ్ తిరస్కారభావముతో చూచుచు 'ఇప్పటికేనా నచ్చిందా, ఇంకా లేదా? ఆడవాళ్లు మూర్ఖులంటూంటావు. ఈవిడ కావాలంటే నిన్నూ నన్నూకూడా అమ్మేసిరాగలదు. సలోనీపిన్ని మాటలుమాత్రమే తీపి' అనెను.

సలోనీ 'ఔను నాయనా! నీవు చెప్పినంతమాత్రాన్ని మా పూర్వుల పొలం వదిలివేయనా? నాకడుపున పుట్టినవాడు నన్నిల్లా గడ్డితినిపించటానికే పోయాడు' అనెను.

కాశీ మున్నిపక్షమువహించి వాదించెను. 'నిజంచెప్పావమ్మా! కనీ వినీ యెఱుగనివానికి నీభూమి యెల్లా వప్పగించేస్తావు?' అని.

.అమరకాంతునకీవాదమునదార్కనికానందము కలుగుచుండెను. ఆతడు నవ్వుచు 'అవును మామ్మా! నువ్వు నిజము చెప్పినావు. పరదేశిని విశ్వసించుట యెట్లు?' అనెను.

మున్నీకూడ ద్వారమునందు నిలచియుండి యావాదము వినుచుండెను. 'పిచ్చియెత్తిందా యేమిటి పిన్నీ! నీపాల మెవరేనా నెత్తి బెట్టుకొని ఎత్తుకుపోతారా? అయినా. మేమున్నాముకదా? నిన్నెవ్వడేనా వంచింప యత్నిస్తే మేమడుగమా?' యనెను.

బెదఱియున్న గొడ్డుకు పదిమంది ప్రోగైన నంతకన్న నెక్కుడుగ బెదఱిపోవును. వీరందఱు కూడి నన్ను దోపిడీచేయింప యత్నించుచున్నా రనుకొనుచుండెను సలోనీ. ఒకమారు కాదనినపిదప మరల, సనేమి, ఔనని యనలేదు. ఆమె వేగమే యచటినుండి వెడలిపోయెను.

పయాగ్ 'పిశాచి పిశాచి' యనెను.

అమరుడు లజ్జించుచు 'నీ వనవసరముగ ఆమెతో చెప్పినావు తాతా! నాకేమిటి? ఈయూరుకాకున్న మరొకటి' అనెను.

మున్నీ ముఖము వెలవెలబోయెను.

చౌధరీ 'కాదుతమ్ముడూ! ఏమిమాటలాడుతున్నావు. నాసహాయముగ నుండు. మహాంతులవారితో చెప్పి మరియొక మూడునాలుగు ఎకరముల భూమి కేర్పాటుచేస్తాను. నీ గుడిసె వేరే వేతాము. తినుట, త్రాగుట ఏమంత విషయము కాదు. అట్లుచేస్తే ఒకపెద్దమనిషి గ్రామములో నుండుట యగును. లేకుంటే ఏ బిళ్ళబంట్రోతు వచ్చినా ఊరివారి ప్రాణాలన్నీ యెగిరిపోతూంటాయి' అనెను.

అరగంటకు పిదప సలోనీ తిరిగివచ్చి చౌదరీతో 'నువ్వే నా భూమి నెందుకు కొలుకుతీసుకోవు?' అనియడిగెను.

చౌదరీ కసరికొనుచు 'నాకక్కర్లేదు. నీభూమి నువ్వేఉంచుకో' అనెను.

అమరునితో సలోనీ విన్నపము గావించుకొనెను. 'నువ్వే ఆలోచింపుము బాబూ! నేనేమేనా తప్పుమాటలాడేనా? కసీవిసీ మెఱుగనివాని కెవరేనా వస్తువిచ్చివేస్తారా?' అని.

అమరు డామె నూరడించెను. 'కాదు పిన్నీ! మంచిపనిచేశావు. ఇట్లు నమ్మటవల్లనే మోసము జరుగుచుండును' అని.

సలోనీకి కొంచెము ధైర్యముకలిగినది. 'నీ పరిచయము నాకు రాత్రినుంచేకదా! ఎవడిదగ్గర నాభూమి కలదో వాడు నాచుట్టము. వీనిదగ్గరనుండి లాక్కొని నీకిచ్చితినంటే వాడేమనుకొంటాడో చూడు. నేను తప్పుడుమాట లాడియుంటే లెంపలువాయించు. వాడు నన్ను వంచిస్తున్నాడని యెఱుగుదును. కాని బాంధవ్యవిషయ మాయెను. వాని నోటిదగ్గర కూడు పడగొట్టి భూమి నీకిచ్చితినంటే నీవుమాత్రము మంచిపని చేసినానందువా? చెప్పు?' అనెను

ఈ యుక్తి సలోనీకి స్వయముగ తోచినదో, లేక యెవరైన బోధించినదో కాని చౌదరీనోరుమాత్రము పూర్తిగ కట్టువడిపోయెను.

3వ ప్రకరణము

★

రెండుమాసములు గడచిపోయెను. పౌష్యమందలి శిశిరరాత్రి నీవి మేల్ముసుగుదాల్చెను. ఉన్నతమహీధరము విశాల మహాత్వాకాంక్షసదృశమున తారకామకుటధారిణియైనిలిచియుండెను. తత్పర్వత ప్రాంతమందలి కుటీరములది తన్నివైచిన చిన్నచిన్నకోర్కెలట్లుండెను.

అమరకాంతుని కుటీరమున నొక దివ్వె వెలుగుచుండెను. పాఠశాల తెఱచియుండెను. దాదా పిఱువదిమంది బాలురు నిలచి యభిమన్యుల కథ నాలకించుచుండిరి. బాలురెల్లరు కడు ప్రసన్నులై యుండిరి. వారి వదనములు ప్రకాశించుచుండెను. కన్నులుజ్జ్వలములై యుండెను. వారు నభిమన్యునిచందమున వీరులు, కర్తవ్యపరాయణులు నగునట్లు స్వప్నములు గాంచుచుండబోలును. ఒకానొకదినమున దుర్యో

ధన జరాసంధుల యెదుట మోకరిల్లవలసివచ్చునో, వినయపూర్వక ముగ బ్రతిమాలవలసి వచ్చునో, ఎన్ని పర్యాయములు చక్రవ్యూహ ముఁనుండి పలాయన ముద్యమింపవలపివచ్చునో, యట్లొనర్చియు సఫ లులు కాజాలకుండ వలసివచ్చునో వారికేమి తెలియును?

చౌదరీ సీసామూందిడుకొని యొకింతకాలము చింతానిమగ్నుడై యుండెను. పిదప చేతనున్న ముంత విసరివైచెను. సీసానత్తి గూటి యందిడి, మున్నీని పిలచి, "అమరునితో చెప్పి భోజనమునకు తీసికొని రమ్ము. ఈమహానుభావున కెన్నటికి నాకలి వేయదేమో? రాత్రి ఝాము గడిచింది. ఇప్పటికీ భోజనము చింతేలేదు" అనెను.

'నీవెంతవరకూ త్రాగుతూంటావు? అందుకే నేను వానిని పిలు వలేదు' అనెను మున్నీ.

చౌదరీ అనిష్టముతో "నేడు నాకు త్రాగుటకు మనస్కరించుట లేదమ్మా! ఏమంత మహా పద్దపస్తువు" అనెను.

మున్నీ ఆశ్చర్యముతో చౌదరీవంక తదేకదృష్టితో చూడజొ చ్చెను. ఆమెవచ్చి మూడేండ్లయినది. ఎన్నడూ చౌదరీ త్రాగకుండు టగాని, నిక్కిమాటలు పలుకుటగాని. కని, విని, యుండలేదు. సందే హించుచు "నీకీవేళ ఒంట్లోబాగుండలేదా ఏంతాతా?" అని యడి గెను. చౌదరీ నవ్వి 'బాగుండకేమమ్మా? త్రాగుదామనే తెప్పించాను కాని యిపుడు త్రాగాలని బుద్ధిపుట్టడంలేదు. అమరుని మాటలు మన సుకు పట్టాయి. 'ఎక్కడ కూటికిలేక నూటికెనభై మంది చస్తున్నారో అక్కడ సారాత్రాగడం రక్తము త్రాగినట్లే' అన్నాడు. ఇతరులెవ రేనా చెప్పియుంటే వినకపోయేవాణ్ణే కాని అతనుచెప్పినందున నామ స్సుకు అది గట్టిగా నాటింది. అనెను.

మున్నీ చింతాకులిత యయ్యెను. 'నీ వతనిమాటల్లో పడిపోకు తాతా! ఈవయసులో విడిచిపెట్టితే నీ ఆరోగ్యం చెడిపోవచ్చు. ఒంట్లో ఏమీ బాధ కలుగుటలేదుకదా?' అని యడిగెను.

చౌదరీ యీ యల్పచింతలను తుచ్ఛములుగ గణించి, 'బాధ కలుగనీ, అజీర్ణము చెయ్యనీ, నేనిక త్రాగను. ఈ జీవితములో వేల కొలది రూపాయల సారా త్రాగినాను ఆర్జనంతా మైకంలో నెగుర గొట్టివేశాను. అట్లు పాడుచేసిన ద్రవ్యంతో నేదేనా మంచిపని చేసి యుంటే గ్రామమంతా సుఖపడేది. పేరూ వచ్చేది. మార్గాలకింత కంటె చెడుగెక్కడుంది? గొప్పగొప్ప వారూ త్రాగుతుంటారనివిన్నాను కాని వారిసంగతి వేరు. ఇచ్చట వారిదిరాజ్యము. వారికి దోపిడిచేసిన ధనముంటుంది. వారుకాకుంటే ఇంకెవరు త్రాగుతారు? చూచావు కదా? నేడు కాశీ పయాగలకు కూడా చదువునందు రుచి కలుగ జొచ్చింది.'

పాఠశాల ముగిసెను. అమరుడు తేజా దుర్జనుల చేతిఁ వేళ్ళను పట్టుకొని నడచివచ్చి, చౌదరీతో, ఈవేళ చాలా ఆలశ్యమైనది. నీవు భోజనము చేసివేయలేకపోతివా తాతా? అనెను.'

చౌదరీస్నేహములో మునిగిపోయెను.

'ఔను! కాదా మరి? నేనేర్ఘామురాత్రినుండి పొలం దున్నుతున్నాను. నేనే చెప్పులజోళ్లు పట్టుకొని ఋషీకేశము వెళ్ళాను. ఇల్లో ప్రాణాలర్పిస్తున్నావంటే పాఠశాల మూసి వేయవలసివస్తుంది' అనెను.

అమరుని పాఠశాలయం దిపుడు బాలికలును చేరిరి. వాని యానందమునకు మేరలేకుండెను.

భోజనముచేసి చౌదరీ నిద్రించెను. అమరుడు వెడలిపోబోవు చుండగా 'బాలా! నేడు నీవు చాలా పెద్దపందెము నెగ్గినావు. తాత నేడొక్క చుక్కైనా ముట్టుకోలేదు,' అని మున్నీ చెప్పెను.

అమరు డులికిపడి 'ఏమేనా అన్నాడా?' అని ప్రశ్నించెను.

నీయుద్యోగాన మొనర్చినాడు. అంతకన్న నేమంటాడు? మరణముతో నే కాని మానడనుకున్నాను. కాని ఉపదేశము తలకెక్కింది' అనెను మున్నీ,

అమరుని హృదయమున చాలదినములనుండి మున్నీ వృత్తాంత మడుగ కోర్కియుండెను. కాని సావకాశము కలుగలేదు. నేడు వీలు చిక్కుటచే 'నీవు నన్ను గుర్తించియుండవు. కాని నిన్న నేను గుర్తించితిని సుమా!' అనెను.

మున్నీ ముఖమునందలి కళ యెగిరిపోయెను. ఆమె బాధితములగు కన్నులతో వానిని జూచుచు, 'నీవు చెప్పుటచే నాకును స్మరణకు వచ్చుచున్నది నేను నెచటనో చూచియుంటి' నని అనెను.

కాశిలో కేసు జ్ఞాపకమునకు తెచ్చుకొనుము.

'సరే. ఔను! జ్ఞాపకంవచ్చినది. నీవే డాక్టరుగారి వెంట రూపాయలు పోగుచేస్తూ తిరుగుతుండేవాడవు. కాని నీవిచటికెట్లువచ్చితివి?'

నాన్నగారితో తగవు వచ్చినది. నీ వెట్లిచ్చటికి వచ్చితివి? వీరిలో నెట్లువచ్చి పడితివి?'

మున్నీ యింటిలోనికి వెడలిపోవుచు, 'ఇంకొకసారి చెప్పెదను. కాని నీకు దణ్ణము పెట్టెదను. వీరికిమాత్రం తెలియనివ్వకు' అనెను.

అమరుడింటికి వచ్చి తనమూటనుండి యొకధోవతులజత తీసికొని సలోనీయింటికి పోయెను. సలోనీ గృహాంతర్భాగమున పండుకొని నిద్రవచ్చుటకు పాడుకొనుచుండెను. అమరునిసవ్వడి నాలకించి, ద్వారం తెరచి, ఏం నాయనా! ఈవేళ చాలా చీకటిగా ఉన్నది. భోజనమైనదా? ఇప్పటిదాకా రాట్నం త్రిప్పుతున్నాను. నడుమునొచ్చి, కాస్త ఒరిగేను' అనెను.

అమరుడు ధోవతులజత వెలికిదీసి 'నేనీ జోడా తెచ్చాను. నీవు వడుకుట పూర్తి అయితే తీసుకుంటాను. అంతవరకు వీటిని తీసుకో' అనెను

సలోనీ నా డమరునిపైన విశ్వాసము చూపుటచే సంశయించుచుండెను. ఇట్టి పెద్దమనిషిపై తా నపనమ్మకమేల ప్రకటించినది!

లజ్జించుచు 'ఇప్పుడే యెందుకు తెచ్చావు బాబూ? నూలు వడుకుట అయిపోతే తెస్తానులే! అయినా రెండెందుకు?' అనెను.

అమరకాంతుడు 'నీవి రెండును నుంచుకోపిన్నీ! ఒక్కదానితో ఎట్లు పని జరుగుతుంది?' అనెను.

సలోనీకి తన సుదినములయందుకూడ రెండు ధోవతులు లేవు. తనభర్త, పుత్రుల రాజ్యములోకూడ యొకటికన్న నెక్కుడు లభించి యుండలేదు. ఇప్పుడు చక్కని ధోవతులు రెండు మృదులాలనతో నొసగబడుచున్నవి. ఆమెయంతఃకరణమున మాతృస్నేహమయదుగ్ధధారలు ప్రవహించుచున్నట్లున్నది. ఆమెనైధన్యము, మాతృత్వములెల్ల నాశీర్వాదమయములై యామెమృదుత్వమును స్పందింపజేయసాగెను.

అమరుడు గుడిసెవీడి వచ్చెను. సలోనీ లోన నేడ్చుచుండెను. తనకుటీరమున ప్రవేశించి యమరకాంతు డొకింతకాల మనిశ్చయాత్మకదశలో నిలచియుండెను. పిదప తన దినచర్య పుస్తకమును దీసి వ్రాయ నారంభించెను. ఆ సమయమున తలుపులు తెఱచుకొని కలశలు చేబూని మున్నీ చౌదరిగృహమునుండి జలకములు తెచ్చుటకు బయలుదేరెను. ఇంట దీపికవెల్గుచూచి, వచ్చి, ద్వారమున నిలచి, 'ఇంకను పరుండలేదా? చాలరాత్రి అయినది' అని అనెను.

అమరుడు వెలుపలికి వచ్చి, 'లేదు. నిద్రరాలేదు. మంచినీళ్లు లేకపోయినవా?' అని ప్రశ్నించెను.

'ఇటు తే! నేను చేదుకొస్తాను. ఈ కటిక చీకటిలో నీ వేమి వెళ్ళుదువు?'

'చీకటిరాత్రులంటే నగరవాసులకు భయము. మేము పల్లెటూరివారముకదా?'

'వద్దు మున్నీ! నిన్ను పోనివ్వను.'

'అయితే నాప్రాణములు మీవాటికన్న ఎక్కువవా?'

మున్నీ యాతని యనురాగమయదృష్టులతో చూచి, 'నిన్ను భగవంతుడు స్త్రీని చేయలేదేటికి బాబా? ఇట్టి కోమలహృదయ మేపురుషునియందును చూడలేదు. అప్పుడప్పుడు నీ విచటికి రాకయుండినచే బాగుండెడి దనుకొనుచుందును.' అనెను.

అమరుడు మృదుమందహాసమొనర్చుచు 'నేను నీయెడ నేమి తప్పు గావించితిని మున్నీ?' యని పృచ్ఛించెను.

మున్నీ గద్గదస్వరముతో 'అపకారము చేయలేదా? బాలున కుత్సాహము, తినుబండములు, ఆటవస్తువుల వ్యసనము కల్పించుట తప్పు కాదా? అట్టి సుఖములు పడసినవాడు ప్రేమాదరములులేక నిలువ నేర్చునా?' అని ప్రశ్నించెను.

అమరుడు కరుణాభరితస్వరమున 'నేననాథుడను మున్నీ! నీవే నా కుత్సాహము, ప్రేమలయొక్క చవి చూపించితివి. నేనేడ్చి యేడ్చి నిన్ను ప్రియాసపెట్టితివి' అనెను.

మున్నీ తనచేతనున్న బిందెను నేలమీద పెట్టి, 'నిన్ను నేను మాటలలో జయింపనేరను బాబా! కాని, నీవు రాకముందు నేను చాలా సంతోషముతో నుంటిని ఇంటిపనులు చేసి, కలియో, గంజియో త్రాగి సుఖముగ నిద్రించుచుంటిని. ఆ నాసుఖమును నీ వపహరించితివి. నీమనసులో నీమె బహు చంచలస్వభావయని తలంచుచుంటివి కాబోలు! అనుకొనుము. పురుషులు స్త్రీలైనప్పుడు స్త్రీలును పురుషులు కావలసివచ్చును. నీవు నాకు దూరదూరముగ నుండుచున్నావని నే నెరుగుదును. నన్ను తప్పించుకొని తిరుగుచుంటివనియు తెలియును. నిన్ను నేను పడయజాలననియు నాకు తెలియును. నాకట్టి యదృష్టము లేదు. కాని విడువను. నేను నీకడనుండి మరేదియు నర్దింపను. నేను నీదానినేయని మాత్రమెరుంగుము. అదియేచాలు. నేనును

స్త్రీననియు, నాకొకరున్నారనియు, నాజీవితముకూడ ఒకరికి పనికివచ్చు ననియు నాకు గ్రాహ్యమగుగాక!' అని పలికెను.

అమరుడు మున్నీ నింతవఱకు ప్రేమచేతగాక, రసికభావంతో నొకానొక యువకుడొక సుందరియగు యువతిని జూచునట్టిభావముతో మాత్రమే చూచుచుండెను. కాని, ఈ యాత్మసమర్పణ మాటలిని చలింపజేసివైచెను. పాడియావు స్తనములను గాంచి మనము ప్రసన్నుల మగుదుము, వీనియందెన్ని క్షీరము లుండునోయని, కేవల మంత మాత్రపు భావమే మన మనసునందుండును. మనమాగోవును పట్టుకొని పాలను పితుకుట కుద్యుక్తులము కాము. కాని యెదుటి గిండియలోనికి క్షీరములు వచ్చుట వేరుసంగతి. అమరుడు దుగ్ధపాత్రము వంకకు చేయి చాచెను, 'రమ్ము మున్నీ! మనమిరువురము నెచ్చటికైన వెడలి పోవుదము. అచట నేను చెప్పెదను, ఈమె నా...'

మున్నీ తనచేత వానినోరు మూయుచు, 'చాలు! ఇంకేమీ చెప్పవద్దు. పురుషులెల్ల రొక్కప్రకృతిగనే యుందురు. నే నేమి చెప్పితిని? నీ వేమి యనుకొనుచుంటివి? నిన్ను నేను పెండ్లియాడను. నీ సంరక్షణలో నుండదలచను. నన్ను నీదాసినిగా భావింపుము. అదియే నాకు చాలు!' అనెను.

మున్నీ కలశమును గ్రహించి కూపమువంక కేగెను. అమరుడీరమణీహృదయాద్భుతరహస్యము నవలోకించి స్తంభించిపోయెను.

ఇంతలో మున్నీ తిరుగ బిందె నింపుకొని వచ్చి, 'క్రొత్తనీరు తెచ్చినాను బాబా! కొంచెము నీకీయనా?' అని ప్రశ్నించెను.

నీటికొఱకు వానికి కోరిక పుట్టెను 'ఇప్పుడు దాహముగుట లేదు మున్నీ' యని యమరుడు ప్రత్యుత్తరమొసగెను.

4 వ ప్రకరణము

★

మూడు నెలలవఱకు నేరికిని. అమరకాంతుడు జాబులు వ్రాయ లేదు. ఎందును స్థిమితముగ కూర్చుండుటకు సావకాశము చిక్కలేదు. సకీనాస్థితిగతుల నెరుగుట కతనిహృదయము సందడించు చుండెను. నైనాస్మృతికూడ తఱచు కలుగుచుండెను. పాపమామె యేడ్చియేడ్చి మరణించుచుండ బోలును. తనయుని కుసుమకోమల దరహాసితవదన బింబము మాటిమాటికి స్మరణకు వచ్చుచుండెను. కాని తనకాశ్రయము, స్థావరము లభించినకదా? లేఖ వ్రాయుటకు ఒక్కచోటనూ నిలచి యుండుట సంభవింపలేదు. ఇచటికి వచ్చి చేరినవెనుక నతడు మూడు కమ్మలు వ్రాసెను, సకీనా, సలీము, నైనాలు పేరున. సకీనాకు వ్రాసిన జాబు సలీము దానిలోని జతపఱచి పంపెను. ఈదినమున జవాబులు వచ్చియుండెను. అమరుడు గంగాతటమున నొక విపిక స్థలమున కేగి, యాజాబులు చదువుచుండెను. చదువుచుండగా, పిల్లలెవరును రాకుండ వలెననియు, మధ్య నేయాటంకము కలుగకుండవలెననియు నతనికోరిక.

నైనా వ్రాసియుండెను. 'ఈనాటికి నీకు నా స్మరణ కలిగినది. సరి! నీవింత కఠినాత్ముడవని నేను తలచలేదు. నేనీయింట, నీవులేనిదే యెట్లుండగలనో యూహింపలేవు. ఏలనన, నీవు నీవు, నేను నేనునూ గనుక. నాలుగున్నర నెలలు! నీకడనుండి వార్త లేదు. నీసమాచారము మాకు తెలియదు. కనుల నెంత నీరోడ్చితినో చెప్పలేను. ఏడ్చుగాక మాకు వేరేమి పని నీవు మిగిల్చిపోతివి? నీవు లేనిచో నా బ్రతుకింత శూన్యమైపోవునని నే నూహింపనైతిని.

ఇంతకాలము నీ వేటికి మిన్నకుంటివో తెలియును. కాని, అన్నా! అది నీరిక్తభ్రమ. నీవు నాయగ్రజుడవు రాజువు కానీ, దరిద్రుడవే కానీ, నా సోదరుడవు! ప్రపంచము నిన్నుపహసించిన నన్నుపహసించు

గాక, నిందించిన నిందించుగాక! నీవు నా సహోదరుడవే! నీవు నేను మహామ్మదీయుడ నైనను, క్రైస్తవుడ నైనను, అన్నవు కావా? భగవంతుడే సంబంధము కల్పించినాడో దానిని నీవు తెంచి వేయజాలుదువా యేమి? ఇంతటి బలాఢ్యుడవని నే ననుకొనలేదు. ఇంతకుమించి ప్రపంచమున వేరొండు ప్రియమగు బంధముకలదేమో నే నెరుగను. తల్లికి కేవలము వాత్సల్యముండును. సోదరికేమియుండునో చెప్పలేను. కాని, యది వాత్సల్యముకన్నను కోమలతరము. సుతుని యపరాధములకు తల్లి దండన యొసగును. సోదరి క్షమామూర్తి! సోదరుడు ధర్మమొనర్చిన, నధర్మము నొనర్చినను, బెదిరించినను, ప్రేమించినను, గౌరవించినను గౌరవ మొనర్చినను, సోదరిహృదయమున క్షమగా కితరము లుండదు. ఆమె సోదరుని స్నేహమే వాంఛించును.

నీవు వెడలినప్పటినుండియు, పుస్తకములదెస చూచుటకైన నిచ్చగింపను. విషాద ముదయించుచుండును. ఏపనికి మనస్కరింపదు. రాట్నమొకమూల పడియుండి నాకొఱకేడ్చుచున్నది. సరియే కాని, ఏదేని సంతోసమొదవజాలిన వస్తువు మిగిలియున్నచో నది మన మున్నా! వాడు నాకంఠమున హారమైపోయినాడు. క్షణికకాలమైన విడచి పెట్టడు. ఇప్పుడు నిద్రించుచున్నాడు కావున నీ లేఖ వ్రాయగల్గుచుంటిని. లేదేని వాడు మహావిద్వాంసులుకూడ పఠింపనేర్వని చిత్రలిపితో నీ లేఖను రచియించి యుండెడువాడే. వదినెకిప్పుడు వానిపై మునుపటి స్నేహము లేదు. నీప్రస్తాపన ప్రమాదవశమున నైన నామె చేయదు. ధర్మచర్చ, భక్తి, వీనియెడ నామెకు విశేషప్రేమ యుదయించినది. నాతోకూడ బహుమితముగ భాషించుచుండును. రేణుకాదేవి యామెను తీసికొని లక్నో వెళ్ళనెంచినది కాని వదినె పోలేదు. ఒక్కదినమున నామె గోవున కుద్వాహ మొనర్చినది. పురమందలి వేలకొలది ప్రజకు విందు జరిగెను. మేమును వెళ్ళియుంటిమి. ఇచటి గోశాలకు రేణుక పదివేలరూప్యముల దానమిచ్చెను.

ఇక నాన్నగారిసంగతి. వారొక దేవాలయము నిర్మించుచు న్నారు. స్థలము నుండే సంపాదించియుండిరి. శిలలు సమకూర్చు చున్నారు. దేవాలయశంకుస్థాపన మహోత్సవమునకు రాజాసాహేబు నామంత్రించుచురట. ఈదినములలో వారేలనో తెలియదు కాని ఎవరి మీద నుగ్రుద్ధులగుట లేదు తుదకు తీక్ష్ణముగ పలుకుటైన లేదు. పూర్వ మావంత లవణమధికమైన భోజనపాత్రను విసరికొట్టువాడు. నేడు ప్పెంత యెక్కువైనను మాటలాడడు. ఆసామీలమీదకూడ మునుపటంతటి కాఠిన్యము చూపుట లేదని వినుచును. ఆలయప్రారంభోత్సవసమయమున ఋణస్థుల బకాయిలన్నింటిని విడచివేతురట. పఠానీనికిపుడు ఐదుకు బదులిరువది రూప్యము లొసంగుచుచున్నవి వ్రాయుటకు చాల విష యములున్నవి. కాని వ్రాయను. నీవిచట కివచ్చువేని ప్రత్యక్షముగ రమ్ము ఏలయన ప్రజలాగ్రహముతో నున్నారు. మనయింటికి పరు లెవరును రాకపోకలు సాగుపుట లేదు.

రెండవలేఖ సలీము రచించినది.

నీవు గంగలో మునిగి దేహాంతరము గావించుకొంటివని యెంచి, యుల్లిపాయసాయముచే నొకటిరెండు కన్నీటిబిందువులు రాల్చి తిని. మరియు నీయాత్మశాంతికై విప్రునకొకనికొక గ్రుడ్డిగవ్వ దాన మొసగితిని. కాని, నీవు బ్రతికియేయుంటివని విని నావిచారమెల్ల వృథ యయ్యెనని తెలియుటకు, చాలా చింతగలిగినది. అశ్రువులకంత విచా రము లేదు కాని, యాగవ్వనుగూర్చి విషాదముతప్పదు. పెద్దమనిషీ! ఎవడైన నైదుమాసములవరకు వ్యర్థ మానధారణకొడిగట్టునా? ఇచట నీవు ప్రత్యక్షముగా నుండకుండుటయు శ్రేయస్కరమే. నీవు గొప్ప గృహస్థుల సేవకుని శోకవైతివి. ఏవ్యక్తి తనమిత్రుల పక్షమున విశ్వాసఘాత మొనర్చునో వాడు సాంఘికసేవ యేమిసేయును? బూడిద.

వైవముగోడు! నీ జ్ఞాపకమే నాకు నిత్యము వచ్చుచుండును. కళాశాలకేగుదును. మనస్కరింపదు. నీతో కళాశాల యందమాను

పోయినది. ఇచ్చట మాత్రం డి 'సివిలు సర్వీసు' సంగతి మెడకుచుట్టి ప్రాణములు తీసివేయుచున్నారు. తుదకెన్నటికైన మరణింవత్తువా లేక ప్రవాసశిక్ష భోగించుచునే గడపెదవా?

కళాశాలస్థితి యథారీతిగనే యున్నది. అవే చతుర్ముఖ పురాణములు. అవే తరగతినుండి యుఱాయింపులు, అవియే ఆటపాటలును, షౌను. పట్టప్రధానోత్సవ సందర్భమున నుపన్యాసము బాగుగనుండెను. విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు 'సామాన్య జీవనము' పై తీవ్రముగ చర్చించెను. నీవైన నాయుపన్యాసము విశేషము ప్రజ్ఞతించియుందువు నాకది చవ్వగా కనిపించినది. కాని యాచరణరూపకముగ చూపెడు వాడెవ్వడును లేడు. ఇచట నెందరుపన్యాసకులు, గురువులు గలరో వారెల్లరు నిరాడంబరజీవితమున కుదాహరణలా? వారే జీవిత ప్రమాణము నతిశయమొనరించుచున్నతరుణమున బాతు్రిలుమాత్రి మేల చేయరు! గంగలో చేతులేల కడుగుకొనరాదు? ఉపాధ్యక్షుడేటికి తన యుపాధ్యాయులకు సాధారణజీవితము నేర్పరో తెలియదు. ప్రొఫెసర్ భాటియాకు రెండుజతల జోళ్లున్నవి. ఒక్కొక్కజత యేబది రూపాయలు. ప్రొఫెసర్ చక్రవర్తి మితవ్యయ వాదనాకౌశల్యముగల సుప్రసిద్ధవక్త, 'సంసారము నొల్లడు, సానులతో సంగాతము' వారియింట సేవకులెందరో తెలియునా? మొత్తము పండ్రెండుగురు. మనము నవయువకులము. మనయువక హృదయములలో నవనవోల్లాసమున్నది. నూతనాభిలాషలు కలవు. ఇంటిలోనివారి నర్థింతుము. ఈయకున్న శరింతుము. మిత్రులయొద్ద ఋణములు తెత్తుము. వర్తకుల నలరింతుము. కాని ప్రతిభ, హోదాతో బ్రతుకుదుము వారెల్లరునరకమునకే పోయినచో మనమునుపోవుదుము కాని వారివెనుకనే.

ఇక సరే నా స్థితి యించుక వినదలతువా?

మామచేత నిరువదిసార్లు కబురంపితిని; వస్త్రములంపితిని; రూకలంపితిని; కాని యొక్కటియు పరిగ్రహించలేదు. తినినచో రొట్టెలో

నొకముక్క మాత్రము తినుననియు. లేకున్న నిరాహారియై పడియుండు ననియు చెప్పినాడు మామ, అవ్వతో మాటలాడుటకూడ మానివైచిన దట. నిన్న నీజాబు చేరినవెంటనే యామెకంపించితిని. అందు కామె నుండి వచ్చిన ప్రత్యుత్తరమున కిది నకలు. అసలు లేఖ నీ విచ్చటికి వచ్చినపుడు చూడనచ్చును.

'బాబూజీ! తమకీ యభాగ్యురాలిమూలమున గలిగిన యాశిక్ష కెంతయు విచారముగనున్నది. విశేషించి యేమి చెప్పగలను? జీవించు యున్నాను. మిమ్ము నిరతము స్మరించుచున్నాను. మరణించుటకు పూర్వ మొక్కసారి మిమ్ము చూడవలెనని యుత్కంఠగలదు. కాని యిందును మీ కపయశమె యొదవును. నా కప్రతిష్ఠ రానేవచ్చినది. నిన్న తమలేఖ చేరినది. పలుతడవలు మీయొద్దకు వచ్చివేయ సంకల్పించి వస్తువుల గైకొంటిని. తాము క్రుద్ధులగుదురా? నాకా భీతిలేదు. కాని మనసును కుదురుపఱచుకొందును. బహుశః అప్పుడే చావను. ఒకింతసేపు కోపముచేత మీజాబు తెఱవలేదు. కాని ఎంతవఱకు? కన్నును విప్పితిని. చదివితిని. ఏడ్చితిని. తిరుగ చదివితిని మరల నేడ్చితిని. దుఃఖమునం దపరిమితానందమున్నది. హృదయము తనియదు. ఇక నిరీక్షణశ్రమ దుస్సహమగుచున్నది. దైవము మిమ్మురక్షించుగాక!

చూచితివా అమర్? ఈలేఖ యెంత వేదనాపూరితమో? నా కనులవెంట చాలతక్కువ జలమే వెడలెను. కాని, యీ లేక గాంచి. యశ్రువుల నిరోధింప నశక్తుడనైతిని. నీవెంత యదృష్టశాలివి?

అమరుడు వంచినతల నెత్తెను. వానికనులయందొక మత్తు. అలసతకాని మదము స్ఫూర్తివంతిమగు మైకము, రక్తచ్ఛవికాని యొకదీప్తి, యున్మాదముకాని, విస్మృతిలేని యొకజాగృతి గోచరించుచుండెను. ఆతని మనఃప్రపంచమున నింతటి భూకంపమెన్నడు వచ్చియుండ లేదు. వానియాత్మ మున్నెన్నడు నింత యుదారము, విశాలము, ప్రఫుల్లమునై యుండ లేదు. ఆతని కనులయెదుట రెండు మూర్తులు

నిలచెను. ఒకటి విలాసమగ్నమై, గర్వోన్మత్తమై, రత్నాలంకృతమై యున్నది. రెండవది సరళమాధుర్యభూషా లంకృతము. లజ్జావినయ సౌశీల్యాదిగుణములచే వినతమైయున్నది. వాని తృషితహృదయమా సుగంధితమధుసేవనము నొల్లక, యాశీతలజలమువంక కాక్షరితము కాజొచ్చినది. ఆతడు పదేపదే లేఖయందలి విషయములను చదువుకొనుచు, నుద్విగ్నహృదయుడై గంగాతటమున నడయాడుచుండెను. సకీనాను కలసికొనుటెట్లు? జానపదజీవనమా మెకు హితమగునా? ఎంత సుకుమారము? ఎంత కోమలము? ఆమెవంటి దానికీమాడ్కి జీవనమా? వెడలి యామెహృదయమును ప్రఫుల్లము గావించుటెట్లు? అతనికామె 'బాబూజీ! నేనును నీవెంట వత్తు' నను వాక్యము పలికినప్పటి మోహనాకృతి స్ఫురణకు వచ్చెను. ఓహో! ఎంత యనురాగపూరితము! ఏకూలివానికైన నగద్ద త్రవ్వుచుండ నిట్టియనర్ఘమణి లభ్యము కాగలదా? తనయజ్ఞానకారణమున నది గాజుముక్కయని భ్రమయుచుండెనే!

'మరణించుటకు ముందు మీదర్శనభాగ్య మొదవుగాకయని మాత్రమొక్క యభిలాష కలద' ను వాక్యమాతని హృదయమున నెంత నాటుకొన్నది! అతనిమనసు గంగాతరంగిణీలహరులపైనీదులాడుచు సకీనా నన్వేషించుచున్నట్లున్నది. తరంగములవంక తదేక దృష్టితో చూచుచున్న యతనికి తాను కొట్టుకొని పోవుచున్నట్లు తోచెను. చకితుడై యతడింటికి వెడలెను. కంటతడి, నాసికమరక్తిమ, గండస్థలమున నార్ద్రిత!

5వ ప్రకరణము

★

గ్రామమందొక యువకుని పరిధానోత్సవము జరుగుచుండెను. ఆ యుత్సవమున నాటలు, పాటలు, విందులు జరుగుచున్నవి. వారి

యింటిముందు నగారా మ్రోయుచుండెను. పల్లెయందాబాలవృద్ధము సమావేశమై యుండెను. నృత్యమారంభమాయెను. అమరుని విద్యాశాల నేడు మూయబడెను. ప్రజలాతని నాయుత్సవమునకు లాగుకొని వచ్చిరి.

పయాగ్ 'నడుపుము సోదరా! నీవును కొంచెము చమత్కారము చూపుము. మీదేశపుజనులు చక్కగ నాట్యము సేతురని వినికిడి' అనెను.

'నాకు నృత్యము చేతగాదు. క్షమింపుము.'

తనకు నృత్యమలవడియుండిన వీరినెల్లరిని తననైపుణ్యముజూపి ముగ్ధులను గావించియుండునుగదా యని వాసికి త్రోచెను.

యువతీయువకులు జంటలుగ నిలచిరి. ఒక్కొక్కజోడు పది పండ్రెండు నిమిషములపాటు చిందులుత్రొక్కి మరలుచుండిరి. నాట్యమందెంత యున్మత్తత, యెంతయానందము నున్నవో యమరకాంతు డెఱుంగడు.

ఒకయువతి మేల్ముసుగు సారించి రంగమున బ్రవేశించును. ఇటనుండి పయాగ్ బయలుదేరును. ఇరువురు నృత్యము నుపక్రమింతురు. ఆ జవ్వని యంగకములందెంత జౌకున్నది! ఆమెయంగ విలసనము, భావవ్యంజనను దిలకించి ప్రేక్షకులు ముగ్ధులగుచుండిరి.

ఈయుగళము వెనుక వేరొక జంట వచ్చును. జవ్వానుడు, బలిష్ఠుడు. అతని విశాలవక్షస్థలమున మొహారీలపేరు, మొలకు చిన్న ఘోవతి వెనుకకు విఱిచికట్టినదియు నున్నవి. ఆ యువతినిజూచి యమరుడు ఆచ్చపడియెను. ఆమె మున్నీ! ఆమె విస్తృతమగు పరికిణీ ధరించియుండెను. లేగులాబీవన్నెపయ్యెట దాల్చెను. పాదములకు ముచ్చెలు తొడుగుకొనెను. ఆలేగులాబీవన్నె మేలిముసుగామె కపోలద్వయము లేతగులాబీవన్నెచే వికసిల్లెను. ఆ యువతీయువక ద్వయమొండొకళ్ళకరము, కరము పట్టుకొనియు, నొక్కొక్కతఱి హస్తముల కటి

ప్రదేశమున బెట్టుకొనియు, ఒక్కొక్కసమయమున నొండొరుల చరణ ద్వయములయ ననుసరించియు, జఘనములదెస వాలుచూపుల బఱపియు, నున్మత్తులై నృత్యము సలుపుచుండిరి.

ప్రేక్షకులెల్ల రికళాకోవిదుల కళాకౌశల్యమును వీక్షించుచుం డిరి. ఎంత ధృతి! ఎట్టి విశ్వాసము! వారిప్రత్యేక గతియందు విన్యాస మునందు నెంత మార్మికత, యెంతటి వైదగ్ధ్యమునుగలవు! ఉభయులు కరము కరమున గీలించి, చిందులు త్రొక్కుచు, రంగస్థల మీకొన నుండి యాకొనవఱకు గమించునవసరమున, ప్రమాదవశమునైన గతిలయలు దప్పుటకు వారికేమి యధికారమున్నది?

పయాగ్ 'చూచితివా సోదరా! వదినె యెట్లు నృత్యమొన రించుచున్నదో? ఆమెప్రావీణ్య మసదృశ' మనెను.

అమరుడు విరక్తమనస్కుడై 'ఔను! చూచుచున్నా' ననెను.

పయాగ్ 'ఇష్టమున్నయెడల రమ్ము! ఆయువతిని పిలతు' ననెను.

'వద్దు. వద్దు. నాకు నృత్యము తెలియదు.'

అమరుడు మున్నీ నృత్యముగావించుచుండగనే యింటికి వచ్చి వైచెను. ఆతడీవ్రీడారాహిత వ్యాపారము సహింపలేకుండెను.

ఒకింతకాలములో మున్నీ వచ్చి, 'ఏల వచ్చివైతివి లాలా? నీకు నానృత్యము నచ్చలేదా?' యని ప్రశ్నించెను.

అమరుడు ముఖమునావలికి త్రిప్పుకొని 'నేనుమాత్రము మని షినికానా? చక్కని దృశ్యముగాంచి బాగుండలేదనుకొనుటకు' అనెను

వానికొక్కింత దగ్గరగావచ్చి 'అయిన నెందుకు వచ్చివైచితి' వని తిరుగ ప్రశ్నించెను.

అమరు డుదాసీనభావముతో 'నేనొక పంచాయతీకి వెళ్ళ వలసియున్నది. వారు నాకొరకు వేచియుందురు. నీవు నృత్యమేల కట్టి వైచితి' వనెను.

ముగ్ధత్వముతో మున్నీ 'నీవు వచ్చివేసినచో నృత్యము చేసి యేమి చేయను?' అని యడిగెను.

'అయితే నా మాట విను. ఇక నెన్నడు నృత్యము సేయవద్దు' మున్నీ విషాదగ్రస్థయై 'నీవీ చిన్నసంగతికే ఆగ్రహించితివా? ఎవరి నేనా అడుగు. నేనెన్ని దినములవెనుక మరల నృత్యము చేసితినో రెండేండ్లనుండి యీవంక కేగలేదు. అందరూ నాకు చెప్పిచెప్పి విసిగి పోయిరి. నేను నీవే నన్నటికాకర్షించితివి. నీవే తిరుగ కోపించుచుంటి' వనెను.

మున్నీ యింటికి వెడలెను. కొంతసేపటికి కాశీ ప్రవేశించి, 'వదినే! ఇచ్చట నేమిచేస్తున్నావు? అచట నూరివారంతా నీకోసం నిరీక్షిస్తున్నా' రనెను,

మున్నీ శిరోవేదనము మిషపెట్టెను.

కాశీవచ్చి యమరునితో, 'నీ వెందుకు వచ్చివేసితివయ్యా? పల్లెటూరి ప్రజల నృత్యగానాభినయాలు నీకు రుచింపలేదా?' యని ప్రశ్నించెను.

అమరుడు 'ఊహుఁ! అది కాదోయి. ఒకపంచాయితీకి పోవలసి యున్నది. జాగై పోవుచున్న' దనెను.

'వదినె వచ్చుటలేదు. ఆమెనృత్యము చూచినపిదప జనులకితరులనృత్యములు రుచించుటలేదు. నీవువెళ్ళి బోధించితే వస్తుందేమో ఇట్టియుత్సవము నిత్యమూవస్తుందా? బంధుత్వం విషయమాయెను. మాయింట్లో పనివస్తే ముఖము చాటుచేసికొన్నదందురు'

అమరుడు ధర్మసంకటములోపడి 'నీవు చెప్పకపోతివా?'అనెను.

కొంతవడికి లోనికేగి 'నామీద కోపమువచ్చినదా మున్నీ' అని యడిగెను.

అంగణము లోనికివచ్చి మున్నీ 'నీకు నామీద కోపము వచ్చినది కనుక నాకు నీమీదనూవచ్చినది' అనెను.

'సరే! నామాట వినివెళ్లు!'

'బాలుడు బొమ్మల నాడించునట్లు నీవు నన్నాడించుచున్నావు లాలా! నీయిష్టమువచ్చినపుడేడ్పిస్తావు, ఇష్టమువచ్చినపుడు నవ్విస్తావు'

'అది నా అపరాధము మున్నీ క్షమింపుము.'

'అయితే నాచెయ్యి పట్టుకొని నీవురమ్ము. నీవు, నేనునాట్యము చేయుదమనిననేగాని మున్నీ యికనెన్నడు నాట్యము సేయదు, ఇతరులతో నృత్యమొనర్పదు.'

'అయితే నే నిప్పుడు నృత్యము నేర్చుకొననా?'

మున్నీ తనవిజయమున కానందము ననుభవించుచు, 'నాతో నృత్యము సేయదలచితే తప్పక నేర్చుకుంటావు.' అనెను.

'నీవు నేర్పుతావా?'

'నీవు నాకేడ్చుట నేర్పుచున్నావు. నేనునీకు నృత్యం నేర్పుతాను'

'సరే! నడువు'

కళాశాలయం దమరుడు చాలతడవ లభినయించియుండెను. అందు నృత్యము నుండెను కాని యానృత్యమునకు దానికిచాలవ్యత్యాసముండెను. అది విలాసవంతుల కామక్రీడ. ఇది గ్రామికుల స్వచ్ఛంద కేళి. వానిహృదయము భీతిచే కంపించుచుండెను.

అతడామెతో "మున్నీ! నేనొక వరమర్థింతును" అనెను.

మున్నీ స్తంభించిపోయెను. "అయితే నీవు నృత్యముసేయవా?" యని ప్రశ్నించెను.

అమరుడు "అదియే నేవేడు వరప్రదానము"

అమరుడామె "నాగుమాగు" మనుచునే యుండెను. మున్నీ గిరుకదిరిగి వెళ్ళిపోయెను.

అమరుడు కుటీరమున బ్రవేశించెను. దుస్తులువేసికొని పంచాయతీకి వెడలెను. పరిసరగ్రామములయందుకూడ పంచాయతు లేవేని జరిగినచో వానినాహ్వానించుచుండిరి.

6వ ప్రకరణము

★

సలోనీ తనయింటిస్థలమును పాఠశాల కర్పించివైచెను. బాలురు పెక్కుమంది వచ్చుచుండిరి. ఆ చిన్నిగుడిసెలో స్థలము చాలకుండెను. సలోనీ నెవ్వరు నడుగలేదు. బలవంత పఱచలేదు. ఒకనాడు చౌదరీ యమరకాంతులు కూర్చుండి, 'క్రొత్త పాఠశాల నెచట నిర్మింపవలెను? గ్రామమున పశువుల గట్టుకొనుటకైన స్థలములేకున్నది'. అనిచర్చించుకొనుచుండిరి. సలోనీ వానిసంవాదము నాలించుచు నిలచియుండెను. ఆకస్మికముగ నామె "నాఇంటిస్థలమేల తీసికోరాదు? ఇరువది బారలు ముందు, నిరువదిబారలు వెనుకను ఖాళీయున్నది. ఇంతస్థలముమీాపనికి చాలదా?" యని యడిగెను.

వారిరువురాశ్చర్యముతో సలోనీవంక చూడజొచ్చిరి.

"నీవెచ్చటనుందువు పిన్నీ?" యని యమరుడు ప్రశ్నించెను.

"ఉహుం! ఇల్లూ వాకిలీ నే నేమిచేసుకుంటాను బిడ్డా? నీగుడిసె లోనికి వచ్చి యేమూలనో పడియుంటే చాలదా?" అనెను.

ఆగూఢడ్ తనమనసులోనే గుణించుకొని. 'స్థలం చాలావుంది' అనెను.

అమరుడు తలయూచుచు 'పిన్నిస్థలము తీసికొనుట నాకిష్టము లేదు, మహంతులవారిని కలసికొని యూరి వెలుపట పాఠశాల నొకటి కట్టింపించెదను' అనెను.

సలోనీ విషాదగ్రస్తయై 'నాస్థలంలో నేదేనా దెయ్యముందా బాబూ?' అనెను.

చౌదరీ తీర్పునిచ్చి సందేహనివృత్తి గాంచివైచెను. పిన్నిస్థలము పాఠశాలనిమిత్తము స్వీకరింపబడును. అందే యమరునకొక గదినిర్మితమగును. పిన్ని యమరునిగుడిసె నాక్రమించుకొనవచ్చును. ఒకపార్శ్వమున నామె కాపురము చేయనగు' ననెను.

సలోనీ అంతకుముందెన్నడు ననుభవింపని యానంద మనుభవించెను. మున్ను తన కుటీరముముంగిట నెవ్వరైన పశువునుకట్టినను కయ్యములాడునది, పిల్లలు గోళీలాడుకొన బ్రియత్నించిన తిట్లకు చొరకొనునది, యగునావృద్ధవనిత నేడు తనపూర్వీకుల కాణాచిని దానముగావించి జన్మ సార్థకము గావించుకొనెను. ఇదియొకయసంగతమగుమాటయే. కాని కృపణుడుకూడ త్యాగమొనర్పజాలును. ఔను! వచ్చి సమకూర్చిన విత్తమునకు వాని దృష్టియందు యోగ్యమగు హేతువు కనబడినచో లోభియు దానమొసంగును.

వైళమనిర్మాణకార్యక్రమ మారంభమయ్యెను. ఇంటింటినుండి కలప, త్రాడు, పనివాండ్రు, ధనమువచ్చెను. ఒక్కనికిగూడ చెప్పనావశ్యకత లేకపోయెను. ఆపాఠశాల వారిదే. అందు వారిపిల్లలేవిద్యనేర్తురు. ఈయారేడు నెలలకాలములోనే కాసంత విద్యాప్రభావము వారియందు వ్యక్తమయ్యెను. పిల్లల ప్రవర్తనయం దిప్పటికే చాల సాధుత్వము పొడగట్టుచుండెను. వారు పూర్వముకన్న ననృతభాషణము తగ్గించిరి. బూతులు తక్కువయ్యెను. ఇంటిలోని వస్తువులదొంగిలించుట విరమించిరి. మునుపటంతటి మంకుతనమును జూపకుండిరి. ఏ పనియున్నను వేరుసంతసమున చేసివైచుచుండిరి. అట్టి సుఫలదాయకమగు పాఠశాలానిర్మాణమునకు దోడుపడుట కెవరు వెనుదీయరు?

ఫాల్గుణియందలి శీతలప్రభాతము శోణారుణరాగరంజితమై పర్వతసానువుల నాట్యక్రీడావినోదము గావించుచుండెను. అమరుడు సచ్ఛాత్రుడై గంగాస్రవంతిని గ్రుంకులిడి, గృహాభిముఖుండయ్యెను. కాని యింతయాలస్యమైనను నేడు పాఠశాలానిర్మాణమునకు పనివారెవ్వరును వచ్చియుండలేదు. కతమేమి? ఇతరదినములయందతడు స్నానమొనరించి మరలి రాకమున్నే పెక్కండ్రు పనిలో ప్రవేశించుచుండిరి. కాని నేడింత ప్రొద్దెక్కినను, వారిలో నొక్కనిజాడయులేదు. ఆతడచ్చెరువుతో నాలోచనానిమగ్నుడై నిరీక్షించుచుండెను.

ఇంతలో మున్నీ జలకలశమును శిరమున బూని వానిముందు వచ్చి నిలచెను. ఆప్రభాతసమయమున శీతలశోణారుణరాగచ్ఛవి యాామె లేగులాబీవన్నెముఖమండలముపై తాండవించుచుండెను.

అమరుడు చిరునవ్వుతో 'అటు చూడుము. ప్రభాతసమయ బాలభాస్కరుడు నిన్నెట్లు తదేకధ్యానముతో నుపలక్షించుచుండెనో' యనెను.

మున్నీ కలశము దింపుకొని, చేతబట్టుకొని, 'మరి నీవుకూర్చుండి చూచుచున్నావా?' అనెను. తిరుగ నొక్కక్షణికముండి, 'నీవీదినము లలో నూరియందు లేనట్లేయున్నది. పాఠశాల నిర్మించుట మొదలు పెట్టినప్పటినుండి నీ దర్శనమే దుర్లభమైపోయినది. మీకేమైన వెట్టి యెత్తినదా? యని భీతి యుదయించిన' దనెను.

'నేను దినమంతా ఇచట నేయుందును. కాని నీ వెచటనుందువో కనబడుట లేదు. నే డందరు నెచటికేనా పోయినారా? ఒక్కడూ రాలేదు.'

'ఊరిలో నెవరున్నారు?'

'అంతా యెక్కడికేనా పోయినారా?'

'వహావ్వా! నీకు తెలియనే తెలియదా? గతరాత్రి శిరోమణి పురపుబ్రాహ్మణులగోవు మరణించినది. కావున నీవాడవారెల్లరు వచటికి చనిరి. నేడింటింట మాంసము దొరుకును.'

అమరు డుఘ్ణ్నాసూచకభావముతో 'చచ్చినగోవుదా? మా యింటిలోనివారును తిందురు.' అనెను.

'ఏమి తెలియును? నే నెన్నడు చూచియుండలేదు. నీవును...' మున్నీ ముఖముచిట్లించుకొని, 'నే నావంకేనాచూడను.'

'వారికి చెప్పవా?'

'బోధించిన వినువారెవరు? అందులోనూ నేనుబోధిస్తే?'

అమరుని వంశక్రమానుగతైష్ణవసాంప్రదాయ మీాయసహ్యా పైశాచికకృత్యము సేవగించుకొనదొడగెను. అతని కిది ద్రోహ పుట్టించెను. ఆతడు స్పృశ్యతా స్పృశ్యతలు, జాతి మత భేదభావములును మనసునుండి దూరకృత మొనర్చుకొన జాలయుండెను. కాని యభాద్య వస్తుభోజనమువిషయమున నసూయమాత్రము వాని హృదయమున స్థిరముగ నాటుకొనియుండెను విశేషించి యీాపది పండ్రెండు మాసములనుండి మృతజంతు మాంసఖాదుల వేటనే కడుచుండెను.

'నేడు నేను భోజనముసేయను మున్నీ' అనెను.

'మీాకు నేను వేరే వంటచేసెదను'

'వద్దుమున్నీ! ఏయింట్ల నావస్తువు వండుకొందురో ఆయింట తినుట నావల్లకాదు.'

ఇంతలో కోలాహలము వినవచ్చుటయు, నమరుడు కన్నెత్తి చూడగా, పదిపండ్రెండుగురు మనుష్యులు వెదురుబొంగులతో కట్టిన మృతగోవుకళేబరము మోచుకొని వచ్చుచుండుట గానవచ్చెను.

ఎంత భీభత్సదృశ్యము! అమరు డచ్చట నిలువలేక పోయెను. గంగయొడ్డుకు పరుగెత్తి పోసాగెను.

మున్నీ 'పారిపోవుటచే నేమగును? తప్పనితోచిన వో పోయి వారికి బోధింపు' మనెను.

'నామాట నెవరు వింటారు మున్నీ?'

'నీమాట వినకపోతే యింకెవరిమాట వింటారులాలా!'

'ఎవ్వరూ వినకపోతేనో'?

'వినేవారుంటేనో? రా! కొంచెంపందెము వేతువా?'

'సరే. ఏమియొడ్డుదువు?'

'వినినచో నాకొక మంచిచీర తెచ్చి యివ్వవలె'

'వారునామాట మన్నింపకున్న నీవేమిచ్చెదవు?'

'ఒక గవ్వ'

ఇంతలో నాజనులగుంపును సమీపించెను. చౌదరీ సేనాపతి వలె నగ్రగసురుడై వారిని నడిపించుచుండెను. మున్నీ ముందునకేగి "తేవడమైతే తెస్తున్నారు. కాని లాలా పారిపోవుచున్నా"డనెను.

చౌదరీ కుతూహలముతో "ఎందుకు? ఏమైనది?" అని యడిగెను.

'ఈచచ్చినయావుసంగతి. మీచేతినీరైనా ముట్టననుచున్నాడు'

పయాగ్ రొమ్మువిఱుచుకొని 'వదరుకోసీ! మాచేతినీరు తాగకున్నంతమాత్రాన మేము తక్కువైపోము' అనెను.

కాశీ "నేటికి చాలాదినములకువెనుక మాంసములభించింది. దానికికూడా ఈబాధా?" అనెను.

చౌదరీ సమాధానపఱచునూహతో 'తుదకేమనును?' అని ప్రశ్నించెను.

మున్నీ యాగ్రహముతో "వెళ్ళియతనినే అడుగు. ఏవస్తువు నగ్రకులజులు తినరో దానిని మనమెందుకుతినవలె? ఇందుకనే ప్రజమనలను నీచులుగా నెన్నుదు"రనెను.

ఆవేశముతో పయాగ్ 'అయితే మన మేబ్రాహ్మణ పురోహితుల పదుమనైనా పెండ్లాడబోవుచున్నామా? బావనయ్యలవలె పరుల గుమ్మములయొద్ద ముష్టినెత్తుకోబోము. ఇది వారి వారి యాచారము' అనెను.

'జిహ్వాచాపల్యముకొఱకు పరులచేనీచులనిపించుకొనుటవేమంత ఘనకార్యము?' అని మున్నీ కసరికొట్టెను.

. గోకళేబరమచటనే దించివైచిరి. ఇరువురు, మువ్వురు కత్తులు తేబోయిరి. అమరు డచటనిలచి, మున్నీ వారిని వారించుచుండుట, వారామెపలుకులు పెడచెవిని బెట్టుచుండుట, వీక్షించుచుండెను. దమనమగునేమోయని ముఖము నవ్వలివంకకు త్రిప్పుకొనెను. అట్లు చేసిననుకూడ నా దృశ్యమతని కన్నులయెదుట కనిపించుచునే యుం

డెను. తనకు పాతికబాఱల దూరములో మాంసముకొఱకు గోవును తరిగివేయుచుండిరన్న సంగతి నతడెట్లు మరువగలడు? అతడు గంగా నదియొడ్డునకు పరుగెత్తిపోయెను.

అదిచూచి చౌదరీ చింతతో 'అతను నిజముగ గంగవంకకే పరుగెత్తుచున్నాడు. మిగుల నావేశముకలమనిషి. ఎందైనా మునిగి పోడుకదా?' అనెను.

పయాగ్ 'నీపని నీవు కానిమ్ము. మునిగిపోడు, గినిగిపోడు. ఎవనికీ ప్రాణములంత బరువులేవు' అనెను.

మున్నీ యతనివంక ముపదృష్టితో చూచుచు 'నీచులకు, నీచులుగానే మనగోరువారికిని ప్రాణములన్న తీపి. సిగ్గున్నవారు, పరుల ముందు తలవంచుకొని నిచ్చగింపనివారును, ఇట్టి విషయములలో ప్రాణములర్పింప వెనుదీయరు.

పయాగ్ "నీ వతనిపక్షము బాగావహించి పలుకుచున్నావు వదినే! ఏమన్నా పెళ్ళినిశ్చితమైనదా యేమి?' అని హేళనగ ప్రశ్నించెను.

మున్నీ గద్గదికస్వనమున 'తాతా! నీవీమాటలు వింటునేయున్నారుకదా? కాని నోరుమెదుపవు. నేనతనిని పెళ్ళాడితే మీకు వేళాకోళమా? కాక, నాకిట్టి యూహయే పుట్టెననన్నాపగల వారెవ్వరు? సరే. ఈసంగతీచూతును, ఇంట్లోకి మాంసమెట్లువచ్చునో? మాంసము తెచ్చుటముందు నాకుత్తుకపై కత్తి వ్రేటు పడవలెను.' అనెను.

మున్నీ వారిమధ్యనుండని, యాగోపుశవమునొద్ద కూర్చుండి, బెదరించుచు, "ఎవరు నరకుదురో నరకుడు. ఇదే కూర్చున్నాను" అనెను.

పయాగ్ కాతరుడగుచు, 'హత్యసేయుట, పొలం దున్నుట, తిండితినుటా?' అనెను.

మున్నీ 'మీ బోంట్లీ మీ సంఘమున కపయశము దెచ్చుచున్నారు పై పెచ్చు వరులెవరైన చెప్పినచో జగడమునకు సిద్ధము' అనెను.

గూఢడ్ చౌదరి గభీరవిచారనిమగ్నుడై నిలచియుండెను. నేటి ప్రపంచ వాతావరణస్థితి యెట్లులున్నదీ, గాలి యెట్లువీచుచున్నదీ దినియుండెను. అనేకపర్యాయములతడీ విషయమునుగూర్చి యమరకాంతునితో చర్చించియుండెను. గాంభీర్యముతో "సోదరులారా! ఇచ్చట నె యూరిజనులెల్లరు కూడియున్నారుకదా? చెప్పుడు. ఇప్పుడు మనము చేయతగిన దేమి?" యని యడిగెను.

ఒక విశాలోరస్కుడగు యువకుడు 'మీ నిర్ణయమే కర్తవ్యము. అదే యెల్లరకు సమ్మతము. మీరీగ్రామమున కెల్ల నాయకుల'ని వచించెను.

పయాగ్ తనతండ్రి విచలితుడగుటగాంచి, తిక్కనవారిని జీరి, "మీరంతా నిలబడి ఆర్చర్యంతో చూస్తూన్నా రేమిటి? మున్నీ చెయ్యి దొరకబుచ్చుకొని లాగివేయరేమి? నేను కత్తిపట్టునిలచి యున్నాను." అనెను.

మున్నీ క్రోధముతో "నామాంసము తింటేమాత్ర మేమిబాధ? అదీ మాంసమే కాదా?" అనెను.

ఎవ్వరును ముందుకు రాకుండుటచూచి, పయాగ్ స్వయముగ మున్నీని సమీపించి, చెయ్యిపట్టుకొని లాగివేయనుద్యుక్తుడగుటయు, కాశీ వానినొక్క తోపుతోసి నెట్టివైచి కన్నులెఱ్ఱచేసి, 'తమ్ముడా! ఈ మెయొడలపై చేయి వేసినచో హత్య జరుగును. ఇదే చెప్పివేయుచున్నాను. మనయింటిలోని కీగోమాంసపు వాసనకూడ వచ్చుటచూడ నేరవు వచ్చితివెట్లయితే మహావీరుడవయి' అనెను.

ఆవిశాల వక్షస్కుడగు యువకుడు మధ్యవర్తియై "చనిపోయిన గోవుమాంసమునందంతటి విశేషమేమున్నది. యింతమంది కొట్టుకు

చచ్చుటకు? గొయ్యితీసి మాంసము పాతిపెట్టివేయుడు. చర్మము నొలిచి తీసికొనుడు. ఇదే అమరుని యూహ. వాని యుపదేశము మన మనుసరించితిమేని మన ముద్ధరింపబడుదుము. ప్రపంచమెల్ల మనల నస్పృశ్యులని వాకొనుట కిదియే కారణము. మనము కల్లు, సారాయి త్రాగుదుము. మృతజంతుమాంసభక్షణ మొనర్తుము. చర్మములతో కృషి సల్పుదుము. ఇంతకుమించి మనయందు లోపమేమియున్నది? కల్లు సారాయిలు విడచిపెట్టినాము. మనము విడచుటేమి? జాలమే మనలను విడువచేసినది. మృతజంతుమాంసములో నేమంత ఘనత యున్నది? ఇక చర్మకారవృత్తియున్నది. అది దోషమని యెవ్వరును చెప్పజాలరు. ఒకవేళ చెడ్డదన్ననూ మనకు లక్ష్యము లేదు. చర్మములు శుభ్రము చేయుట, వాటి క్రయవిక్రయము దోషముకాదు.' అని పలికెను.

చౌదరీ యీ యువకుని సాదరదృష్టితో చూచుచు 'మీరెల్లరు భూరే పలుకులు విన్నారుకదా? మీయందఱి యభిమతము నిదేనా?' అని ప్రశ్నించెను.

భూరే 'కాదనువాడెవడైన నున్నచో చెప్పు' డనెను.

ఒక వృద్ధుడు 'ఒక్క నీవూ నేనూ మానినంతమాత్రమున నేమగును?

'జాతిఅంతా తింటూంటే?' అనెను.

భూరే "జాతిఅంతా తింటే జాతి నీచముగ నేప రిగణింపబడును. ఎవరిధర్మము వారికుండు" ననెను.

చౌదరీ భూరేను సమర్థించెను. "నీవు సరియైన మాట చెప్పినావు భూరే. పిల్లలచదువువిషయము తీసుకో. ఆదిలో నెవరైన తమ పిల్లలను పంపెడివారా? కాని ఎన్నడు మనపిల్లలు చదువుకొన మొదలిడిరో, తక్కినయూళ్ళపిల్లలును రాసాగిరి" అనెను,

కాశీ 'మృతకళేబరమాంసము తిననందుకు సంఘము మనలను దండింపదు. దీనికి బాధ్యత నాది. కాని, సాయంత్రమున కీవార్త నలు దిక్కులవ్యాపించును. అప్పుడు వారుకూడ నిదే చేయుదురు. అమరు డనిన నెంతగౌరవమున్నది! అతనిపలుకులు ఖండించుట కెవనికి శక్తి గలదు?' అనెను.

పయాగ్ ఇప్పుడిక తన పప్పుడకదని గ్రహించి, యధిక్షేపిం చుచు, 'ఇక స్త్రీలదే రాజ్యము, స్త్రీ చేయనేరని పనులగుదు' అనుచు కత్తి తీసికొని యింటికి వెడలిపోయెను.

చౌదరీ గంగాతటమునకేగి, 'ఇందేల నిలచియున్నావు సోదరా? ఇంటికి పద! జగడమంతా తీరిపోయిన' దని చెప్పెను.

అమరుడు గాఢచింతానిమగ్నుడై యుండెను. ఈపలుకులు వాని చెవిని బడలేదు. చౌదరీ యింక కొంత సమీపమునకు జని, 'ఇచ్చట నెంతకాలము నిలచియుందువు' అని తిరుగ ప్రశ్నించెను.

'వలదు తాతా! నన్నిచ్చటనే యుండనిమ్ము. మీరచట మాం సము తినుచుందురు నేనది చూడలేను. మీకు తీక్షికయైన పిదప వత్తునుగాక' అనెను.

'కోడలు నీవు మాయింట నన్నముకూడ తినవనుచున్నది.'

'ఔను తాతా! ఈదినము తినను. నాకు వాంతియైపోవును.'

'కాని మాయింట నిత్యము నీపనియే జరుగుచుండును.'

'నాలుగైదుదినములలో నాకు సలవాటయిపోవును.'

'నీవు హృదయమున మమ్ము రాక్షసులుగ దలపోయుదువు కాబోలు'

అమరుడు గుండెపై చేయినిడికొని 'కాదు తాతా! మీయొద్ద రవంత నేర్చుకొనుటకును, మీకు సేవచేసి నాయుద్ధారణ గావించు కొనుటకును నేను వచ్చితిని. కాని ఇది వారివారి యాచారము. చీనా చాలా పెద్దదేశము. ఆదేశమున పెక్కురు బుద్ధభగవానునారాధింతురు.

వారిమతమున జంతుహత్య పాపము, కావున వారు మరణించిన జంతువులమాంసమే భుజింతురు. కుక్కలు, పిల్లులు, కుందేళ్లు వేనినికూడ వారు విడిచిపెట్టరు. ఆహేతువున వారు మనకంటె నీచులా? మనదేశమునకూడ బ్రాహ్మణులు, క్షత్రియులు మాంసమెంతమంది తినుటలేదు. జిహ్వాచాపల్యమున వారు జీవహత్య గావింతురు. మీరు వారికన్న నెన్నిమడుంగులో శ్రేష్ఠులు' అని చెప్పెను.

చౌదరీ నవ్వుచు, 'భాయీ! నీవు చాలబుద్ధిమంతుడవు. నిన్నెవ్వరూ గెలువలేరు. ఇక నిప్పుడెవ్వడూ మృతజంతుమాంసమును తినడు. మేమందరము నిదే నిశ్చయించితిమి. ఇదంతా కోడలి పనే. కాని చర్మములు పారవేయునక్కరలేదుకదా!' అనెను.

అమరుడు సంతసించి, 'అవసరములేదు తాతా! చర్మము లేటికి పారవైతురు? పాదరక్షలు చేయుట అన్నిటికన్న నుత్తమసేవ. కాని, వదినె చాలతగవు పెట్టినదా?' యని ప్రశ్నించెను.

చౌదరీ 'తగవు పెట్టుట మాత్రమే కాదు. ప్రాణము లర్పింప నుద్యుక్తురాలైనది. గోవుదగ్గర చతికిలబడి, 'కత్తి వేయుము. మొదటివేటు నాకంఠముపై పడగల' దనెను. పిదప కత్తి వేయుట కెవనికి శక్తిగలదు? అని చెప్పెను.

అమరకాంతుని హృదయ మొక్కపరి లంఘించి మున్నీపదముల వ్రాలి మోకరిల్లెను.

7వ ప్రకరణము

★

చాల నెలలు గడచెను. ఆగ్రామములో నెన్నడు తిరుగ మృతకళేబరమాంసము రాలేదు. ఆశ్చర్యకరమగు విషయమేమన, పరిసరగ్రామవాసులుకూడ మృతజంతుమాంసము తినుట మానివైచిరి. సదుద్యమమొకింత సంక్రామికము నగును.

అమరుడు నూతననిలయప్రవేశ మొనర్చెను. విద్యయెడ జనుల కాసక్తి గలిగెను. యువకులు, వృద్ధులుకూడవచ్చి పాఠశాలయందు చేరి యేదో కొంత నేర్చుకొనునంత రుచికలిగెను. అమరుని శిక్షా శైలి యాలోచనాత్మకమైయుండెను. అన్యదేశముల సామాజిక, రాజ నైతికవృత్తాంతము, నవనవానిష్కృతి, క్రొత్త క్రొత్త యోచనలు, వానిముఖ్యవిషయములు. దేశదేశాంతరముల యాచార వ్యవహార ములు, మర్యాదలు, నభ్యాసములు, వీనినిగురించిన కథలు శ్రోతలెల్లరు నుత్సుకతతో వినుచుందురు. నిరక్షరకుక్షులగు నీఛాత్రులు *జటిల సామాజికసిద్ధాంతము నెంతసులభముగ గ్రహింతురో చూచి యమర కాంతున కప్పుడప్పుడు విస్మయము కలుగుచుండును. పల్లెలందెల్లెడ నొక నూతన జీవనస్రోతస్సు ప్రవహించుచున్నట్లుండెను. స్పృశ్యత, స్పర్శనములకెంతో లోపము కలిగెను. అంటుముట్టుల దోసము లడు గంటె., పరిసరగ్రామములందలి యగ్రజాతులవారు నీ గ్రామమునకు రాకపోకలు సలుపజొచ్చిరి.

పవలెల్ల కష్టించినపిదప నమరకాంతు డొకయాఖ్యాయికను కేలగొని, చదువ నుపక్రమించెను. కొంతసేపటికి మున్నీవచ్చి నిల్చెను. అమరుడు చదువునందే మునిగియుండుటచేత నామెవచ్చిన సంగతి వానికి తెలియకుండెను. ఏవిధానము విశ్వమంతటెనిగాని వెదకినను గానరాదో, ఏది తలంచిన నేటికిని గర్వవశమున మనకంఠములునిక్కు చుండునో, యట్టి బలివిధానము! ప్రాణముల నెవ్వరైన నింత తుచ్ఛ ములుగ చూడజాలిరా! కులమర్యాదారక్షణార్థమీ దృశయలౌకికా దర్శమెచటనైన లభింపగలదా? నేటికాలపు బుద్ధివాద మావీరమాత లపై నెంత నిందయైన విసరుగాక! మనభక్తి వారి చరణసరోజములు సన్నిధానమున సర్వదా వినతులొనరించుచుండును.

మున్నీ సవ్వడిసేయక నిలచి, యమరుని దిలకించుచుండెను ఒకసంవత్సరమువరకు పూర్వమామె హృదయాకాశమున విహంగమము

పడుపున నెగయజొచ్చిన మేహాశకలము నేడాకసమంతటిని సంపూర్ణముగ నావరించెను. గతించిన జ్వాలయందు శుష్కించిన కాంక్షలీ శీతలచ్ఛాయలలో పునరుజ్జీవములై హరితవర్ణవిరంజితము లయ్యెను. ఆశుష్కజీవన ముద్యానవనము వసంతమున నవ్యసౌరభ, వికాస భరితమై వినూత్నకళాశోభితము కాసాగెను.

అన్న్యాల కామెయుఅదర దుప్రి వంట కావింతురు. అమరున కామె తనచేతులతో వంట సేయును; వాపమతడు వారెట్టివి పెట్టినా నాగొట్టలే తిన్నుచుండును; కాని యీాపట్లెటూరిపశుచులు దళసరిరొట్టెలు బొగ్గులయందు కాల్చి వాని కిడుచుండురని, అమరు డామె కేకార్యమైన నియోగించిన నామె ముఖమండలమున నానందజ్యోతి ప్రకాశింప జొచ్చును. ఆమె యొకనూతన స్వర్గము నిర్మించుకొనుచు, నేదో యొక నవ్యసుఖస్వప్నములను గనుచుండును.

ఒకదివసమున సలోనీ మందస్మిత వదనయై, 'అమరభయ్యా! నీయదృష్టముచేతనే యిచటికి వచ్చినాడు మున్నీ! ఇక నీ దినములు మారగలవనెను.

మున్నీ తనహస్తమును పిడికిట బిగియబట్టినట్లెంచుకొనుచు, 'ఏమి మాట్లాడుచున్నావు పిన్నీ? అతనెక్కడ, నేనెక్కడ? నాకంటె నెన్నేడులో చిన్నవాడై యుండును కాని ఎంతవిద్వాంసుడు! ఎంత చతురుడు! నేను వానిపాదరక్షలకైన సరిరాను' అనెను.

'అదంతా సత్యమే కాని నీపరిభావమతని నాకర్షించినది. నేనది కనిపెట్టితిని. మోమోటమి కలవానివలె కనబడును. నేను చెప్పలేను. కాని, నీవు వానిమనసులో స్థావర మేర్పరచుకున్నావు. ఇది నానమ్మకము. ఇంతమాత్రము గ్రహింపలేనా? నే నాతని సిగ్గును పోగొట్టవలెను' అని పిన్ని పలికెను.

పులకితయగుచు మున్నీ 'నీయాశీర్వాదమున్నచో పిన్నీ! నా మనోరథమును ఫలింపగల' దనెను.

ఒకింతకాలము మున్నీ వానివంక చూచుచునిలచి, వాని మంచము గదిబయటకి తెచ్చెను. అమరునిధ్యానము చెదిరెను. 'అటులుండనీ మున్నీ! నేనిప్పుడే పక్కవైచుకొనెదను. నీవింతగా నన్ను గారము చేసినచో నేను సోమరినైపోవుదును. రమ్ము మున్నీ! నీకు హైందవ నారీమణుల గాథలు వినపింతును.'

"ఏమేనా కథయా?"

"కాదు. యదార్థమగు చరిత్రియే"

అమరుడు ముసల్మానుల జైత్రయాత్రలు, క్షత్రియాంగనల శరణాగతులు, రసపుత్రవీరుల శౌర్యోత్సాహములు, వీటిచర్చ సలుపుచు 'ఆస్త్రీలకగ్నిప్రవేశమొనర్చి, మరణించుట సమ్మతమేకాని, పరపురుషుల దృష్టిబడుట యసమ్మతము. గౌరవ సంరక్షణార్థమై వారాత్మహత్య యొనర్చుకొనెడివారు. మనస్త్రీలకట్టి మహత్తరమైన యాదర్శముండెడిది. నేటి యూరపునందలి స్త్రీల యాదర్శమెట్టిది? జర్మను సైనికులు ఫరాసుదేశము నాక్రమింప, పురమెల్ల పురుష విహీనము కాగా, ఫరాసు దేశస్త్రీలు, జర్మను సేనానాయకులతోను, సైనికులతోడను, ప్రేమక్రీడల దేలనారంభించిరి.' అని చెప్పెను.

మున్నీ యసహ్యించుకొనుచు 'వారంతా కడుచంచలలు. కాని రసపుత్రాంగనలు సజీవముగ నెల్లగ్ని ప్రవేశమొనర్చెడివారు? అని ప్రశ్నించెను.

అమరుడు పుస్తకమును మూసివేయుచు 'చాలకష్టము మున్నీ! ఇచట కాసంతనిప్పు తగిలినచో విలవిల వేతురు కాని, వారట్లుకాదు. ప్రపంచమంతయు వారినామములకు వినతిమొనర్తురు. నేనీకథలను చదువుసమయములయందు నారోమములు గగుర్పొడుచును. ఏపవిత్రస్థలముల నాస్త్రీలు తమచితులజేర్చిరో? యాస్థలమందలి భస్మమును శిరసున ధరింపవలెననియు, కనులకద్దుకొనవలెననియు, నచ్చట మరణింపవలెననియు నాకభిలాషజనించుచుండును.' అని చెప్పెను.

మున్నీ ఏదో విచారమగ్నయై క్రిందికిచూచుచు నిలచియుండెను.

అమరుడు మరలచెప్పసాగెను 'ఒకొ్కక తరుణములయందు, పురుషులను, సాంసారిక మాయామోహ విముక్తులనొనరింపనెంచి స్త్రీలు సమరమునకుముందే యగ్నిప్రవేశమొనరించుటయు నుండెడిది. మనుష్యులకు ప్రాణములపై నెంత మమతయున్న, వృద్ధులు సైతము మరణింపనొల్లరు, నానాకష్టములు సహించియు, మనము బతుకుదుము మహామహా ఋషిపుంగవులు సైతము జీవితముపై గల మోహమును త్యజింపజాలరు. కాని యాస్త్రీరత్నములకు జీవితమొక వినోదమువలె నుండెను. మున్నీ యప్పటికిని మౌనముదాల్చి నిలచియుండెను. ఆమె యంతరంగమున నేదియో దుస్సహవేదన కలిగినట్లు మొగమునందలి కళ క్షీణించెను.

అమరుడు కంగారుపడి 'ఒంటెయందేలున్నది మున్నీ. ముఖము పసివాడినదేల?' అని ప్రశ్నించెను.

మున్నీ క్షీణమందహాసము నొనర్చుచు 'నన్నడుగుదువా? నాకేమిజరిగెనా?' అని ప్రశ్నించెను.

'సంగతేమి? నాకడ దాపురమేల?'

'లేదు. ఏమీలేదు'

ఒక నిముషము గడచినపిదప నామె 'నేడు నాకధనీకు వినిపించె దను. విందువా?' యనెను.

అమరుడు 'చాలసంతోషముతో అనేకసార్లు నిన్నడిగియుంటిని, కాని నీవు చెప్పలేదు' అనెను.

'నిన్ను చూచి నే నడలుచుంటిని. నన్ను నీచురాలని, యింక నేమేమో యనియు ననుకొనగలవు.'

అమరుడుకుద్విగ్నుడైనయట్లు 'సరే! మంచిమాటే, చెప్పుము! నే నెటువంటివాడనో నట్లే యుందును. నీవు యత్నించినంతమాత్రమున నన్ను మార్పజాలవు.' అనెను.

మున్నీ పరాజితమై 'నీవు రవ్వంతమాటకు నలుగుచుందువు లాలా! స్త్రీతో నీకెవ్వడూ పడదు. సరే విను! నీమనసుకెట్లు తోస్తే అట్లే భావింపుము.

నేను కాశీనుండి బయలుదేరునప్పుడు నాకు కొంతకాలమువరకు స్మృతిలేదు; ఎచ్చటికేగుచుంటినో, ఎందుకు పోవుచుంటినో, ఎందుండి పోవుచుంటినో, గుర్తులేకుండెను. మరల నేడువజొచ్చితిని. నాభర్తపై గలమోహము హృదయమున సాగరమువలె నుప్పొంగ దొడగెను. అందు నేను మునుగుచు, తేలుచునుంటిని. అప్పుడు నేనేదో కోల్పోయి వచ్చివేయుచుంటినను భావన కలిగెను. నాబిడ్డడు నా యుత్సాగమునకు నుత్సహించుచున్నట్లు తోచెను. అట్టి మోహమింతవరకు నెన్నడు నాహృదిని జాగరితము కాలేదు. వానిని స్మరింపజొచ్చితిని. వానినవ్వు, యేడ్పు, తొక్కుపలుకులు, తప్పటడుగులు, వాని ననువయింపజాబిల్లిని చూపుట, నిదురబుచ్చ జోలలుపాడుటాది విషయము లొక్కటొక్కటియే జ్ఞప్తికి వచ్చుచుండెను. ఆచిన్నిసంసారమెంత సుఖప్రదమైయుండెడిది? ఆ రతనమును నాయొడియందుంచుకొని ప్రపంచమునగల సంపత్తిని కాలదన్నినట్లు ప్రసన్నురాలనగుచుంటిని. ఆసుఖమునకు బదులు స్వర్గసుఖమునైన నొల్లను. ఎదలోని కోర్కెలెల్ల నాయీవత్సయందు ప్రభవించియున్నట్లు తోచెడిది. నా శిథిలకుటీరము, నాజీర్ణవసనము, నా నగ్ననిరీక్షణ, దారిద్ర్యచింత, ఋణపణములబాధ, యిత్యాదులెల్ల ముళ్లుగల పువ్వులయ్యెను. నాకుగల యేకైక కాంక్ష నాబాలకున కెట్టి యనిష్టము వాటిల్లకుండుగాత' మని నేనట్టిపాపను విడచి యెందేగుచుంటినో తెలియదు. నాచిత్తముద్భ్రమితమైపోయెను. మనసునస్మృతి యెల్ల కన్నులయెదుట పరులిడుచున్న బాటప్రక్క వృక్షములన్ని నన్ననుసరించి పరువెత్తుచున్నట్లు తోచుచుండెను. కడకు నేను ముందున కడుగిడ నోపకుంటిని ప్రపంచము పరిహసించిన పరిహసింపనీ. బంధువర్గము బహిష్కరించిన బహిష్కరింపనీ, నేను నా చిట్టిపాపను

వదలిపోను. కూలి నాలి చేసియైన పొట్ట పోసికొనగలను. నాకన్న బాబును నాకన్నులార చూచుకొనుచు బ్రతికెదను. వానిని నాకౌగిటి నుండి లాగుకొనువాడెవ్వడు? నేను వారికొరకే వచ్చితిని. వానిని నా రక్తముతో నుత్పన్నము గావించితిని. నా క్షీరములిచ్చి పోషించి తిని. వాడు నాధనము. వానిపై నొరులెవ్వరికి నధికారము లేదు.

లక్నోలో బండి దిగితిని. తిరుగుబండిలో కాశీ వచ్చివేయ నిశ్చ యించుకొంటిని. జరుగవలసిన దేదో జరుగును!

నే నెంతవరకు ప్లాటుఫారముపై నిలుచియుంటినో యెరుగను. విద్యుద్దీప మాలాపరంపరలచే శకటవిరామస్థలము దేదీప్యమానమై యుండెను. పదేపదే కూలీలను 'కాశీబండి వచ్చు నెప్పుడని యడుగు చుంటిని. పదిగంటలకని తెలిసెను. నేను నావస్తువులు సర్దుకొంటిని. మనసు తొట్రుపడసాగెను. బండి వచ్చివేసెను. ప్రయాణీకు లెక్కు చుండిరి. కూలివాడు వచ్చి, 'సామాను స్త్రీలబండిలో పెట్టుదునా పురుషులబండిలోనా?' యని ప్రశ్నించెను.

నానోటినుండి శబ్దము వెలువడదయ్యెను.

కూలి నాముఖము వంక చూచుచు 'ఆడువారిబండిలో వేయనా?' యని యడిగెను

నేను కలతపడి 'ననీబండిలో పయనింప' నంటిని.

'ఇక రెండవబండి పగలు పదిగంటలకు వచ్చు'నని వాడు చెప్పెను.

'సరే! నేను దానియందే పోయెదను' అంటిని.

'అట్లయిన సామాను బయటికి తీసికొనిపోనా? లేక సత్రము లోనికా?'

'సత్రములోనికి'

అమరుడు 'నీవాబండిలో నేటికి పోనైతివి?' అని పృచ్ఛచేసెను.

మున్నీ గద్గదికస్వనముతో 'నామనసులో నేమి పుట్టెనో తెలి కాలుసేతు లెవ్వరోకట్టి వేసినట్లయ్యెను. నేనెద్దియో గోహత్య

సేయబోవుచున్నట్లడుగు సాగలేదు. ఈకుష్ఠహస్తములతో నా చిన్ని పాపనెట్లెత్తుకొనగల్గుదును? నాకు నాపతిపై కోపము వచ్చుచుండెను. ఆయన నావెంట నేటికి రాలేదు! వారికి నాచింతయే యున్నచో నన్నేటికొంటరిగా రానిచ్చును? ఆతడు నీబండిలోనే వచ్చియుండును. వాని కిష్టము లేనప్పుడు నేనును పోను. ఇవిగాక యిక నేయే సంగతులు స్మరణకువచ్చి నన్నవరోధించినవో చెప్పజాలను. నేను సత్రము నందు హతాశనై కూర్చుంటిని. ఇంతలో నొకపురుషుడువచ్చి జంబుకానా పరచి, తనభార్యతో నాసమీపమున కూర్చుండెను. ఆ స్త్రీ సందిట నొక యేడాదివయసుగల బాలుడుండెను. ఆపసికందువు కడు సుందరుడు. కందగెడ్డవంటి శరీరము. ఆళువచిప్పలబోలు కన్నులు, వెన్నవంటి మృదులాంగకములు. తన్మయురాలనై వానిని చూచుచు, 'స్వపర' చింతల విస్మరించితిని. వాడు నాతనయుడే యనిపించెను. ఆ బిడ్డతల్లి యుత్సంగమును విడచి మెల్లమెల్ల ప్రాకుచు నావంకకు వచ్చెను. నేను మరొకవంక కేగితిని. తిరుగ నాపిల్లవాడు నావంకకు జరిగెను. నేనును దూరముగ జరిగితిని. ఆబిడ్డ నేను తన్ననాదరణ చేసితినని భావించి యేడువసాగెను. అప్పటికిని నేను వాని దగ్గరకు పోలేదు. బాలుడు మారాము పెట్టసాగెను. మాటిమాటికి నావంకకు చేతులు చాచుచుండెను. కాని నేను దూరముగ నిలచియుంటిని. నా చేతులు నరకివేయబడినట్లు తోచెను. నాయీ పాడుచేతులాబాలునంటి నంతమాత్రమున నాబంగరుబొమ్మవంటి బాలున కేదేని యరిష్టము సంభవించునని, వానినుండి యేదో యెగురుపోవునని తోచుచుండెను.

ఆ వనిత, 'బిడ్డను కొండెమెత్తుకొను మమ్మా! నీవేమో పారిపోవుచున్నావు. తన్నెవరు ప్రేమింతురో వారియొద్ద కీయభాగ్యుడు వెళ్ళడు. ఎవరిముఖము నవ్వులికి త్రిప్పుకొందురో వారివంకకు పరుగెత్తును' అనెను.

బాబూజీ! ఈపలుకులు నాహృదయము నెట్లు వేధించెనో చెప్ప జాలను' నేను కళంకినని, పాపినని, నేను స్పృశించిన ననిష్టమగునని దెలుపనోర్తువా? అది తెలిసిన నామె యాశిశువు నెత్తుకొననిచ్చునా?

నేను దరిజేరి, శిశువును స్నేహభరితాక్షములతో వీక్షించుచు, వాని నెత్తుకొన కరములు సాచితిని. అంతలో శిశు వేదో భయానక దృశ్యము జూచినవానివలెగిది కెవ్వునఁనార్చి తల్లివంకకు పరుగిడెను. ఆలో చించిన నిప్పుడు బోధపడును. అది బాలురబాల్య ప్రకృతియని. కాని నేను సిగ్గుపడిపోతిని.

ఆతల్లి పిల్లవానిని 'ఇప్పుడు పోవేమిరా? పిలుచుచున్నదికదా?' యని 'ఎక్కడికి వెళ్ళెదవు చెల్లెలా?' యని నన్నడిగెను. హరద్వార మునకని చెప్పితిని. ఆదంపతులు హరద్వారమునకే పోవుచుండిరి. బండి తప్పిపోయినందున నిలచిపోయిరి. వారికిల్లువాకిలి గలదు. వెను కకు తిరిగిపోవాల్లనుండిరి. హరద్వారమువరకు తోడుండును కదాయని సంతసించితిని. కాని బాలుడు మరల నాదిక్కునకు రాలేదు.

కొంతకాలమున కాదంపతులిరువురు నిద్రించిరి. తల్లి నంటిపెట్టు కొని యున్నబిడ్డడును నిద్రించుచుండెను. నా కాబాలకు నెత్తుకొని లాలింపవలెనని, ముద్దువెట్టుకొనవలెనని ప్రబలమగు నిచ్ఛ జనించె గాని బిడ్డ లేచియేడ్చునో, తల్లి యేమనుకొనునో యనుభీతి గరచ జొచ్చెను. ఆశిశువుయొక్క వికసితవదనారవిందము ప్రియశశి వాడే మధురస్వప్నములో గాంచి నవ్వుచుండబోలును చూచి నామనసును పట్టజాలనైతిని. నిదురించువానిని నాయక్కున జేర్చుకొంటిని కాని, మరుక్షణము చైతన్యముకలిగి, వానిని యథారీతిని పరుండబెట్టివేసితిని. ఆక్షణికమాత్రపు ప్రేమయందెంత యానందముండెను! నా పుత్రుడే యాయాకృతిని జొని నాయొద్దకు వచ్చినాడనిపించెను.

ఆస్త్రీ చాల కఠినహృదయురాలు. మాటిమాటికిని యాముద్దు బిడ్డ నదలించును. అప్పుడప్పుడు కొట్టుచుండును. ఆ సమయములో నా

కీమెను కసరికొట్టవలెనని బుద్ధి జనించుచుండును. తల్లి తనవత్సపై నాగ్రహముచూపుట నాకిదియే మొదటి యనుభవము.

మరుసటియుదయమున హరద్వారము పోవుబండి నెక్కుట తోడనే శిశువు నావశమైపోయెను. నేనిప్పుడు మీతో నేమిచెప్పుదును బాబూజీ! నాస్థనముల పాలు చేపజొచ్చెను. తల్లికిబాధకూడ తప్పించి వైచితిని.

హరద్వారమున మేమొక ధర్మశాలయందు విడిసితిమి. ఆశిశువు మోహజాలముల సింధింపబడిన నే నాదంపతుల వెంటతిరుగుచుంటిని. పిల్లవాని మలమూత్రములు కడుగుట, పాలు గుడుపుట, యాడించుట, నాపనియయ్యెను. తల్లికి విడుదలయయ్యెను. నేను వానిసేవయందే మగ్నురాలనైతిని. ఆదేవి యెంతపోమరి, గర్విష్ఠియునో, యామె భర్త యంత సచ్ఛీలుడు, దయాళువును. అతడు నావంక నెన్నడు కన్నెత్తి చూడనైనలేదు. గదిలో నే నొంటిరిగ నున్నచో లోనికి రాడు. ఇంచుమించు నతని స్వభావము మీ దానివంటిదే. ఆయనను చూచి నాకు దయగల్గుచుండెడిది. ఆకర్కోటకురాలితో నాతనిజీవితము మార్జాలపునఖముల జిక్కిన మూషికమువిధమున గడచుచుండెను. ఆమె వానిని తడవతడవకు నిదిల్చికొట్టును. ఆతడు లజ్జించుచుండును.

ఒకపక్షము గడచిపోయెను ఆస్త్రీ యింటికి తరలిపోవుదమనెను ఆమెభర్త యిచటనే మరికొన్నినాళ్లు గడుప నిచ్ఛగించుచుండెను. ఈవిషయమై వివాదఘటిల్లెను. నేను ప్రాంగణమున బాలకునెత్తుకొని నిలబడియుంటిని. ఆసతి కుద్ధురాలై 'మీరుంటే వుండండి! నేను వెళ్ళి పోతాను మీకింటిదృష్టి లేద' నెను.

ఆమెపతి బెదరుచు, బెదరుచు 'ఇంక నైదారుదినము లిచట యుండిన నష్టమేమున్నది? నాకు నా దేహస్థితినిగూర్చి చింతచేతనే మీ రిచ్చట నున్నారా? నిజము చెప్పండి'

'అయితే ఎందుకు వచ్చినాము?'

'వచ్చుట ఎందుకువచ్చినా, నా ఆరోగ్యమునుగూర్చి కాదు మీరచట నుండగోరుట. ఈతీరుతీయములు మీ దుస్స్వభావమెరుగని వారికడ్డుపరికివచ్చును. మీనిలువెల్ల యెరుగుదును. మీరిచట నుండ దలచుట విహారముకొరకు, క్రీడకోసమును ..'

భర్త చేతులుజోడించి 'సరే! ఇక చాలు! నాకు కళంకము తెచ్చిపెట్టకు. నేడే బయలుదేరుదును లెమ్ము!' అని మనవి చేసెను.

ఆదేవి యింత చౌకగ విజయము చేకూరుటచే ప్రసన్నురాలు కాలేదు. ఆమె తనమనోవ్యథ నింకను పూర్తిగ వెడలగ్రక్క లేదు.

'ఔను. బయలుదేరుదురు. ఏల బయలుదేరరు? అదే మీ కోరిక. ఇక్కడనుంటే డబ్బు ఖర్చయిపోదామరి? తీసుకొనివెళ్ళి యా నరకకూపములో పడవేయండి. ఎవరు చచ్చినా బ్రతికినా మీకేమి? ఒకతెపోతే ఇంకొకర్తు వస్తుంది. నవనవలారత్నము. మీయదృష్టమే యదృష్టము! దేవుడు నన్ను తీసుకునేనాపోడు! ఈపీడ మీకు వదలు టకు' అనెను.

అమరకాంతుడు 'ఆత డేదేని చిలిపిచేష్ట చేసెనా? లేక ఆమెది మిథ్యారోపణయేనా' యని ప్రశ్నించెను.

మున్నీముఖము నావలివైపునకు దిప్పుకొని చిరునగవుతో, 'లాలా! నీబుద్ధి చాలా మందబుద్ధి. ఆపిశాచి నాపై నారోపణచేసినది. పాప మతడామె యేమనునోయని సగము చచ్చియుండెను. వినతి చేసెను. ప్రార్థించెను. కాని యామె యెంతటికిని సమాధానపడ లేదు.

ఆయువిద భర్తను క్రీగంటిచూచుచు, 'భగవంతుడు నాకూ కళ్ళిచ్చినాడు. గుడ్డిదాన్ని కాదు. నేనింట్లోపడి యేడుస్తుంటాను. మీరు బయట విలాసముగ ననుచితవ్యాపారములు సాగించుచుందురు. ఉబుసుపోక కేదో వ్యాపారముండవద్దా?' అనెను.

క్రమశః నాకీరహస్యము బోధపడజొచ్చినది. వెంటనే యామె ముఖము తగులబెట్టవలెనని తోచినది. నేను నీయొద్ద నేమీ దాచుట

లేదు లాలా! నేనాతనివంక నెన్నడు తేఱిపాఱచూడనైనలేదు. కాని యాభూతిము నాపై నిర్హేతుకముగ నిందమోపినది. ఆతనివ్యంగమో టమింపగానిచో నే నాదయ్యపు స్వభావమును చేసియుందును. సూది గుచ్చినచోట నాగేటికర్రు గుచ్చసాగినది.'

తుదకామెభర్తకును కోపమువచ్చెను.

'నీపలుకులు శుద్ధయసత్యములు. వట్టికల్లలు' అనె నతడు.

'నే నబద్ధము లాడుచున్నానా'

'ఔను! వట్టిఅబద్ధములు.'

'మీపిల్లవానిమీద నొట్టుపెట్టుకొనుడు'

నేనప్పుడు మిన్నకయుండవలసినదే కాని యన్యాయము చూచి సహింపనేరని నామన సెట్లూరకుండనిచ్చును? నాముఖము క్రోధముచే కందిపోయెను. నే నామెయెదుటికి జని, 'చాలునమ్మా! ఊరుకో! లేనిచో మాటదక్కదు. నే నూరకున్నకొలదీ నీవు నెత్తెకుచున్నావు నీవేమో దొడ్డదానవని పెద్దమనిషివని యెంచి మిన్నకొనుంటిని. నీవిట్టి దానవని తెలిసియున్నచో నీ నీడనుండి కూడ దూరముగ తొలగి పోయెడిదానను. నేను కులటనుగాను. అనాథనుకాను. నీదయకల్మి, నాకును పతియు, పుత్రుడునున్నారు. కర్మవిలాసకారణమున నేనిచట నేకాకిగనున్నాను. నీభర్త నాపతికాళ్లు కడుగుటకైన నర్హుడు కాడని నా విశ్వాసము. నేను నా స్వామిని పిలిపింతును. నీవే చూతువుగాని ఇక నేటికి చాలు. రేపటిదాక నిలుపుము.

ఇంకను నానోటిమాట పూర్తియవకమున్నే నాభర్త తనయు నెత్తుకొని, యంగణముననిలచి, నన్ను చూచినంతనే చటుకున నా వంకకువచ్చెను నే నతనిని చూచుటతోడనే సింగమును చూచినంత గాబరాపడి, తటాలున గదిలోదూరి తలుపుమూసికొంటిని. గుండెదడ దడలాడుచుండెను. కాని తలుపుసందులోనుండి చూచుచునేయుంటిని. నాస్వామి తనముఖమును సంబాళించుకొనెను. శిరోజములపై ధూళి

గ్రిమ్మియుండెను. వీపున కంబళి, మూటయుండెను. చేతనొక కర్ర పట్టుకొని యాశ్చర్యవివశుడై నిలచియుండెను.

అవర్తకుడు నాపతిని సమీపించి 'మీరామె భర్తకాబోలు! సమయమునకు వచ్చినారు. మేమిప్పుడే మీవిషయమై ప్రసంగించు చుంటిమి. రండు! మూట ముల్లెనిచట పెట్టుడు. కాని మా చెల్లెలులోని కేటికి పారిపోయినది? ఈపొరుగూరిలో చాలేమి?' అనెను.

నీవు నాస్వామిని చూచియేయుంటివికదా లాలా? ఆమెభర్త నాపతిముందు ఆబోతుసమక్షమున నా పెద్దువలెనుండెను.

నాపతి యతనికి బదులు చెప్పలేదు. నేనున్నగదితలుపును సమీపించి, 'మున్నీ! ఇదేమి యన్యాయము? మూడునాళ్ళనుండి నీకొరకన్వేషించుచుంటిని. నేటికి దొరకితివి. కాని, లోనికిపోయి కూర్చుంటి వేటికి? దేవునిముఖముచూచి, తలుపు తెఱచి, నాదుఃఖకధనము నాలింపుము. పిదప నీయిచ్చవచ్చినట్లు సేతువుగాని' అనెను.

నా కనుకొలకులనుండి జలజల నశ్రులు రాలసాగెను. కవాటము తెఱచి, నా తనయుని బిగియార గౌగలించుకొన మనసు తొందర పెట్టజొచ్చెను.

కాని చిత్తమేమూలలనుండియో 'జాగ్రత్త! పిల్లవాని నెత్తుకొందు వేని' యని వారించుచున్నట్లయ్యెను. పిపాసార్తుడు జలకలశమును గాంచి లంఘింప, నెవరో యీజలము మిథ్యయని పలికినట్లు తోచెను. మనస్సు 'భర్తననాదరణ సేయకు! ఈశ్వరకల్పితమగుపత్నీ, మాతల బంధనము తెంచుకొన నెవరికైన సాధ్యమా?' యని ప్రబోధించుచుండెను. చిత్తము 'నేడు నీవు పతిని పతియని, పుత్రుని పుత్రుడని, వాకొనజాలవు. క్షణికమోహావేశమున బడిపోయితి వేని వారిరువురకు గొప్ప మచ్చ దెచ్చిపెట్టుదువు' అని చెప్పుచుండెను.

నేను తలుపు విడచిపెట్టివెచి నిలబడితిని.

పాపడు తనచిన్నిచేతులతో తలుపును దీయుమని చెప్పుటకు యత్నించుచుండెను. 'తలుపు తీయు' మని.

ఆశిశుభాషణము లెంత మధురములు! సబ్బతయందేదేని యను మానముకలిగి భీతి యుదయించిన, దానిని తొలగించుకొనుటకు మనము గానము సేయసాగి, మనశబ్దమునే మనకు సహాయమని భావించుకొని తృప్తినొందు వడువున, నాయుబుకుచున్న ప్రేమను నేనాసమయమున నణచుకొన ప్రయత్నించుచు, మీరెందుకు నావెంట బడినారు? నేను మరణించితినని యేలభావింపరు? సపుత్రులై యుండికూడ మీచిత్త మింతకష్టము సహింపలేదా? ఒక తుచ్ఛనారికొరకు మీరు మీకుల మర్యాదను గంగపాలొనరింతురా? వెళ్ళి మరల పెండ్లిచేసికొనుచు, బాలుని పోషించుకొనుడు. ఈజీవితమున మనకిక సంబంధము లేదు. ముందుజన్మలో మీరే నాకు తిరిగి లభింతురుగాక యని వేడుదును. మీరు నాదృఢసంకల్పము నేటికి భగ్నము సేతురు? నా హృదయము నేటికి మోహములో బడవైతురు? పతితను గూడి మీరు సుఖింప జాలరు. నాయెడ దయజూపుడు. నేడే వెడలిపొండు. అట్లొనర్పరేని విషపానము జేసివైతును' అని చెప్పివైచితిని.

నాస్వామి నన్ను కరుణార్ధముతో 'నేను నీకొరకు నాకుల గౌరవము, బంధుకోటి, నన్నింటిని విడచివేతును. నాకెవరిలక్ష్యమును లేదు. ఇల్లు తగులబడిపోయినను నాకు చింతలేదు' నిన్ను వెంటగొని పోనైన పోయెదను, లేక యిచట గంగలో పడిపోవనైన పడిపోయె దను. నీవు నావెంట రానిచో పిల్లవాని నిచ్చట నీకప్పగించి పోయెదను. వానిని పెంచుకో, చంపుకో! నేను నీదరి కిక నెన్నడును రాను. ఎన్న డైన నాస్మృతిగలిగిన దోసెడు నీళ్ళు వదలుము' అని చెప్పెను.

నేనెట్టిపెద్దసంకటములో పడియుంటినో యూహింపుము లాలా! నాభర్తకు వాక్యసంపత్తికి లోటులేదని నే నెరుగుదును. ప్రాణముల నాతడెంత తుచ్ఛములుగ గణించుచుండునో నాకు తెలియును. ఐనను

నాగుండె రాయి చేసికొని, 'మీరు బాలు నిచటవదలివెళ్ళినచో వాని హత్యకు మీరే బాధ్యులు కాగలరు. ఏలనన, నేను వాని దుర్గతి నాలోకించుటకు జీవించియుండ నేరను. వీని పోషణభారము మీయది. మీకర్తవ్యము మీరు గుర్తింపుడు. నాజీవితమున నేదేని సుఖముండిన నది నాభర్తయు, పుత్రుడు జీవించియుండిరను నాశయే. మీరు నాకా యనుమాత్రపు సుఖమును లేకుండ చేయ నెంచినచో చేయుడు. కాని జ్ఞప్తి యందుంచుకొనుడు. ఇదియే నాబ్రదుకుకు జీవగర్ర'యని అంటిని.

నాపతి చంకనుండి క్రిందికిదించిన బాలకుని మరల నెత్తుకొని, వెనుకకు తిరిగిపోయెను. వానికన్నులనుండి నీరు గారుచుండుట, వాని పెదవులు కంపించుచుండుట నా కగపడెను.

ఆవణిగ్వంశజ నాభర్తను గౌరవార్హునివలె నాహ్వానించి, కూర్చుండబెట్టి, 'ఏమైనది? ఏటికి కోపించిన' దని ప్రశ్నింపజొచ్చెను. కాని నాపతి నోరు విప్పలేదు. ప్రత్యుత్తరమీయలేదు. ఆతని నామె భర్త వీధిద్వారముఽరకు సాగనంపనేగెను. వారిరువురు నేమి మాట లాడుకొనిరో చెప్పలేను కాని, యావర్తకుడు నా ప్రశంస గావించి యుండును. అప్పటికి నాపతి యాత్మహత్య గావించుకొనునేమోయను భీతిచే నాహృదయము కంపించుచుండెను.

ఆ వణిగ్వరుడు తిరిగి వచ్చుటతోడనే నెమ్మదిగ తలుపు తెరచి 'ఎక్కడికి వెళ్ళినారు? ఇంక నేమైన ననెనా?' యని యడిగితిని.

ఆతడు వెగడికతో చూచుచు, 'ఏమనును? వానినోటనుండిశబ్ద మైన వెలువడెనా? దుఃఖము బిగబట్టి వెడలిపోయెను! ఇంతవరకు కుశలియై యున్నాడు. నీవింత దయామతివయ్యు నింతకఠోరముగ వర్తింతువనుకొనలేదు. పాపమతడు శిశువువలె వెక్కి వెక్కి యేడ్చుచుండెను.

ఒకమానిసిపరులను కూడ తనవారినిగనే తలచునట్టి విపదావస్థ యందుండుటచే వానిని కసరుకొనుచు, 'ఇంతలోనే పరుగెత్తుకు వచ్చి

వేసిరి. ఎవంతసేపు వారితోనున్న మీకు పరువు తక్కువకాదు. కాక, మీభార్య నెవ్వరూ యెత్తుకొనిపోరు. వారికి ప్రస్తుతము మనస్థిమితము లేదు కాని మీరు వచ్చివేసినారు' అంటిని.

ఆయన సతియు 'పడిపోయినట్లు పరుగెత్తుకురాకపోతే యెవ రెరుగుదురు. నే నెచ్చటికేనా ఉడాయిస్తానేమో! రండి ఇంట్లోకూర్చొనండి! నేను వెళతాను. వానినిపట్టి యీడ్చుకురాకపోతే నా తండ్రికి పుట్టనట్లే' అనెను.

సత్రమునందు దాదాపిరువదిమంది యుండిరి. వారెల్లరునుద్వారమునందు నిలచి యాచోద్యము చూచుచుండిరి ఆమె బయలుదేరిన తోడనే యామెవెంట నైదారుగురు తోడుగ జనిరి అరగంటలో వారు తిరిగివచ్చిరి. నాపతి స్టేషనువంక కేగెనని తెలిసెను.

కాని నాకాయన బండినెక్కువరకు నూరట యెక్కడ? బండి యుదయమున వచ్చును. ఆరేయి వారు స్టేషనులోనే గడుపుదురు. చీకటిపడినవెనుక నే నచ్చటి కేగితిని. ఆయనసమీపమున నొక వృక్షచ్ఛాయలో కంబళము పఱచుకొని కూర్చుండియుండెను. బాలకుడు గ్లాసుకు త్రాడుకట్టి బండిగాచేసి లాగి యాడుకొనుచుండెను. నే నొక చెట్టుచాటున నిలచి యీచిత్రము నరయుచుంటిని. పలువిధములగు భావణములు జ్ఞప్తికి రాదొడగెను. బంధువులభీతి యున్నది. నేను వేరొండుతావున నాభర్తతో కాపురముచేయుదో, బంధువులేమిచేయగలరు? కాని మునుపటి మున్నిని కాగల్గుదునా?

ఒకింతవడి కదియేకల్పన. నాస్వామి తనహృదయము విశుద్ధమని నుడివియుండెను. కపటవాగ్రచన వానికలవాటులేదు. అట్టివాడు నాకు నచ్చుమాట లేలపలుకును? మృతకళేబరమును గొయ్యినుండి వెలికి దీయుటతనికభ్యాసము లేదు. వారు నన్నింత ప్రేమించుచుండిరి! నేటికిని వారిహృదయ మట్టిదే! నేను వ్యర్థసందియములతో వాని జీవితమును నాబ్రతుకును ధ్వంసమొనర్చివైచుచున్నాను. కాని...కాని

నేను పూర్వపుదానను మఱల కాగలనా? కాజాలను ఎన్నటికిని కానోపను.

పతిదేవుడు నన్ను పూర్వముకన్న నెక్కుడుగ నాదరించును. పాలకుండ పగులగొట్టినను నన్నేమియనడు. ఆయన నన్నంతగా ప్రేమింపగలడు. అది నే నెరుగుదును. కాని యిప్పుడు మునుపటి సంగతి యెట్లు వచ్చును? ఇక నాదశ యెట్టి యాహారమును రుచింపని రోగిదశ యైపోవును.

అయిన నే నేటికి జీవించియుండవలెను? ఎట్టిసుఖము, నెట్టికామనలు లేనిపట్టునమనియుండుట వ్యర్థము. కొన్ని దినములపాటు వడ్చినను దానివలన ఫలమేమి? ఏ కళంకము సహింపవలసియుండునో? ఏదురవస్థ ఘటిల్లునోపునో యెవ్వరెరుగుదురు? దానికన్న మరణమే మంచిది.

ఇట్లు నిశ్చయించుకొని నేను లేచి నిలబడితిని. కన్నెదుట పతిదేవుడు నిద్రించుచుండెను. బిడ్డడును నిద్రించుచుండెను. ఓహో! లోభికి ధనమువలె నెంత ప్రబలబంధనము! లోభి తిననూ తినడు. పరులకు పెట్టనూ పెట్టడు. వానికి ధనమున్నదనుటకన్న నేమి యానందము కలదు? ఆమాటమాత్రముచేత నతనికెంత బలమువచ్చును? నేనిట్టి మోహముద్రించి వేయనుంటిని.

నేను భయపడుచు, పడుచు, కన్నులలో ప్రాణములు పెట్టుకుని పతిదేవుని సమీపించితిని. ఒక్కక్షణ కాలమైన నచట నిలువలేకపోతిని. అయుసాక్రాంతముచే నాకర్షితమగు సినుపశలాక దానికెట్లు హత్తుకొనునో, నేను నేతద్విధముగ నాపతివంక కీడ్వబడుచుంటిని. నేనుహృదయమును కుదురుపరచుకొని, యామోహమును ఛేదించివైచి యావేశముతో గంగాతటమునకు బరుగిడితిని. మోహమప్పటికే మనసును హత్తియుండెను. నేను గంగయందు దూకితిని.

అమరుడు విషాదగ్రస్తుడై 'ఇక నిప్పుడు వినుట నావల్లకాదు మున్నీ! ఇంకొకప్పుడెన్నడైన చెప్పవుదువుగానిలే' అనెను.

మందహాసమొనరించుచు మున్నీ! 'హా! హా! ఇక చెప్పుటకు మాత్రమేమున్నది? కొంతకాలము నీటిలో నుంటినో చెప్పనేరను! కాని, స్పృహవచ్చునప్పటికీయింటనుంటిని. నేను కొట్టుకొని పోవుచుండ, ప్రాతఃకాలమున చౌదరీపెద్దకుమారుడు సుమేర్, స్నానముచేయుటకు గంగకువచ్చి, కొట్టుకొనిపోవుచున్న నన్నుచూచి, నీటినుండి వెలువరించి, యింటికి జేర్చెను. అప్పటినుండి నేనిచటనేయున్నాను. అస్పృశ్యుల యీచిన్నికుటీరమున నాకొదవిన శాంతియెంతని వర్ణింపగలను? కాశీ, ప్రయాగ్ లివ్వరు నన్ను వదిలినె యుందురు. కాని సుమేర్ నన్ను సోదరీయని సంబోధించెడివాడు. నాకు బాగుగ లేదను, తిరుగను శక్తి రాకమున్నె యతడు స్వర్గపథగామియయ్యెను.

అమరుని హృదయమున నొక కంటకము వేదించుచుండెను. అది కొంచెము వైదొలగెను కాని యింకను పూర్తిగ విడువలేదు.

'సుమేరు నీపై మరులు గొనియుండెనుగాదా?' యని యడిగెను. మున్నీకి కోపమువచ్చెను. 'ఔను! అత్యధికముగనే ప్రేమయుండెను. కాని అది నావశమున నేమున్నది? నాకు నెమ్మదించిన పిదప నతడు తన ప్రేమ నాకెరిగించెను, నేను కుపితహాసమగ్ననై 'నీవీ రూపమున నుపకృతికి ప్రత్యుపకృతి సఫలపించుచుంటివా? ఇదే నిజమైనచో తిరిగి నన్ను గంగలో పారవేయుము. నీవీ యభిప్రాయముతోనే నాప్రాణరక్షణ మొనరించియుంటివేని, చాలయన్యాయముచేసియుంటివి. నేను రజపుత్రవంశజను. ఇక నెన్నడైన నాతో నిట్టి ప్రసంగమొనర్చితివేని గంగ యెంతో దూరమున లేదు.' అని చెప్పివైచితిని సుమేర్ సిగ్గుపడిపోయి నాతో మాటలాడుటకైన నోరవ్వకుండెను. కాని నా వాక్యములు వాని కాశాభంగ మొనర్చెననుట నిజము.

ఒకదినమున నాకు డొక్కలో పోటువచ్చెను. సుమేరది భూతావేశమున నసితలచెను. మాంత్రికుని తోడుకొని రానేగెను. నడపోఁగి

యుండెను. ఆతడందు మునిగిపోయెను. వానిమరణము నాకు సహజమ్మని వినియోగమున గలిగినంత ఖేదము జనించెను. అధమజాతుల్లో కూడ నిట్టి దేవతలుందురని నేనిచ్చటి వచ్చినపిదప తెలియజాలితిని. ఆతడు మరికొంతకాలము బ్రతికియుండిన నీగృహముయొక్క భాగ్యము పండెడిది. గ్రామమంతటికి నతడు సేవకుడై యుండెను. ఎవ్వరేని ధూషించినను, బెదరించినను, కూడ నెన్నడు బదులుచెప్పడు.

అమరుడు 'అప్పటినుండి నీకు నీపతి, పుత్రుల సమాచారమేమైన తెలిసెనా?' అనెను.

మున్నీ కన్నులనుండి జలజల యశ్రుబిందువులు రాలదొడగెను. దుఃఖాతిశయమున కంఠావరోధము గల్గెను. కాని వెక్కి వెక్కి ఏడ్చుచు బహు ప్రియత్నపూర్వకముగ వచింపదొడగెను.

నాస్వామి యుదయమున మరల సత్రముని కేగెను. రేయి యందు నే నచటికి రాలేదని తెలిసికొని నన్నన్వేషింప బైలుదేరెను. ఎందెందు నాజాడ తెలియుచుండెనో, యచటికి పోవుచుండెను. ఒక నెలదినములపాటూ ప్రాంతమెల్ల వెదకుచు తిరిగెను. ఈనైరాశ్యము, చింతలచే వానికి నతిభ్రమము కలిగెను. క్రమ్మఱ హారద్వారము జేరెను. కాని యీపర్యాయ మతనిసందిట బాలకుడు లేకుండెను. ఎవరైన నీ సుతుడేమయ్యెనని ప్రశ్నించిన నవ్వుచుండును. నాకు బాగుగ నారోగ్యము కలిగి, తిరుగ శక్తి కలిగినవెనుక నొకనాడు నా వస్తువులగతి యేమయ్యెనో తెలిసికొన బుద్ధిపుట్టెను. మూడు నెలల కన్న నెక్కుడుకాలము గడచిపోయెను. వస్తువులు దొరుకునను నాస లేకుండె గాని, యీవ్యాజమున నాపతిజాడ లరయవచ్చునని వాంఛ ముమ్మడించెను. ఒక కమ్మవ్రాసి పడవైతునా యను నాలోచనయు నుండెను. సత్రమును సమీపించితిని. పెక్కురు జనులు ప్రోగుపడుట గానవచ్చెను. నేనును సమీపమునకు వెళ్ళితిని. ఒకశవమచ్చట పడి యుండెను. ప్రజలు 'ఆపిచ్చివాడే తన భార్యకొరకు వెదకికొను చుం

జడి యాపిచ్చివాడే" యని చెప్పుకొనుచుండిరి. నేనానవాలు పట్టితిని. అతడే నాపతియని, తక్కినసంగతులెల్ల చుట్టుప్రక్కలవారివలన తెలిసెను. గుండెలుబాదుకొనుచు నిలచియుంటిని. ఏ సర్వనాశనమునకై వెఱచుచుంటినో యదియె జరిగిపోయెను. కాని యిట్లు సంభవించునని తెలిసియుండిన, నాతనితో పోయియేయుందును. ఈశ్వరుడునాకు ద్విగుణీకృత శిక్షనొసగినాడు. కాని మనిషిజన్మ పట్టిసిగ్గుమాలినది. ఇప్పుడు చావనులేకుంటిని, ఏమిచేసిచత్తును? ఏమీ జరిగియుండనట్లుతినుచున్నాను, నవ్వుచున్నాను, పలుకుచున్నాను, చాలునిక! ఇదియేనారామకథ.

కర్మభూమి

3వ భాగము

—: 1వ ప్రకరణము :—

లాలాసమరకాంతుని జీవితమునందలి సంకల్పములెల్ల మంటిపాలయ్యెను. తనజీవన సంధ్యాకాలమున తనసర్వస్వమును కుమారుని వశమొనర్చి, తనయకుద్వాహముగావించి, యెద్దియేని యేకాంతస్థలమున భగవన్నామస్మరణ యొనరించుకొనుచు గడుపవలెనని యాతడాసించుచుండెను. కాని వానికామితములు మనసులోనివి మనసులోనే యుండిపోయెను. అత డంతిమశ్వాసవఱకు విశ్రాంతిగైకొను వ్యక్తికాడనుట వాస్తవమే. తనయుడు పెద్దవాడగుచున్నకొలదివాని కోరికలీరికలెత్త సాగెను. మధ్యమధ్య నమరకాంతుడు దారిలోనికి వచ్చుచున్నట్లగపడెను. కాని వానియభివృద్ధి భ్రష్టయిపోవునప్పుడిక యాశలకు తావేది? అమరునివిషయమున నెట్టిదోషములున్నను వానిచరిత్రనుగూర్చి మాత్ర మెట్టియనుమానమును లేకుండెను. కానికసంగతిలోబడిపోయి, యతడు

ధర్మచ్యుతుడయ్యెను, శీలమును చెఱచుకొనెను, కులమర్యాద నాశము గావించుకొనెను. లాలాజీ కుత్సితసంబంధ మంతచెడ్డదని భావింపడు. ధనాఢ్యులలో నట్టి ప్రథ ప్రాచీనకాలమునుండియు వచ్చుచునేయున్నది. ఇట్టివిధమున క్రీడలనుభవింపని వాడెట్టిధనికుడు? కాని ధర్మత్యాగమున కొడిగట్టుట సాంఘికమర్యాదలను చూచుచు, భ్రష్టుగావించుట యనునది వెర్రితనము, విశేషించి గార్ధభకృత్యమును!

సమరకాంతుని వ్యావహారికజీవనము వాని ధార్మికజీవనమునకు పూర్తిగ దూరము. వ్యవహారవ్యాపారములయం దతడు వంచన, కౌటిల్యము, నన్నియు క్షమ్యములనియె భావించును. వర్తకములో, జొన్నలు ప్రత్తివిత్తులయందు, ధాన్యమున సన్నకంకర రాళ్ళు, నేతియందు దుంపనెయ్యి, మొదలగునవి కలుపు టాదికృత్యములు ఔచిత్యబాహ్యములుకావు. కాని స్నాన మొనర్పకుండ నతడాచమనమైనసేయడు. ఈ నలువదియేండ్లకాలములో నతడు సంజవేళ నారతిదీసికొననిది, శిరమున తులసిదళము ధరింపనిదియు నొక్కదినమైనలేదు. ఏకాదశీదివసమున నిర్జలోపవాస మొనర్చును. సారాంశ మెద్దియన, వాని ధర్మము జీవితమున నీషణ్మాత్రప్రయోజనమైన లేని యాడంబరము!

సలీము గృహమునుండి తిరిగివచ్చుటతోనే లాలాయొనర్చిన మొదటిపని సుఖదను జాడించివైచుట, పిదప నైనా వంతువచ్చెను. ఇరువురిని యేడ్పించి, తన గదియందుజొచ్చి, యతడు స్వయముగ నేడువ సాగెను.

ఆనాటిరాత్రియందే యీవార్త పురమందెల్లెడల వ్యాపించెను. ప్రజలు పరిపరిసిధముల జెప్పుకొనుచుండిరి. పగలెల్ల సమరకాంతుడు గృహమువిడచి బయటి కేగలేదు. తుదకు గంగాస్నానము సేయుటకైన జనలేదు, ఒకఋణస్థుడు పైకము చెల్లింపవచ్చెను లేఖరి లాలాచేత రసీదుపై సంతకము పెట్టించుకొనబోయెను. లాలాజీ వానిని కసరి కొట్టెను. పాపామా లేఖరి నోరుమూసికొని బయటికి వచ్చివైచెను.

ఋణస్థుడు సొమ్మునీయకయే పట్టుకొనిపోయెను. సేవకుడు ధూమ పానముసేయ 'గుడిగుడీ' తెచ్చి వానిముందుంచెను. లాలా గొట్టము నోటబెట్టనైనలేదు.

పదిగంటలకు సుఖదవచ్చి "మీరేమి భుజింతు"రని ప్రశ్నించెను, లాలా యామెవంక చుఱచుఱ చూచుచు "నాకాకలిలే"దని చెప్పివైచెను.

సుఖద వెడలిపోయెను. ఆనాడెవ్వరుకూడ భోజనములు ముట్ట లేదు.

రాత్రి తొమ్మిదిగంటలకు నైనావచ్చి "నాన్నా! గుడికిపోరా!" అని యడిగెను.

లాలా యులికిపడి "ఆఁ ఆఁ ఏటికివెళ్ళను ? మీరేమైనా తిన్నా రాలేదా ?" అని ప్రశ్నించెను.

"ఎవరికిని హితవు లేకుండెను. ఎవరు తిందురు ?"

"అయితే వానివెంట నింటెడుమందీ ప్రాణము లర్పిస్తారా?"

సుఖద యీసమయమున సిద్ధమయ్యెను" మీరే ప్రాణము లర్పించుచున్నపు డితరులపై కోపగించుకొనుటకు మీకేమి యధికార మున్నది ?" అని ప్రశ్నించెను.

లాలాజీ దుప్పటము కప్పుకొని, యిల్లు విడచి బయటికరుగుచు "నేనేమి శరించినా నాప్రాణములు పీడుదునని ? ఇచ్చట నుండినను దానివల్ల నాకేమిసుఖముండేది ? కొడుకుసుఖము నే నెఱుగనే యెఱు గను. అప్పుడూ బాధపెట్టేవాడు. ఇప్పుడును బాధించుచున్నాడు. వెళ్లు, వంటచెయ్యి. వచ్చి భోజనము చేస్తాను. ఉన్నవారికి పోయినవారి లోటు పూర్తిచేయుటవిధి. నే నెందుకు ప్రాణము వదులుతాను? నేను కొడుకును కన్నాను. వానికి పెళ్ళి చేసినాను. సంసారమంతా నేనే చక్క బఱచినాను. వానిని వెడలనడచినభారము నాపై నున్నది. నే నింకా చాలకాలము బతుకవలసియున్నది. కాని ఆ దుఃఖమునకిగి నొచ్చుకోని

సదో నాకు బోధపడకున్నది. పఠానిని మనుమరా లప్పరసకాదు. కాని అంతగా వాడేటి కామెవెంటబడినాడు? వానిస్వభావ మట్టిదికాదు. దీనికే భగవంతునిలీల యంటారు" అనెను.

దేవళమున పూజసమావేశమై యుండెను. లాలా సమరకాంతుని చూచుటతోడనే యొకసజ్జనుడు అమరు డెక్కడికేనా పోయినాడా లాలాజీ! ఏమిజరిగినద"ని ప్రశ్నించెను.

లాలాజీ యీప్రసంగమును ఖండించివైచుచు "ఏమీలేదు. వానికి చాలకాలమునుండి దేశాటనేచ్ఛ యుండెడిది. పూర్వజన్మలో తపస్వియై యుండినవాడు. వానియిష్టమే సాగినచో నాయిల్లంతా దోచి పెట్టెడివాడే. నేనది చూడనేరకుంటిని. ఇదే తగవు, నేను దారిద్ర్యము యొక్క కష్టమనుభవించితిని. ఏడాదో, ఆరుమాసములో దానిరుచి యొక్కింత అనుభవమయినచో కండ్లువిడును. అప్పుడతనికి ప్రపంచసేవ తనదగ్గర డబ్బున్నవాడే చేయగలడని బోధపడగలదు. ఇంట కూటి కాధారములేకున్నచో నేసభ్యత్వమునూ రాదు" అని చెప్పెను.

ఆపైన వానినడుగుట కెవరికిని సాహసము లేకుండెను. కాని మూర్ఖుడగు పూజారి "ఎవతెయో తురకబీబీ వలలో దగుల్కొనె నని వింటిమే!" అనెను.

ఆ తెలివితక్కువ ప్రశ్నవిని, యచటివారెల్లరు నాలుకలు కఱచుకొని, ముఖముల నవ్వలివంకకు ద్రిప్పుకొనిరి. లాలాజీ యాపూజారి వంక రక్తారుణనేత్రములతో చూచుచు; "ఔను! చిక్కుకున్నాడు. ఆపైన? కృష్ణభగవానుడు వేయిమంది రాణులతో వినోదించలేదా? శంతనమహారాజు జాలరిపడుచుతో క్రీడింపలేదా? వాడొనర్చినదేమీ క్రొత్తసంగతికాదు. నీవంటివారి కిదియే ప్రత్యుత్తరము. ఇంట నప్సరస వంటి యిల్లాలుండగా పుల్లివిస్తరాకుల కొఱకెవడు ప్రాకులాడును!" అని మోహనభోగము నారగించువాడు "తాలింపుశనగలకు తంటాలు పడడు."

అనుచు లాలాజీ దేవుని విగ్రహసాన్నిధ్యమున కరిగెను. కాని వాని మనసునందు నేడంత శ్రద్ధ లేకుండెను. దుఃఖితు డార్తిచేత నీశ్వరునియందు భక్తిగలిగియుండును. సుఖియన్ననో, భయముచేత దుఃఖభాజినున కెంతకష్టములువచ్చిన, నంతభక్తి వృద్ధియగుచుండును. సుఖికి దుఃఖము ప్రాప్తించిన, నతడు విద్రోహము సేయదొడగును. ఈశుడును తనధనముముందు సాగిలపడవలెనని వాడు కోరుచుండును. వ్యథితహృదయము కాంచన, కలధౌతముల యలంకారములచే మెఱయుచుండు ప్రతిమలు, ధైర్యసంతసములకు సందేశము వడయనేరకుండెను. నేటిదనుక, వానికా ప్రతిమయే బలము నుత్సాహమును బ్రసాదించుచుండెను. ఆప్రతిమ కతనికి పదగ్రస్థహృదయము విద్రోహము సేయుచుండెను. వానిభక్తికిదియే పురస్కారము ! వాని స్నాన, వ్రత, నిష్ఠలకిదియే ఫలము ! !

అతడు వెడలిపోవుచుండగా పెద్దపూజారి "లాలాజీ! ఇప్పుడిచ్చట వాల్మీకీయకథాకాలక్షేపము జరుగుచున్న" దనెను.

లాలా వెనుకకుతిరిగి 'సరే! కానిమ్ము" అనెను.

ఒకసత్పురుషుడు "ఇచ్చట నేరికి నంతమాత్రము శక్తిలేదు. మీరు ధైర్యమిచ్చినచో జరుగగల" దనెను.

సమరకాంతుడు సోత్సాహుడై "సరియే. దానిభారమంతా నేను వహించుటకు సంసిద్ధుడను. భగవద్భజనకుమించి ధనమునకు ప్రయోజన మేమున్నది?" అనెను.

వాని యుత్సాహముగాంచి ప్రజలు ఆశ్చర్యపడిరి. అతడు కృపణుడు. ఏధర్మకార్యములయందును నగ్రేసరుడు కాకుండెను. వారెల్లరీతనినుండి పది, యిరువది రూపికలు లభించిన నెక్కువయని తలచుచుండిరి. అత డింతలోనే తనస్వభావమును మార్చుకొనుటచే ప్రజలు మఱింత యావేశముగలవారైరి. సేఠ్ ధనరామ్ "భారమంతా మీరే వహింపవలెననుట లేదు లాలాజీ! మీరు లక్ష్మీపుత్రులనుట నిజమే.

కాని యొరులకును భక్తికలదు. చందాలతో జరుగనిండ"నెను. సమర కాంతుడు "అయినచో నితరులు తమలోతాము చందాలు వేసు కొనుడు. ఎంతలోటువచ్చిన నదియంతయు నేను పూర్తిగావింతు"ననెను.

ధనీరామున కీమహాశయుడు చవుకగ వదిలిపెట్టడని జయమొద వెను. "అట్లుకాదు. మీకెంతతోచిన నంతేవేయుడ"నెను.

సమరకాంతుడు వాడుకననుసరించి "ముందు మీరువేయు" డనెను. కాగితము, కలము, సిరా తెచ్చిరి. ధనరామ్ 101 రూపాయలు అంకెవేసెను.

సమరకాంతుడు పూజారిని "మీయూహాలు నీపని కెంతవ్యయ మగుననియున్నది?" అని ప్రశ్నించెను.

బ్రహ్మచారి మదింపు వేయిరూప్యములు.

సమరకాంతుడు కలముగైకొని "999– అంకెవేసివైచెను.

వెంటనే యతడచటనుండి వెడలిపోయెను. సత్యశ్రద్ధంగల కొంత నతడు ధనముచే పూర్తిగావింప నభిలషించుచుండెను. ధర్మమునకు క్షితి కొంతవరకునగునోయాడంబరమునకువృద్ధియు నావరుసనే యగుచుండును.

—: 2వ ప్రకరణము :—

అమరకాంతుని లేఖదీసికొని నైనా లోనికేగగనే సుఖద "ఎవరు వ్రాసినది?" అనియడిగెను.

నైనా లేఖనుచూచిన వెంటనే చదివివైచెను. "అన్నవ్రాసె" నని చెప్పెను.

సుఖద "మంచిది. వారు వ్రాసిరా! ఎచటనున్నారు!" అని ప్రశ్నించెను?

"హరిద్వారము సమీపమున నేదో పల్లెయుందు"

ఇప్పటి కైదునెలలనుండి వారిరువురిమధ్య సమరకాంతుని చర్చ రాలేదు, అదియొక గాయమైనట్లు దానిని స్పృశించుటకేవారు భయ పడుచుండినట్లును సుఖద తదనంతర మేదియునడుగలేదు, ఆమె పిల్లవాని కొరక యుడుపుకుట్టుచుండెను, తిరుగ నామె కుట్టుప్రారంభించెను-

నైనా యాలేఖకు సమాధానము వ్రాయజనెను, ఇప్పుడేయామె కమ్మనింపివైచెను, నేటికైదునెలలకు నీకు నా జ్ఞప్తికలిగినది. అనుచు నేవేవి వ్రాయవలయునో వానినెల్ల వ్రాసికొన్నిగంటలకు లేఖ పూర్తి చేసినది, అది యిదివరకే చదువరులు చదివియున్నారు, లేఖ ముగించి యామెవదినెకు దానినిచూపబోయెను, సుఖద యదిచూచుట యనవ సరమని యెంచెను.

హతాశయై నైనా "నీవంకనుండి కూడ కొంచెము వ్రాయనా?" యని యడిగెను-

"వద్దు, ఏమీవద్దు"

"పోనీ నీచేతులతోనే వ్రాయుము"

"నాకు వ్రాయుటకేమీలేదు"

నైనా విషాదగ్రస్థయై వెడలిపోయెను, లేఖను తపాలాపెట్టెలోపడ వైచెను. సుఖద కమరుని పేరన్నను కోపమే ఆమెగదియం దమరుని ఛాయాచిత్రమొకటి యుండెను, ఆమె దానిని తీసిపాఱవైచెను. ఇపు డాతని స్మృతికలిగించుట కొక్కవస్తువైన నామెయొద్దలేదు, తుదకు తన యునిపై మమతకూడ తరిగిపోయెను, బాలుడిప్పుడు విశేషమున్నైనాతో యుండును, తల్లివానియెడ స్నేహమునకుమారు దయజూపుచుండును, గాని యీపరాజయమామెను హతాశురాలిగా నొనర్పలేదు, ఆమెం యాత్మాభిమాన మనేకగుణము లతిశయించుచుండెను, ఆత్మనిర్భరము నొక కొంతయధికమయ్యెను, ఆమె యేరినైన నపేక్షింప నిచ్చగింపదు, ఆమె తన విలాసప్రియత సేవనమందో పోగొట్టుకొనినట్లుండెను, ఆమె స్నేహశాసనమునకుగాక యన్యశాసనమునకు విప్లవమొనర్చుచుండెను,

గాని, ఆశ్చర్యకరమగు విషయము సకీనాపై నామెకు లేశమాత్రము ద్వేషమును లేకుండుట సకీనాసహితము తనవలె లేక తనకన్న నెక్కుడు దుఃఖితయని యామె భావించుచుండును, తనకెంతయవయశము వాటిల్లినను పాపమామె యాదయారహితుని మాటేతలంచుకొని యేడ్చుచున్నది, ఆమె యున్మాదమిల్ల తొలగిపోవుచున్నది. తుచ్ఛులకు విశ్వాసమేమి? వేరొకపక్షి వలజిక్కినదేమో? సుఖద కామెను చూడవలెననిమి క్కటమగు కోరికయుండెను గానియోచించి యోచించి నిలిచిపోవుచుండెడిది.

ఒకనాడు పఠానినిచే నామెకు జబ్బుగా నుండెననువార్త దెలిసెను. నాడు సుఖద యామెను కలసికొన నిశ్చయించుకొనెను. నైనాను కూడ తీసికొనిపోయెను. పఠానిని మార్గమధ్యమున "నాతో నామె నోరువిప్పదు. మాటామంతీలేదు. మీకిల్లుచూపి యెచటికేనా పోయెదను. ఎంతో మంచిసంబంధము దొరకినది కాని యామె సమ్మతింపలేదు. నేను బ్రతికియున్నంతవఱకూ లాలాజీ యింట నది అడుగుపెట్టజాలదు. తమ వింతసంగతి యేమో చెప్పలేనుగాని" అని చెప్పెను.

"ఎన్నడైన వారియొద్దనుండి లేఖ వచ్చెనేని, ఆమె వెళ్ళిపోయిననేమిచేయుదువు?" అని సుఖద ప్రశ్నించెను.

ఆవృద్ధురాలు గ్రుడ్లు పెద్దవిచేసికొని "అట్లుపోవుటకు సాహసమున్నదా? రక్తము త్రాగివేయనా?" యనెను,

తిరుగ సుఖద "ఆయన మహమ్మదీయులలో కలసిపోయినచో నీకేమి యభ్యంతరముండును?" అని యడిగెను.

పఠానిని చెవులుమూసికొని "ఓరికొడుకా! యావజ్జీవము ఎవరియుప్పుదిని బ్రతికితిమో వారికొంపదీసి, యిల్లుకట్టుకొనమా! అది మంచివాళ్ళపని కాదు. ఈ గుంటలో నేమిచూచి ఆ అబ్బాయి వశుడైపోయినాడో తెలియకున్నది" అనెను.

తనయిల్లు వారికిచూపి, పఠానిని ప్రక్కనున్నయింటిలోనికి పోయెను. ఆజవ్వను లిరువురును సకీనా తలుపు తట్టిరి. సకీనా లేచి

కవాటము తెరచెను. వారి నిరువురను చూచి సకీనా యెందైనా పారి పోవలెనని యభిలషించినట్లు తొట్రుపడసాగెను. ఎచట కూర్చుండ బెట్టుట ? ఏమి సత్కారము సేయుట ?

సుఖద "నీవు చింతింపకుము చెల్లెలా! మేమీ మంచముమీద కూర్చుండెదము. నీవెంత చిక్కిపోయినావు! ఒక విశ్వాసహీనుని తగుల ములోపడి ప్రాణము లర్పించెదవా ?" యనెను.

సిగ్గుచేత సకీనాయొక్క పాలిపోయినముఖ మెఱ్ఱబడెను. ఆమెకు సుఖద "నాపండువంటి సంసారము నేలపాలుచేసితివి?" యనుప్రశ్నకు సమాధానమునకై నిరీక్షించుచున్నట్లు తోచెను. సకీనాదగ్గర యీ ప్రశ్న కెట్టిజవాబును లేకుండెను. ఆనాటిఘటన యాకస్మికముగ నను కొనకుండగనే జరిగిపోయెను. ప్రథమమున నొక మేఘశకల మాకాశమున నొకకోన నగుపించెను. చూచుచుండగనే యాకసమెల్ల మేఘ చ్ఛన్నమైపోయి, ప్రళయప్రభంజనసహితవృష్టి సంభవించెను. తానం దెగిరిపోయెను. ఎట్లు, లేమి, యెందుకు, జరిగెనో తానేమి చెప్పగలదు? చేరెడు మబ్బుతునకనుచూచి ప్రళయమగు తుపానువచ్చునని యెవ్వ రూహింపగలరు ?

ఆమె తలవంచుకొని "స్త్రీ జన్మ యింక నెందుకుసోదరీ! ఎవనిని ప్రేమించుచుండునో వానిచే వంచింపబడుట స్త్రీకి సంభవించినచో నామె దురదృష్టవంతురాలు. ఆమె యిష్టమేమున్నది? కాని విశ్వాస ఘాతుకులపై ప్రేమజనింపనిచో ప్రేమకుమాత్ర మేమిసుఖమున్నది? తగవులు, చర్చలు ,పద్దులు, నిందలు, నిష్ఠురములు, అస్థిరత్వము, బలహీనత—యివి ప్రేమకు వినోదలక్షణములు. కాని నేనావేళకూడ విశ్వాసమును కాంక్షింపలేదు. నేనప్పుడు సహితమా ప్రచండఝుం ఝామారుతము నాలుగైదుగడియలు పర్యంతమే నిలచునతిథియనియే యెఱిగియుంటిని. కాని, ఎవనిని నా హృదయమున నెల్లరకన్న నెక్కుడుగ ప్రేమించుచుంటినో, యాపురుషుడు తన ప్రేమకు నేనర్హు

రాలనని యెంచుటయే నాకు సంతృప్తి నొసగజాలెను. నేనాకాగితపు పడవనెక్కియే సాగరము దరింతును.

సుఖద యీ యువతిహృదయమెంత నిష్కపటమైనదో గ్రహింపగల్గెను. ఒక్కింత నిరాశచెంది "ఇవియే పురుషుల దౌష్ట్యము. ఆదియందు సాధుత్వమెల్ల తమలో మూర్తీభవించియున్న దేవతలట్లు కనబడుదురు. పిదప చిలుకలవలె పరాఙ్ముఖులగుచుందురు" అనెను.

సకీనా ధృఢచిత్తముతో "అక్కా! చేసినంతమాత్రమున నెవరును దేవతలు కాజాలరు, వయసున నీవు నాకన్న నొకటో, రెండో వత్సరములు పెద్దదానవే కావచ్చును. కాని నీకన్న నాకేవిషయములో ననుభవము మెండు. ఇది గర్వముచే చెప్పుటలేదు. లజ్జతో నే చెప్పుచుంటిని, పేదల బాలికలను దైవము సుందరులుగ సృజింపకుండుగాక! పేదరికమున సౌందర్య ముపద్రవహేతువు. అచ్చటనల్పులకునుగూడ ప్రవేశము గలదనిన యధికులసంగతి వేరుగ వచింపనేల? మాయవ్వ వట్టి యమాయకురాలు. నన్ను దేవతగ నెంచుచుండ బోలును. యువకు లెవ్వరిని గుమ్మమున కెదుట నిలువనైన నిలువనీయదు. కాని యిప్పుడు ప్రసంగము వచ్చినది కనుక చెప్పవలసి వచ్చినది. నాకు పురుషులను చూచుటకు, పరీక్షించుటకు తగినన్నియవకాశములు గలిగియుండెను. ఎల్లరును తమ మనోవాంఛలను దీర్చుకొనుటకు కర్త్వమగు వస్తువునని యెంచి, నాపేదరికమును జేసి తమయభిమతముల ప్రకటింపజూచిరి. ఏ యొక్కడైన నన్న సగౌరవదృష్టితో చూచియున్న, నతడు బాబూజీయే, దైవసాక్షిగ చెప్పుచుంటిని. దౌష్ట్యదుర్గంధము నెలువడునట్టి ప్రశంసావాక్య మాయననోటినుండి యెన్నడూ రాలేదు, ఆయన నన్నెన్నడూ దోషభావముతో నావంక చూడలేదు. వారు నాకు నైవాహికపు విందును బహూకరించినారు. నేను నందుల కంగీకరించితిని. వారు స్వయముగ నెంపికలకు తమవాగ్దానమును నిరాకరింపరో తావత్పర్యంతము, యావజ్జీవము నీవిధముగ

నాకు పడియుండవలసి వచ్చినను, నేను వారికధీననే. నాకు వారియం దట్టివిశ్వాసము జనించినది. నేను వారినామస్మరణయే యొనర్చుచు కాలము గడుపగలను. వారివెంట నేటికి పోకపోయితినని, నేటికీ పశ్చాత్తాప మొందుచున్నాను. వారితో నేనుండినచో వారికికొంతవిశ్రాంతి కలిగియుండెడిది. వారి కొక్కింత సేవయొనర్చియుందును. వారి కాకార వికారములచే వ్యామోహము కలుగజాలునంతమాత్రము నమ్మకము నాకున్నది. అప్సరస తారసిల్లినను, వారామెవంక కనెత్తనొల్లరు. కాని, ప్రేమ, సేదలవశీకరణశక్తి వారిని సులభముగ నాకర్షించివేయ గలదు. ఇదే భయము. అక్కా! నేను నీకు యదార్థముగు మనసుతో చెప్పుచున్నాను. మీయిరువురకు తిరిగి సమావేశమగుటయు, మీపై మనస్సత లంతరించుటయుగాక నాకు సంతోషదాయకమగు విషయము వేరొండులేదు, నే నట్టిసమయమున నింతకంటె నధికసంతోషముతో నుండెదను. వారివెంట నేను వెడలకుండుట కిదియే ప్రబలహేతువు. కాని దోషముగా భావింపవేని యొక్కమాట చెప్పెదను...

ఆమె పలుకుట నాలించి, సుఖద ప్రత్యుత్తరమును నిరీక్షించు చుండెను. సుఖద యూరడిలి బలికెను. "నీవింత నిష్కపటహృదయ ముతో పలుకుచుంటివి కావున, నీవేమిచెప్పినను నేను తప్పుగ నెంచను. యథేచ్ఛ నుడువుము!"అని.

సకీనా ధన్యవాదము లర్పించుచు "ఇప్పుడు వారిసమాచారము తెలియవచ్చినది కావున నీవొకపర్యాయము వారికడ కరుగుము. వారు సేవకు వశులు.నీవు సేవచేతనే వారినివశపఱచుకొనగలవు" అనెను.

"సరే. ఇంతేనా, ఇంకేమైనగలదా!" యని సుఖద ప్రశ్నించెను.

"ఇంతే, ఇంక నీకు నేనేమిబోధింపగలను? నాకన్న నీవెన్నో మడుంగులు తెలిసిన దానవు"

."వారు నాయెడ విశ్వాసఘాతుక మొనరించిరి, నే నట్టి నీచ మానవుని ప్రసన్నుని సేయజాలను. నేనే మెవనివెంటనైన లేచిపోయి

నచో నాయన నన్ను ప్రార్థింపవత్తురని నీవు తలంతువా? ప్రియశః కుత్సుక ఖండించివైతురు. నేను స్త్రీని. స్త్రీహృదయమంత కర్కశము కాజాలదు. కాని, నాకొనయూపిరి యున్నంతవఱకును వారిని ప్రసన్నుల జేయనేరను'' అని చెప్పుచు సుఖద లేచి నిలుచుండెను. అవసరమైనదానికన్న నధికప్రసంగముచేసి యామె కేటికాగ్రహము గలిగించితినని సకీనా పశ్చాత్తాపపడెను. ద్వారమువరకు క్షమభిక్ష నర్థించుచు సాగనంపెను.

ఉభయులు నశ్వశకటము నధిరోహించి, యందాసీనులైనపిదప నైనా " వదినా ? నీకు సులువుగా కోపము వచ్చివేయునమ్మా !'' యనెను.

సుఖద తీక్ష్ణస్వరముతో "నీవక్లే యందువు, నీయన్నయ చెల్లివికావా ? ప్రపంచమున నట్టిపతిని ప్రతిమాలుటకుపోవు స్త్రీ యెవతె యుండును? అగును. బహుశః సకీనా వెళ్ళునేమో? ఆమె కాశాతీతమగు పదార్థము లభించినది గావున!'' అనిపలికెను. ఒక క్షణకాలము గడచినవెనుక తిరుగ''నేనామెకునుసాభూతిజూపవచ్చితిని,గాని నేనిచ్చట నుండి పరాజయమునొంది వెడలిపోవుచుంటిని. ఆమె విశ్వాసము నన్ను పరాజిత నొనర్చివైచినది. ఈయువతియందు పురుషుల నాకర్షింపజాలు గుణములన్నియు నున్నవి. ఇట్టిస్త్రీలె పురుషులహృదయముపై రాజ్యము సేయుదురు' నామనసున నింతటిశ్రద్ధ మున్నెన్నడును గలుగలేదు. వారితో నవ్వుచు పలుకుట, హాస, పరిహాసములొనర్చుట రూపయవ్వనముల ప్రదర్శించుట, నాకర్తవ్యపరిణామములుగ భావించితిని. ఎన్నడును ప్రేమింపనైతిని. ప్రేమింపబడనైతిని. నేననేక వత్సరములలో బడయనేరని దీమెయొక కొన్నిగడియలలో బడయజాలినది. నా యందేలోటుగలదో కొంచెము నాకు నేడుబోధపడినది. ఈనవోధ నాకు జ్ఞానముకలిగించినది. నాకన్నులు విప్పినది?'' అనిపలికెను.

8 వ ప్రకరణము.

ఒకనెలనుండి దేవాలయమున పురాణకాలక్షేపము జరుగుచుండెను. పండిత మధురదాసజీ యాకళయందు ప్రవీణుడు. వానికథనమున శ్రవ్య, దృశ్యకావ్యముల యుభయవిధముల యానందమును గలుగుచుండెను. ఎంతసులువుగ నతడు శ్రోతలను నవ్వింపగలడో యంతసులభముగ నేడ్పింపనుగలడు. ఆయన దృష్టాంతములకు సాగరమువంటివాడు. ఆయన యేచరిత్రవినిపించునో దానిచిత్రము కనులయెదుట తాండవించునట్లొనర్పగల నాట్యకళాకుశలుడు. పట్టణమెల్ల మూగుచుండెను. రేణుకాదేవి సంజవేళనే దేవళమునకు వచ్చిచేరును. వ్యాసులవారు, భజనసేయువారు మొదలగువారెల్ల రామెకతిథులు! నైనాకూడ మేనల్లునెత్తుకొని వచ్చును. కేవలము సుఖదకుమాత్రే మీకథ రుచింపదయ్యెను. ఆమెయొక్క విప్లవహృదయము సంసారమంతటి నెదుర్కొని యుద్ధముసేయ నగ్నఖడ్గము ధరించినట్లుండెను. ఒక్కొక్క నాడామె సాంఘిక, ధార్మికబంధములను ద్రెంచివేయవలెననునంతటి యుద్విగ్న హృదయయగుచుండును. అట్టిమానవులకు వారిభార్యలు నదేమార్గము ననుసరించుటయే తగినశిక్ష. అప్పుడాపురుషులకు జ్ఞానమువచ్చి యార్య స్త్రీయననేమో బోధపడగలదు. ఒక్క స్త్రీ నేనుమాత్రమే వంశమర్యాదకు కులప్రతిష్ఠకు నేడ్వనుగాక. కాని స్త్రీయీయత్యాచారము చిరకాలము సాగదు. భర్త యదేష్టముగ ప్రవర్తించుట, భార్య వానిచరణములు ప్రక్షాళనయొనర్చి పాదోదకము ద్రావుట, వానిని తనదేవతగ భావించుట, వానిపదసంవాహనక్రియ యొనర్చుట, యతడు నవ్వుచు పరిసంగించినంతమాత్రమున మహాభాగ్యమని తలంచుట, యిత్యాదులు స్త్రీలొనరింతురని యికనెవ్వరు భ్రమయుచుండరుగాక! ఆదినములు గడచిపోయినవి. అనుచు నీవిషయమునుగూర్చి యామె వార్తాపత్రికలందు పెక్కువ్యాసములు వ్రాసియుండెను.

ఈనాడు నైనా యధిక్షేపింపదొడగెను. "పురుషుల యాచార విచారములు పరీక్షింపవలెననుచుందువు. పరీక్షించినంతమాత్రమున వంచన జరుగదా? ప్రతిదినము విడాకులిచ్చువేల తటస్థించుచుండును?"

"దాన దోసమేమున్నది? పురుషుడు విలాసముగదిరుగుట స్త్రీ వానికై వెక్కుచుండుట సంభవింపదు!"

"నైనా యామాటనే రెట్టించెను. "ప్రేమలేనిదే సుఖమెన్నడూ లభింపదు? బాహ్యాకారరోధములవలన నేలాభములేదు."

"నీవు నేడీవిద్య నభ్యసించుచున్నట్లున్నది" యని సుఖద పరిహాసముచేసెను. ఒండొరులచూచుకొని గ్రహించి, వివాహము చేసికొన్నప్పుడే యొక్కొక వేళ మోసము జరుగుచున్నప్పుడు చూచుకొనకుండగనే చేసికొన్న వివాహములయందంతకన్న నెక్కుడువంచన గలుగుట తథ్యము. వివాహమునకు ప్రథ యదియేయగునేని కానిమ్ము— కాని యామీద వివాహమున నేమిసుఖమున్నదో బోధపడగలదు."

నైనా దీనికేవిధమగు ప్రత్యుత్తరము నొసగజాలక పోయెను. నిన్న వ్యాసులవారు భారతీయ వైవాహిక పద్ధతులకును, పాశ్చాత్య పరిణయప్రథకును తారతమ్యములు వినిపించియుండెను. ఆమాటలు కొన్ని యస్పష్టముగ నామెకు జ్ఞాపకముండెను. "నీవు కథకువచ్చెదవా లేదా?" చెప్పుమని యడిగెను?

"నీవు పొమ్ము నేను రాను"

నైనా దేవగృహము సమీపించునప్పటికే కథ యారంభమయ్యెను. పూర్వముకన్న నేడు జనసమ్మర్ధము మెండుగనుండెను. నవయువక సభాసభ్యులు, సేవావిద్యాలయచ్ఛాత్రులు, నధ్యాపకులును సహితము వచ్చియుండిరి. మధురదాసులవారు "రామరావణుల కథ మన యీజీవితము, నీప్రపంచమును గూర్చినకథ, విన నిష్టముండినవిన వచ్చును. ఇష్టములేకున్న మానవచ్చును. దీనిని తప్పించుకొనుటకు

మనకు శక్తిలేదు. మనలో రాముడున్నాడు, రావణుడున్నాడు, సీత యున్నది, ఇత్యాది...

ఆకస్మికముగ సభ వెనుకటిపంక్తినుండి యొకకలకలము బయలు వెడలెను. బ్రహ్మచారిజీ కొందరు మనుష్యులను చేతులునట్టుకొని లేవ దీయుడనెను. గబగబ తిట్లుచుండెన, అల్లరిజరిగెను. జనులందునందునుండి లేచి యాతావుకు బోగుపడరి. కొట్లాటడిపోయెను.

సమరకాంతుడు "గొడవేమి" ప్రశ్నించెను.

బ్రహ్మచారి, బ్రహ్మతేజమునుండి యెర్రిబారినగ్రుడ్లు బయలు వడ "ఏమిసంగతా? ఇచ్చటికి ప్రజ కథవినుటకువత్తురా లేక ధర్మభ్రష్టత్వము కావించుకొనుటకా? మాల, మాదిగ ఎవరైనాసరే లోనికి జొర బడుదురు. ఇది దేవళముకాదు సత్రమైపోయినది" అనిచెప్పెను.

సమరకాంతుడుగ్రుడ్డై "అందరినీ తన్ని పంపివేయు"డనెను.

ఒకవృద్ధుడు చేతులుజోడించి "మేము ద్వారమునకు వెలుపల చెప్పులు విడచుచోటున కూర్చుంటిమి. మీవంటివారి మధ్యకువచ్చి కూర్చుండుటకు మేమేమంత పసివారమా?" అని విన్నవించెను. బ్రహ్మచారి చెప్పునాడించుచు "నీవిచటి కెందుకువచ్చినావు? ఇందెల్లడ నొకే జంబుకానా పరచియున్నది. ఒకరికొకరు తగులుతున్నారా లేదా? ప్రసాదమున్నది, చరణామృతమున్నది. గంగాజలమున్నది. ఇవన్నీ మన్నైపోయాయా లేదా? ఈశీతాకాలపుచలిలో నందరు స్నానాలు చెయ్యాలాలేదా? మిట్టూ నీవు పెద్దవాడవైపోయినావు. చచ్చేరోజులు సమీపించాయి. ఇంకా నీకీమాత్రము బుద్ధికూడారాలేదా!మహాభక్తుని తోకవైవచ్చావు?" అనెను.

సమరకాంతుడు క్రుద్ధుడై "ఇదివరకెన్నడేనావచ్చినావా లేక యిప్పుడేనా? అనియడిగెను.

మిటువా "నిత్యమూ వస్తున్నానురాజా! ద్వారమునకు బైట కూర్చుండి కథవింటున్నాను" అని చెప్పెను.

పూజారి తల మొత్తుకొనుచు "ఈదుష్టుడు నిత్యం వస్తున్నాట్ట! దినదినమూ అందరినీ ముట్టుకుంటూనే ఉన్నాడు. వీడు తాకిన ప్రసాద మంతా తింటున్నారు. ఆచారమున కింతకన్న హానియేమికలుగగలదు? అనదొడగెను. ధర్మాత్ముల క్రోధమునకు పారములేకుండెను. అనేకులు తమపాదరక్షలను బుచ్చుకొని యాబీదలపై బడిరి. భగవంతుని మందిరమున, భగవద్భక్తులహస్తములతో, భగవద్భక్తులపై పాదుకా ప్రహారవృష్టికలుగుచుండెను!

డాక్టరు శాంతికుమారును, నతని సహోపాధ్యాయులును నచట నిలిచి, కొంతకాల మీవినోదమునుచూచుచుండిరి. చెప్పులెగురుట ప్రారంభమైనతోడనే స్వామీ యాత్మానందుడు తనచేతికర్రను దీసికొని పూజారిపైకి దూకెను. డాక్టరు ఘోరసమరము కానున్నదని గ్రహించి స్వామి చేతికర్ర లాగుకొనెను. ఆత్మానందుడారక్తలోచనుడై మీరీ దృశ్యము చూచుచు నిలువగలరా? నేను దీనిని సహింపలేను!" అనెను.

వానిని శాంతపఱచి డాక్టరువ్యంగ్యస్వనముతో "సహావ్వా! ఈశ్వరభక్తులారా! భళి! మీభక్తి నేమనదగును? ఎవరెన్ని పాదుకా ప్రహారములు గురిపింతురో భగవంతుడు వారిపైనంత ప్రసన్నుడగును. వారికి చతుర్విధములు సిద్ధించును. స్వర్గమునుండి తిన్నగా విమానమే తెంచును. కాని మీరెంతకొట్టినా, ధర్మముమాత్రము భ్రష్టమై పోయినది" అనెను.

పూజారి సమరకాంతుడు ధనీరామ్‌సేఠ్ తక్కుంగలవారు నబ్బురపాటుతో శాంతికుమారునివంక చూచిరి. పాదుకలజడి విరమించెను. ఆతరుణమున శాంతికుమారు డంగీధరించి, కండువా వైచుకొని పంచకట్టుకొని నుదుట చందనమలడి, వ్యాసులవారి చిన్నతమ్మునివలె నుండెను. అది ప్రజ ధర్మమని యాక్షేపింపదగిన, వానిపూర్వపువేషము కాదు ఆయన తిరిగి హెచ్చరించుచు "ఏల చేతులుకట్టివైచుకొన్నారు?

విసుగుడు రివ్వురివ్వున! ఆచెప్పులతో నేమగును! తుపాకులు దెప్పింపుడు. ఈధర్మద్రోహుల నంత మొందించి వేయుడు. ప్రభుత్వమువా రెద్దియు ననజాలరు. ఇంక నోధర్మద్రోహులారా! మీరందరు కూర్చుండుడు. ఎన్ని చెప్పు దెబ్బలు తినగలరో తినుడు. ఇచట వర్తకశిఖామణుల దేవ ముందు నన్నంతమాత్రము సంగతియే మీకు తెలియదా? ఈభగవం తుని మందిరమున నడుగు వెట్టునంతటి సాహసమా మీకు? మీ దేవు డేగుడిసెయందో, ఏచెట్టునీడనే యుండగలడు. ఈదేవుడు రత్నవిభూ షలు ధరించును. దధ్యోదనములు, క్షీరాన్నములు గుడుచును. చింకి పాతలు గట్టుకొని సెనగలుతినువారి నీదేవుడు చూడనిచ్ఛగింపడు." అని ప్రసంగించెను.

బ్రహ్మచారి పరశురాముని చందమున భయదాకృతిదాల్చి "బాబూజీ! మీరత్యాచారము గావించినట్లు చెప్పుచున్నారు. అంత్యజులను దేవళములలో ప్రవేశింపనీయవచ్చునని శాస్త్రములయం దెచట వ్రాసి యున్నది?" యని పృచ్ఛచేసెను.

శాంతికుమారు డావేశముతో "కాని శాస్త్రములలో నిదిమా త్రము వ్రాయబడియున్నది? 'నేతిలో క్రొవ్వుకలిపి విక్రయింపుము, మీసములకు రంగు వేయుము, లంచములు మేయుము, పరుల నిందిం పుము, శాస్త్రములను కాలితో తన్ని వేయువాడైనను సరే, నీకన్నబల వంతుడగు వానికాళ్లుకడిగి యాచకుసము సేయుము.' అని శాస్త్రముల యందు భగవంతునిదృష్టిలో నెవ్వడును నల్పుడుకాడు, ఎవ్వడును ఘనుడుకాడు. ఎవ్వడూ పరిశుద్ధుడుకాడు, ఎవ్వడు నపరిశుద్ధుడునుకాడు. వాని యుత్సంగమెల్లరకును దెఱచియేయున్నది." అని రచింపబడి యున్నది స్వామీ" అని ప్రత్యుత్తరమిచ్చెను. సమరకాంతు డచట చేరినవారిలో చాలమంది యంత్యజులపక్షము బూనుటకుసిద్ధముగ నున్న వారేయని గ్రహించి, వారిని శాంతింపజేయు సూచనసేయుచు డాక్టరు గారూ! మీరు వ్యర్థముగ నింత క్రుద్ధులగుచున్నారు. శాస్త్రములయం

దేది వ్రాయబడియున్నదీ? ఏది లేనిదీ? పండితులే యెరుగుదురు. మన మెట్టి ప్రథ చూచుచుంటిమో యట్టులే యాచరింతుము. ఈదుస్తులు యోచింపవలెనా, అక్కరలేదా? వీరికిచటిపరిస్థితి తెలుసును. బయట నెచ్చటనుండియో వచ్చినవారు కారుగదా?" అనెను.

శాంతికుమారుని రక్త ముడికిపోవుచుండెను. "మీరు చెప్పు లేల విసరినార"ని ప్రశ్నించెను.

బ్రహ్మచారి మూర్ఖత్వమును బ్రకటించుచు, "కాకపత్తిరి, పుష్పములుగొని పూజింతురా?" అనెను.

శాంతికుమారు డుత్తేజితుడై "అంధులగు భక్తులకన్నులలో దుమ్ముకొట్టి నైవేద్యము లారగించుట ఇంకెంతోకాలముసాగదు మహాశయా! తెలిసినదా? ఇక భగవంతుడును పాలలో స్నానముచేయుట మాని నీటిలోనే స్నానము సేయుకాల మాసన్నమైనది" యనెను.

ఎల్లరు ఆఁ ఆఁ అనుచుండగనే శాంతికుమారుడు, నాత్మానంద సామియు సేవాశ్రమ పాఠశాలవిద్యార్థులు లేచి వెడలిపోయిరి. భజన మండలికి ముఖ్యుడును నాయకుడును సేవాశ్రమములోని వ్రజనాథుడు. ఆతడును వారిననుసరించెను.

—: 4వ ప్రకరణము :—

ఆనాడిక పురాణశ్రవణము జరుగలేదు. కొందరు బ్రహ్మచారి నాక్షేపింప జొచ్చిరి. "కూర్చుండుటే యేదోమూల కూర్చున్నాడు అంతమాత్రమున వానిని లేవగొట్ట నగత్యమేమివచ్చినది? పోనీ నెమ్మదిగ చెప్పి పంపివేయరాదా! కొట్టుటవలన నేమిలాభము?" అని.

రెండవదినము నియమితసమయమున కథ తిరిగి ప్రారంభింపబడినది, కాని శ్రోతలసంఖ్య చాల తగ్గిపోయియుండెను. మధురదాసజీ

తొలినాటియుత్సాహము కలిగింప జూచుచుండెను. కాని జను లావులించుచుండిరి. వెనుక నాసీనులైయున్నవారు గుఱ్ఱుపెట్టి నిద్రించుచుండిరి. దేవాలయావరణ మొక్కింత చిన్నదైనట్లు, సింహద్వారము రవ్వంత క్రిందికొరిగినట్లు దోచుచుండెను. భజనమండలి లేకుండుటచే నిశ్శబ్దతయు నతిశయించెను. అచట నవయువక సమాజమందిరమున కెదుట మైదానములో శాంతికుమారుని కథనము సాగుచుండెను. వ్రజనాథుడు, సలీము, ఆత్మానందులవారును వచ్చుచున్నవారికి స్వాగతములిచ్చుచుండిరి. కొలదికాలమున మధ్యనున్న వేదిక చాలకపోయెను. క్రమశః మైదానమే చిన్నదైపోయెను. అందుజేరిన వారియందధికాంశము ప్రజలు దిగంబరులు. కొందరు జీర్ణవసనములు ధరించినవారును గలరు. వారిశరీరములనుండి మాలిన్యపుదుర్గంధము, పొగబీల్చినదుర్వాసనయు నెడలుచుండెను. స్త్రీలు చినుగు ముడిగుడ్డలు కట్టుకొని మెట్టెయాభరణములు నలంకారములును లేకయుండిరి. పట్టుదుకూలములు, బంగరుభూషణాలంకారములు, పరిమళద్రవ్యవాసనలు, పేరునకైన లేకుండెను. కానివారియెడదల దయయుండెను, ధార్మికచింతయుండెను, సేవాభావముండెను, త్యాగముండెను, క్రొత్తగావచ్చువారికి తావొసంగక కాళ్ళుచాచుటలేదు. ఊరకే చూచుచు తిష్టవైచుకొని కూర్చుండుటయు లేదు. శత్రులరాకజూచి భయపడినట్లుముడుక జరిగి సర్దుకొని కూర్చుండి క్రొత్తవారికిని చోటిచ్చుచుండిరి.

తొమ్మిది కొట్టుసరికి కథ ప్రారంభమయ్యెను. అది దేవీదేవతల కథకాదు, బ్రహ్మక్షత్రియుల తపశ్చరణ వృత్తాంతముకాదు, క్షాత్రవ వీర్యము, దానమునుగ్గడించు కథకాదు. ఇదిసహృదయత, కర్మశుద్ధియు ధర్మమునకు మూలసత్వముగల పురుషుని పావనచరిత్రము. ఎవని మనసు నిర్మలమో వాడే యుత్కృష్టుడు. ఎవనిచిత్తము మలినమో వాడె నికృష్టుడు. ఏవాడు కృత్రిమసంఘమును సృష్టించి, సంఘమున నొకయంగము మదాంధము, వేరొండు దానినిమ్లేచ్ఛమునుగ నొనరించి

యుండకుండెనో, యెవ్వడొక నిలలాటమున ఘనతసూచించు తిలకమును మరియొకనిముఖమున నీచత్వసూచకమగు కళంకమును పెట్టియుండలేదో అట్టివాని పావనచరిత్ర. ఈచరిత్రయం దాత్మోన్నతికాక సజీవ సందేశమున్నది. ఆచరిత్ర వినిన శ్రోతలకు తమయాత్మబంధనములు విడిపోయినట్లును, విశ్వమంతయు పవిత్రము, సుందరము నయిపోయినట్లును దోచుచుండెను.

నైనాకు ధర్మముయొక్క పాషండత్వ మసహానీయముగనుండెను. ఆమెతో నమరకాంతు డీవిషయమునుగూర్చి తఱుచుగ ప్రసంగించుచుండెడివాడు. అస్పృశ్యులయెడ గావింపబడు నత్యాచారములను గాంచి నైనాయెడలు మండుచుండెడిది. నమరకాంతుని భయమే లేకున్నచో నామె పూజారిని కసరికొట్టెడిది. ఆహేతువున శాంతికుమారు డీసమయమున తిలకధారులపై ధ్వజమెత్తినపు డామెహృదయము ముగ్ధమై వానిచరణములకడ వ్రాలినది. అమరునిచే నాతనిప్రశంస యామె వినియేయున్నది. ఈతరుణము నతనియందు వానినిసమీపించి "మీరు ధర్మమునకు నిక్కంపు దేవతలు. తమకు నమోవాకములర్పించుచుంటి" నని చెప్పవలె నన్నంతశ్రద్ధ యీామెమనసున నుత్పన్నమయ్యెను ఆమెకు చుట్టునున్న జనులక్రోధమునుజూచి వారాతనిపై బడుదురేమో యనుభీతి యుదయించెను. ఆమెకు శాంతికుమారుని యండనిలచి యతనికి తోడ్పడవలెనని కోర్కె జనించెను. అతడు కొందరితోగూడి నిష్క్రమించుటతోనే యామెకూరట గలిగెను. ఆమె సుఖదవెంట నింటికి వచ్చివైచెను.

మార్గమధ్యమున సుఖద ఆదుర్మార్గుడు నేడెచ్చటినుండి యూడిపడెనో తెలియదు. దానికితోడు డాక్టరుగారు వానిపక్షమే వహించి యుద్ధమునకు సిద్ధమైరి" అనెను.

"భగవంతుడు కొందఱిని నీచులుగను, కొందఱిని ఘనులుగను సృజించి యుండలేదు" అనెను నైనా.

"దైవమే సృజింపకున్న నింకెవరు చేసినారు?"

"అన్యాయము"

"చిన్న, పెద్ద ప్రపంచమున నెన్నడున్నారు. ఉందురు?"

నైనా తర్కవితర్కములకు గడంగుటయుచితము కాదనితలచెను.

మఱునాడు నవయువక సభలు నస్పృశ్యులకు వేరొక కథాశ్రవణము జరుగునని తెలిసి, యామెహృదయ మచటికరుగవలెనని వేధింపసాగెను. ఆమె సుఖదవెంట గుడికిజనెను. సుఖద కునికిపాట్లుపడుట ప్రారంభింపగనే, అది యీనాడు శీఘ్రముగనే ప్రారంభించెను. ఆమెకు విరక్తి భావముదయించి బయటికి వచ్చివైచి బండియెక్కి యువజనసభామందిరమునకు వెళ్ళిపోయెను. ఆమె సుఖదకీసంగతి తెలియకుండ నట్లుదూరమున నిలచియే యాసమావేశమునుచూచి తిరిగి రావలెననుకొనెను. దవ్వుననుండగనే యామెకు విద్యుద్దీపములకాంతి గనవచ్చెను. కొంచెము ముందుకు సాగుటతోడనే వ్రజనాథుని కంఠస్వరులహరులామె చెవి సోకజొచ్చెను. శకటము సభాస్థల సామీప్యమునకేగగనే, శాంతికుమారుడు వేదిక నధిరోహించెను. ప్రజాసముద్ర ముప్పొంగియుండెను. శాంతికుమారుని ప్రతిభ యాసంద్రము పైనెద్దియో విశాలవ్యాపకమగు నాత్మకరణి నావహిల్లియున్నట్లు దోచెను. మంత్రముగ్ధయైన వధువున కొంతకాలము నైనాశకటమందుపవిష్టయై వానియుపన్యాసము వినుచుండెను. పిదప క్రిందికిదిగి మెల్లగ వెనుకనిలువబడెను.

ఒక ముదుసలిస్త్రీ "ఎంతవరకు నిలచియుందువు బిడ్డా! లోనికేగి కూర్చుండు"మనెను.

"ఇక్కడ సుఖముగానేయున్నది. వినబడుచున్నదికూడ" అనెను నైనా.

వృద్ధురాలు ముందు నిలచియుండెను. ఆమె నైనాచేతిని దొరకబుచ్చుకొని తాను నిలచియున్నస్థలమునకులాగి నిలువబెట్టి, తాను నైనావెనుక నిలచెను. అంత శాంతికుమారుడు నైనాకెదుట

కనపడెను. ఆయన ముఖమండలమున దేవోపమ తేజచ్ఛాయ యావ హించియుండెను. ఆత డొకదివ్యస్థలమున నిలచియున్నట్లును, అచటి వాయువాసమయమున సుధామయమైనట్లును తోచుచుండెను. ఏదరి ద్రులవదనముల నిరంతరధూషణవృష్టికతమున విషాదచ్ఛాయ లలము కొనియుండు టామె గాంచుచుండెనో, వారి ముఖమండలముల, తమ కేదేని పెన్నిధి యొండు లభించినమాడ్కి, యొకవిధమగు గర్వమయ వికాసము నేడామెకు గోచరించుచుండును. ఇంతనమ్రత, యింతభద్రి తయు నామె మున్నెన్నడును వారియందు చూచియుండలేదు.

శాంతికుమారుడు వచించుచుండెను. "మీరీశ్వరుని మందిరము నుండి బానిసవృత్తినలుపుటకే శపథము పూనివచ్చియుండిరా? మీరు తనువులతో, మనసులతో, పరుల సేవయొనర్చుచున్నారు; కాని మీరు వానికి బానిసలు. మీకు సంఘమునందెట్టి స్థానమునులేదు. మీరే సంఘమునకు పునాదులు. మీపైననే సంఘ మాధారపడి నిలచియున్నది, కాని మీరస్పృశ్యులు. మీరు దేవళముల బ్రవేశింప వీలులేదు. ఇట్టి యవినీతి యీదార్భాగ్యపు దేశమునగాక యెందైన నుండునా? సర్వదా మీరిట్లే పతితులు, దళితులునై మననిచ్చగించు చున్నారా?"

ఒకవాక్కు "మావశమేమగును?" అని వినవచ్చెను.

శాంతికుమారు డుత్తేజితస్వరముతో తిరుగపలుకసాగెను. "ఎంత దనుక మీవశమున లేదని తలంచుచుందురో, యంతవరకు మీవశమున నుండదు. దేవమందిర మొకవ్యక్తిదికాని, యొకకులముదికాని కాదు. అది హిందువు లందరివస్తువును? ఎవడేని మిమ్ము నిరోధించునేని యది వాని దుర్నయము. మీమీద నగ్నిగోళవృష్టి జరిగినను మీరు దేవళ ద్వారమునుండి కదలకుడు. కించిద్విషయములకును మీరు సర్వస్వ నాశము గావించుకొందురు, ప్రాణము లర్పింతురు. ఇది మతవిష యము. ధర్మమెల్లరికి ప్రాణముకన్న ప్రియమగువస్తువు. ధర్మోద్ధరణ ప్రాణత్యాగమువల్ల నైనది. ప్రాణము లర్పించుటచేతనే కాకున్నది.

కడచిన దివసమున జరిగినదుర్ణయ మచటిశ్రోతల నెల్లర నుత్తేజితుల నొనరించివైచినది. వారు పగలంతేయూ నావిషయమే చర్చించుచుండిరి. మందుగుండు సామగ్రి సిద్ధమయ్యెను. దానికి 'జానకి[త్రాడు]' దగిలించుటయే శేషించియుండెను. ఈపలుకు లాయగ్గిత్రాటిపని నొనరించివైచెను. సాంఘికశక్తి వారిసాహసమును వృద్ధిగావించెను. జనులు శిరోవేష్టములను సవరించుకొనిరి. ఆశనములు మార్చిరి. ఒకరి వంక నొకరు బయలుదేరెదరా లేక యింక నాలోచించుట కేమైనగలదా!" యని ప్రశ్నించుకొనుచున్నట్లు పరస్పరావలోకనము లొనరించుకొన సాగిరి. తదుపరి శాంతించిరి. సాహసము బిలములునుండి తలనుంత యీవలకుబెట్టి వెనుకకులాగికొను మూషికముచందమున బయువడెను.

నైనా సమీపమున నిలిచిన వృద్ధాంగన "మా దేవాలయములు తీసికొన్నారు మే[illegible]!" అనెను.

నైనా పడిపోవుచున్నగోడను పడకుండ నాపుచున్నట్లు "దేవళము లేవ్యక్తివికావు" అనెను.

శాంతికుమారుడు ప్రతిధ్వనించు స్వరముతో దేవుని దర్శనము చేసికొనుటకు నావెంట వచ్చువా రెవ్వర"ని ప్రశ్నించెను.

ముసలిది "లోనికెవ్వరూ రానివ్వకపోతేనూ?" అనియడిగెను.

శాంతికుమారుడు పిడికిలిబిగించి "ఎవరురానీయరో నేనుచూతును. మనయీశ్వరు డెవరిసొత్తునూకాడు, ఇనుపపెట్టెలలోపెట్టి దాచుకొనుటకు. నేడే యీసంగతి యెల్లప్పటికీ తేల్చివేయవలెను" అనెను.

కొన్నివందలమంది స్త్రీ పురుషాదులు శాంతికుమారుని వెనుక దేవళమువంకకుబోయిరి. నైనాహృదయము కంపింపసాగెను, కాని యామె తనమనసును తిరస్కరించి యీజనసమూహము వెన్నంటి పోయెను, తనసోదరు డేవేళ యిచటనుండియున్న నెంతసంతసించియుండునోయని యామె యనుకొనుచుండెను. ఆయూహతోకూడ పావురములవలె సందియములు నెగురజొచ్చెను.

ఆజనసముదాయము మెల్లమెల్లగ దేవాలయమువంకకు సాగుచుండెను. ఇతరులుకూడ వచ్చి యందుకలియుచుండిరి. మందిరమును సమీపించుచున్నకొలది, వారిసాహసమును క్షీణింపసాగెను. ఏస్వత్వము నుండి వారు సర్వదా వంచింపబడుచుండిరో దానికొరకు వారికి విశేషాభిలాష లేకుండెను. దెబ్బలువడినందుకు దుఃఖముమాత్రమే యుండెను. న్యాయజ్ఞానమున జనించు విశ్వాసమచట లోపించియుండెను. జనులసంఖ్య యింక నతిశయించుచుండెను. ప్రాణముల నర్పించువారన్న నరుదుగనే యుండిరి. సామూహికోపద్రవ భయపరిదర్శనముచే జయము వడయు నాసనే వారిని ముందునకు నడిపించుచుండెను.

ఆప్రజాసమూహము దేవమందిరమును సమీపించునప్పటికి పదిగంటలయ్యెను. బ్రహ్మచారి పలువురు పూజారులు, పండాలును,కర్రలు చేతబట్టుకొని ద్వారములో నిలచియుండిరి. లాలాసమరకాంతు డిటునటు దిరుగుచుండెను.

బ్రహ్మచారిని సమీపించి "నీవు మహాధర్మాత్ముడవై పోయితివి. అర్ధరాత్రిపర్యంతము గుడియందే జూదమాడుచుందువు. దమ్మిడీ కూడ విశ్వాసమున నమ్ముకొనుచుందువు. కూటసాక్ష్యము లిత్తువు, ప్రతీగుమ్మము తిరిగి బిచ్చమెత్తుదువు. అయినప్పటికీ నీవు ధర్మమునకు ముఖ్యుడవు. నీస్పర్శమాత్రమున దేవతలకు కళంకమువచ్చును" అని దులిపివేయవలెనన్నంత కోపమువచ్చెను నైనాకు.

ఆమె తనయాగ్రహము పట్టజాలకపోయెను. వెనుకనుండి దారి చేసికొనుచు నాసమూహములోనుండి యామెవచ్చుచుండ శాంతి కుమారుని కంటబడెను. అతడు రిచ్చవడి "ఇచటి కెట్లువచ్చితివి నైనా? నీవు లోపల పురాణము వినుచుందు వనుకొంటిని అనెను.

నైనా కృత్రిమరోషముతో "మీరు నామార్గము నడ్డగించుచున్నారు" ఎట్లుపోదును అనెను.

శాంతికుమారు డాజనుల నడ్డగించుచు "నీవు వీరియడ్డముచేత నిలచిపోయితివని యెరుగ"ననెను.

నైనా యించుకనిలచి "మీరు మాదైవమును భ్రష్టుచేయ నెంచుచున్నారా!" యని ప్రశ్నించెను.

శాంతికుమారు డామెహేళనమును గ్రహింపలేకుండెను. అత డామెను "నీయభిప్రాయము నట్టిదేనా? యని యడిగెను.

నైనా క్రోధమునునటించి "మీరు దేవాలయము నస్పృశ్యులతో నింపివేసినచో దేవత భ్రష్టముకాదా?" యనియడిగెను.

శాంతికుమారుడు గాంభీర్యముతో "దేవత భ్రష్టులనుపునీతుల గావించుననుకొంటిని. తానే భ్రష్టగునని తలపలే"దని పలికెను.

అంతలో బ్రహ్మచారి గర్జించుచు "మీరు భగవంతునియాలయ ద్వారమున నుపద్రవము సేయవచ్చినారా?" యనిప్రశ్నించెను.

ఒకపురుషుడు "మేము దుండగముసేయ రాలేదు. భగవంతుని దర్శనము చేసికొన వచ్చితి"మనెను.

సమరకాంతుడా మనుష్యునదలించుచు "నీతండ్రి, నీతాత యెన్నడేనా దర్శనము చేయవచ్చెనా లేక నీవే మహావీరుడవా?" యని పృచ్ఛించెను.

శాంతికుమారు డాపురుషుని శాంతపఱచి "తండ్రితాతలు చేయని పనులన్నియు పుత్రులకు, పౌత్రులకు వర్జనీయములా? లాలాజీ తాతముత్తాతలు తంతివార్తలు విద్యుచ్ఛక్తి నెఱుగరు. నేడు వాటి వ్యవహారమే ప్రబలియున్నది. ఊహలయందు వికాసము గల్గుచుండును. మీరు దానినాపజాల" రనెను.

సమరకాంతుడువ్యంగ్యముగ "అందుకనియే భగవంతుని భక్తి విడనాడి వానికి విద్రోహులగునట్లు మీయూహలో నీవికాసము గలిగినది కాబోలు"ననెను.

శాంతికుమారుడు "భగవంతునికి ద్రోహి నేనుకాను. వాని భక్తులను పూజచేసికొననీయనివాడే ద్రోహి. ఏమి? వీరు హిందూసంస్కారములను పాటింపరా? అయినను దేవాలయద్వారములు వారికేలమూసి వేయబడినవి?" యని ప్రతివాదము గావించెను.

బ్రహ్మచారి గ్రుడ్లు పెద్దవిచేసికొని "మద్యమాంసములు తినువారిని, నిషిద్ధకర్మలు చేయువారిని దేవాలయములోనికి రానీయు వీలులే"దనెను.

శాంతికుమారుడు శాంతముగ "మద్యమాంసములు చాలమంది బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులును ప్రాశింతురు. వారిని మీరేల యడ్డగింపరు? ప్రాయికముగ నెల్లరు త్రాగెదరు. ఇచట నట్టివారినేల పూజారులు, నాచార్యులు గావించి నిలిపినారు?" అని యడిగెను.

సమరకాంతుడు చేతికఱ్ఱను సవరించుకొనుచు "వీరెల్లరూఱక లక్ష్యపెట్టరు. వీరిని దండముసాయముననే పాఱద్రోలవలెను. కొంచెమేగి రక్షకభట కార్యాలయములో చెప్పిరమ్ము. వీరిచ్చట నుపద్రవము చేయవచ్చిరని" అనెను.

అప్పటి కనేకులు పండాలు, పూజారులు గుమికూడిరి. వారందరు కర్రలమొనలతో నాగుంపును దొలగింపజొచ్చిరి. ప్రజలయందు పలాయనభీతి యుదయించెను. కొందరు తూర్పు, కొందరు పడమరగను పారిపోసాగిరి. శాంతికుమారుని తలపైనొక ప్రేటుపడెను. కాని యతడు నిలచినచోటనే నిలువబడి, జనులకు "పారిపోకుడు పారిపోకుడు. అందరు నిచటనే కూరుచుండుడు, దేవునిపేర మీప్రాణములు బలిగావింపుడు ధర్మముకొరకు——"

కాని రెండవసారి వానిశీర్షమున వేరొక ప్రహారముపడుటయు, నాతనివాక్యము పూర్తికాకుండగనే యాతడు నేలవ్రాలెను. సంబాళించుకొని యెట్లైననోచి నిలువనుంకించుచుండె గాని యంతలో దడదడ దెబ్బలు మెండుగ తలపై బడుటయు నాతడు మూర్ఛిల్లెను.

5వ ప్రకరణము

సారెకు సారెకు నైనా గుమ్మముదగ్గరకు వచ్చుచు? సమరకాంతుడచట నాసీనుఁడై యుండుటచే మగుటి చనుచుండెను- ఎనిమిదిగంటలయ్యెను కాని లాలాజీ గంగాస్నానమున కేగలేదు. నైనా శేయయంతయు నిటునటు దొర్లుచుండెను. ఆమె శాంతికుమారుడు గాయపడుట గాంచియుండెగాని నిర్జీవప్రతిమకరణి రాపడి నిలచెను. వానిడాయజని రక్తస్రావమునైన నరికట్టు యత్నముసేయ నేరకపోయెను ఆమె తాటాతూటముగ సమరునికడ ప్రారంభచికిత్సావిధానము నభ్యసించియుండెను. కానితరుణమున నుపయోగింపలేకపోయెను. జనసమూహమతని చుట్టుముట్టుటయు చూచెను. పిదప వైద్యునిరాక, శాంతికుమారుని మోయించుకొనిపోవుట చూచినది కాని కదలలేదు. కట్టివైచిన పశువుభాతి మాటిమాటికి నామెమనసు పాటిపోవ నుంకించుచుండె గాని యామెపగ్గమును రెండుచేతులబట్టుకొని యాపుచుండెను. కతమేమి! సంకోచము!

తుదకామె గుండె దిటవుగావించుకొని గడపదాటి వసారాలో నడుగిడెను.

సమరకాంతు "ఎచటికేగెద" నని యడిగెను.

"కొంచెము దేవాలయమువరకు వెడలివత్తును"

"అచ్చటికైనచో మార్గము బంధింపబడినది. మాలమాదిగలెల్లరెచటినుండియో వచ్చి గుమ్మములో కూర్చుండిరి. లోపలికెవ్వరిని పోనీయకున్నారు. రక్షకభటులు వారిని వెనుకకంపివేయు ప్రయత్నములు సలుపుచున్నారు. కాని యానిర్భాగ్యులు వినుటలేదు: ఇదియంతయు శాంతికుమారుని తెలివితక్కువ తనము! ఆతడే వీరికెల్లరకు నాయకుఁడైనాడు. విదేశములకేగి జాతిభ్రష్టుఁడై వచ్చినాడు. ఇకనిచ్చట హైందవధర్మపువ్రేళ్ళు పెల్లగించుచున్నాఁడు. ఆచారములేదు. అతని

స్నేహితుడగు సలీముతో కలసి తినును, త్రాగును. అట్టి ధర్మద్రోహుల కింకేమి తోచును? వీడంతటి స్నేహమే యమరుని పాడుచేసినది. ఈయన నెవ్వరుపాధ్యాయునిగ నియోగించిరో తెలియదు'' అనెను.

నైనా దూరమునుండియే యీదృశ్యము గాంచివత్తునని వంక పెట్టెను. దేవళముదిక్కు చనెను. కొంతదూర మేగినపిదప నొకసందులో జొఱబడి వైద్యాలయముదారిబట్టెను. కుడి యెడమలు చూచుకొనుచూ నేదియో తప్పిదము గావించిన దానివలెవున చరచర నడచి పోవుచుండెను.

ఆస్పత్రి సమీపించినంత, వేలకొలది జనులు పోగైయుండుట, విశ్వవిద్యాలయచ్ఛాత్రులిటునటు పరువులెత్తుచుండుట కంటబడెను. సలీము నగపడెను. ఆమె వానిని చూచుటతోడనే వెనుకకు మరల నుంకించుచుండ, వ్రజానాథు డామెను దారసిలి, "అరే! నైనాదేవి? మీరిచటి కెట్లువచ్చితిరి? డాక్టరు గారికి రేయియంతయు తెలివి లేకుండెను. సలీమును నేనును వానిసన్నిధినే కూర్చుండియుంటిమి. ఇప్పుడే కనులు దెరచిర''ని చెప్పెను.

ఇందరు పరిచితుల మ్రోల నైనా యెట్లు నిలువగలదు? ఆమె త్వరితముగ వెనుకకు దిరిగెను. కాని యిచటికివచ్చుట రిత్తగాదు డాక్టరుగారికి చైతన్యము గలిగినదని తెలిసినది!

ఆమె మార్గమధ్యమందుండెను, ఇంతలో వందలకొలది జనులు పటుగెత్తుకొని వచ్చుచుండుట కనుపించెను. ఆమె యొకసందులో దూరి దాగుకొనెను. ప్రియశః యుపద్రవము జరిగిపోయినది కాబోలు. తా నెట్టులిల్లుచేరుకొనగలదు? ఇంతలో నాత్మానందు డెదురయ్యెను. ఆయన నైనాను గుఱుతించి "ఇచట గుండ్లుప్రయోగింపబడుచున్నవి. రక్షకభటాధికారి కాల్పుకుత్తరువు గావించినాడు'' అనిచెప్పెను.

నైనా ముఖనాళములందలి రక్తప్రసారము కట్టువడిపోయినట్లు వెల్లనయ్యెను.

"మీా రచటినుండియే వచ్చుచుండిరాయేమి?" యనెను.

"అగును. చావుతప్పి బ్రదికితిని. ఈసందులోనుండి వెలువడితిని. మే మూరక నిలచియుంటిమి. అంతియే, ఇంతలో కర్మచారి కాల్చుట కుత్తరువు గావించివైచెను. నీవెచటి కరుగుచుంటివి.

"నేను గంగలో స్నానముగావించి తిరిగి వచ్చుచుంటిని. జనులు పరుగిడుచుండుట గాంచి యిటు వచ్చితిని. ఇంటికెట్లు జేరుకొందు" ననెను.

"ఈసమయమున నచటికేగుట చేటు" అని కొంత సేపటికి తన పిఱికితనమునకు లజ్జించి "కాని సందులలో భయమేమియు లేదు. నడువుము. నేనింటిదాక తీసికొనిపోయెదను. ఎవ్వరైన నడిగిన లాలా సమరకాంతుని తనయునని చెప్పు"మనెను.

"ఈ మహాశయుడు సన్న్యాసి. కాని యెంతభీరువు. మున్ముందు పేదలను రెచ్చగొట్టినాడు. కొట్టుట ప్రారంభించినంతనే పలాయనము చిత్తగించుచున్నాడ"నుకొనెను తనలో తాను నైనా.

వీలు చిక్కలేదు కాని లేనిచో నాతడు నామె యెన్నడు మఱచిపోకుండునట్లు దులిపివేసి యుండెడిదే. ఆయనవెంట సందులు గొందులు తిరిగి పదిగంటలగుసరి కామె యిల్లు చేరుకొనెను. ఆత్మానందుడు వచ్చినదారినే మగుడి చనెను. నైనా వానికి ధన్యవాదమైన చేయులేదు. విశేషించి వానియందామె కణుమాత్రము భక్తి లేకుండెను.

లోనికేగగనే సుఖద ముంగిలివాకిట నిలువబడియుండుట ప్రజలు చిందరవందరగ పరుగులిడుచుండుట యామెకు గనవచ్చెను.

"నీ వెందేగితి వదినే? పోలీసులగ్ని వర్షము గురియించిరి. పాపము జనులు పాఱిపోవుచున్నా" రనెను సుఖద.

"నాకు త్రోవలోనే తెలియవచ్చినది. సందులోనుండి దాగికొని వచ్చితిని.

"ప్రజ లెంతపిఱికిపందలు! తలుపులుకూడ బిగించి వైచు కొన్నారు"

"లాలాజీ రక్షకభటుల నేలమాన్పింపరు?"

"వారి యాదేశమువనే యాగ్నేయాస్త్ర ప్రయోగము జరిగినది. ఎట్లు మాన్పింతురు?"

"అగుచో నాన్నగారే గుండ్లు ప్రయోగింపించిరా?"

"అగును. వారే రక్షకభటనాయకునితో చెప్పిరి. ఇప్పుడింట నక్కినారు, అంటరానివారు దేవళము ప్రవేశించుటకు నేనుచితమని భావింపను కాని తుపాకులు ప్రేల్చుటగాంచి నారక్తముడికిపోవు చున్నది, ఏధర్మముయొక్క రక్షణయాయుధసాహాయ్యముచేతగాని కాదో ఆధర్మమున సత్యము లుప్తమని గ్రహింపుము' చూడుము! చూడుము! ఆమనుష్యుడు! పాపము గుండుతగిలినది! వక్షము నుండి రక్తము స్రవించుచున్నది!"

అని పలుకుచునే యామె సమరకాంతుని గదిలోజొచ్చి" ఏమండి! లాలాజీ! రక్తనది ప్రవహించునుగాక, దేవళద్వారము విడదా?" యని ప్రశించెను.

సమరకాంతు డవిచలితభావముతో ప్రత్యుత్తర మొసంగెను. "ఏమి వదరుచుంటివి!" మాలమాదిగలను గుడిలో దూరనిత్తునా? నీవమనికన్న రెండంజలు ముందుకు సాగుచున్నావు. ఎవరిచేతినీరైన త్రాగరాదో వారిని దేవళములలోని కెట్లు చొఱనిచ్చుట?"యనెను.

సుఖద తర్కవితర్కములు గావింపలేదు. ఆమె యభిమానవతి యగు మహిళ! ఎయ్యది యభిమానరూపమున నామెను విలాసిని నొనరించి యుండెనో, యేది యామె నల్పులతో గలియనీయకుండెనో, యేది యామెను పగులయాజ్ఞలను సహింపనీయకున్నదో, యట్టియామె తైజసము నేడుత్సర్గముగ పరివర్తిత్తమై యుద్వేత్తుగ నుబికిపోయెను. ఆమె యున్మాదినియై గృహమువీడి

రక్షకభటుల దండనిలచి, పరుగువారు ప్రజల నీరెలుంగున జీరుచు "సోదరులారా! ఏల పారిపోయెదరు? ఇది పరుగెత్తుటకు సమయము కాదు. వక్షస్థలములొగ్గి నిలువవలసిన తరుణము! ధర్మముకొరకు మీరు మీప్రాణముల నెట్లుహోమము చేయగలరో చూపింపుడు! ధర్మవీరులే యీశ్వరుని పొందగలరు! పారుబోతులకెన్నడు విజయము సేకూరదు" అని యరచెను.

పరుగిడుచుండినవారి పాదములు కట్టువడిపోయెను. ఒకయువతి శతఘ్నికెదుట నిలచియుండుటగాంచి భీరుత్వమును లజ్జించినది. ఒక వృద్ధస్త్రీ యామెపజ్జకేగి "బిడ్డా! అట్లునిలువకు! నీకు గోళీ తగులగల దనెను.

సుఖద నిశ్చలచిత్తముతో "పలువురు మరణించిన యీచోట నేను మరణించినను హానిలేదు. సోదరులారా! సోదరీమణులారా! పారి పోకుడు. మీప్రాణములు బలిదానమును గ్రహించియే భగవానుడు మీయెడ ప్రసన్నుడు కాగలడు" అని తిరుగపలికెను.

భీరుత్వమువలెనే వీరత్వమును సంక్రామికము. క్షణికముక్రిందట నాకులవలె నెగిరిపోవుచున్న మనుష్యులు గోడకట్టినయట్లు నిలచిపోయిరి. అపుడు దండప్రహారములు వర్షించినను, గుండ్లవృష్టి కురిసినను వారికి భీతిలేదు.

తుపాకులనుండి ఢాం ఢాం! అనుశబ్దము వెలువడెను. ఒకగుండు సుఖదచెవి దూసికొనిపోయెను. ముప్వురు, నలువురు మనుష్యులు నేల వ్రాలిరి. కాని యీగోడచలింపక యున్నదియున్నటులే నిలచియుండెను.

మరల తుపాకులు మ్రోగెను. నలువురైదుగురు భూశయ్యాగతులైరి కాని యీమానవకుడ్యము చలింపలేదు.

సుఖద యీకుడ్యమునకు స్తంభమైయుండెను. ఒక్కదీపికయింటి కంతకు వెలుగునిచ్చును. బాలవత్సరహుగు హృదయము నాజ్యోతిచందము ననే జనసమూహమును సాహసముచే నింపును.

అది భీభత్సదృశ్యమై యుండెను. ప్రజలు తమకనులయెదుట తమ ప్రేమాస్పదులు గిలగిల కొట్టుకొనుచుండుట జూచుచుండిరి; కాని యొక్కరికనులలోగూడ నశ్రుబిందువులేదు. వారికింతటి సాహసమెచటి నుండి వచ్చినది? సేన కలకాలము రణరంగమున నిలచియుండునా? ఒక దినము ప్రాణములు పణముగనొడ్డు నాచమూసమూహమే, మఱునటి దిన మాగ్నేయాస్త్రముల మొదటిశబ్దము వీనుల సోకినంతమాత్రమున యుద్ధక్షేత్రమునుండి పలాయనమొనర్చును కాని, అది, సత్యము, న్యాయముల బలములేని ధనాశచేత సమకూర్పబడిన సేనయొక్క స్వభావము. ద్రవ్యాశచేతను లేక కేవలము యుదరపోషణార్థమును యుద్ధ మొనరించు సేనస్థితియిట్టిది. కాని యీసమూహములో సత్యము, బలములసత్వ మాంనహించియున్నది. ప్రత్యేకస్త్రీయు, పురుషుడును, మనము ధర్మము; స్వత్వములకొరకు పోరాడుచున్నాము. ధర్మమునకు ప్రాణములర్పించుట ద్విజులనీతియందువలె నస్పృశ్యుల నీతియందు నత్యంతగౌరవదాయకమని గ్రహించెను.

ఇదియేమి! రక్షకభటయువకులు తమతమభారములేల దింపివై చిరి? అరే? తుపాకులేల భుజస్కంధముల బెట్టివైచుకొనిరి! ఎల్లరేటికి వెనుకకు దిరిగిరి! వారు నలువురు నలువురుగ పంక్తులుదీర్చుచున్నారే! నడువ నాజ్ఞయయ్యెనే! దేవళాభిముఖులై వారెల్లరు నడచిపోవు చుండిరే! ఒక్కభటుడును మిగులలేదే!

కేవలము సమరకాంతుడు మాత్రము రక్షకభటాధ్యక్షున కేదియో మాటచెప్పినాడు, అంత లాలానమరకాంతుడు సుఖదచెంగటి కేతెంచి "దేవాలయము తెరువబడినది. ఎవరి కభిలాషయున్న వారు దర్శనము గావించుకొనవచ్చును. ఆటంక మేరికినిలేదు" అనితెలిపెను.

జనులయందు సందడి యతిశయిల్లెను. జనులున్నత్తులై సుఖద చరణములకెరగి లేచి, దేవళాభిముఖులై పరుగిడజొచ్చిరి.

కాని పదినిముసములకు బిదప, జనులు తిరిగివచ్చి తమ ప్రేమా స్పదులగు వారలశవములను కవుగలించుకొని యాక్రోశింపనారంభించిరి. సేవాసదనపు విద్యార్థులు డోలికలు గొనితెచ్చి యాహతుల నెత్తుకొని పోవుచుండిరి. వీరగతి జెందినవారి యుత్తరక్రియలగూర్చి యోచనలు ప్రారంభమయ్యెను. వస్త్రవిక్రేతలనుండి వస్త్రములు, నెచటినుండియో వెదుళ్ళు, త్రాళ్లు, ఘృతము, ఇంధనములు వచ్చిచేరుచుండెను. విజేత లకు ధర్మముమీందనేగాక హృదయములపైగూడ విజయప్రాప్తి సిద్ధించును. పట్టణమంతయు వారినిసమ్మానించుకొనుటకొఱకొందరపడుచుండెను.

సంధ్యాకాలమున నీధర్మవిజేతల శవయాత్ర బయలుదేరెను. నగరమంతట నీవార్త మ్రోగిపోయెను. శవములు దేవాలయ సమీపమునకు దోడ్కొనిపోబడెను. దేవాలయపు తలుపులు తెఱచుకొనియుండెను. పూజారులయు బ్రహ్మచారియొక్కయు జాడలేకుండెను. సుఖద గుడిలోనుండి తులసీదళములు గొనితెచ్చి శవములపైనిడి, వారికత్తుకల చరణామృతముంచెను. ఈద్వారముల దెఱపించుటకే యీవిభీషణసంగ్రామము జరిగియుండెను. ఇప్పుడ ద్వారములు విడియున్నవి! వారిస్వాగతమునకై హస్తములు సారించుచున్నవి. కాని యీసంగర మొనరించిన యోధులు కనులైన దెరువజాలకున్నారు! ఎట్టి విచిత్రవిజయము !! ఏవస్తువుకై ప్రాణము లర్పించియుండిరో వానియెడ నింతటి విరాగము! కొంతకాలము గడచినపిదప శవములను నదియొడ్డుకు గొంపోయిరి. ఒక గంటకుపూర్వ మీయస్పృశ్యుల దిరస్కరించుచుండిన యూ హైందవ సమాజ మిప్పుడీశవములపై పుష్పవృష్టి గురియించినది. త్యాగమునం దెంత శక్తియున్నది.

మరిసుఖద! ఆమె విజయమున కధిదేవతయై యుండెను. అడుగడుగున నామెపేరుతో జయజయధ్వానములు చెలరేగుచుండెను. ఒకచోట పూలుగురిపించిరి. ఒకతావున ఫలప్రాప్తి జరిపిరి. ఒకస్థలమున నాణెముల వర్షించిరి. ఘడియకు మున్నామె నగరమున నగణ్యయైయుండెను.

ఈసమయమున నామె నగరమునకు రాణియయ్యెను. ఇట్టియశ మరుదుగనే లభించును. ఆమెకువాస్తవముగ నీసమయముననిరుదెసగల సౌధములోకింత నిమ్నతరములుగ, బాటకిరుగెలంకుల నున్నమనుష్యులురవంత యల్పులుగ దోచుచుండెను. కాని యింతసమ్రిత, యింత వినయము మున్నెన్నడు నామెయందు లేకుండెను. ఈయశము, నీయైశ్వర్యముల భారముచేత నామెశీర్ష మొకింత యవనతమైనట్లుండెను.

ఇటు గంగానదీతీరమున చితులు బ్రజ్వలించుచుండెను. అటు దేవాలయమున దీపికామాలికలు వెలుగుచుండెను. నలుదెసల వీరుల యాత్మలు దీపించుచున్నవో యనిపించుచుండెను.

—: 6వ ప్రకరణము :—

మరునాటిదినము కోవెలయందెంత సమారోహము జరిగినది, పట్టణమున నెంతగడబిడయైనది యెన్నియుత్సవములు జరిగినవి మొదలగువానిని చర్చించుట యవసరములేదు. పవలంతయు భక్తులదళములు దేవుని దర్శన మొనరించుచునేయుండెను. బ్రహ్మచారి తిరిగి నేడు విరాజమానుడయ్యెను. వాని కానాడు లభించినదక్షిణలు వాని జీవితమందెన్నడు లభించియుండవు. అందువలన వానిమనసునందలి ప్రతికూలభావము మటుమాయమయ్యెను. కులీనులు మాత్రము దేవళములోనికి తమదేహములు సంరక్షించుకొనుచు వచ్చి ముక్కులుమూసికొని బయలుపడుచుండిరి. సుఖద మందిరద్వారమున నిలచి, యెల్లరకు స్వాగతము లొనరించుచుండెను. స్త్రీల గాగిలించుకొనియు, బాలురననునయించియు, పురుషులకు నమస్కృతు లొనరించియు నామెయందరిని మన్నించుచుండెను.

నిన్నటిసుఖదకు నేటిసుఖదకు నెంతయంతరువున్నది! భోగ విలాసముల కనుపులువిడచు రమణి నేడు దయ, సేవలమూర్తియైపోయినది.

ఈదుఃఖితుల భక్తి, శ్రద్ధ, యుత్సాహముగాంచి యామెహృదయము పులకితమై పోవుచుండెను. ఒక్కనికి నోడలినిండ గుడ్డలేదు, కనులలో తెలివిలేదు, దౌర్బల్యముకతమున నడుగులు తిన్నగపడుటలేదు కాని ప్రపంచరాజ్యము ప్రాప్తించినట్లు ప్రపంచమునందలి దుఃఖము, దార్ఢ్యము, లుప్తమైపోయినభంగి, భక్తిభావప్రమత్తులై పరుగుపరుగున వచ్చుచుండిరి. అట్టిసరళ నిష్కపట భక్తిప్రవాహమునబడి సుఖదయు తేలిపోవుచుండెను. మనస్విని, కర్మశీల, మహత్త్వాకాంక్షియునగు ప్రాణి కిదియె ప్రాయశః ప్రకృతియై యుండనోవుపు. భోగులగువారే వీరు లగుదురు.

పిన్నలు, పెద్దలు నెల్లరు సుఖదపూజనీయగ భావించుచుండిరి. అవ్వారలభావన సుఖదయందొక గర్వమయసేవాభావమును ప్రదీప్త మొనరించుచుండెను. కడచిన దినమున నామెయొనరించిన నొకవిధ ప్రబలావేశమున నొనర్చియుండెను. దానికి ఫలమేమగునో యామెకణు మాత్రమైన చింతలేకుండెను. అట్టిసమయములందు హానిలాభముల విచారము హృదయములను దుర్భరములు గావించివైచును. నేడామె గావించుచున్నదానిలో గౌరవమునకనురక్తి, సద్భావము నుండెను. ఆపెకిపుడు తనశక్తి, క్షమ లజ్ఞానముకలిగెను. ఆత్మసిద్ధి నొందినవారు తమతమ స్మృతి విస్మరించి సేవారతులగుమాడ్కి సుఖదకియ్యది యొక విధమగు మైకమైపోయెను.

ఇపుడు సుఖద నగరమునకు నాయకురాలయ్యెను. పట్టణమున జాతిహితార్థమేకార్యముజరిగినను సుఖద దానికి విఘ్నేశపూజ గావించుచుండెను. ఏయుత్సవ, మేపరమార్థసంబంధమగు పని గావింపబడినను, రాష్ట్రహితమునకే యాందోళనజరిగినను సుఖదకందు ముఖ్యస్థానము లభించుచుండెను. ఆమెకిష్టమున్నను లేకున్నను జనులామెను లాగుకొని పోవుచుండిరి. ఆమె వచ్చుటయే సఫలతకు లాంఛనము. ఆశ్చర్యమేదియన సుఖద నేడుపన్యసింప నారంభించినది. ఆమె వక్తృత్వమున భాషా

చాతుర్యము లేకున్నను సత్యమగు హృదయపరికటన యవశ్యముండెను. నగరమునగల యనేకములగు సార్వజనికసంస్థలు, కొన్ని సామాజికములు, కొన్ని ధార్మికములు, కొన్ని రాజనైతికములును నిర్జీవములైపడియుండెను. మాదకవస్తు బహిష్కారసభ వత్సరములనుండి చైతన్యవిహీనమై పడియుండెను. ప్రచారము రవంతయు జరుగుటలేదు. సంఘటన యూవంతలేదు. దానికార్యదర్శి యొక్కనాడామె నీడ్చుకొనిపోయెను. మరునాడా సభకొక భజనమండలి యేర్పాటయ్యెను. పరువురుపదేశికులు బయలువెడలిరి. మహిళలు చాలమంది యింటింట ప్రచారము సలుపుట కుద్యుక్తులైరి. పేట పేట పంచాయతులేర్పరుపబడెను.

ఇప్పుడు సుఖదకు పేదలదుర్దశయొక్క యదార్థస్థితి నవలోకించుటకు సావకాశము కలిగెను. ఇంతదనుక నావిషయముగూర్చి యామెకుగల జ్ఞానము వినికిడిమాత్రమున గలిగినదియే. కన్నులార చూచినప్పుడామెకు వినుటకు చూచుటకుగల యంతరము బోధపడజొచ్చెను. పట్టణమునందలి యిరుకుసందులందు గాలి, వెలుతురు, నెన్నడుచొఱని చోటుల, తగినవైశాల్యములేనితావుల, గోడలుకూడ నెమ్మకొని యుండు స్థలములలో దుర్వాసనచేత ముక్కులు పగులుమూలలందు, కష్టజీవులగు భారతదేశపు సంతానము; రోగదార్ఢ్యముల కాళ్ళక్రిందబడి నలిగిపోయి తమతమ జీవితములను మృత్యుముఖమునుండి దప్పించుకొనుట కుద్యమించుచు తమప్రాణము లర్పించుచున్నవి. నేటికామె అమరకాంతునకు విలాసమువెడగల విరోధము ధనముపైగల యసూయకును నెంతటి సత్యమగు హేతువున్నదో బోధపడసాగినది. ఇప్పుడామెకు యింటిలోనుండుట. మేలిదుకూలముల ధరించుట; మంచిమంచి వస్తువులు తినుటకు విముఖత్వము గలుగజొచ్చెను. సేవకులనుండి శుశ్రూష లుగొనుట యామె త్యజించెను. తనవస్త్రములు స్వయముగ నుదుకు కొనును. ఇంటిని చీపురుచేబూని తానేయూడ్చును. మున్ను పదిగంటలవరకు నిద్రించునామె తెల్లవారకమునుపే లేచును. గృహకృత్యము

లకు గడంగును. ఇపుడామెను నైనా పూజించుచుండును. లాలాజీ యిప్పటి తనగృహపరిస్థితిగాంచి లోలోన కుములుచుండెను. కాని యేమిచేయగలడు? సుఖదకు నేడునిత్యము కొలువుకూటమువలె జరుగు చుండెను. పెద్దపెద్దనాయకులు గొప్పగొప్ప విద్వాంసులు సరుదెంచు చుండిరి. అక్కటతమున నాతడు కోడలికి తొలగవలసి వచ్చుచుండెను. ఇంటిగోడవలనిన వానికీదినములలో మొగము మొత్తిపోయెను. ఏయింట సానుభూతియుండదో యాపీట ననురాగ మెట్టులుండును? ఎచట తన యభిప్రాయముల యధికారముసాగునో యదియేస్వగృహము. ఎవరు తనవిచారములను మన్నింతురో వారేబంధువులు. ఈయిల్లు నేడాతనికి సత్రిపుతుల్యమే. సుఖద నైనాల కేపని చెప్పుటకు నాతనికి జంకు పుట్టు చుండెను.

ఒకదినమున నైనాతో సుఖద "వదినే! ఇప్పుడీయింటిలో నుండు టకు నాకు మనస్కరింపకున్నది. పగిజలు నీవు దివ్యహర్మ్యములో నివ సించుచు మాకుపదేశములు గావించుచుంటివందురేమో! నెలలుగడచి పోయినవి. అన్నియు నొనరించి యలసిపోతిని. కాని మద్యపానముల్పై నొక్కింతయు పనిచేయలేదు. అధికాంశము ప్రజలు తమదురవస్థలు మరచిపోవుటకే మత్తుపదార్థములు సేవింతురు. వారు మనమాట లేటి కిని విందురు? మనముకూడ వారివలె నున్నప్పుడే వారికి మనపలుకులు నచ్చగలవు." అనెను.

కొన్నిదినములనుండియు చలి మిక్కుటముగనుండెను. కొంచెము వర్షముగురిసెను. పుష్యమాసపు శైత్యవాయువు లార్ద్రములై యాకసమును హిమ మంచు చే గప్పి వైచు చుండెను. పిల్లవాడు (వాడిప్పుడు పడుచు లేచుచు నడువగల్గెను) బయటికేగి యాడుకొనగోరుచుండెను. కాని శైత్యభీతి నైనావానినిపోనిచ్చుటలేదు. వానితల కున్నిటోపీకట్టుచు "ఇది బాగున్నది. కాని వాడివలె మనకు

నుండుట సాధ్యమగునా యని చూడవలసియున్నది. నేనేమైన నెలదిన ములలోనే చనిపోవుదు" ననెను.

సుఖద యిదివరకే మనసునిశ్చయము గావించి వైచుకొనియున్న దానివలె "నేనేదైన చిన్నయిల్లొకటి యేసంములోనో తీసుకొని కాపుర ముండ నాలోచించుచున్నాను. వానికా చలిటోపీ తీసియేలపార వేయవు? పిల్లలను రవంత వేడిగాడ్పు తగిలిన వాడిపోవు క్రోటనుమొక్కల గావిం చుట యవసరము. వారి కెండ, వాన, చలి, మంచు వేనిని లక్ష్యము సేయక సహింపశక్తిగల యాటవికవృక్షముల నొనరించుట మం చిది" అనెను.

మందస్మితముతో నైనా "ఆదినుండి యటులుంచలేదు. ఇపుడు పాపము వానిని శిక్షింపదలచుచున్నావు. ఏదైన జలుబు, రొంప పట్టిన పుచ్చుకొనుటకు బదు లీయవలసి వచ్చును." అనెను.

"సరియేనమ్మా! ఎటులుంచవలెనన్న నటులే యుంచుకొనుము నేనేమి చేయగలను."

"ఏల? మమ్ము్మను నీచిన్నియింట నుండనీయవా?"

"ఎవరి పిల్లవాడైన, వారి యిచ్చవచ్చినట్లు చేసికొనవచ్చు. నే నెవ తెను?"

"అన్నకుముందు నీవిటులుండియున్న నీకు వినతులు గావించి యుందును."

అభిమానముతో సుఖద "అప్పటిదాననే కి యిప్పుడును తండ్రి గారితో తగవులాడి వేరింటికాపురము పెట్టినపుడు నేను వెంట నరుగ లేదా? ఆయన నేను విలాసినని తలచుచుండెడివారు కాని నే నెన్నడు విలాసములకు దాసినై యుండలేదు. అవును! మామగారికి కోపము గలిగించుట నాకిష్టములేదు. ఇంతమాత్రము దోసము నాయందుగలదు. ఇప్పటికైన వేరుగ కాపురముండినను వారియనుమతి గైకొనియే. చూతువుగాక? నే నేవిధముగ వారిమనస్సు నొవ్వకుండ నీప్రస్తావ

మును దెచ్చెదనో ఒక్కమారేగి శాంతికుమారుని చూచి రావలెను. నాకచటికరుగుట కవకాశమే చిక్కలేదు''అనెను.

నైనా దినమున కొకసారియైన శాంతికుమారుని జూచి వచ్చుచుండెను. కాని సుఖద కీసంగతి చెప్పలేదు. ఇప్పు డాతడు లేచి కూర్చుండ శక్తుడై యుండెగాని కట్టియూతలేక యడుగైన వేయజాలకుండెను. గాయములు తిన్నది యాతడు. ఆరునెలలనుండి మంచము పట్టినదియు నాతడే. యశము సుఖదకు దక్కెను. ఈవిచార మాతనిని కొంతకాలము వేధించెను. ఆతడు తనయాంతరంగికమిత్రులకైన నీ మాట చెప్పకున్నను, వానిహృదయమున నిది శల్యమై యుండెననుట వాస్తవము. సుఖద స్త్రీ గాకుండిన, నందును తనప్రియశిష్యుని పత్ని గాకుండిన, నీయవమానమున కాతడు పురముగూడ విడిచియుండెడు వాడే. అన్నిటికన్న నెక్కుడనర్థము, సుఖద రెండుమూడుపర్యాయములకు మించి వానినిచూచుట కేగియుండదయ్యెను. అతడుగూడ తన భర్తకు మిత్రుడు గావున నాసంబంధముచేత సుఖదకు వానియెడ విశేషము శ్రద్ధలేకుండెను.

నైనాకు సుఖద వెంట నేగుట కెట్టియిబ్బంది లేకుండెను. రేణుకాదేవి కొలదినములకిత్రమునుండి మోటారు పెట్టుకొనెను. కాని యిది సుఖదయుపయోగముననే యుండెను. వారుభయులు నందు గూరుచుండి బయలుదేరిరి. మన్నూ (లల్లూ) మాత్ర మింటనేల యుండవలెను? నైనా వానినిగూడ వెంట నిడుకొని పోయెను.

సుఖద కొంతదవ్వేగిన పిదప "ఇది యంతయు ధనాఢ్యుల యాడంబరము. నేనే తలచుకొంటినేని దినమునకు మూడణాలతో గడుపుకొనగలను" అనెను.

నైనా వినోదమునకు "ముందుచేసి చూపిన నమ్మకముకలుగును. నేనుమాత్ర మట్లు చేయలే"ననెను.

"ఎంతవఱకు నేను నీయింట నుందునో యంతవఱకు నేనును చేయలేను. అక్కఱతముననే వేరుండవలెనన్న కోరుట"యనెను.

"తోడెవ్వరినైన నుంచుకొనవలెనా?"

"అవసరమని తోచుటలేదు. ఈపట్టణమున వేలకొలంది స్త్రీలొంటరిగనే యుందురు. ఇక నాకుమాత్ర మేమికష్టమున్నది? నన్ను రక్షించువారు పలువురున్నారు. నేనేస్వయముగ నాసంరక్షణగావించుకొనగలను (నవ్వుచు) ఔను! నాయంత నేనే యెవనిపైననైన మఱులుగొని మరణింతునేని యది వేఱుమాట" అనెను.

శాంతికుమారు డాపాదమస్తకము కంబళిగప్పుకొని; కుంపటి పెట్టుకొని, కుర్చీయందాసీనుడై యారోగ్యవిషయకమగు పుస్తకము చదువుకొనుచుండెను. వానికి దినములలోని యాలోచన యెంతసాధ్యమైననంత శీఘ్రముగ తనకు బలము కలుగవలెననియే. ఉవిదలిరువురు వచ్చినసంగతి తెలియగనే పుస్తకమును ప్రక్కనిడి, కంబళీ యూడ్చివైచి, కుంపటికూడ దొలగించి వేయవలెననుకొనెను గాని సమయము చాలదయ్యెను. వారిరువురు గదిలోనికి జొచ్చుటతోడనే ప్రణామము లొనరించి, కూర్చుండుట కాసనములు చూపించుచు "మీపై నాకీర్ష్యము గలుగుచున్నది. ఈచలిలో హాయిగ తిరుగుచున్నారు నేను కుంపటి పెట్టుకొని కూరుచుంటిని ఏమి చేయుదును? లేవనశక్తుడను. జీవితమున నారునెలలు వృథా గడచిపోయినవి. అంతియేకాదు సగమాయుష్కాలమే జరిగిపోయిన దనవచ్చును. ఆరోగ్యము తిరిగి లభించినను సగము మనుష్యుడనే యైయుందును. స్త్రీలు గృహములువీడి బయటికేతెంచి మహాత్కార్యము లొనరించుచుండ నేను గదిలో మూలకూర్చుండి యుంట యెంత సిగ్గుచేటు" అనెను.

సుఖద కన్నులొత్తుకొనుచు "ఈపట్టణమున మీరు వ్యాప్తమొనరించిన జాగృతిని గణించినచో మీయాయుష్కాలము చతుర్గుణములు ఘనతరమైనది. నేనుకూర్చుండియేయుంటినిగాని యశమువచ్చి పడినది" అనెను.

శాంతికుమారుని పాండురవదనమున నాత్మగౌరవచ్ఛవియలముకొనెను. సుఖద ముఖతః ఇట్టి యోగ్యతాపత్రము వడయుటచే వాని జీవితము సఫలమైనట్లుతలంచెను.

"ఇది మీయౌదార్యము! మీరుచేసి చూపినది చేయుచున్నది మీవల్లనే కాదగ్గది అమరకాంతుడు వచ్చినచో వానికిచట స్థానమే లేదని బోధపడగలదు. ఈవత్సరకాలమున నిచటజరిగిన పనినాతడు కలయందైన భావనచేసికొని యుండజాలడు. ఇచటి సేవాశ్రమములో బాలికలసంఖ్య పెరిగిపోవుచున్నది అభివృద్ధి యగుచునేయుండిన వేరొక తావునకు మార్చవలసివచ్చును. ఉపాధ్యాయులు లేకయుండిన నెవ్వరో చెప్పజాలను. సభ్యసమాజమెంత యశక్తి చూపుటగాంచి నాకెంతయు విషాదము గలుగుచుండును. పనినిగాంచి వారు స్వార్థములో మునిగిపోయియుందురు. ఎంత పెద్దవారైనను సంఘస్వార్థపరత్వమున్నది. ఐరోపాదేశము నుండి యుపాసించి యాచారము బడయగంటిమి. కాని యివియన్నియు నుండినను కూడ, మనభవిష్యత్తు ఉజ్వలమైయున్నది. నాకందుకు సందేహము లేదు. భారతీయుల యాత్మలు జీవించియున్నవి. మన సేవాత్యాగముల సనాతనాదర్శములు తిరిగివచ్చు నాశుభసమయము నాతిదూరముననే యున్నదని నాకు సంపూర్ణవిశ్వాసమున్నది. అప్పుడు మనజీవితములకు ధనమే ధ్యేయము కాకుండును. అప్పుడు మన విలువ ధనపు త్రాసులలో దూచకుందురు" అనెను.

లల్లూ కుర్చీయెక్కి గోడపైనుండి సిరాబుడ్డితీసి యాచేతులు నోట బెట్టుకొని నలుపురంగు బూసికొని సంతసించుచుండెను. నైనా వడివడి పరువిడి వానిచేతినుండి బుడ్డిలాగుకొని, వానినొక చిన్న దెబ్బవైచెను. శాంతికుమారుడు లేవ ప్రయత్నించి యటులోర్వజాలక "ఏల కొట్టెదవు నైనా! ఎంతమహానుభావుడు? ఎవడు తననోట కాలిమబూసుకొని యు ప్రసన్నుడగునో వాడుగాక మనవా, రెవ్వరెంత యపకీర్తి నొదవిన ముసుగువెట్టుకొని మూలకూర్చుండువారము ఘనులము?" అనెను.

నైనా బాలకుని శాంతికుమారుని యంకతలమున గూరుచుండ బెట్టుచు "అటులైన నీమహాపురుషుని మీరేతీసికొనుడు. వీనిమూలమున నాదమరచి కూర్చుండుటకైన వల్లకాదు" అనెను.

శాంతికుమారుడు బాలు నక్కునజేర్చికొనెను. ఆమృదులోష్ణ స్పర్శకతమున నాతనికి గలిగినతృప్తియు, మాధుర్యానుభవమును వాని జీవితమున క్రొంగ్రొత్తవి. అమరకాంతునియెడ వానికిగలస్నేహ మీ చిన్నియాకృతిలో నిమిడిపోయి, దృఢతరము నతిశయమునగుచుండెను. అమరుని స్మృతిచే వానికను లార్ద్రము లయ్యెను. అమరు డాత్మీయుల నెంతటి యనుపమానందమునుండి వంచించుచుండెనో తలచుకొని వానికి మరియొకింత విషాదము గలిగెను. నేటికాయనకు తనజీవితమునందొక విధమగు రిక్తత యభావములజ్ఞానము కలిగెను. ఏవాంఛల నతడు తన మనసున నణచిపెట్టియుంచెనో యవి నివురుగవిసిన నిప్పుకలయట్లు తిరిగి రాజసాగెను.

బాలకుడు శాంతికుమారుని మోమున సిరా పులిమివైచి, యీ పనికే వానియొడిలోని కెక్కినట్లు క్రిందికిదిగుటకు పెనుగులాడెను. నైనా నవ్వుచు "మీముఖ మొకింతచూచుకొనుడు ఈమహాపురుషుడు మీతో వసంతములాడివైచినాడు. దుష్టుడ"నెను.

సుఖదకూడ నవ్వాపుకొనలేకపోయెను. శాంతికుమారు డద్దములో ముఖముచూచుకొనెను. ఆతడును విరగబడి నవ్వజొచ్చెను. ఆ కలంకమే వానికి యశోతిలకముకన్న నెక్కుడుల్లాసకరముగ నుండెను.

అంతట సుఖద "మీరు పెండిలి యేటికి చేసికొనలేదు డాక్టరు గారూ!" అని ప్రశ్నించెను.

శాంతికుమారుడు తనజీవితమున కాలంబనములుగగావించుకొని యనుసరించుచున్న సేవయు, వ్రతము, నీశత్యాగతుడైన దినములలో నించుక క్రింది కొరుగసాగెను. జీవితమునకేది మూలసత్యమని యాతడు భావించుచుండునో యది యీతరుణమున నంత దిటవుగలేదు. యీ

యాపత్కాలమున వానికిని తనజీవితము భారముగదోచిన సమయములు పెక్కులుగలవు. ఉపచారములు సలుపువారికి లోటులేదు. ఎనిమిది ఝామములును వానిని నలువ్రురెదుగురు పరివేష్టించి యుండువారు. పట్టణమందలి పెద్దపెద్దనాయకులు రాకపోకలు సలుపుచుండిరి. కాని శాంతికుమారుడు తానొరుల సహృదయత, యోగ్యతలపై భారము వైచితినని యోచించుచుండును. ఆత్మకుతుష్టిగలుగు కోమలత్వము మాధుర్యమున సేవయందు లోపించియుండెను. భిక్షుకుల కోరుల దానమును నిరాకరించుట కేమియధికారముండును? దాన మేరూపమున లభ్యమైనను వానికి స్వీకరింపవలసి యుండును. ఈదినములయందాతనికి పలుమార్లు మాతృస్మృతి గలిగెను. ఆస్నేహమెంత దుర్లభమైనది! వానిస్థితి దెలిసికొనుటకు నైనా యరుదెంచెడి కించిత్కాలమున వానికొకవిధమగు స్ఫూర్తియొక్క యనుభవము గలుగుచుండెడిది. ఆమె యతనిసమీపమున నున్నంతకాలము వానిబాధ యెచటనో మణగియుండెడిది. ఆమె వెడలుటయే తడవుగ నామూల్గు, నావేదనయు తిరిగి యారంభించెను. వాని యూహయందు మృత్యుముఖమునుండి దప్పించినది యీనైనా యొక్క సరళానురాగమే యైయుండెను. కాని యామెస్వర్గీయదేవత! మరియొండుకాదు! గణనాతీత?

సుఖదవైచినప్రశ్న విని చిరునవ్వునవ్వుచు "పెండ్లిచేసికొని సుఖపడువాని నెవ్వనిని గాంచకుండుట చేతనే" యనెను శాంతికుమారుడు.

సుఖద తనకిది ఘాతగభావించెను. "గోసమెల్ల స్త్రీలదిగనే యగపడుచుండునా?" యనెను.

శాంతికుమారుడు శిలాప్రహరణము తగులకుండ దప్పించుకొన్నవిధమున "నేనట్టు లనలేదు. విశేషించి దానికి ప్రతికూలమే పలికితినేమోకూడ" అనెను.

"ఇంతమాత్రమైన నొప్పుకొనుటయదృష్టము. ధన్యవాదములు. దీనిచేత పురుషులిష్టపడినచో వివాహము గావించుకొని సుఖింపవచ్చుననుట స్థిరపడినది."

"కాని యత్నించినగూడ నవరోధింపనేరని పశుత్వము పురుషులలో కొంతయుండును. ఆపశుత్వమే వారిని పురుషులుగ నొనరించును. వికాసములో నతడు స్త్రీకి వెనుకబడియేయుండును. ఎన్నడు వానికి పూర్ణవికాసముగల్గునో నాడాతడు స్త్రీయై పోవును. వాత్సల్యము; స్నేహము, కోమలత్వము, దయ వీనియాధారమున సృష్టి నిలచియున్నది. అవి స్త్రీలగుణములు. ఇంతమాత్రము స్త్రీ గ్రహించిన నిరువురి జీవితములును సుఖదములగును. స్త్రీ పశువుతోపాటు పశువైపోయినప్పు డిరువురిజీవితములు దుఃఖభాజనములగును.

సుఖద యుపహాసస్వరమున "ఈసమయమున మీరు నిక్కముగ నొక నూత్నాభిప్రాయము ప్రకటించిరి. నేనింతదనుక స్త్రీ మూర్ఖురాలనియు, తాడనార్హయనియు, పురుషునిగళమునకు బంధనమనియు నింక నేవేవో వినియుంటిని. సరి ఇటునుండి పురుషులకేజయము. అటునుండి పురుషులకే జయము. పురుషుడు నీచుడైన వానికి స్త్రీశాసన మేటికప్రియముగ నుండెను?" పరీక్షించిచూచిన తెలియును. మీరు దవ్వునుండియే వెరచినారు.

శాంతికుమారు డామె నించుక శాంతింపజేయుచు "ఇపుడు వాంఛించినను ముదుసలు లేరికికావలెను?" అనెను.

"బాగు! మీరు ముసలివారైపోయితిరా? అయిన మీవంటి ముసలిదాని నెవతెనైన చేసికొనరాదా?"

"ఎన్నడూ మీవంటి విచారశీలయు నమరకాంతునిబోలు గంభీరుడును స్త్రీ పురుషులలో పుట్టియుండలేదో, తావత్పర్యంతము వారెట్టి పరీక్ష గావించుటకు నావశ్యకత లేకుండెను. అమరుని వోలె వినయము త్యాగము నాలోలేవు మరియు మీవంటియుదార..."

సుఖద వానిమాట కడ్డగిలి "నేనుదారసీలను కాను. విచారశీలను కాను. పురుషులకు ప్రతియోగమేనా ధర్మమని తలంతును. మీరు నాకన్న పెద్దలు, మిక్కిలి బుద్ధిమంతులు, మిమ్ము నాయగ్రసోద

రునిగ దలంతును. నేడు తమస్నేహమును, సౌజన్యతనుగాంచి నాచిత్తమున కెంతయు శాంతికలిగినది. మిమ్ము నేను సిగ్గువిడచి యడుగుచున్నాను. స్త్రీయెడ తనధర్మము నెరుగని పురుషునకు స్త్రీ వ్రతధారిణియై యుండవలెనని యాశించుటకేమి యధికారమున్నది? మీరు యదార్థవాదులు. ఆవ్యవహారమునకు ప్రతీకారము నేను నావ్యవహారముతోడనే యొనరించియుండిన మీరునన్ను క్షమార్హనని తలంపగలరా?" యని ప్రశ్నించెను.

శాంతికుమారుడు నిశ్శంకగ "లేను" అనెను.

"వారు క్షంతవ్యులని మీరెంచితిరా?"

"లేదు"

"ఇది యెఱిగియు మీరు వారినెద్దియు ననజాలరా? ఎన్నడు నొక్క లేఖయైన వ్రాయలేదు. ఈ యుదాసీనత కేమిహేతువని నేను ప్రశ్నించుచుంటిని. ఈసమయమున నొక్కనారి కవమానము జరిగినది కావుననేగదా! కాని యాకార్యమే నావలన జరిగియుండిన మీరప్పుడింతటి యుదాసీనులై యుండగలరా? చెప్పుడు."

శాంతికుమారుడు విషాదగ్రస్తుడయ్యెను. నారీహృదయమున సంచితమైనవ్యథ నేడీభీషణ విద్రోహరూపమున బ్రకటితమై యెంత కరుణాస్పదమై పోయినది!

ఆవేశముతోడనే సుఖద "పురుషులలక్షణము వారినెయ్యులబట్టి తెలియనగునని వచింతురు. ఎవరి సంగాతము మీరు, మహమ్మదుసలీం ఆత్మానందస్వామివంటి మహానుభావులతో నయ్యెనో, యట్టివారు తమ ధర్మము నంతగా విస్మరించుట యెట్లుసంభవించునో నాకు తెలియకున్నది. నేను నిర్దోషినని చెప్పుటలేదు. ఏస్త్రీయు నట్లు దృఢముగ చెప్పలేదు. ఏపురుషుడు నట్టి ప్రమాణము చేయజాలడు. నేను నకీనాను కలసికొంటిని. నాయందు లేనిగుణము లామెయందుండి యుంట సంభవమే. ఆమె మెక్కుడు మధురమయినది. ఆమె స్వభావమున కోమ

లత్వమున్నది. ఆమె యధికముగ ప్రేమింపగలిగి యుండవచ్చును కాని యీరీతిని స్త్రీపురుషు లొండొరుల తులదూచుకొనసాగినచో పరిపంచముగతి యేమికాగలదు? అట్టులయ్యేనేని రక్తము, అశ్రులయొక్క వరదలుగాక నితరమేదియు గనుపింపజాలదు."

శాంతికుమారుడు ఖిన్నుడై "నాతప్పు నేనంగీకరించు చున్నాను సుఖదా దేవి! మిమ్ము నేనెరుగను. విశేషించి మీరేయొక్కింత మితి మీరిరని భ్రమలో నుంటిని. నేడే యమరునకు లేఖ..." అనుచునుండ సుఖదమాట కడ్డుతగిలి"వలదు. నేనిట్లు తమ్ము బ్రేరేపింపవలెనని వచ్చి యుండలేదు. మఱియు, మీరు నాపక్షమున వారినుండి దయాభిక్ష నర్థింపవలెననియు నేనుకోరను. వారు నాచెంగటనుండి దూరముగ పాఱి పోవలెనని వాంఛించుచున్నచో, నేను వారిని బంధించియుంప నిచ్చగింపను. పురుషునకే స్వాతంత్ర్యము లభించునో వానికదియే యుచితమగుగాక ! అతడు సందుగొందుల దిరిగి తనతనువును, మనసును, విక్రయించుకొని బ్రతుకుగాక ! నాబంధనములతోడనే నేను సంతసింతును. మఱియు నీశ్వరుడు నన్ని బంధనములలోనే గట్టివేచి యుంచుగాక ! యనియు వేడుకొందును.

నేనీర్ష్య, తృష్ణలచే విచలితనుగాకమునుపే నన్ను దీసికొని పోవుగాక! యనియు ప్రార్థింతును. మిమ్ము గలిసికొనుటచే నాకు తృప్తియొదవినది. దానికిదియే ప్రమాణము, నేను నాతల్లి సన్నిధినైన ప్రసంగించి యుండని సంగతులన్నియు మీచెంగట ప్రస్తావించియుంటిని, యనుట. వదిన మిమ్ము నెంతగా ప్రశంసించుచుండునో, యంతకన్న నతిశయముగ మీసజ్జనత్వము గాంచితిని! కాని మిమ్మింటరిగ నుండనీయను, ఈయింట మామఱదలిని కలిసికొనెడి శుభసమయము నీశ్వరుడు శీఘ్రమే ప్రసాదించుగాక!" అని పల్కెను.

ఆరమణులిరువురు వెడలిపోవునపుడు డాక్టరు కర్దు యూతకొని వారిని ద్వారముపఱకు సాగనంపి, పిడక్కెను. కర్మణుల గదియందు

ప్రవేశించి, కుర్చీలో కూర్చుండుకొనినపు డాతనికి జవ్వనము తిరిగి జాగ్రత్త మైనట్లు తోచెను. సుఖద పల్కిన వేదనామయ వాక్యములాయనకర్ణ కుహరముల బ్రతిధ్వనించుచుండెను. నైనాపిల్ల వాని నెత్తుకొని తన సమ్ముఖమున నిలచియున్నట్లును భావించెను.

—: 7వ ప్రకరణము :—

ఆ నాటిరాత్రియే శాంతికుమారు డమరునిపేర నొక జాబు వ్రాసెను. అన్ని పనులకు తీఱుబడియుండి లేఖలు వ్రాయుటకుమాత్రము తీఱిక యుండనివారిలో నాతడొకడు. ఎంతగాఢ సంబంధమో యంత తక్కువ యునవమానముండును. ఎంతయెక్కుడు ఘనిష్ఠతయో, యంతటి సందేహరాహిత్యమును, అతని మైత్రిలేఖలకన్న నెక్కుడు గంభీరమైనది. శాంతికుమారునకు సలీమువలన నమరకాంతుని సంగతు లన్నియు దెలియుచుండెను. లేఖవ్రాయుట కేమి యావశ్యకతగలదు ? ఆతనికి సకీనాపై ప్రేముదయించెను. దానిబాధ్యత సుఖదపై నిడెను శాంతికుమారుడు. కాని నేడు సుఖదనుగలసికొనుటచే వానికి పటము నకు రెండవవైపును గానిపించెను. సుఖదనీబాధ్యతనుండి యాతడు విము క్తమునుగావించివైచెను. అతడు రచించినలేఖ కడుదీర్ఘమై యుండెను. ఒక్కపుటయందే వత్సరమునుండి యాతడువ్రాయనిలోటు తీఱిపోయెను. అమరకాంతుడు వెడలిపోయినదాది పట్టణమున జరిగిన సంగతులనన్నిం టిని యాతడు పూర్తిగవర్ణించెను. తన భవిష్యత్తునుగూర్చి యమరుని యభిప్రాయము నడిగెను. ఇప్పటివఱకు నాతడు తన యుద్యోగము నుండి విరమించుకొనలేదుగాని యీయాందోళనానంతరమునుండి వానికి తనయుద్యోగ పదవిలోనుండుట రుచించుటలేదు. శాంతికుమారునకు మాటిమాటికి "నీవు పేదలపక్షమున న్యాయవాదివైనప్పుడు, నీకు మా సమునకే నూరురూప్యముల వేతనము గ్రహించుట కేమియధికార

మున్నది? యను శంక గలుగుచుండెను. నీవు పేదలవలె బ్రదుకజాలనిచో పేదల పక్షమున వాదించుట నుజ్జగింపుము. ఇతరులు సుఖించునట్లు నీవును విలాసముగ తిని, త్రాగి సుఖింపుము" అనియును మనసు వేధించుచుండెను. కాని యీసిద్ధాంతము వాని యాత్మ యొప్పుకొనలేదు. ఇక శేషించినది నిర్వాహకమెట్లు జరుగునను ప్రశ్నయే. ఏదైన పల్లెటూరికేగి పొలముదున్నుకొని బ్రదుకుటయా? కడుపు నింపుకొనుటయేయగునేని, యేపనియు జేయుటనే జరుగగలదు. ఏలయన సేవాశ్రమమునకు వలసినన్ని చందాలు లభించుచున్నవి. కాని దాన పరిగ్రహణ వృత్తిచే జీవించుట వాని యాత్మగౌరవమునకు ఘాతగనుండెడిది

ఉత్తరము వ్రాసి నాల్గుదినములైనను ప్రత్యుత్తరము రాలేదు. ఇది డాక్టరుగారికి కష్టముగ నుండెను. నిత్యము తపాలావానికై నిరీక్షించుచుండును. కాని జాబురాలేదు. హేతువేమి? అమరుడు వేరొండుతావున కేగియుండడుగదా? సలీము చిరునామ తప్పుగ నొసగియుండలేదు కదా? ఏదైన జబ్బుచేసియుండలేదుకదా? రెండవలేఖ వ్రాయుటకు సాహసము కలుగకున్నది. ఫూరా పదిపుట లెవరు వ్రాయగలరు? ఆ జాబైన నిట్టిది యట్టిది కాదు. పట్టణపువత్సరపు చర్య యందు రచియింపబడియుండెను. అట్టిజాబు తిరిగి వ్రాయుట కుదురదు పూర్తిగ మూడు గంటలుపట్టినది. ఇప్పటి కెనిమిదినాళ్ళనుండి సలీము వచ్చియుండలేదు. అతడు ప్రస్తుతమున వేరొక ప్రపంచముననున్నాడు. అది వాని ఐసి.యస్. గొడవ. ఇచటికేలవచ్చును? నన్నుచూచి ముఖము చాటువేయుచుండబోలును. స్వార్థమును నస్తువేటికి భగవంతుడు సృజించినాడు? ఎక్కడి సేవకావృత్తి, ఏరన్న నసహ్యాము? ఎక్కడి ఐ. సి. యస్ వచ్చిపడినది? నవయువక సభకు సభ్యుడు కాంగ్రెసు సభ్యుడు. విశేషించి సామాన్య సభికుడుకాడు ముఖ్యపాత్రను వహించు సభ్యుడు!

మాయ, మోసములేక పరీక్షలోమాత్ర మేమి యుత్తీర్ణుడు కాగలడు? కాని నామినేషన్ కాగలదు. హాఫిజ్ గారు పూర్తిగా తన

పలుకుబడి నుపయోగించి తీరును. ఒక్కపరీక్షలోన నుత్తీర్ణుడు కాలే కుండెను. ఒకసారి ప్రశ్నపత్రము నెగురవేసెను. ఒకమారుచూచి వ్రాసెను. ఒకపరి లంచము లాగెను. ఇక యిటువంటివాడు ఐ. సి. యస్. అగును!

ఇంతలోననే సలీము మోటారు వచ్చియుండెను. సలీము బండి దిగి కరస్పర్శ గావించుచు "మీరిప్పుడు ఆరోగ్యవంతులుగనే కనబడు చున్నారు. తిరుగను, నడువను ప్రయాసలేదుకదా?" యనెను.

ఒకింత యధిక్షేపభావముతో శాంతికుమారుడు "నాకిబ్బంది కలుగుచున్నదో లేదో నీకెందుకు? నెలగడిచినవెనుక నీదర్శనభాగ్యము లభించినది. నేను బ్రదికిన, చచ్చిన, నీకేమిచింత? ఆపదయందు దేవడు సాయమొనర్చును? నీవును క్రొత్తపని యేదియుచేయలేదు" అనెను.

"కాదు డాక్టరుగారు! ప్రస్తుతము పరీక్ష జంజాటములోపడి యున్నాను. అదియన్న నాకసహ్యము. దేవున కెఱుక! సేవకవృత్తి యనిన నాగుండె దడ దడలాడును. కాని యేమిచేయను? తండ్రి గంపె డాసపెట్టుకొని వెనుక నిలచియున్నారు. తిన్నగా నొక్క వాక్యమైన వ్రాయలేనని మీరెఱిగియే యున్నారు. కాని యోగ్యత చూచువా రెవరు? ఇచట పట్టమొకటియే చూతురు. ఎవరు అధికారముయొక్క కాఠిన్యము నెఱిగి పనిచేయుదురో వారికి యోగ్యులగుటకు సావకాశ మలేదు. నేటికాలమున నిదియే విద్య నేర్చుకొనుచున్నాను"

శాంతికుమారుడు మందస్మితముఖుడగుచు "శుభము! కాని ఐ. సి. యస్ పట్టమంత సులువుగ లభింప"దనెను.

సలీము మీరీసంగతి యేమి తెలియుదనను భావమొకింత సూచిం చుచు "అగునండి! కాని సలీమీ విద్యలో నాటితేరినవాడు. బి. ఏ. పటుకైనచో బాలురక్రీడ. ఐ. సి. యస్ లోనే నానేరిమియొక్క పరీక్ష కాగలదు. ఎల్లరికిని క్రిందుగనాపేరు గెజెటులు పడకున్న నాముఖము

నిక చూపింపను. తలచుకొన్నచో నందరికన్న పైనరాగల్గుదును. కాని లాభమేమి? రూప్యము లెల్లరకు నొకేవిధముగ లభించును" అనెను.

శాంతికుమారుడు "అగుచో నీవును పేదలరక్తమును పీల్చువా యేమి?"యని ప్రశ్నించెను.

సలీము సిగ్గులేకుండ "పేదలరక్తముతోనే మాపోషణ జరిగినది. ఇపుడు వేరేమిచేయగలను? ఏనాడిచట చదువున బ్రవేశించితినో యా నాడే పరులధనముతో బ్రదుకుయోగ్యత ప్రారంభించినది. కాని నిజము చెప్పుచున్నాను డాక్టరుగారూ! నాబుద్ధియావంక కలుగుటలేదు. కొన్ని దినములు సేవకత్వము నెఱపినపిదప పల్లెలకు పోయెదను. బర్రెలు, గోవులు మేపెదను. కొంచెము ఫలములు, గిలములు పైరుగావింతును. చెమ్మటయూడ్చి సంపాదించిన దానినే తినెదను. నేనుకూడ మనుష్యు డనే యని తెలియగలదు. ఇప్పుడుమాత్రము నల్లిపోతువలె పరుల రక్తముతోనే జీవితము జరుగగలదు. కాని నేనెంత పతితుడనైనను, నాసానుభూతి పేదలపైననే యుండగలదు. అధికారము నడపినను ప్రజ లకు సేవచేయవచ్చునని చూపించెదను. మాదికృషిక వంశము. మా తండ్రిగారు తమసామర్థ్యముచేత నీసంపదనార్జింపజాలిరి నాకు కర్షక ప్రజపై గల యంతటిప్రేమ యున్నతవంశ సంజాతులగు నగర వాసు లకుండదు. ఇప్పటికిని మాగ్రామమున కేగుదునేని నాకచటి ప్రజలు ఆత్మీయులవలె నోచుచుండును. వారి నిష్కపట స్వభావము, వారి పరిశ్రమచూచిన మనసులో వారియెడ గౌరవముదయించుచుండును. వారిని జనులేల దూషింతురో తెలియదు. వారినెంత యన్యాయము చేయుదురు! నావశమైనచో దుష్టులగు నధికారులకు ద్వీపాంతరవాస శిక్ష విధింతును" అనెను.

శాంతి కుమారున కీయువకుని రక్తమున నింక నధికారవ్యభూర్వ హుల కుచిత మగువిషము ప్రవేశించియుండలేదనియు, వినిహృదయ మింకను కళంకితము కాలేదనియు తెలియ నయ్యెను.

"ఎంతవఱకు ప్రజల చేతులయం దధికారముండదో యంతవఱకు నధికారులస్థితి యిట్టులేయుండును. నీనోటినుండి యీయభిప్రాయము వినుట నాకెంతయు సంతసముగనుండును. నాకుమంచివాడన్న వాడింత దనుక కంటబడలేదు. పేదల శవములపై శృగాలములనలెచేరి వారి పలల భక్షణగావించుచున్నారు. కాని యిది నీనశములోని సంగతి కాదు. ఈచింతచేత మనసునకూరటగలిగించుకొనవలసి వచ్చుచున్నది. ఎన్నటికైన దైవమనుకూలించిన నీవును వారివలెనే యగుదువేమో యను శంకయు నప్పుడప్పుడు పీడించుచున్నది. ఈ హాహా కారము చల్లార్చుటకు నాలుగైగు ఘటములనీరువోసిన నదిమఱింత విజృంభించును. పరివర్తనకు పూర్ణముగుపరివర్తనకావశ్యకతగలదు. కావున తీక్ష్ణముగ నాలోచింపుము. దానమనసు పరిశుభ్రపడగలదు. దహించుటకు సావకాశములేనిచో నగ్ని దానియంతట నదియే చల్లారగలదు. అంతవఱకు మనముచేతులుగేసుకొనుచుందుము. అంతియే. సరియేకాని అమరుని వార్త ఏమైన తెలిసినదా? నేనొకలేఖ వ్రాసితిని. ప్రత్యుత్తరమెద్దియు రాలేదు" అనియడిగెను.

సలీ మదరిపడి జేబులో చెయ్యివెట్టి యొక జాబును వెలికీడ్చి "దైవమా! జ్ఞాపకములేకపోయినది. నేటికి నాల్గుదినములైనది వచ్చి. జేబునందేపడియున్నది దినదినము ననుకొనుచుందును. నిత్యము మఱచిపోవుచుందును." అని దానిని శాంతికుమారున కొసగెను. డాక్టరు వడి వడి చేయిసారించి, లేఖనందు కొన్నిమృదులాగ్రహముతో వానిని రెండుమూడు మాటలని, జాబును చదువ జొచ్చెను.

"సుహృద్వరా! నేను జీవించియున్నాను మఱియు మీ యాదేశమును యథాశక్తి, పూర్తిగావించుచున్నాను. అచటి సమాచారమొక్కింతన్నె నా లేఖలవలన తెలియుచునే యుండెను. కాని మీజాబు చదివి, నేను విహ్వలుడనై పోయితిని కొద్దినాళ్లలో నచ్చట విప్లవము జరిగిపోయిననది. ఈమూవనుద్బోధనకును గౌరవము నేను మీకేయొసన

గుచున్నాను. సుఖద నేడు నాకారాధనీయయై పోయినది. ఆమెను గ్రహించుటలో నేనెంతటి భయంకరమగు ప్రమాదమొనరించితినో తలచుకొనిన నాకు దుఃఖము గలుగుచుండును. ఆమె యెట్టిదని నేను భావించితిని! తుదకామె యెట్టిదని తెల్లమయ్యెను! నాయావత్తుతర్కము, వివేకము, ఉత్సర్గము లచేత నేది యొక్కింతయైన చేయనేరకపోతినో, దాని నామెయొక్క క్షణికములు చేసి చూపినది. ఒక్కొక్కప్పుడు గర్వముతో తల యెత్తుదును. ఒక్కొక్కతఱి సిగ్గుచే తలవంతును, ఎట్టి మహదజ్ఞానము! మనసన్నిహితులగూర్చి మన మెంత తెలియనివారమై యుండుచుందుమో తలంచుకొనిన నాకు ఖేదముగలుగుచుండును. సుఖద జీవితమింత త్యాగమయమై పోవునని నేను కలనైన దలంచితినా? నాకీ యజ్ఞానమేల కలిగెను? సుఖదకడకేగి నాతప్పు సైరింపుమని ప్రార్థింప వలెనని తఱచు తోచుచుండును. కాని యేముఖము పెట్టుకొని రాను? నాకనుల యెదుట నంధకారమున్నది! అభేద్యమగు నంధకారము! ఏమి యుతోచదు. నాయాత్మవిశ్వాసమంతయు నశించిపోయినది. ఏదియో యొక యగోచరశక్తి నన్ను తనకీలుబొమ్మగ నొనరించి, యాడించి, తునుక తునుకలుగ నొనరించి వైచుచున్నట్లు తోచుచుండును. నేను గేలమునకు దగుల్కొనిన చేప పగిది నున్నాను. గేలపుములికి నా కుత్తుకగుచ్చుకొనిపోయినది. ఎవరెట్లు లాగిన నట్లీడ్వబడుచుండును. త్రాడొక్కింత సడలిన పారిపోవ బ్రయత్నించుచుండును. మనుష్యుడు విధిచేతి కీలుబొమ్మయని నాకిపుడు బోధపడినది. ఆహేతువున విధిని నిర్దయుడని నేను నిందింపను. ఎచటినుంటినో యొక్కింత యెఱుగను. ఇక నాజీవనమునకు భవితవ్యములేదు. భవిష్యత్తుపై విశ్వాసమునులేదు. సంకల్పము లసత్యమని స్పష్టపడినది. కల్పనలు మిథ్యలని తెల్లమైనది. మీకు నిక్కువము వచించుచున్నాను. సుఖద నన్నాడించుచున్నది. ఆమాయావినిచేతి పుత్తళికనై పోయితిని. తొలుత నొకరూపము నగ పరిచి నన్ను భీతునిగానించివైచినది. ఇక నిప్పుడు వేరొకరూపము బ్రద

ర్శించి నన్ను జతుని నొనరించివైచుచున్నది. ఆమె వాస్తవికరూప మేమో తెలియదు. ఇప్పుడు మున్ను నేనుకాంచిన సకీనారూపముకూడ యామె నిక్కమగు రూపమగునోకాదో చెప్పనేరకున్నాను. నన్ను నే నెరుగను. అతీతము సుఖదాయి. భవిష్యత్తు స్వప్నము. నాకు మిగిలినది కేవలము వర్తమాన మొకటియే.

తమ విషయమునుగూర్చి మీరడిగిన యభిప్రాయము నేమని చెప్పను? మీరు నాకన్న విశేషము బుద్ధిమంతులు. నాయభిప్రాయము సేవావ్రతధారులకు, స్వీయకాలక్షేపార్థము, కేవల నిర్వాహకమునకు ప్రజలనుండి గ్రహించుట కధికారమున్నది యని ఈస్వార్థమునుగూడ వారు తొలగించుకొనగలిగిరేని మరింతమంచిది.

శాంతికుమారుడు తృప్తిభావముతో లేఖనుబల్లపైనిడెను. ఏవిష యమునుగూర్చి యమరకాంతుని యభిప్రాయము తానడిగియుండెనో దానివిషయమాతడు రెండుముక్కలలో నెగురగొట్టివైచెను.

అతడు సలీమును 'నీకు కూడ నేమైన లేఖవచ్చినదా' యని ప్రశ్నించెను.

"అవును. దీనితోనే నాకు నొకటివచ్చెను"

"నావిషయ మేమైన వ్రాసియుండెనా?"

"అంత విశేషములేదు. రాష్ట్రమునకు నిక్కమగు సుదోర్బధకుల కావశ్యకత గలదనియు నింక నేమేమో వ్రాసెను. దైవమెఱుగును తుదిదాక చదువనైనలేదు. ఈవిధమగు మాటలు పిచ్చిప్రేలాపనలని నాయూహ. ప్రచారకులగుట యన్నమాట కర్థము మనబ్రదుకు పరుల దానధర్మములపై నాధారపడి గడుపుకొనుట యని నాయభిప్రాయము" అనెను.

డాక్టరుగారు గంభీరస్వరముతో "జీవితమును పరుల యీవులపై నాధారపడి గడుపుకొనుట, కఠినత్వముచేకాదు. విద్యాధికులు పేదల సణచియుంచుట కొకసంఘటన నేర్పరచిరి. దానిపేరే ప్రభుత్వము.

పేదలకు ధనికులకూ గల తారతమ్యము రూపుమాసినచో దొరతనము పేరంతరించిపోవును" అనెను.

తమరు భావనాప్రపంచమునుగూర్చి మాటాడుచున్నారు. ప్రపంచమున దేవతలు ప్రసన్నులైనప్పుడే ప్రభుత్వమునకావశ్యకతలేకుండ పోగలదు"

"ఆదర్శమును నిరంతరము నెదుటనిడుకొనుట యవసరము"

"కాని శిక్షావిభాగము కఠిన వ్యవహారములునల్పు విభాగము కాదు. ఎన్నడో మీరు మీరాబడిలో విశేషాంశము సేవాశ్రమము నకు వెచ్చింతురో, యప్పుడు మీరు మీవృత్తిని విసర్జించి సన్యాసులగుటకు కారణములేదు"

ఈ వివాద డాక్టరు మనసున నెలకొనెను. వానికి తన మనసును సరిపెట్టుకొనుట కొక సాధనలభించెను. మంచిది. శిక్షాశాఖకు శాసనముతో సంబంధములేదు ప్రభుత్వమెంత మంచిదైన, దానిశిక్షాక్రమమంత విస్తృతమగును. అప్పుడీ సేవాశ్రమమున కావశ్యకతయేమి యుండును? సంఘటితరూపమున, సేవాధర్మమును పాలించుచు, శిక్షా ప్రచారము సాగించుట, యేయవస్థయందు నాపద గలిగించు సంగతి కాజాలదు. నెలల తఱబడి వానిమనసు కలవరపరచుచున్న సమస్య నేడు లఘువై పోయినది.

సలీమును వీడ్కొని, శాంతికుమారుడు సమరకాంతుని యింటి కేగెను. సుఖద సమరకాంతునిలేఖచూపి యామెకానందము సేకూర్పవలెనని యాతడుద్దేశించెను. ఏసమస్య నేడాతనికి సులువై పోయెనో దానినిగూర్చి, తిరుగ వానికి సందియము జనింపజొచ్చెను. ఆసంశయ నివృత్తి గావించుటయు నవసరము. మనసువిచ్చి సమరకాంతుడు వానిని గలియలేదు. సుఖదవాని యాగమనవార్త వినుటయే తడవుగ వానిని లోనికి రావించెను. రేణుకాబాయిపచ్చియుండెను.

శాంతికుమారుడు లోనికేగుటతోడనే యమరుని జాబుతీసి,సుఖదముందిడి, "సలీము నాల్గుదినములనుండి తనజేబులో పెట్టుకొనియుండెను. సంగతి యేమనినేను కంగారు పడుచుంటి"నని చెప్పెను.

సుఖ దయార్ద్రదృష్టితో" దీనిని గైకొని నేనేమిచేయ" నని ప్రశ్నించెను.

శాంతికుమారు డచ్చెరువడి "ఒకపర్యాయము దీనిని కొంచెము చదివిచూడుడు దాన, మీశంకలన్నియు నసుసిపోగల"వనెను.

సుఖద యించుక కోపముతో" నామనసున నేటినిగూర్చియు నెట్టి శంకలునులేవు. ఈలేఖలో వ్రాయబడియుండగల సంగతులునే నెఱుగుదును. నాకు ప్రశంస యనవసరములేదు. ఎవరికైన కోపమెట్లు వచ్చునో, యావిధముననే నాకు నాయావేశము వచ్చియైచ్చినది.అదియు క్రోధముతప్ప వేరొండుకాదు. క్రోధమును ప్రస్తుతింప జనదు"అనెను.

"అందు మిమ్ముగూర్చి స్తుతింపబడి యుండెనని మీరెట్లు గ్రహించిరి?"

"ఖేదమును ప్రకటింపబడి యుండనోపు"

"అట్లైన మీరభిలషించున దేద్ది?

"మీరెంతమాత్రము గ్రహింపజాలురేని నేనుచెప్పుటనిరర్థకము"

రేణుక యింతవఱకు మౌనముదాల్చియుండెను. సుఖద సంకోచము నవలోకించి" ఎన్నడాతడింతవఱకు తిరిగి రాలేదో, వాని మనోభావముమాఱినదని తెలియటెట్లు? సుఖద వానిభార్యకాకుండినను గూడ నాతడామెను ప్రశంసింపగలడు. ఫలమేమి? ఎన్నడు స్త్రీపురుషులు సుఖముగనుందురో యిప్పుడే వారికి ప్రేమగలదని తెలియబడును.ప్రేమ కావలెను. హృదయములయందు ప్రేమయఁరుదుగ జనించుచుండును. ధర్మము పాలించుట యభిలషనీయమే. పతివేలకొలది క్రోశములదూరమందుండియు సతిని ప్రశంసింపవచ్చును. స్త్రీయు నంతదూరముననుండియే ప్రశంసింపనగును. ఇంతమాత్రముచే నేమగును?"అనెను.

క్రోధముతో సుఖద "అమ్మా! నీవసంగతములు పల్కుచున్నావు. మనసు కనుకూలమగు వ్యక్తి లభించిననే జీవనము సుఖదము కాగలదు. వారికి నాకన్న శ్రేష్టమగు వ్యక్తి లభించినది. వారామె వియోగమున నిమగ్నులైయున్నారు. కాని వారికన్న నుత్తమ మగున దెద్దియు నాకింతవఱకు ప్రాప్తించలేదు. ఈజన్మమున గలుగదు. ఇది నాదురదృష్టము. ఇందెవరి దోసములేదు" అనెను.

రేణుక డాక్టరు నవలోకించి "వింటిరా బాబుగారు! ఇది నిత్యము నన్నిట్లు కాల్చుకొని తినుచుండును. ఎన్నిమారులు చెప్పితిని? పద. ఇరువురమునేగి వానిని పట్టుకొని వత్తము ఎట్లురాకుండునో చూతము. అని యౌవనమున కొలదిగో గొప్ప యోమార్గత్వ మెల్లరు చేయుదురు. కాని యిది తనంతతాను, నాతోరాదు. నన్నొంటిగపోనీయదు. సోదరా! ఏమువకుండ నోటికన్నము పోయెడి దిన మొక్కటియైన నుండదు. మీరేటికిపోరాదు సోదరా! మూరాతనికి గురువులు, మిమ్మెంతో మన్నించుచుండును. మీపలుకు నాతడు మీఱజాలడు" అనెను.

"సుఖద నవ్వుచు, నేగును. నీవు చెప్పితివికనుక అడే వీరు బయలుదేరిపోవుదురు. వారి చాత్రివర్గములో తమ యాదేశములు పాలించువారొకరు దొఱకరని వీరికిని సుంత యానందము గలుగుచుండబోలును, వీరెల్లరు వివాహము సంఘమునకు కళంకమని తలంచుచుందురు. వీరి పంథలో వివాహమేరికిని పనికిరాదు. ఒకవేళ మనసు పట్టలేకపోయినచో నెవతెనైన నుంచుకొనుట యభిలషనీయము. వీరి రెండవశిష్యుడు సలీముగారు మనస్వామివారే) బలవంతములోపడి పెండ్లి యాడికో తెలియరాదు. నేడు దానికి ప్రాయశ్చిత్తము సలుపుచున్నారు." అనెను.

శాంతికుమారుడు లజ్జించుచు "దేవీ! మీరు నాపై మిథ్యారోపణలు గావించుచున్నారు. సేవయొక్క యాదర్శము మొదటినుండియు

నామనసు మండియుండుటచే నావిషయమున నేనుమాత్ర మవశ్యము నేకాంతజీవనము సేయసంకల్పించితిని,'' అనెను.

సుఖద "వివాహిత జీవనమున సేవాధర్మపాలన యసంభవమా? లేక తనకామ్యములలోపడి, బాధగలిగింపకుండ యుండజాలనంతటి స్వార్థురాలా, స్త్రీ? గృహస్థుచేయగలిగినంత సేవ యేకాంతజీవి చేయ జాలడు. ఏలయన వానికి జీవితమునందలి కష్టముల యనుభముండ జాలదుకనుక'' అనెను.

శాంతికుమారుడు వివాహమునుండి తప్పించుకొనుటకు ప్రయత్నముచేయుచు "ఇది చర్చింపదగిన విషయము. ఈతగ విష్ఠము తీఅదు. నేనొకవిషయమునుగూర్చి మీయభిప్రాయము నెఱుగవల యును. మీతల్లిగారుకూడ నున్నారు. అది మఱియు శుభము. నేను నా సేవకావృత్తిని విరమించుకొని సేవాశ్రమకార్యమునే యేల చేయరాదని యాలోచించుచున్నాను'' అనెను.

సుఖద యీప్రశ్న యడుగదగినదేకాదని సూచించు భావముతో "మీరొరులకడ చేయిచాచకుండ మీనిర్వాహకము జరిగించుకొనదలతురేని, తప్పకవదలివేయుడు. ఊరక పనిచేయువారి పోషణ భారము సంస్థపైబడును. కాని యింతకన్న శ్రేష్ఠమైనసంగతి, సేవా వ్రతుల సేవయందింతమాత్రము స్వార్థమునులేకుండుట'' యనెను.

శాంతికుమారు డేతర్కముచేత తనయాత్మను శాంతింపజేసికొనెనే వానికి మరల నిచటప్రత్యుత్తరము లభించినది. అతడు తిరుగ నాసందియములోనే పడిపోయెను.

అంత రేణుక "మీయాశ్రమమున కేదియైన శాశ్వతనిధి యున్నదా?'' యని పృచ్ఛించెను.

ఆశ్రమమున కెంతవఱకు నిధి యొద్దియులేకుండెను. శాంతికుమారుడు జీలేవడితన కొక్కపెద్ద కళంకముగ దలపోసి "లేదు. ఇంత [illegible]

కునిధి యేర్పరుపజాలకుంటిమి. కాని నేను విశ్వవిద్యాలయమునుండి విముక్తిగాంచ జాలితినేని, దీనికై వలయు యత్నముచేయుదు'' ననెను.

రేణుక "మీయాశ్రమ మెన్నిరూప్యములుండిన సాగగల?'' దని యడిగెను.

శాంతికుమారు డాశనుచూపు ముఖముతో "ఆశ్రమము నొక విశ్వవిద్యాలయమును గావింపవచ్చును. కాని నాకుమూడునాల్గులక్షలు లభించినచో విశ్వవిద్యాలయమున నిరువది లక్షలతోగూడ చేయనేర నంతపని, నేను జేయగలను'' అనెను.

రేణుక చిఱునవ్వు నవ్వుచు "మీరేదిష్టమైన శాశ్వత సంఘనిర్మాణము గావింపగలరేని కొంచెము సాయముచేయగలను. ఇంతవఱకు సంచితమగుచున్న సంపద నిప్పుడనుభవింపగలవాడెవ్వడునులేడు. అమరుని స్థితిమీరుచూచియే యున్నారు. సుఖదయు నాపథమునే యనుగమించుచున్నది. కావున నేనును నాకొఱకొక దారినిచూచుకొన దలచుచున్నాను. నాజీవితము గడచుటకు నాకు నిధినుండి నెలకొక వంద రూప్యములిప్పింపుడు. నాజంతువుల పోషణభారమును నిధియే వహింపవలెను'' అని చెప్పెను.

శాంతికుమారుడు "సుఖదయు, నమరుడును సహర్షముగ నను మతించినపుడే నేను మీయాజ్ఞ స్వీకరింపనేర్తును. అదియుగాక పిల్లవానికి నధికారమున్నది'' అనెను.

సుఖద "నాపక్షమున నాకు సమ్మతమే. ఇక పిల్లవానికి పితామహుని యాస్తి యేమంత చిన్నదా? తక్కినవారిమాట నేను చెప్పలేను'' అనెను.

రేణుక ఖిన్నయై "అమరునకు ధనమునకు చింతయుండిననొరుల కన్న తక్కువే. సంపత్తి పరికాశము వెదజల్లుటకు దీపికకాదు. ఎవనికి దాని యావశ్యకతలేదో దాని కుత్సుకకు దానినంటగట్టనేల? రూప్యము

లభార మలతిగాదు. స్వయముగ నేను నిర్వహించుకొననేరను. ఏదైన శుభకార్యమున కుపయోగించిన మంచిది. లాలా సమరకాంతుడు దేవళములకు, దేవతాకార్యములకు వ్యయించుచుండును. కాని నామనసటు వేగదు. మందిరములయం దింతమాత్రమే జరుగును. పూజయొనర్చు వారును లభింపరు. విద్యాదానము మహాదానము. అందును సంఘ బహిష్కృతులకు నేను చాలకాలమునుండి యాలోచించు చుంటిని. మిమ్ము గలిసికొననుంటిని. రెండు మూడు నెలలనుండియు నెద్దియు నిశ్చయము గావించుకొనలేకుంటిని. కాని మీరువచ్చుటచే నాయనిశ్చయభావము సమసిపోయినది. ధనమిచ్చువారలకు లోటులేదు. పుచ్చుకొనెడివారే లోటు. మనుష్యుడు తనధనము పాత్రులకే, యనగా దాత యిచ్ఛానుసారము వ్యయపఱచు వారికీయవలెనని కోరుచుండును. ఊరకే లభించిన ధనము నెగురవేయవలెననికాదు. దాత యిష్టానుసారము చూపులకుమాత్రమే కొద్దియో గొప్పయో వెచ్చించి మిగిలినది యింటిలో వైచుకొనుట కాదు.'' అని పలుకుచు మందహాసమొనరించి శాంతికుమారునితో

"మీరును మోసగింపరుకదా?''యనెను.

ఈప్రశ్న నవ్వుచు నడిగినను, శాంతికుమారునకు తప్పుగదోచెను. "నా నీతి యేమికాగలదో నేనెఱుగను. మీకు నన్నంతగా విశ్వసించుటకు తగిన కారణమునులేదు'' అనెను.

సుఖద యామాటను సవరించెను.'' అదికాదు సంగతి డాక్టరుగారు. అమ్మి యొకసక్కి-మాడినది'' అని.

డాక్టరు "విసము మధువుతోనైనను కల ప్రభావము చూపించున''నెను.

"ఇది అంత తప్పుపట్టుకొనదగినమాట కాదు''

"నేను దోసమెంచుటలేదు. పదిపండ్రెండు వత్సరముల పాటిం

కను పరీక్షగానిండు. నేనిప్పుడే యంతటి విశ్వాసపాత్రుడను కాలేదు” అనెను డాక్టరు.

రేణుక మోటువడి “మంచిది డాక్టరుగారు. నేను నాప్రశ్న నుపసంహారించు కొనుచున్నాను. తమరు రేపు మాయింటికి దయచేయుడు. మోటారంపెదను శాశ్వత ధర్మసంస్థ నేర్పరచుట మొదటిపని. ఇక నన్నిప్పు డెద్దియు నడుగకుడు. మీపై నాకు పూర్తిగ నమ్మక మున్నది” అనెను.

శాంతికుమారుడు ధన్యవాదము లొనరించుచు “నేను మీవిశ్వాసము నిలువబెట్టుటకే కష్టించెద”ననెను. రేణుక “నేనీకార్యము సత్వరముచేసివేయవలెనని కోరుచున్నాను. అట్లుపైన్ననైనా వివాహము వచ్చిపడును. అయినచో నెలలతఱబడి తీఱికయుండ” దనెను.

శాంతికుమారుడు చలిచేపవలె ముడుచుకొనిపోయి” శుభము నైనాదేవి వివాహము కానున్నది. ఇది శుభవర్తమానము. నేను రేపే మీ-మ్మ్గలసికొని విషయములన్నిటిని నిశ్చితము గావించి వైచెదను. అమరునకును సూచింతునా?” యనెను.

సుఖద కఠోరస్వరముతో “అవసరము లేదు” అనెను. రేణుక “అట్లుకాదు. మీరాతనికి సూచన గావింపుడు. బహుశః రాగలడు. వచ్చుననియే నాకాసయున్న”దనెను.

డాక్టరు వెడలిపోవుచుండ, నైనాబాలకు నెత్తుకొని, మోటారు దిగుచుండెను.

శాంతికుమారుడా హతకంఠముతో “నీవిక వెడలిపోవుదువా నైనా?”యని ప్రశ్నించెను.

నైనా తలవంచుకొనెను. కాని యామె కనుగవ యశ్రుజలార్ద్రమయ్యెను.

—: 8వ ప్రకరణము :—

ఆరునెలలు గడచిపోయెను.

సేవాశ్రమమునకు శాశ్వతధర్మసంస్థ యేర్పాటు గావింపబడెను. ఆశ్రమమునగల ప్రముఖకార్యకర్తయు, తీవ్రసమిష్టి వాదియునగు నాత్మానందస్వామిమాత్ర మీయేర్పాటున కసంతుష్టుడై తన సంబంధమును వదలుకొనెను. ఆతడు శాశ్వతవర్గము నేర్పాటు గావింపరాదని పట్టుపట్టెను. ఆతనికి ధనికుల నాశ్రమములు బ్రవేశపెట్టుట కిష్టము లేదు. ఆశ్రమముయొక్క వ్యక్తిత్వము నమ్ముకొనుట యాశ్రమమునకు ఘాతయని యతని యూహ. ధనముయొక్క ప్రభుత్వముచేతనే హైందవజాతి యల్పులను తనబానిసలుగ నొనరించుకొనినది. ధనము కారణముగనే యుత్తమాధమ విభేదమేర్పడినది. అట్టిధనమున కాశ్రమస్వాతంత్ర్యము నేల విక్రయింపవలెను? కాని స్వామిజీ యభిప్రాయము సాగలేదు. సంస్థయేర్పాటు జరిగిపోయినది. దానికి శంకుస్థాపన సుఖద గావించెను. పెద్ద సభజరిగెను. ఉత్సవము జరిగెను. మేళతాళము లాటపాటలు జరిగెను. మఱునటిదినము శాంతికుమారుడు తనయుద్యోగ ముజ్జగించివైచెను.

సలీము పరీక్షలైపోయెను. ఆతడు భవిష్యత్సూచన మేవిధముగ నొనరించి యుండెనో, యారీతిగ వానిపేరందఱికినిక్రిందుగ నుండెను. డాక్టరు విస్మయమునకు మేరలేకుండెను. నియమానుసారము సలీమిపుడు రెండువత్సరములపాటు పశ్చిమదేశమున కేగవలసియుండెను. కాని సలీము పోవనిష్టపడకుండెను. ఒకటి రెండు నెలలైనవిలాసార్థము పోయి గడపిరాగలడు. కాని రెండేండ్లచ్చట గడుపుట కంటకముగనుండెను. నిజమునకు వానికి స్థానముదొఱకకుండవలసినదే కాని యిచట గూడ నాతడు విశేషయత్నము, హడావుడి చేయుటచే నెట్టెటో వానినీనియమమునుండియు విముక్తునిగావించి వైచిరి. జిల్లాయందలి పెద్ద వైద్యశిఖామణి యింగ్లాండునందలి చలి వానియారోగ్యమునకు భంగ

కరమని వక్కాణించుచుండ నట్టియనవసర బాధ్యత నెవరు నెత్తినిబెట్టు కొనగలరు? హాఫిజ్ హాలీమ్ తనకుమారుని పంపుటకు సిద్ధముగనేయుం డెను. రూప్యములు వెచ్చించుటకును సిద్ధుడుగనే యుండెను. కాని తన యుని యారోగ్యముచెడిపోయినచో నాతనికి ప్రాపెద్ది? ఆయనయొక్క గౌరవముచేత సలీమున కిచటను విజయమే చేకూరెను. ఆతనికి వాని మిత్రుడమరకాంతుడున్న జిల్లాకే యధికారము లభించెను. వానికా జిల్లాయే నచ్చెను.

ఇట్లు సలీము ప్రవర్తనయందును విశేషము మార్పుకలిగెను. ఆతడు తొంటిరీతిని నవ్వుముఖముతోనే యుండెను. కాని పూర్వమం తటి విలాసము నంతటి రసికత్వము లేకుండెను. వివాహముగూర్చి వానికి గల మునుపటి యనిష్టము పూర్తిగ తొలగిపోవుచుండెను. ఆకస్మికముగ నీపరివర్తన మెట్లుకలిగినదో చెప్పలేము కాని యీతడు పెక్కుమార్లు సకీనాయింటికి వెడలియుండెను. విశేషించి యిరువురిమధ్య నుత్తరప్రత్యు త్తరముల వ్యవహారము సాగుచుండెను. అమరునిగూర్చి విచారము దొలగినను, సకీనా వానిపూర్వప్రణయము నెట్టు లేకాగ్రతతో నుపా సించుచుండెనో తదనురాగము గాంచిన సలీము ముగ్ధుడైపోవుచుండెను. ఈజ్యోతిచే నాతడు తనజీవితము నాలోకితము గావించుకొనుట కువ్విళ్ళు లూరుచుండెను. దాదివలన నాతడు సకీనాయొక్క యపారప్రేమవృత్తాం తము విని చాలవిచారించుచుండెను. భ్రమరముభంగి క్రొత్తక్రొత్త పుష్పముల మధువునాన నాశించువానిహృదయము నేడుసంయమితాను రాగముచే పరిపూర్తితమై వానిజీవనమున క్రొక్రొత్త సాధనయొక్క స్పృష్టి గల్గించుచుండెను.

నైనా వివాహము జరిగిపోయెను. లాలాధనీరాము నగరమంత టిలో ధనాఢ్యుడు. వానితనయుడు మణీరామ్ వృద్ధికి రాదగినయువకుడు నమరకాంతునకు మాత్రము వారితో సంబంధము కుదరగలదను నాస లేకుండెను. మణీరామ్ పూర్వము దేవళమున జరిగిన సందర్భము నాటి

నుండియు నీకుటుంబమువారిని హేయులుగ దలచుచుండెను. కాని సమరకాంతుని సంచులు వానిని తుదకు సఫలీకృత మనోరథుని గావింప జాలెను. పెద్దపెద్ద యేర్పాటులు గావింపబడెను. చాల వైభవముతో వివాహము జరిగెను. దూరదూరమునుండి బంధువర్గములు విచ్చేసెను. కాని యమరకాంతుడు రాలేదు. సమరకాంతుడు వాని నాహ్వానింపను లేదు. అమరకాంతు డరుదెంచినచో నుత్సవము వారిగుమ్మమునుండియే మరలిపోగలదని మణీరాముడు సూచించియుండెను. ఆసంగతి సమరకాంతుని చెవులబడెను. నైనా ప్రసన్నురాలుగ లేదు. దుఃఖితగనులేకుండెను. ఆమె యులుకక పలుకకయుండెను. తండ్రియిష్టమునకు ముందామె యేమిపలుకగలదు? మణీరామునిగూర్చి యామె వివిధములగు వార్తలు వినుచుండెను; తాగుబోతనియు, వ్యభిచారియనియు, మూర్ఖుడనియు, గర్విష్ఠియనియు కాని తండ్రియభిమతమునకు ముందు తలవొగ్గుట యామె కర్తవ్యమై యుండెను. తండ్రి యామె నేదేవతకైన బలియొసంగిన నామె నోరుమెదుపదు. కేవలము వీడ్కోలుతరుణమున మాత్రమామె దుఃఖించెను. కాని యప్పుడుకూడ తండ్రికేవిధమగు చింతయు గలుగకుండవలెనను ధ్యానమామెకుండెను. సమరకాంతుని దృష్టిలో నన్నిటికన్న ధనమే విలువయగువస్తువు. నైనాకు జీవితానుభవమేమియున్నది? అట్టివిషయమున తండ్రినిశ్చయమే యామెకు మన్నింపదగ్గది. ఆమెహృదయము శంకాకులితమై యుండెను. కాని, తానుకర్తవ్యమని తలంచు కార్యము నిర్వహించుచు నశువులు గోలుపోయిన నామెకు చింతలేదు.

ఇచట సుఖద శాంతికుమారుల సహయోగము దినదిన మధికమగుచుండెను. ధనము లోటులేదు. పేట పేట సేవాశ్రమసంఘము యొక్క శాఖలు నెలకొల్పబడెను. మాదకవస్తుబహిష్కారమును తీవ్రముగ సాగుచుండెను. సుఖద జీవితమున నొక కఠోరతపస్సు సాగుచుండెను. ఇప్పుడామె యుదయము సాయంతనమును వ్యాయామమొనరిం

చును. భోజనమున రుచికన్న పోషణ కెక్కుడు లక్ష్యము సేయుచుండెను. సంగీతమును, నిగ్రహమును సుఖద జీవితచర్యలో ప్రధానాంశములు. నవలలకన్న నామెకు ధార్మికవిషయములు, నైతిహాసికవిషయములు నెక్కుడానందము గలిగించుచుండెను. ఆమె సంభాషణశక్తియు శ్రోతల కాశ్చర్యము గలిగించువడువున నతిశయిల్లుచుండెను. దేశము, సంఘముయొక్క దశగాంచుటజేసి యామెకు వేదన యధికముగ గల్గుచుండును. అదియే యామె వాగ్ధోరణిని యాకర్షణీయముగ నొనరించుటకు ముఖ్యరహస్యము. ఈయదార్థ కార్యప్రణాళికలో నింకొకవిషయముగూడ బయలుదేరెను. అది పేదల నివాసగృహముల గూర్చిన సమస్య. వారినివాసగృహముల శుద్ధి సమస్య, తీరనిదే సఫలీకృతము కాజాలదని యనుభవమువలన తెలియవచ్చెను. ఆపని చందాలవలన నగునదికాదు. ఇది పురపాలక వర్గమువారు తమచేతులలోనికి దీసికొనవలసిన సమస్య. అయిననింతటి మహాత్కార్యమును చేపట్టుట కాసంస్థ భయపడుచుండెను. దానికి హాఫిజ్ హాలీమ్‌గా రధ్యక్షులు, లాలా ధనీరా ముపాధ్యక్షుడు, అట్టి మహానుభావుల మస్తిష్కములనిట్టి సమస్య యొక్క మహత్త్వ, దానియావశ్యకతల నెక్కించుట కష్టతరము. ముగ్గురో నలువురు సత్పురుషులు స్థలములభించినచో నాలుగైదు లక్షలు వెచ్చించుటకు సంసిద్ధులైయుండిరి. అందు లాలాసమరకాంతుడుగూడ గలడు. నూటికి నాలుగణాలు వడ్డీ గిట్టిన చాలునని యాతడూహించెను. గాని స్థలమెట్లు దొరకునని యేచింత, సుఖద, పాఠశాలలకు, కళాశాలలకు, యంత్రాగారములకు నూరకే స్థలము నొసంగుపురపాలక సంఘము పేదలకు వసతులు నిర్మించుట కేలయీయరాదని వాదించుచుండెను.

సంజవేళ శాంతికుమారుడు పురపటముల కట్టయొకటిగొని తెచ్చి సుఖద కొక్కొక పటమే విప్పిచూపుచుండెను. అది నిర్మింపబడబోవు

గృహములపటము ఒకటి యర్ధరూపాయి. యొకటి రూపాయి, యొకటి రెండురూపాయ్యములు. మాసమున కద్దెకురాగల యిండ్లపటములు. అర్ధ రూపాయ్య మిచ్చువానిలో నొకగది, యొకవంటిల్లు. నొకవసారా, యెదుట నొకవసారా, చిన్నముంగిలి యొకటియుండెను. ఒకరూపాయి బాడుగ నిచ్చుయింటిలో రెండుగదులు, రెండురూపాయ్యములోనగువానిలో మూడు గదులు నధికముగ నుండెను. గదులకు కిటికీలు, గోడలకు రెండడుగుల యెత్తువఱకును, నేలయంతటను గచ్చు, గల యిటిక సున్నముతో కట్టిని యిండ్లు, కప్పు పెంకుటికప్పు. రెండురూపాయిల యిండ్లకు శౌచగృహమునుండెను. తక్కినవాని కై దేసి యిండ్లకొక శౌచగృహముండెను.

సుఖద "మీరు రాబడికూడ లెక్కించినారా?" యనెను. "మ జేమి? ఊరక పటములుమాత్రము వ్రాయించితినా? ఎనిమిదణాల యిండ్లనుండి రెండువందలు రాబడియుండును. రూపాయివానికి మూడు వందలు. రెండురూపాయిలవాటికినాల్గువందలు. నాల్గణాలు వడ్డీపడును.

"మొదట నెన్నియిండ్లకు ప్రణాలిక?"

"ప్రథమం మూడువేలు దక్షిణపు దిశకును రమారమి యిన్నియిండ్ల కేయవసరముండును. నేను లెక్కవైచితిని. కొందరు స్థలములు దొరికిన వెనుక సొమ్మునీయగలరు. కాని యెంతలేదనినను పది లక్షలు కావలసివచ్చును."

"చంపినారు! పది లక్షలే! ఒకదిశకు?"

"ఐదు లక్షలకు పెట్టుబడిదార్లు దొరికినచో తక్కినవి ప్రజలు స్వయముగ నిచ్చుకొందురు. కూలిలో లాభమెక్కుడుగ రాగలదు. తాపీవాండ్రు, త్రవ్వువాండ్రు, నడ్రంగులు, కమ్మర్లు సగము కూలికే పనిచేయుదురు. తోప్రుడు బండివాండ్రు, గార్ధభవాహనశాఖవారు, బండివాండ్రు, వీలయినంతవఱకు కూలిలేకనేపనిచేయుటకు సమ్మతించినారు."

"చూడుడు! బహుశః జరుగవచ్చును. మామగారు రెండు మూడు లక్షలీయవచ్చును. అమ్మయొద్దకూడ నిప్పటికిని కొంచెమో గొప్పయోయుండి యున్నది. తక్కినగూప్యముల కొఱకు తంటాలు పడవలసివచ్చును. అన్నిటికన్న స్థలముకొఱకే కష్టమెక్కువ"

"కష్టమేమున్నది? పదిబంగాళాలు పడగొట్టివైచినచో కావలసినంత స్థలములభింపగలదు"

"బంగాళాలు పగులగొట్టించుట యంతసులభమని మీరెంచుచున్నారా?"

"చులకన యనుకొనుటలేదు. కాని యుపాయమేమున్నది? ఊరికి వెలుపల నేరునుండరు అక్కతమున పట్టణములోనే స్థలముపుట్టింపవలెను. కొన్నిభవనములు వేయిమంది సుఖముగ నివసించుటకు చాలినంత విశాలములైయున్నవి. మీగృహముమాత్రము చిన్నదా? ఇందు పదిపేదకుటుంబములు హాయిగ నివసింపనగును"

సుఖద మందస్మితముతో "మీరుమామీదనే సాధన చేసికోవలెనని యూహించుచున్నట్లున్నది" అనెను.

"మార్గోపదేశకులే ముందునడువవలెను"

"నేను సిద్ధమే. కాని పురపాలకవర్గము దగ్గర నేవియైన "ఖాళీ స్థలములుండునా?

"అగును. ఏలయుండవు? నేనుసంగతి కనుగొంటిని. కానిహాపీజ్‌గాగున్న స్థలముల విషయమిదివఱకే యేర్పాటులు జరిగిపోయిన వనుచున్నారు.

ఇంతలో సలీము మోటారునుండి దిగి శాంతికుమారుని పిలచెను. ఆయనవానినిలోనికిరాబిలచి, "ఎచటినుండివచ్చుచుంటివని" ప్రశ్నించెను.

సలీము ప్రసన్నవదనుడై" రేపురాత్రి వెడలిపోయెదను. మిమ్ములను కలసికొనిపోవుదమని తలచితిని. ఈవంకను వీరిని కలసికొనుట గూడ జరిగినది" యనెను!

"అయిన నూరకే వెడలిపోయెదవా మిత్రమా! విందు, సభ, యుత్సవములేమీలేవా? వహ్వా" యనెను. శాంతికుమారుడు.

"రేపు సాయంతనము సభయున్నది. ఆహ్వానము తమ విడిది కంపితిని. కాని మీవిషయములో సభలో కలసికొన్నంతమాత్రమున చాలదుగదా!" యనెను.

"అయినపోవుచు, పోవుచు మాకొక్కింత సాయమొనరింపుము. దక్షిణ దిశను పురపాలకవర్గమునకుగల యిండ్లస్థలము నూరక యిప్పించునట్లుచేయుము"

"సలీముముఖముగభీరమయ్యెను. ఆస్థలముల విషయము మాటలు జరిగిపోయెను. పెక్కురు సభికులు తమభార్యలపేర, పిల్లలపేర వాటిని కొనుటకు నోళ్ళు తెఱచుకొని యున్నారు."

సుఖద యాశ్చర్య పరవశురాలైపోయెను.

"సరియే. లోలోన నీకపటనాటకముకూడ జరుగుచున్నదా? అయిన మీసాహాయ్యావశ్యకతము నినుమడించును. ఈ మాయాజాలములను భేదించుట మీకర్తవ్యమైయున్నది"అనెను.

సలీము ముఖముతిప్పుకొని "ఈవిషయమై మాతండ్రిగారు నేను చెప్పినదిరవంతయు వినరు. అదియుగాక విషయము నిశ్చితమైపోయినదికావున దానినిగూర్చి నిర్బంధపెట్టుటయు నుచితముకాదు."

అని పలుకుచు సుఖదా శాంతి కుమారుల కరస్పందనముగావించి, యిరువురను మరునాటి సభకు తప్పకరావలెనని చెప్పి సలీము వెడలిపోయెను. అచట గూర్చుండుట వానికీ తరుణమున గుశలముకాదు.

శాంతికుమారుడు "చూచితిరా! ఇంకనుద్యోగస్థానము స్వీకరింపలేదు. కానిచేష్టలలో నప్పుడేయధికారగంధము వచ్చి చేరినది. ఈ పరియత్నముల కితడు సమర్థుడు. కాని నేడెట్లు పరిణమించినది! హాఫిజ్ గారితో గట్టిగా చెప్పినచో నొప్పుకొనకుండుట యసంభవము" అనెను

సుఖద ముఖమండలమున నాత్మగౌరవచ్ఛాయ యలముకొనెను "మనము న్యాయయుద్ధము చేయవలసియున్నది. న్యాయమే మనకు సాయపడగలదు. మనమే యితరుల సాయమునకు ముష్టియెత్తనక్కర లేదు" అనెను.

ఈసమయమున సమరకాంతుడు లోనికేతెంచెను. శాంతికుమారుడాసీనుడైయుండుట గాంచి యులికిపడెను. కాని "హాఫిజ్ గారితోనేమి సంభాషణ జరిగినదో చెప్పుడు డాక్టరుగారు" అనెను.

శాంతికుమారు డప్పటివఱకు జరిగినదంతయు వినిపించెను.

సమరకాంతు డసంతుష్టిభావము ప్రకటించుచు "మీరు విదేశములలో చదువుకొనివచ్చినవారు కాని, న్యాయము, ధర్మము, సత్యము వీటిపేరుతో స్థలము లభింపవలెనని కోరినచో నీపాటికి విరమింపుడు. ఈకార్యసాధనకు పది, యిరువదివేలు వ్యయపరచవలసియుండును? ప్రతిసభ్యుని వేరువేరుగ కలసికొనుడు, వానిస్వభావ మెట్టిదో, యభిప్రాయమెట్టిదో, వేషభాషలెట్టివో యెఱుగుడు? ఆయారీతుల వానిని వశము గావించుకొనుడు. సంతోషపెట్టవలసివచ్చిన సంతోషము పెట్టి, రజముతో సమాధానపరచవలసివచ్చిన రజతమునొసగి, రక్షరేకులు తాయెతులు, మంత్రములు, తంత్రములు, వేనిసాయమున కార్యసిద్ధియగునో వానివలన కార్యము సానుకూలమొనర్పుడు. హాఫిజిగారితో నాకు పూర్వపరిచయముకలదు. పాలికసంచులు వంటవానిద్వారా వారి కందజేయుడు. అటుపైనచూతము స్థలమెట్లు లభింపదో సర్దారు కళ్యాణసింహునకు గృహనిర్మాణకార్యమున గుత్తకిత్తుమని వాగ్దానము గావింపుడు. అతడు వశ్యుడగును. దూబేగారికి నాలుగైదుతులముల చంద్రోదయము నొసగిన వానిని పట్టుకొనవచ్చును. ఖన్నాతో యోగాభ్యాసమునుగూర్చి ప్రసంగింపుడు. ఏయోగిపరిచయమైన కావింపుడు. ఆయోగి వానికి నాలుగైదు యోగాసనములు నేర్ప

హాఫ కాగచ రామహేం ధపరామశేట్ వేర మీనూతన

గృహములకు నామకరణము గావింపుడు. దానిచే కొంత ద్రవ్యసాహాయ్యముకూడ లభింపగలదు. రూప్యములవిషయమై నిశ్చింతగనుండుడు. వణిజుల నిందించిన నిందింపుడు. కాని పరమార్థమువిషయమున వణిక్కేముందంజవేయును. పదిలక్షలవఱకు నేనుబాధ్యత వహింతును. పలువురుమిత్రులనుకలిసికొనివచ్చితిని. నాకురాత్రిలు నిద్రకూడపట్టుట లేదు. ఈపని యెట్లుపూర్తియగునని యాలోచించుచున్నాను. ఎంత వఱకు కార్యము సానుకూలపడదో యంతవఱకు నాకు జ్వరము వచ్చినట్లుండున''నిచెప్పెను.

శాంతికుమారుడు మందస్వనమున

"ఆవిద్య నేనింకను నేర్చుకొనవలసియున్నది. శేఠ్ జీ! నాకు సొమ్ముతినుట కలవాటున్నదిగాని తినుపించుటచేతకాదు. ఎవరైనపెద్ద మనుష్యులతో నావిషయమై ప్రసంగింతునేని, నాకు సిగ్గగును. అదియు గాక నన్నెంత స్వార్థుడని తలంచునో యని యూహయు గలుగుచుం డును. ఎవరైన కసరుకొందురేమో యని భీతిలుచుందు''ననెను.

సమరకాంతుడు, శ్వానము వదల్చినట్లు థూ థూ యని, "అటులైన నిక మీకు స్థలము లభించినట్లే, సేవాశ్రమములో బాలురకు పాఠములు చెప్పుట వేరుసంగతి, కార్యము సఫలముచేయుట వేరు మాట. స్వయముగ నేనే సరిచేసెదను'' అనెను.

సుఖద యూహాతీతమైనవడువున వలదు. వలదు. మాకు లంచము లిచ్చుట యిష్టములేదు. మేము న్యాయముకొఱకు నిలచియున్నాము. మాకు న్యాయంపుబలమున్నది. మేమాశక్తిచేతనే జయముగాంతుము'' అని పలికెను.

సమరకాంతుడు నిరాశుడై "అగుచో మీకార్యక్రమములు నడచినట్లే.'' అనెను.

సుఖద "కార్యక్రమము నడచుటయా? అగును. ఆలశ్యముగ

కొనసాగగలదు; లేక నెమ్మది నెమ్మదిగ జరుగగలదు. చెప్పలేను. కాని నిలచిపోజాలదు. అన్యాయమునకు దినములు నిండిపోయినవి" అనెను.

"మంచిమాట. నేనును చూతును" అని సమరకాంతుడు రోసముతో నెడలిపోయెను. వాని సర్వజ్ఞత్వము నెవ్వరంగీకరింపరో యాతడు వారినుండిదవుదవ్వుల కేగుచుండును.

శాంతికుమారుడు సంతోషపడుచు "శ్వేత్రజీ కూడ విచిత్రజీవి. ఆయన దృష్టిలోనున్నవన్నియు రూప్యములే, మానవత్వముకూడ పదార్థమేయని వారొప్పుకొననే యొప్పుకొనరేమో" యనెను.

సుఖద కన్నులుగర్వముతో ప్రజ్వలించెను.

వారిమాటలనుబట్టి యిట్లు తలంపకుడు, డాక్టరుగారు! వారిహృదయముల నెంతటిదయ, యెంతసేవయున్నదో, యిది మనయిరువురియందును కలిపియుండజాలదు. వానిస్వభావమున నెంతమార్పు కలిగినదో మీరు చూడలేదా? అర్థసంవత్సరమునకు పూర్వము తనయు డీ ప్రస్తావన గావించియుండెనేని వారు మండిపడెడువారు. తమ సర్వస్వము దోపిడి చేయించుకొనుటకు సంసిద్ధులగుట సాధారణమగుసంగతి కాదు. అందు ముఖ్యముగ నొక్కొక్కగవ్వనుకూడ కఱచి పట్టుకొను వారికి మఱింతకష్టము. పుత్రస్నేహమే యీమార్పు గాంచివైచినది. ఇదియే నిక్కవమగు వైరాగ్యమందును. ఇక మీరు మొదట పురపాలకవర్గ సభికులను గలసికొనుటకు అవసరము కలిగిన నన్ను వెంట గొనిపొండు. మనకు పురస్కారము లభించునని యాస నాకున్నది. వలదు! తమ రొంటరిగ నెడలవలదు. రేపుపొద్దున వచ్చిన మనమిరువురము కలసిపోవుదము పదిగంటలకు తిరిగివత్తము. ఇప్పుడు నేనొక్కింత సకీనాను చూడవలసియున్నది? నెలలనుండి యస్వస్థురాలుగనుండెనని తెలిసినది. నాకామెపై భక్తియుదయించినది. వీరైన నైనాను కూడ చూచి వత్తును" అనెను,

డాక్టరు కుర్చీలోనుండి లేచుచు "ఆమె వెడలి రెండునెలలు కావచ్చినది, ఎప్పుడువచ్చును?" అని ప్రశ్నించెను-

ఇచ్చటినుండి పలుతడవలు పిలుపులు వెళ్లినవి, కాని శేఠ్ ధనీ రామ్ వదలిపెట్టడు"

"నైనా కుశలముగనున్నదా?"

"నేను పెక్కుమార్లు కలసికొంటిని, కాని తనసంగతి నాతో నేదియు చెప్పలేదు? అడిగిన బాగుగనే యుంటినని చెప్పినది- కాని నాకామె ప్రసన్నయై యున్నట్లు కనబడలేదు- ఆమె పరులపై నిందలు చెప్పుస్వభావముకలదికాదు- వారామెను తన్ని వెడలనడచి నను సరియే యొరులతో చెప్పుకొనునది కాదు-"

శాంతికుమారుని నయనము లార్ద్రములయ్యెను- "ఆమెపై నేరికైనను కోపము గలుగునని నేను స్వప్నమందయిన నూహింపజాల కున్నా"" ననెను.

"అమెపై నేరికైనను కోపముగలుగునని నేను స్వప్నమందయి ననూ హొందజాలకున్నా"ననెను.

"సుఖద నవ్వుచు "ఆపె యన్నగారో! చెడునడతకలవారు ఆకారణము చాలదా వారి యప్రసన్నతకు?" అని ప్రశ్నించెను.

"మణీరామ్ మంచి పోకిరియని వింటిని."

"నైనా ముందు మీరీమాట యనిన మీతో తప్పకతగవు లాడును.

"నేను నొకసారి తప్పక వానిని కలసికొనవలెను.

"వలదు. మీకు దండమిడెదను. మీరు వాని నేమైనయన్నచో నైనా తల యూడిపోవును."

"నే నాతనితో పోట్లాడుటకు పోవను. ఇంచుక ప్రసన్నుని గావింపపోయెదను. ఆకళ నీకంత చేతకాదుగాని, నైనాకొఱ కాత్మ హాత్య గావించుకొనుటకును పుయిలోడను. ఆమె దుఃఖించుచుండ నేను

చూచుచుండజాలను. నిస్వార్థదేవతయగు నామె నాయెదుట దుఃఖము పడుట సహింతునేని, నాబ్రదుకుజ వర్థము"

శాంతికుమారుడు కడువడి బయటకు వెడలిపోయెను. వాని కన్నీటిధారల కెఱటములకు చెలియలికట్ట తెగిపోయెను.

---

9 వ ప్రకరణము.

సుఖద మోటారుదిగి సందుకొచ్చి, సకీనా యిల్లు వెదుక సాగెను. కాని యిటునుండి యటు, నటునుండి యిటు నాలుగైదు పర్యాయములు తిరిగినను గృహమును గుఱుతింపజాలకపోయెను. పూర్వ మొక పురాతనగృహముండినతావున వెల్లవేసిన క్రొత్తడాబాయొకటి గానవచ్చెను. మునిపటి ముఱికిగోనిపట్టా తెఱ యెచటను గానరా కుండెను. తుదకొక పథికునివలన నామెకు తాను గాంచిన డాబాయే సకీనా యిల్లని తెలియవచ్చెను. ఆమె పిల్చినవెంటనే తలుపు తెఱువ బడెను. సుఖద యొకపరిస్రభమగు గది, యిందు మూడున్నతాసన ములు గాంచెను. సుఖద నొకయాసనముపై గూరుచుండజేసి, సకీనా "మీరిల్లు వెదకుకొనుచు వచ్చినారుకాబోలు. ఈక్రొత్తడాబా కట్టిం చుటచే తెలియుటలే" దనెను.

సుఖద పాలిపోయి శుష్కించియున్న యీమెవదనముగాంచి "అగును. రెండుమూడుసార్లు తిరిగితిని ఇపుడిది యిల్లనిపించుకొనుటకు యోగ్యముగనున్నది. కాని నీస్థితి యిట్లున్నదేమి? ఆనవాలు పట్టుటకు గూడ వీలులేకున్నావు" అనెను.

సకీనా నవ్వుబోయి "నేనెన్నడును బలమైన దాననుకా" ననెను.

"ఇప్పుడు మునుపటికన్న నీరసించియున్నావు" అనుచుండగనే పఠానిని ప్రవేశించి "నెలలనుంచి జ్వరమువచ్చుచున్నది బిడ్డా! కాని

మందుపుచ్చుకొనదు ఎవరుచెప్పను? నాతో మాటాడుట మానివైచినది. దైవమెఱుగును. నీసంగతి నిరంతరము జ్ఞాపకము వచ్చుచునే యుండును, కాని, యేముఖముపెట్టుకొని వత్తును? లాలాజీకూడ వచ్చి వెళ్ళి యెంతోసేపుకాలేదు. యుగయుగములు బ్రదుకవలె. ప్రపంచమున నటువంటి భగవద్భక్తులింకనున్నారు. మఱియొక్కరైన నాముఖము చూడనే చూడరు. వారి పంకువంటియిల్లు నాయట్టి దురదృష్టవంతురాలి కారణమున పాడుపడినది. కాని లాలామనసు మునుపటివలెనే యున్నది. అదియే ఆదరము. అదియే పోషించుదృష్టి. ఆ యమాయకపుపిల్ల వానిపై నపవాదు గల్పించుటకు నాకన్నుల కేల మసక గ్రమ్మినదో చెప్పలేను. చచ్చిన నాకు భూస్థాపనలేకుండ జేయునుగాక దైవము నేను సంగతినంతను కనుగొంటిని. ఎల్లరు నన్నే నిందించుచున్నారు. ఈ పిల్ల నాతో మాటాడుటయే మానివైచినది. నిలచియున్నది. అడుగుము. మనసున శూలములవలె గ్రుచ్చుకొనునట్టివంటి మాట లనుచుండును. దేవుడు వినవలెనని లిఖించిన వినెదను. నేనట్టి పనియే చేయకున్న నీ మాట లేటికి విననలసివచ్చును? వాని నీచీకటియింటిలో చూచుటచేత నాకు శంక కలిగినది. పాపమీ పేదరాలికి, స్త్రీకి, దుర్వ్యసనముగలుగుచున్నదనిచూచి, నాధర్మమని తలచి, యీమె ప్రతిష్ఠ నిలువబెట్టవలెనని నాయాత్మ ప్రేరేచినది. ఈదుష్టురాలికా కోపములో తన కేకళంకము దగులుకొనునని యూహమైనను లేకపోయినది.”

సరే నాతీవ్రస్వనముతో “అరే! అయినదేదియో అయిపోయినది. ఇప్పుడెంతవఱకు నీచింత దెలుపుకొని యేడ్చెదవు? కొంచెమేదియైన మాటలాడుకొననిత్తువా లేదా?” యనెను.

పఠానిని “ఈరీతిగనే నన్ను విదిలించివైచుచుండును. బిడ్డా! మాటాడ నివ్వదు. నీకడచెప్పుకొని యేడ్వకున్న నెవ్వరితో చెప్పికొని యేడ్వనోయెఱుగను” అని విన్నపముచేసెను.

సుఖదసకీనాను "సరియే. నీవు మాసికభృతి పుచ్చుకొనుట కేల నిరాకరించితివి? అది చాలకాలమునుండియు నొసగబడుచున్న దేకదా?" యని ప్రశ్నించెను.

సకీనా యెద్దియో ప్రత్యుత్తర మొసగబోవుచుండ పఠానిని తిరుగ" దానికిప్పిగా నాతో జగడములాడుచుండును బిడ్డా! ఇతరుల దానము పరిగ్రహింపనేల? యనుచుండును. కాని దీనిచేతనే మాపోషణ జరుగుచున్నదని యాలోచింపదు. సరి. నేడుకుట్టుపనియావేశము వండ్రెండుగంటలరేయి దనుకన్నులో కన్నుపెట్టుకొని కూర్చుండును. దానివాలకముచూడుము. అందుచేతనే జ్వరము రాసాగినది. కాని మందుమాట యెత్తనీయదు. ఏమంత పదిమంది పడియేడ్చుచున్నారు తినుటకు? ప్రాణములుండ జూచుకొని మఱియు పనిచేయుమని చెప్పుచుండును. కాని యిల్లు మంచిది కట్టింపవలెనని, సామగ్రి మంచిది చేయింపవలెనని, యిదియే చింత. ఇచట పనిబాగుగ దొఱుకుచున్నది. కూలియు బాగుగ లభించుచున్నది. కాని యీయాడంబరముల కే యంతయు నెగిరిపోవుచున్నవి. ఇచటికి కొలదిదూరములో నొకక్రైస్తవ స్త్రీయున్నది. ఆమె ప్రతియుదయము చదువు నేర్పింప వచ్చుచుండును. బిడ్డా! మాప్రపంచములో దైవప్రార్థన మొదలగునవియే యలవాటు. చాలతావులనుండి వివాహసంబంధములును వచ్చినవికాని..."

సకీనా కఠినముగ "అరే! ఇక నూరకొనెదవాలేదా? అయిపోయినది. నీకేమి సత్కారముసేతును సోదరీ? ఇన్నిదినముల వెనుక నీకీ యభాగ్యురాలు జ్ఞాపకమువచ్చినది" అనెను.

సుఖద యుదారహృదయముతో "జ్ఞాపక మెప్పుడునుండియే యున్నది. రావలెనని బుద్ధియునుండెడిది. కాని, నీవేమియనుకొనెదవో యని భయపడుచుండెడిదానను. నేడు సలీమువలన నీయొంటిలో బాగుండలేదని తెలిసినది. నీశుశ్రూష గావించుటకు మేమెల్లరము నిరంత

రము సిద్ధముగనుండ నీవు వృథాప్రాణములేల యర్పింపనున్నావు?”
యనెను.

సకీనా సిగ్గుపడి, తలవంచుకొని, “సోదరీ! నేను చనిపోయినను సరియే, కాని యీదారిద్ర్యమును రూపుమాపి వైచెదను. నే నీస్థితిలో నుండకపోయిన బాబూజీకి నాపై నేలదయగల్గును? వారుమాయింటి కేలవత్తురు? వారి కేల చెడుపేరువచ్చి పారిపోవుట తటస్థించును? అంతటి యభాగ్యమునకును మూలము పేదరికము. దీనినంతము గావించియే వదలెదను” అనెను.

ఒకక్షణమునకు బిదప నాఁమె పఠానినితో “నీవుపోయి కొంచె ము తమలపాకులు తీసికొనిరమ్ము. అంతకన్న మీకు వేరేమి సత్కా రము చేయను?”అనెను సుఖదతో.

వృద్ధురాలి నీమెస్పై నాపలికనిప్పివైచి, సన్నని గొంతుకతో “ఇది మహమ్మద్ సలీముతేఖ. మీరునాపై నంతగా ననుగ్రహము చూపించుచుండ, మీదగ్గరనేమి దాచను? కావలసినదేదియో జరిగి పోయినది. బాబూజీ యిచటికి చాలసార్లువచ్చెను. ఆయననాపై వంక కన్నెత్తి చూడనైనలేదు. దైవమెఱుగును. ఆయనను నేను మన్నిం చుచుండెడిదానను. ఆయన సజ్జనత్వముయొక్క ప్రభావ మవశ్యము, నాహృదయముపైబడెననుట నిక్కువము. ఆకస్మికముగా నాపెండ్లి మాటవిని, బాబూజీ యున్మాదవస్థలోపడిపోయి, నాపైన ప్రేమ ప్రక టించెను. సోదరీ! నేనొక్క యక్కరమైన నసత్యము చెప్పుటలేదని దైవమెరుగును. ఆయన ప్రేమోద్రేకమువిని నా తెలివితేటలు నశించి పోయెను. మనఃస్వాస్థ్యములేకపోయెను. నావంటి పేదరాలిని, వారి వంటి యుత్తముడు ప్రేమించెనని యెఱుగుట నన్ను మింటకెగయ జేసెను. నేనాపెన్నిధినిగాంచి పిచ్చిదాననైపోయితిని. ఆయన సర్వ స్వము నాకొఱకునమార్పణచేయనుండినప్పుడు నేను కట్టెబొమ్మను కాను. వారు నాయందంత విశేషమేమిగాంచియుండిరో నేనెఱుగజాలను. వారి

ప్రసంగమువల్ల మీకువారికిని సామరస్యములేకుండెనని మాత్రమే తెలిసెను. సోదరీ! నేను మీతో నున్నది యున్నట్లుగ మాటలాడుచున్నాను. క్షమింపుము. వారికి మీవిషయమునగూడ కొంచెము విచారముండెను. మఱియు నుపవాస మొనరించినపిదప మృష్టాన్నముల మాట మఱచిపోయి వేలపిండిపై కుఱుకునట్లు, నిరాశచేసికొని వారి మనసు నావైపుకే గమించినది. ఆయన ప్రేమక్షుధార్తుడు. ప్రేమకొఱకు వారియాత్మ యాక్రోశించుచుండెను. కాని యుచితపదార్థము వారికెన్నడు నిక్కముగ లభించియుండలేదేమో. వారు నటనమాత్రముచే తృప్తిపడు మానసికారు. మనసా, కర్మణా, తానొరుల మనుష్యుడైపోవలెనని వారెట్లు కోరుచుందురో, యటులనే పరులును బుద్ధిపూర్వకముగ, మనసార, తనకు వశులుగానలెనని వారు వాంఛించుచుందురు. వారివెంట నేనేలపోకపోయితినని నాకిప్పుడు చింతకల్గుచుండును. పాపము వేలపిండిపై కఱికిన, నదియులాగికొని వేయబడినది. మీరిప్పుడుకూడ వారిమనసును వశపరచుకొనగలరు. ప్రేమతో ముంచెత్తి యొకలేఖ వారికివ్రాయుడు. వారు మఱునటిదినమే పరుగెత్తికొని రాగలరు. నాకొక రత్నము లభించెను. దానిని పరులెంతవఱకు నాచేతులనుండి బలిమిని లాగివేయుచుకొనజాలరో, నేను దానినంతదనుక వదలజాలను. నాయొద్ద రత్నమున్నదనిన యాతలంపే నాయాత్మకు నిత్యము దృఢత్వము, బలము, నానందము గలిగింపగలదు."
అని చెప్పి తటాలున లోనికేగి యొక సీనారేకుపెట్టెలో దాచియుంచిన లేఖను గొనితెచ్చి, సుఖదచేతియందుంచుచు "ఇది సలీముులేఖ. మీరు చదువవచ్చును. విశేషమేద్దియులేదు. దానికి నాపైనాస జనించినది. ప్రప్రథమమున తన సేవకునికిచ్చి నాకు పెండ్లిచేయదలచినారు. కాని యానీచత్వము నేడులేదు. ఆతనిధాత్రి వారిస్థితి వర్ణించుచుండును. వానికా మొదలననే నావైవాహికపుచింతగూర్చి తెలిసియుండును. రెండు మూడు పర్యాయములు మాద్వారమువంక నాతడు చూచుచుండుట,

తటపటాయించుచుండుట నేను చూచియుంటిని. ఏదియో పెద్ద పదవి లభించినదనియు వింటిని. నాయదృష్టమిట్లు వికసించినది. కాని, యే ప్రేమరజ్జువులు నన్ను బంధించినవో వానిని నేనెంత యత్నించినను త్రెంచివైచుకొనుటకు శక్తిలేకయున్నది. బాబూజీ తమహృదయమునుండి నన్ను తొలగించుకొనిరని నాకెంతవఱకు తెలియరాదో తావత్పర్యంతము నేను వారిదాననే పైపెచ్చు, వారునన్ను తమహృదయమునుండి దూరీకృతమొనరించుకొన్నను, వారిప్రేమను నిత్యము జ్ఞప్తియందుంచుకొనియే యుండెదను. అట్టిప్రేమ, యొక్క ముహూర్తకాలమైనను, జీవితాంతమువఱకు మనుష్యు నున్మత్తుని చేసియుంచుటకు చాలియుండును. నేను దీనికి ప్రత్యుత్తరము వ్రాసితిని. అది యందెగి దినము నిన్న. నాలేఖచూచి దుఃఖింపసాగెను. సలీముగా నన్ను పెండ్లి గావించుకొందుననియు, లేనియెడ, వివాహితుడుగనే యుందుననియు శపథము వహించెనట. ఆల్లాయందే బాబూజీయునున్నారు. మిత్రులిరువురి మధ్యమున నది తేలగలదు. అందుకనియే యింతతొందరగ నాయన పరుగెత్తిపోవుచున్నాడు" అని సకీనా చెప్పెను.

ఇంతలో పఠానినియొకతమలపాకులబీడా తీసికొనివచ్చెను. తమ్మలపుబీడా తీసికొని నిష్కృతితో నమలుచు సుఖద విచారమున మునిగిపోయెను. ఈదరిద్రురాలు నేడు తన్నుపూర్తిగ పరాజితము గావించివైచినది. తాను కులీనవంశము, విశాలమగు సంపత్తియు గలిగియుండిన, నీమె సమీపమున భిక్షురాలివలె గూర్చుండియున్నది. ఆమె మనసునకు నేటికి తన యపరాధమును తాను స్వీకరించుచున్నట్లు తోచెను. నేటివరకు పురుషుడు నీచుడు, దుష్టవర్తనుడునగుననియు, తన యువతీసహజ హావభావములు, హాసవిలాసములు వానిని ముగ్ధునిగ నొనరింపజాలుననియు చెప్పుకొని సరిపెట్టుకొనుచుండెను. కాని హావభావములు, హాసవిలాసములు, వశీకరణమొనరించుట కనువగు చూపులు తనకులేవని యామెగ్రహింపగల్గెను. ఇచట నొకశాంత, కరుణ

సంగీతము, హృదయముగలవాడుమాత్రమే యనుభవింప దగినది యున్నది. లంపటులకు విలాసశీలురకు నానందము గలిగింపజాలునట్టి యుత్తేజకరమగు గానమిచటలేదు. ద్వేషాగ్ని సమసిపోయినవెనుక, నిశ్చలమగు చిత్తముతో సుఖగ సకీనా మెడపై చేయివైచి “సోదరీ! నేడు నీవాక్యములచే నాహృదయభారమును దొలగించి వైచితివి. నీవు నాపయి నారోపించిన యారోపణయేసత్యముకానచ్చును. నీయెడ నా హృదయము నేడు శుద్ధమైపోయినది. బాబూజీకి నాపయిన నేదియేని తగవుండినయెడల వారు నాతో చెప్పియుండవలసినది. ఈశ్వరుని సమ క్షమున నేను చెప్పుచున్నాను. తెలిసివారికెన్నడు నేనసంతుష్టి గల్గించి యుండలేదు. అగును. ఆయననన్ను కఠినురాలని తలంపదగిన సందర్భ ములు కొన్నినాకిపుడు జ్ఞప్తికివచ్చుచున్నవి. కాని నాకు వారొనరిం చిన యవమానమిప్పటికిని నేను క్షమింపజాలను. వారు నాదగ్గరనుండి యేది వాంఛించుచుండిరో వారినుండి నేను నద్దియే యభిలషించు చుంటిని. వారు నాకేది యొసగజాలకుండిరో, తాము నావలన దానిని పొందనేరకున్నచో నేటికి క్రుద్ధులుకావలెను? వారు పురుషులగుట జేసియు, పురుషుడు తలచినస్త్రీని తనపాదరక్షలుగ దలంపవచ్చునని యొకదా? కాని స్త్రీపురుషునికాళ్ళకు చెప్పులవలె నంటిపెట్టుకొని యుండుటే ధర్మముగనుకనా? నాయొద్ద నీవు సుంతయు దాచక యెట్లు సంభాషించియుంటివో, యట్టులే నేనును, నిష్కపట భావముతో నీకు చెప్పుచున్నాను. ఒకక్షణికకాలముపాటు నిన్ను నాయవస్థలో పెట్టు కొనుము. అప్పుడు నాభావములు నీకు బోధపడగలవు. నాది తప్పగు నేని వారిదికూడ తప్పే. నాయదృష్టమును నిందించుకొనుచు నేనెట్లు కూర్చుండియుంటినో, వారునట్లే కూరుచుండకపోయిరా? అప్పుడు బహుశః వ్యవహారము చక్కబడెడిదేమో కాని, వారెంతవరకు చేయి జాచరో, యిపుడు నేను నంతవఱకు చేయిజాపజాలను. యావజ్జీవిత మిట్టులేపడియుండవలసివచ్చినను సరియే. స్త్రీబలవిహీన, అశక్తమున

మానాభిమానముల దుఃఖమామెకు మెండు. సోదరీ! ఇంక నాకు సెలవిమ్ము. నైనా నొకించుక కలసికొనవలసియున్నది. నీకునేను సవారి నంపెదను. దయయుంచి యప్పుడప్పుడు మాయింటికి విచ్చేయు చుండుము” అనెను.

ఆమె గదివీడి వెలుపలి కేతెంచినవెనుక సకీనా ఏడువసాగెను. తెలియదేటికో !

—: 10వ ప్రకరణము :—

సుఖద శేఠ్ మనీరామ్ వీటుచేరునప్పటికి తొమ్మిది కొట్టెను. అది బహువిశాలమును, గగనముతో ముచ్చటించునంతటి యున్నతమునగు భవనము దానిద్వారమున తేజోవంతమగు విద్యుద్దీపిక వెలుగు చుండెను. ఇరుగెలకుల నిరువురు ద్వారపాలకులు నిలచియుండిరి. సుఖదను గాంచుటతోడనే వెలుపల, లోపల, సంచలముకలుగ సాగెను. లాలామనీరామ్‌లోనుండి బయటికేతెంచి, యామెను లోనికిగొనిపోయెను. రెండవ శ్రేణిలోపరిచితులను గలసికొనుటకొఱకు సుసజ్జితమైనగది యుండెను.

సుఖద యందాసీనగావింపబడెను. ఇంటిలోని స్త్రీలిచట నచట తెఱలచాటుననుండి యామెనంక తొంగితొంగి చూచుచుండిరి. గది లోనికి వచ్చుటకు సాహసింపనొల్లకుండిరి.

సుఖదయొక సోఫాపైగూరుచుండి,

“ఎల్లరికి కుశలమేకదా?” యని ప్రశ్నించెను.

మణీరామ్ చుట్టనువెలిగించి పొగవదలుచు-

“మీరు వార్తాపత్రికనుచూచియుండలేదుకాబోలు. నాన్నగారికి 2దినములనుండిజ్వరముతగులుచున్నది.కలకత్తానుండిడాక్టరులాంసెంట్‌ను రావించితిని.ఇచ్చటివారెవరియందునునాకువిశ్వాసంలేదు.నేనుపత్రికలలో ప్రచురింపించితిని. వృద్ధులైనారు.మీరొక్కింత శాంతముగకూర్చుండుడని

చెప్పుదును. వారికి నదియేకోరిక కాని యెవరైన వారిని కూరుచుండ నిత్తురా? గవర్నరు పత్రియూగవచ్చెను. వారిదగ్గరనుండి, వారి యాంతరంగిక కార్యదర్శినుండి స్వయముగ నాహ్వానమువచ్చెను. వెడలుటతప్పని సరియైనది. ఈపట్టణమున నింకెవ్వరికి నాహ్వానములువచ్చియుండలేదు. ఇట్టి గొప్పసమ్మానము నెట్లు ద్రోసిపుచ్చుట? అచటనే జలుబు చేసినది. మనుష్యునకు జీవితమున సమ్మానమే యొకగొప్పవస్తువు. ఊరకయెల్లరు తమ తమ పొట్టలు నింపుకొందురు. ఉదయమునుండి సాయంకాలమువఱకు కెడతెరపిలేక ధనికులతండములు వచ్చుచునేయున్నవనుకొనుము. ప్రొద్దునే డిప్యూటీకమీషనరును, వారిదొరసానియువచ్చిరి. కమీషనరుకూడ సానుభూతి తెలుపుచు తంతివార్త నంపెను. రెండుమూడునాళ్ళ యస్వస్థత యొకవిషయముకాదు. కాని సమ్మానము ప్రాప్తించినది. ప్రొద్దుంకయు నధికారులను గౌరవించుటలో సరిపోవుచున్నది" అని చెప్పెను.

సేవకుడు తాంబూలపళ్ళెమును, హుక్కానుదెచ్చి యచట నుంచి వెడలిపోయెను. సుఖదయెదుట మనీరాము పళ్ళెమునుంచెను. పిదప "మాయింట సంఘపుమర్యాదలు, సభ్యతలు నెఱిగినదియు, దొరసానులకు స్వాగతసత్కారము లొనరింప జాలినదియు నగు స్త్రీ యావశ్యకతయున్నది. ఈపెండ్లివలన నాలోటులుపూర్తిగాలేదు. నేను విధిలేక రెండవవివాహము చేసికొనవలసియుండును. పురాతనపు పద్ధతులుగల స్త్రీలలోటు మాయింటనెన్నడు లేకుండెను. కాని వారు దొరసానులకు సేవాసత్కారములు సేయజాలరు. దొరసానుల యెదుటికి వారిని తీసికొనివచ్చుటకు వీలులేదు. అట్టి మూర్ఖులను, పల్లెటూరి పడుచులను వారియెదుటికిగొనిపోయి యెవరుఅమర్యాదపాలుకాగలరు?' అనెను.

సుఖద మందస్మితమొనరించి "అట్లులైన తెల్లదొరసాని నెవతెనైన పెండ్లియేలచేసికొనలేకపోయినా?" యనెను.

మణీరాము నిస్సంకోచముగ "మోసముజరిగినది. కాక యేమి ? శిక్షిత పరివారములో నిస్త్రీ వట్టిమూర్ఖురాలు కాగలదని మాకేమి తెలియును? తల్లి, అక్కచెల్లెండ్రు, ఇంటిలోని తక్కినస్త్రీలును క్రొత్తకోడలినిచూచి సంతసించుచున్నారు. పనిచేయును. సిందూరతిలకము దిద్దును. అని కాని, నాకు ప్రపంచమున సుంతపని, యొక్కింతపేరు, తెచ్చుకొనుట యవసరము. పూజాపురస్కారములుచేయుస్త్రీ నాకవసరములేదు. ఇపుడు వివాహము జరిగిపోయినది. అది తెగ్గింపుకొనుటకు వీలులేదు. ఇచటి కనుదినము నలువ్వురైదుగురు దొరసానులు రాగోరుచుందురు. వారిని సత్కరింపకపోయిన పనిజరుగదు. వారెల్లరు నీస్త్రీలెంతమూర్ఖులో యనుకొనుచుందురు కాబోలు" అనెను.

సుఖదకీ యిరువదిరెండేండ్లప్రాయమునుగల యువకునకుగల సంకోచరహితమగు లౌకికజ్ఞానముగాంచి యసూయగలుగజొచ్చెను. వాని స్వార్థము కోమలస్వభావముల నన్నిటిని ధ్వంసముగావించివైచి, వానిని హాస్యాస్పదునిగ నొనరించుచుండెను.

"ఈపనికిమాత్రమేయగునో మీకు స్వల్పవేతనముపై స్త్రీలు దొరుకుదురు. వారు దొరసానులతోపాటు దొరలకును సత్కారము చేయగలరు" అనెను సుఖద.

"మీకీవ్యాపారసంబంధములగు సమస్యలు తెలియవు. పెద్దపెద్ద మిల్లుల ఏజంట్లువత్తురు. నాభార్యవారితో సంభాషింపగలదేని యేదో యొక్కింత కమీషనురేటు వృద్ధికాగలదు. ఆపని స్త్రీయే చేయతగినది.

"వ్యాపారమంతయు గంగలోగలసినను నేనుమాత్రి మాపని చేయను"

"నాకు తెలిసినంతవట్టుకు వివాహమున కర్థము స్త్రీ, "పురుషుని సహగామిని" యని ఆంగ్లేయులలో స్త్రీలే పురుషులకు సహయోగమొనరింతురు"

"తమకు సహచరి" శబ్దమున కర్థము తెలియులేదు.

మనీరాము భయరహితుడు, అతని సహచరులు వానియదార్థ వాదియనుచుందురు. అతని సంభాషణ తిట్లతో ప్రారంభించి తిట్లతోనే ముగియుచుండును. అతడు "అధమమీవిషయమును నాకుపదేశించుటకు మీకెట్టి యధికారమునులేదు. ఆశబ్దమున కర్థము మీరుగ్రహించియేయున్న మీపతినుండి మీరువిడిపోవరు. ఆతడును పందుగొందుల దిమ్మరి దుర్గంధసేవనచేయుడు" అనెను.

సుఖద ముఖము లజ్జాక్రోధములచే జేవురించెను. ఆమె తనయాసనమునుండి లేచుచు కఠినస్వనమున "నావిషయముగూర్చి విమర్శించుటకు మీకెట్టి యధికారములేదు. మీరు పాశ్చాత్యసభ్యతకు గొప్ప వ్యక్తులై పోయినారు. ఆంగ్లేయులవలె దుస్తులుధరించుట, చుట్టలుత్రావుటయు నేసభ్యతాలక్షణములుగ దలచుచున్నారు కాబోలు. వారి సభ్యతకు ప్రధానాంగము మహిళల నాదరించుట గౌరవించుటయును అదియెల్ల మీరు నేర్చుకొనుట తరవాయిగనున్నది. ఏకులీనస్త్రీయు నిట్టు లాత్మసమ్మానము గోలుపోవుట కంగీకరింప దనెను.

"ఆమెగర్జనవిని యిల్లంతయు గడగడలాడిపోయెను. మనీరాముని వాక్కు స్థంభించిపోయెను. నైనా లోనగూర్చుచుండి వదినెరాకను నిరీక్షించుచుండెను. ఆమె యీగడబిడ నాలించి యేదో గొడవ జరిగెనని గ్రహించెను. పరుగిడివచ్చి పెద్దయింటివాకిట నిలువబడెను.

"నీరాకకై వేచియున్నానువదినే. ఇచటికివచ్చి యెట్లుకూర్చుంటివి" అనెను.

సుఖద యామెనంక చూడనైనచూడక మునుపటిరీతినే తీవ్రముగ "ధనముసంపాదించుట ఘనకార్యమే. కాని మర్యాదనమ్ముకొన్నచో కాదు. అదియుగాక వివాహమున కర్థము మీరుగ్రహించినట్టిదికాదు. స్వార్థములో పడిపోయినవారికెంతటి పతనము కలుగునో నేటికి నాకుబోధపడినది" అనెను.

నైనావచ్చి యామెచేతినిపట్టుకొని యామెను లాగుచు "అరే! అయిన నిచటినుండి కదలెదనాలేదా? యనెను.

సుఖద యింకొంతయుత్తేజితయై "నేనేటికి నాభర్తతోనే నేగ లేదా? వారెంతత్యాగులు నేనంత త్యాగము చేయజాలకపోవుటచేతనే. మీకు మీవ్యవసాయములు, మీధనమును మీపత్నిగౌరవముకన్న ప్రియతరములు. వారు రెంటినితన్నివైచిరి మీరాసందులు గొందులను దిరుగుటగూర్చి చేసిన ప్రసంగమునకు నేను తలచినదే యర్థమగునేని, యది మిథ్యాకళంకము. మీరుపూజ్యములార్జించుకొనుచునే యుందుదు. మీరామహాత్మునిపై తుంపురులు గుతియించుట పెట్టకొంచెము కూత ఘనమన్నట్లులుండును" అని చెప్పెను

సుఖద యొకకమ్మరి, నూర్గురగ సాలులకుతులయని చూపుటకు వ్యర్థప్రియత్నముచేయుచున్నది. కాని వానిహృదయము నొవ్వజేయ గల యాయొక్కమాట యామెపలుక జాలకుండెను.

నైనా "వదినే! నీవెవరినిదూషించుచున్నా"వనెను.

మనీరామ్ పిడికిలిబిగించి "నాయింటనే నాకిట్టి యవమానము జరుగుట సహింపజాల"ననెను.

నైనా తనవదినె సమక్షమున చేతులుజోడించి "వదినే! కరుణింపుము. దైవముఖముచూచియైన నిచటినుండి వెడలిపొమ్ము"అని విన్నవించెను.

సుఖద "శేఠ్‌జీ యెచటనున్నారు? నేను వారితో రెండుమాటలు మాటాడవలసియున్నది"అనెను.

మనీరామ్ "మీరు వారిప్పుడు కలసికొనజాలరు. వారియారోగ్యస్థితి బాగుండలేదు. ఇట్టిపలుకులువినుటకు వారిష్టపడరు" అనెను.

"మంచిది. వెళ్లను. నైనాదేవీ! నీకుశీఘ్రమేయొక యాంగ్లేయ సవతివచ్చునని తెలియుచున్నది"యనెను.

"బాగున్నది. ఇంటిలోనికి మనుష్యులువచ్చుట యెవ్వరికిష్టముగాకుండును? ఒకరు, ఇద్దరు, ఎంతమంది కావలసినవారందరినిరానిమ్ము. నాకు చెడిపోయెడిదేమున్నది?" అనెను నైనా.

ఈపరిహాసవాక్యములచే మణీరాముని మొదలు మండిపోయెను. సుఖదనైనాతోగూడ పోవుచుండగా వారికెదురుగావచ్చి నిలచి "మీరు నాయింటిలోనికి రాపీలురే" దనెను.

సుఖద రూక్షముగ" సరియే. పోవుచున్నాను. కానియీ యవమానమునకు ఫలితముమీకు కుశలముగనుండదనిమాత్రము గ్రహింపుడు" అని నైనా కాళ్ళబడుచుండినను లెక్కసేయక, కుపితయై వెడలిపోయెను.

ఒకక్షణికములో నింటిలోనిస్త్రీలు, పిల్లలునందఱును గుమికూడిరి. సుఖదగూర్చి ముచ్చటింపసాగిరి. ఒకతె" ఆమె కన్నులనీరు వెట్టుకొనె" ననెను. ఇంకొకతె "అట్లుకానిచో నోట్లుపెచుకొని యేలపోవు" ననెను. నైనా తలవంచుకొని వినుచుండెను. ఆమెయాత్మయీపెను దిరస్కరించుచుండెను "నీయెదుటనే యిట్టి యనర్థము జరుగుచున్నది. నీవూరక చూచుచు కూర్చుంటివి" అని కాని యీసమయమున నోరు విప్పుటచే నాపద ఘటిల్లెను. ఆమెలాలా సమరకాంతుని పుత్రిక. ఈ యపరాధము నామె తన నిష్కపటసేవ చేతనైన నశింపజేయజాలకున్నది. రామాయణకథాసమయమున సమరకాంతుడు లాలాధనీరాముని తలయెత్తనీయకుండచేసి, యీనైమనస్యమునకు విత్తనము నాటెను. అంతకుపూర్వమిరువురకును మైత్రియుండెడిది. ఆనాటినుండియే ద్వేషముత్పన్నమైనది. సమరకాంతుని తలవంగజేయుటకే ధనీరామీ వివాహమునకు సమ్మతించెను. వివాహమునకు పిదప వాని ద్వేషజ్వాల చల్లబడజొచ్చెను.

మణీరాము బల్లపై కాళ్ళిడుకొని, సుఖద కేదియు తెలియదన్నట్లు మా... భా...... ...స్త్రీ కేమి ...త్తు ...రమున్నది?

పురుషుఁడేన, వానికిచెప్పియుందును. సమరకాంతుడు జూదములాడించి ధనమార్జించెను. ఆపాపమునకు ఫలమనుభవించుచున్నాఁడు. ఈమె నాతో నేమేమో మాటలాడబోయినది. ఇక నీమెతల్లియున్నది. ఆమె నామె సహచరుడు శాంతికుమారుడు మూర్ఖురాలిని గావించి, యావదాస్తిని వ్రాయించి పుచ్చుకున్నాఁడు. ఇప్పుడు దమ్మిడీ దమ్మిడీకిని చిక్కుపడవలసివచ్చుచున్నది. సమరకాంతునకునిజమే గతి పట్టవలసినదే. ఇంక నీదేవి దేశోపకారముచేయ బయలుదేరినది. ఆపె భర్త యూరూర దిరుగుచున్నాఁడు. ఈమె దేశోద్ధారణ గావించుచున్నది. అస్పృశ్యులకు దేవాలయప్రవేశమేటికి కలుగజేసినదో యింతవఱకు నెవరికి నర్థమగుటలేదు. ఇపుడు పురపాలకవర్గముతో స్థలమునకై జగడముచేయుచున్నది. జీవితాంతముదనుక మఱువజాలని దెబ్బతినగలదు. నేనిరెండేండ్లలో నెంతవ్యాపార మభివృద్ధిచేసితినో యంత సమరకాంతుడేమజన్మమెత్తినను చేయనేరడు''అని పలుకుచుండెను.

మనీరాముని కింటనెల్లరి పైనాధిపత్యముండెను. అతడు ధనార్జన యొనరింపగలడు. కావున వానియాచారవ్యవహారాదులు తమకంగీకారముగాకున్నను గృహమునందెల్లరు వానికి సేవకులైయుండిరి. అతడే కాగితములు, పంచదారల యేజన్సీలు తెఱచెను. లాలాధనీరాము నేతివ్యాపారముచేయుచుండెను. నేతివర్తకులు పెక్కురుండిరి. లాభము తక్కువగనుండెను. కాగితములు, పంచదారలకాతడొక్కడే ఏజంటు. ఇక లాభమునకు గొఱతయేమి? ఈసఫలతచే మనీరాము తల తిరిగిపోయెను. ఏరిని సరకుగొనకుండెను. ఒకవేళ యెవరినైన నించుక లక్ష్యపెట్టిన లాలాధనీరామునిమాత్రమే. వానిమాటకొక్కింత యడగియుండుటయు కలదు.

ఇంతలో లాలాధనీరాము దగ్గుకొనుచు, చేతికఱ్ఱ టక్కు టక్కునకొట్టుచు, వచ్చికూర్చుండెను.

మనీరాము వేవేగ విస్మయగ్రీజనమునాపివైచి, "మీరేటికి కష్టపడి నారు నాన్నగారు? నన్ను పిలిపింపకపోయిరా? డాక్టరుగారు మీరు నడచుట, లేచుట పనికిరాదని చెప్పినారు"అనెను.

లాలాధనీరాము" నేడు లాలాసమరకాంతుని కోడలువచ్చియుం డెనా?"యని ప్రశ్నించెను.

మనీరామించుక వెఱగుపడెను. "అవును. వచ్చెను. ఇప్పుడిప్పుడే వెడలిపోయిన"దనెను.

ధనీరామాతనివంక చూచుచు "అగుచో నేనిప్పుడే చనిపోయి తినని యెంచితివా? నాకు సమాచారమైన తెలుపలేదే"అనెను.

"నేనాపుచునేయుంటిని. కాని యామెకోపించి వెడలిపోయినది"

"నీవు నీప్రసంగముచే నామెను ప్రసన్నురాలిని గావించితివి కాబోలు. లేనిచో నన్నుకలసికొనకయే వెడలిపోదు"

"ఇంతమాత్రమే చెప్పితిని; తమయారోగ్యము బాగుండలే"దని

"ఎవరి కస్వస్థతగనుండునో వారేకాంతమునపడి చావవలెన నియా నీయూహ. ఒంటరిగ చచ్చుట మనుష్యుడభిలషింపడు. తనకె ట్టియైన సంకటమువచ్చినప్పుడు తనబంధుమిత్రులు తనచుట్టు చేరవలె ననియే వానిహార్దికేచ్ఛయైయుండును"

లాలాధనీరాముకు దగ్గువచ్చెను. కొంచెముతాళి మరలనతడు "నీవేమైననించుక పిచ్చివాడవై పోతివా యనుచున్నాను. వర్తకమున సఫలతగాంచిన మాత్రమున నెవ్వరిజీవితమును సఫలముకాజాలదు. పరులవలన తన పనులు సానుకూలమొనర్చుకొనగలవాడు, వారియెడ కృతజ్ఞుడైయుండువాడునే సఫలుడు. బడాయిలుకొట్టుట సఫలతకు యుక్తికాదు. అది నీచత్వమున కుదాహరణ. ఆమెనాయొద్దకు వచ్చిన సంతసించి వెడలిపోయెడిది. ఆమె సాయమును పట్టణమున చాలా యుపయుక్తమగు వస్తువు. బహుశః పట్టణమున నామెకెంతటి గౌరవ మున్నదో నీకు సుస్పష్టమైన తెలియదు. ఆమె నీకు హానిచేయువలెనని

తలంచెనేని, యొక్క దినములో ధ్వంసముచేసివేయగలదు. ఆమె నిన్ను ధ్వంసముచేసియే వదలును. నాపలుకు బాగుగ జ్ఞాపకముంచుకొనుము. ఆమె యొక్క తేపట్టుదలగలమానిసి, ఎవతె తన పతినే లక్ష్యముసేయ లేదో, యామె తనప్రాణములను లెక్కసేయదు. నీకుబుద్ధి యెన్నటికి వచ్చునో తెలియదు" అనిపలికెను.

లాలాధనీరామునకు దగ్గుచే నాయాసమువచ్చెను. మనీరాము పరుగెత్తి, వానినిపట్టుకొని, వీపునిమురుచు, శుశ్రూషగావింపజొచ్చెను. ఒకనిముసమునకు పిదప లాలాజీకి శ్వాసలాడెను.

మనీరాము చింతాకులితస్వనముతో,

"ఈడాక్టరుమందువలన మీకు గుణమేమియు నగపించుటలేదు. కవిరాజు నేటికి పిలిపింపరాదు? నేనాయనకు తంతివార్త నిచ్చివైచెద" ననెను.

ధనీరాము పెద్దయూర్పుతో "బిడ్డా! నేనే సాధువానగెడు చిటికెడు భస్మముతోనైన బాగుపడగలను. అగును! ఆ "తమాషా" కూడ కావలెనన్న చేయుము. అదియు దోసముకాదు. కొన్నిరూప్యములిట్టి వింతలకై వ్యయపఱచిన నేను వలదనను. కాని ఇప్పటికిది చాలును. రేపు డాక్టరుగారితో నాకు చాల లబ్ధిగాన్పించినది. తమరు సెలవు గైకొను"డని చెప్పెదను.

మనీరాము భయపడుచు "మీరాజ్ఞాపించిన సుఖదాదేవికడ కేగెదన"నెను.

ధనీరాము గర్వముతో వలదు. నీకవమానము గలిగించుట నేను సహింపను. ఆమెయాత్మ యెంతయౌదార్యముగలదో నేనునొక్కింత చూడవలసియున్నది. నేనెన్నిసారులైన హానియొనరించితిని కాని, యేరి సమక్షమున నీచుడనుకాలేదు. సమరకాంతుని నేను చూచితిని. ఆతడు లక్ష చెడ్డవాడైనను వాని మనసుమంచిది. దయాధర్మములెన్నటికిని వీడడు. ఇప్పుడు వానికోడలి పరీక్ష గావలసియున్నది" అని పలు

కుచు నాతడు కట్టనూతగాగొని మెలమెల్ల తన గదివంకకు వెడపో యెను. మనీరాము వానిని రెండుచేతులతోను పట్టుకొని బాసటయై వెంట జనెను.

—♦ 11 వ ప్రకరణము ♦—

శ్రావణమాసమున నైనా మాతృగృహమునకు వచ్చెను. అత్తిల్లు నాల్గుమూగులలోనున్నను నైనా కీయూరు నెలలలోనువచ్చుటకు సావకాశములుగ లేదు. మణీరామువశమైయున్న నిప్పటికిని రానీయకుండెడు వాడే. కాని యింటిలోనివారెల్లరు నామెపక్షముననుండిరి. శ్రావణిలో క్రొడంగ్రుడు పుట్టినింటికి వెడలుదురు. కావున నైనావిషయమున నిట్టిదు త్యాచారమునరింపరాదని వారెల్లరు పట్టుపట్టిరి.

ఆమాసమున వాన యెడతెగక కురియుచుండెను. ఒక్కొక్క యిల్లు పడిపోవుచుండును. ఒకానొక గోడకూలిపోవుచుండును. సుఖద యంగణమున నధివశించి, యచటనెగురుచుండెడు బులుబులు పక్షుల క్రీడల నాలోకించుచుండెను. అంగణ మింకుకలోతుగ నుండుటచే నీరు నిలచుచుండును. గాలివలె పక్షులు క్రొంచెముదూరమెగురుటయు నంతలోనే కూయుచుండుటయు నామెకు మనోల్లాసకరముగ నుండెను. ఒక్కొక్కమారు రెండుపక్షులు దారసిలును. మార్గమధ్యమున నెన్నడైన మనల సింకొకరు సమీపించిన, మనమెట్లు తప్పించుకొనిపోన బ్రియత్నింతుమో, కాని వారు మనముమరలిన దిక్కునకే వచ్చుచుందురో, యారీతినే యచటగూడ నట్టియాటసాగుచుండెను. సుఖదకు వాటికికూడ జ్ఞానముగలయట్లును, చిన్నచిన్ని బాలురు గుండ్రని టోపీలు పెట్టుకొని క్రీడించుచున్నట్లును వానిచేష్టలుతోపింపజేయుచుండెను.

ఈ తరుణమునకై నైనా యూమెను కేకవెట్టెను. "వదినా! రమ్ము పడవ, పడవ, పందెము వైతము. నేను పడవలు కట్టుచున్నాను" అని.

సుఖద ఆలుబులు పలుగులవంక చూచుచు "నీవాడుకొనుము. నాకు మనసు పోవుటలే"దనెను.

నైనా యూరుకొనలేను. రెండు పడవలు చేతబట్టుకొని వచ్చి సుఖదను బలిమిని లేవదీయుచు పోగెను. "ఎవని పడవ యొడ్డుదాక చేరునో వారికి జయము అయిదురూప్యముల పందెము" అనుచు.

సుఖద యనిష్టముతో "నాపక్షమునకూడ నొకపడవ విడువుము. గెలిచితివేని రూప్యములు తీసికొనుము. కానియిదే చెప్పివైచుచున్నాను. వాటికి మిఠాయిరాదు" అనెను.

"మేకున్న మందులువచ్చునా?"

"ఆహా! అంతకన్న మంచిమాట యేమున్నది? నగరమున వేల కొలది జనులు దగ్గు జ్వరములతో పడియున్నారు. వారికి కొంచె ముప కారము జరుగును."

ఇంతలో పిల్లవాడువచ్చి పడవలు రెంటిని లాగివైచి, నీటిలోవిడచి పెట్టి కరతాళధ్వనులు సేయసాగెను.

నైనా బాలకుని ముద్దుగొని "అచట నిశ్చయము నొకటి రెండు మార్లు వీని జ్ఞాపకమువచ్చి యేడ్చెడిదానను. మాటిమాటికి వీనిజ్ఞప్తి యేల వచ్చెడిదో తెలియదు" అనెను.

"మంచిది. నామాట యెన్నడైన స్మరించెడిదానవా?"

"ఎన్నడు లేదు. అగును. అన్నమాట జ్ఞాపకము వచ్చెడిది. వాడెంత నిష్ఠురుడు. ఆరుమాసముల కొక్కలేఖయైన వ్రాసినాడుకాడు. ఆతడు వ్రాసిననేగాని నేనును వ్రాయనని నిశ్చయించుకొన్నాను."

"అయిన నిజముగ నామాట యెన్నడు జ్ఞాపకము రాకుండె డిదా? చివరకు నీవు నీసోదరుని చెల్లెలివే యగుదువు. కనుచాటగుట తోడనే మఱచిపోయెదవు."

"నాకు నీపై కోపమువచ్చెడిది. ఈ యారునెలలలో మూడు పర్యాయములు మాత్రిమే వచ్చితివి. అదియు బాలకుని తీసికొని రాకుండగనే."

"పిడచటికేగిన తిరిగివచ్చుమాట యెత్తరు"

"అయిన నేను వానికి పగతురాలనా?"

"వారనిన నాకు విశ్వాసము లేదు. నేనేమి చేయను? వీనచ్చట నెటులనుంటివో నాకు బో ధపడుటలేదు."

"కాని నేనేమిచేతారు? పాఱిపోవుదునా? అప్పుడును ప్రపంచము నన్నే యధిక్షేపించును"

"మంచిది నిజముచెప్పవలెను నీభర్తగారునిన్ను ప్రేమించినారా?"

"అది నీవే యెఱుగుదువు"

"నేనట్లెతినేని యట్టిమాటనిసిరో నొక్కమాటయైన నాడను."

"నేను నెన్నడును పలుకలేను"

"నిజమా? చాలకోపగించెనుకాబోలు. సంగతినంతటిని చెప్పుము. శోభనమునాటిరేయి యేమిజరిగినది? చూడు. ఒట్టు. ఒక్కశబ్దమయిన నసృత మాడరాగు."

నైనా తలవంచుకొని "వదినే! నన్నుగతాళి చేయుచున్నావు. పై పెచ్చు ఒట్టువేచితివి పొమ్ము. నేనెద్దియు చెప్పను" అనెను.

"సరిపో చెప్పకుము బలవంతమా యేమి" అనుచు లేచి సుఖద పైకి వెడలిపోవ నుంకించెను.

నైనా యామె చెయ్యిపట్టుకొని "ఒట్టుపెట్టి యింకనెట్లు పారి పోవుదువు? కూరుచుండుము- విను. నేటివరకు వారికి నాకు నొక్కమాట యైన జరుగలేదు"

సుఖద చకితయై "అరే! నిజముచెప్పు" మనెను.

నైనావ్యధిత చిత్తముతో "అగును. అంతయు నిజమే వదినే! ఏనాడు నేను వెడలితినో, నాటిరాత్రి వారు కంఠమున నొకహారము

వైచుకొని, క్రోధమున కన్నులు జేవురింప, నున్మత్తునిపగిది, కింకరుడుత్తమర్ణుని ధనము వసూలుగావింప వచ్చుచందమున, నన్ను సమీపించిరి. తదుపరి నామేలుముసుగు తొలగించుచు "నేనునీ మేలిముసుగు చూచుటకు రాలేదు. నాకీ కపటవ్యవహారము లిష్టములేదు. వచ్చి యీకుర్చీలో కూర్చుండుము. నేను బరాతానపు మనుష్యులవంటి వాడను కాను. బొమ్మలాటపటుకు. నవ్వుచు నీవు నాకు స్వాగత మొసగవలసి యున్నది. విశేషించి ముసుగుతొలగించి నాముఖమున నినుచూచుట కిష్టములేనిదాని వలెనిలచియుంటివి." అనిరి. వారిహస్తస్పర్శ తగులుటమాత్రముచే నా దేహము నెద్దియో సర్పము కాటువైచినట్లయ్యెను. నేనా పాదమస్తకము ముడుచుకొని పోయితిని. వారికి నా దేహము స్పృశించుట కేమి హక్కున్నది? ఆప్రశ్న జ్వాలవలె నామనసును దహించెను. నాకనులనుండి యశ్రులు రాలజొచ్చెను. నేను పెక్కుదినములనుండియు గాంచుచుండిన యాసమస్తసౌఖ్యస్వప్నములు నెగిరిపోయెను. నేనిన్నినాళ్లనుండియు నుపాశించుచుండిన యాదేవత యిదియేనా? వీరియందు దేవత్వమును లేదు. మానవత్వమును లేదు. కేవలము మదాంధత యుండెను. అధికార గర్వముండెను. హృదయశూన్యముగా నిర్లజ్జత యుండెను. నేను శ్రద్ధయను పళ్ళెరమున, నాయాత్మకుగల యావదనురాగమును, యావదానందమును, యావత్ప్రేమయు నాస్వామి చరణసామీప్యమున నివేదింప నుద్యుక్తురాలనై యుంటిని. ఈ యాకృతి గాంచినంతనే యప్రయత్నముగ నాచేతిపళ్ళెరము క్రిందబడిపోయెను. ధూపదీప నైవేద్యము లెల్ల పుడమిపాలాయెను. నాయొడలియందలి ప్రత్యేకరోమము నీయధికార గర్వమును ప్రతిఘటింపజొచ్చెను. నాయణువణువునందు వ్యాప్తమగుచుండిన యయ్యాత్మసమర్పణభావ మేమయ్యెనో? నావారితో చెప్పివేయవలెనని బుద్ధిపుట్టినది. "మీతో వివాహము జరుగుట కాదర్శము మీదాసినగుట కాదు. మీరు నాస్వామియగుచో నేను మీస్వామినిని. ప్రేమశాసనము వినా వేఱుశాసనము నంగీకరింపను.

తమరు సంగీకరింపవలెనని కోరను." అనికాని నామనసుదహించుకొని పోవుచుండుటచే నింతమాత్రమును నానోటినుండి బయలువెడలినది కాదు. వెంటనే యచటినుండి లేచి బయటివసారాలోనికివచ్చి నిలచితిని. వారు నారాకకై కొంతవరకు నిరీక్షించుచుండిరిగాని, చివరకు క్రోధ విహ్వలులై లేచి, నాచేయిపట్టుకొని గదిలోనికి కీడ్చుకొనిపోవ నుద్యమించిరి. ఒక్కజాడింపుతో నేను నాచెయ్యిపట్టు వదలించుకొని కఠిన స్వనముతో "నే నీయవమానము సహింపనొల్ల"నని చెప్పివైచితిని.

వారు "ఓహూం! ఈయందమున కింతయభిమానమా?" యనిరి. నాయొడలు మండిపోయెను. ప్రత్యుత్తర మొసగలేదు. నేను గదిలోనికేగి తలుపులు బిగించుకొంటిని. ఆనాటినుండి తిరిగి యన్నము పలుకాడలేదు. వారు తిరిగి వివాహముచేసికొని నన్ను విడిచిపెట్టుదురుగాక! యని యీశ్వరునకు వినతు లర్పించుచుందును. ఎవడు స్త్రీయందమునే కామించునో, ఎవ్వడు హావభావములకు కృత్రిమ విలాసములకు దాసుడో, ఎవనికి స్త్రీ కేవలము స్వార్థసిద్ధికి సాధనమాత్రమే యగునో యట్టివానిని నేను భర్తగ నంగీకరింప జాలను."

సుఖద వినోదార్థము "కాని నీవుమాత్ర మాతనికి నీప్రేమపరిచయ మేమిగావించితివి? వివాహపు పేరులోనే యింతటి యభ్యుదయమున్నదా? పతి దైవము వచ్చివచ్చుట తోడనే చరణములవ్రాలవలెనని యున్నదా?" యని ప్రశ్నించెను.

నైనా గంభీరమై "అగును. నేను వివాహమనుటలోనే యాశీర్వాద మున్నదని భావింతును. వివాహము ధర్మబంధనమని గ్రహింపక వాసనాతృప్తికి సాధనగా భావించువాడు పశువు" అనెను.

ఇంతలో శాంతికుమారుడు వర్షమున దడిసివచ్చి యెదుట నిలచెను.

సుఖద "ఎచ్చటతడిసినారు? గొడుగులేదా?" యనిపృచ్ఛించెను. శాంతికుమారుడు తడిసిన ఖాదియుడుపులు విడిచి దండెమునవైచి,

"నేడు సంఘపుసభ జరిగెను. తిరిగివచ్చునపుడు వాహనమెద్దియు లభింపలే"దనెను.

"సభయందేమి జరిగినది? మనవిషయము చర్చకువచ్చెనా?"

"దేనికై భయపడితివో యదియే జరిగినది?"

"ఎన్ని వోట్లతో నోడిపోయినది?"

" కేవల మైదుతో మాత్రమే, అయిదుగురే మోసముగావించిరి లాలాధనీరా మేమాటయు నెత్తలేదు."

"ఉత్సాహముగ సుఖద "అయిన నికముందు?" అని ప్రశ్నించెను.

"ఇప్పుడు వార్తాపత్రికలు, ఉపన్యాసముల మూలకముగ ఆందోళన జరుపవలెను."

సుఖదయుత్తేజితయై "అట్లుకాదు నేనంత సహనశీలనుకాను. లాలాధనీరాముడు తాని మిత్రులను సుఖముగ నిద్రింపనీయను. ఎల్లరకు ముఖస్తుతులొనరించి యిన్నినాళ్ళు చూచితిమి. ఇక మన శక్తి ప్రదర్శింపవలసియున్నది మరల నాలుగైదుప్రాణము లాహుతి గావింపవలెను. అప్పుడే లోకులకన్నులు విచ్చును. వీరికెల్లరకు పట్టణమున నుండుటకూడ కష్టముగావించివైతును"అనెను.

శాంతికుమారుడు లాలాధనీరామన్న మండిపడుచుండెను. "ఇది శేఠ్ ధనీరాముగావించిన దౌష్ట్యమే"యనెను.

సుఖద ద్వేషభావముతో " ఏరాముని దౌష్ట్యమైనకానిండు, నాకు భయములేదు. సంఘమంతయు నొక విధముగా నిశ్చయించిన ప్పుడు దానిబాధ్యత యేయొక్కమానవుని శిరముననుండదు. సంఘమంతటిపై నుండును. ఆభవనములనివసించువారికి ప్రజల హస్తముల యందుగూడ శక్తియున్నదని చూపించెదను లాలాధనీరామ్ ఆస్థలములలో పునాది పెట్టజాలడు"అనెను.

శాంతికుమారుడు విషాదముతో "ఈసమయమున ప్రచారము గావించుటయే చాలునని నాయభిప్రాయము. లేనిచో నీ వ్యాపారమి ప్పుడే పెద్దదెపోవును" అనెను.

శాశ్వతసధి నిర్మాణానంతరమునందియు శాంతికుమారు డెట్టి యుపద్రవకరములగు కార్యములయందును పాల్గొనుటకు వెనుకంజవేయు చుండెను. వానిపై నేడొక సంఘముయొక్క బాధ్యతపడినది. నేడు వానికి మాటిమాటికి చెడ్డపేరు, తనసంస్థకు నష్టముగలుగునను భీతి యు దయించుచుండ జొచ్చెను.

సుఖద వానిని తిరస్కరించుచు "ఏమి మీరిట్టి వాక్యములాడు చుండిరి డాక్టరుగారు? ఈవిద్యాధికులగు స్వార్థపరులను చూచినైచితిని. మాటలయందుమాత్రమే వారు పులులనిబోధపడినది. ఏపేదలనింత వఱకు నలిపివేయుచుండిరో నాశేసర్పములై వారి పాదములకు జుట్టు కొందురని యాగపలుచెదను. ఇంతవఱకు వారాదరముమాత్రమేయభి షించుచుండిరి. ఇపుడు వారు తమస్వత్వములను కోరెదను. దయచూ పకుండుటకు వారికి దార్ఢ్యమున్నదికాని హక్కుల నెవడువంచింపగలడు? దయకై ప్రాణములెవ్వడును సమర్పింపడు. కాని స్వత్వముల కశువుల నాహుతిగావించుట యెల్లరికిని తెలియును. చూచెదను. లాలాధనీరా మును వానిమిత్రులు నెంతలోతులో నున్నారో చూతును" అనుచు సుఖద యావర్షములోనే తడియుచు బయటికిజనెను.

ఒక్కనిమేషముగడిచినపిదప శాంతికుమారుడు నైనాతో "ఎచ టికేగినది? ఇంతలోనే కుపితయగుచుండు" ననెను.

నైనాయిందునందు నఱిసి, సేవకుని ప్రశ్నించెను సుఖద బయ టికి వెడలిపోయెనని తెలిసెను. నైనావచ్చి యావార్త శాంతికుమారు ని కెఱింగించెను.

శాంతికుమారుడు విస్మితుడై "ఈవర్షమున నెచ్చటికో వెడలి పోయినది కాబోలు. ఏదియేని హరతాళము గిరితాళము చేయించునే

మోయని శంకించుచున్నాను. నీవచ్చటికేగిన వెనుక నన్ను మఱచిపోయితివి నైనా! ఒక్కలేఖయైన వ్రాయవైతివి" అనుటయు, తటాలున వానికి తనముఖమునుండి యొక యనుచితభాషణ వెలువడెనన్న జ్ఞానము కలిగెను. అతడు నైనా నిట్టిప్రశ్న వైచియుండరాదు. ఆమె తన మనసున దీనికర్థమేమిగా భావించెనో? వానికొరులెవరో తన కుత్తికబట్టి నొక్కుచున్నట్లు లయ్యెను. అచటినుండి పారిపోవుటకు మార్గము నన్వేషించుచుండెను. ఒక్కక్షణికమైన నతడచట కూర్చుండజాలడు. నైనా కోపించి, యేదైన పనిచేయునేమోయని వానిహృదయము తల్లడిల్ల సాగెను. ఇట్టిమూర్ఖపుపని తానెట్లుచేసివైచెను? ఇప్పుడాతని గౌరవము దేవునిహస్తములయందున్నది.

నైనాముఖము జేవురించెను. ఆమె ప్రత్యుత్తరమొసంగక, తన మేనయల్లుని బిలుచుచు లోనికివెడలిపోయెను. శాంతికుమారుడు చేతనారహితుడై విగ్రహమువలె కూర్చుండిపోయెను. తుదకతడు లేచి, తలవంచుకొని, పాదరక్షలు తనపైన వర్షించుచున్నవోయన, వెడలిపోసాగెను. నైనా యారక్తముఖమండల దీప్తిజ్వాలవలె భాతివానియంతఃపటమును దహించివైచుచుండెను.

సహృదయముగల నైనా, "యెచటికిపోయెదరు డాక్టరుగారు! వర్షమించుక వెలుననిండ" నెను.

శాంతికుమారుడేదియో కొంచెము చెప్పదలచెను. కానిశబ్దము వెలువడలేదు. అతడు బయటికి వెడలిపోయెను. లోలోన పశ్చాత్తాప పడుచుండెను" పతనము! పతనము!!" అనుకొనుచు, కనులయం దశ్రు జలసాగరము పొంగి పొరలుచుండెను.

—॥ 12 వ ప్రకరణము ॥—

ఇప్పటికిని తొండములావు ధార పడుచుండెను. వర్షముచే సాయంతనమునకు ముందే చీకటిపడిపోయెను. సుఖద దేవళమున నాసీ

నయయి, పురపాలకవర్గము నకును, దానికర్ణధారుల్కును సిరసులువిగంత రమవసతములగు నట్టిదియు, వారునీచులుగా నెవరిని భావించుచుండిరో వారిదయాసేవలపైననే తమ జీవితములాధారపడియుండెనని దెలియు జాలునట్టిదియు, గట్టిపాఠము గఱుపజాలునట్టిదియు నొక బ్రహ్మాండమగు హారతాళము గావింపించుటకు జతనములు సల్పుచుంచెను. పురమం దెల్లెడ నొకవిధమగునలసంచలము గల్గెను. ఎద్దియో శత్రుసైన్యము ముట్టడి గావించుపట్లు. ఒక్కచోట రజకులు పోగుపడిరి. ఒక్కచోట మాదిగలు, వేరొకచోట చర్చర్లు సమావేశమగుచుండిరి. మంగళ్ళు, శూద్రులు నొకచో పంచాయితి గావించుచుండిరి. సుఖద దేవి యానతి నెవ్వరుల్లంఘింపగలరు? నమ్ముటకు వీలులేనంత శీఘ్రముగ పట్టణమం దెల్లడ నీవార్తపాకిపోయెను. అట్టియవసరములందెట్లు పరుగిడువారు దొఱకుదురో, గాలిలోకూడ చలనము కలుగునో తెలియదు కొన్ని నెలలనుండి ప్రజలు క్రొత్తక్రొత్త యిండ్లలో నివసింతుమనియు, పరి శుభ్రమగు గాలి వెలుతురు జొఱగల్గు గీములయందు వసింతుమనియు నాసించుచుండిరి. ఒక నవ్యజీవనపు స్వప్నములు కనుచుండిరి. నేడు పురపాలకవర్గమువారు తమయాసలన్నిటిని మంటిపాలు గావించివైచిరి.

ప్రజలెట్టి యన్యాయము జరిగినను సహించియూరకుండుస్థితిలో లేరు. వారికి తమస్వత్వముల జ్ఞానముకలుగుచుండెను. తమకును ధని కుల రీతిని సుఖముగబ్రదుకు హక్కుకలదని వారికిని తెలిసిపోయెను. బహుకష్టముమీద తెలియగలది, ప్రజకు ప్రత్యక్షరూపమున నగపడ జాలనిదియునగు రాజనైతిక సమరముకాదిది. ఇయ్యాందోళనకు తాత్కాలిక ఫలితమువారి కట్టెదుటనేయున్నది. భావనకుగాని, కల్ప నల యుత్తేజనమునకుగాని యావసరములేని యుద్యమమిది. చీకటిప డుచు పడుచునుండగనే దేవాలయమున నొకపెద్దసంతకువలె ప్రజలు ప్రోగైరి.

రజకకులసుడు, కులమునకు పెద్దయునగు మైకూమద్యపానమున నెఱ్ఱవారిన కన్నులతో, మేకగడ్డమువంటి తనగడ్డము నాడించుచు, "బట్టలు బాగుచేయుచుండగా వర్తమానము తెలిసినది. పరుగుపరుగున వచ్చినాను. ఇంటిబట్టలన్నిటిని పెట్టుకొనుటకైన తావులేదు. తడిబట్ట లెచ్చట నారగట్టను అనెను.

అందుపై జగన్నాథ మెహాగా "అబద్ధములాడకు మైకూ ఇప్పుడు నీవు బట్టలుబాగుచేయుచుంటివా? తిన్నగా కల్లంగడినుండి వచ్చుచు న్నావు. ఎంతచెప్పినను నీయలవాటు నీవుమానవు"అనెను.

మైకూ కోపముతో "చాలు. ఊరకుండుము చౌదరీ! లేకున్న నీసంగతి బయటపెట్టెదను. ఇంటిలోగూర్చుండి సీసాలకు సీసాలె గుర గొట్టెదవు. ఇచటికివచ్చి పెద్దమాటలు చెప్పుచున్నావు"అనెను.

పాకీవాండ్రి యధ్యక్షుడు మతోయీ నిలువబడి తన జమాందారీ తీవి చూపించుచు "పంచాయితీదారులారా! గాలిపలుకు లాడవల సిన విషయముగాదిది. ఏపనికై సుఖదాదేవి మనలను రావించినదో, దాని విషయము మనమేమిచేయవలెను నిర్ణయింపుడు. ఈలోటారము లలోనేపడి కుళ్ళెదమా, లేకున్న నేగి ధనికులతో కయ్యములాడు దమా? అనెను.

సుఖద విప్లవప్రోత్సాహకరములగు వాక్యములతో "అధికారు లకు చెప్పవలసినది, వినవలసినది, జరిగిపోయినది. ఏరును గవంతయైన వినలేదు. ఆరుమాసములనుండి చెప్పుట వినుట జరుగుచునేయున్నది. ఇప్పటివఱకు నేవిధమగు ఫలితమును గలుగకున్న నిపుడుమాత్ర మేమి వెలువడగలదు? సక్రమపద్ధతులతో పనిసాగించుకొన యత్నించితిమి. మంచిమాటలతో పనిజరుగదని తెలిసినది. మనమెంతగా నడగియుం దుమో పెద్దవారు మనలనంతగా నణగద్రొక్క ప్రయత్నింతురు. మీరు మీమీస్వత్వములకొఱకు పోరాడుదురులేదోనేడే నిశ్చయము గావింప వలసియున్నది"అనెను.

మాదిగవాండ్ర ముఖ్యుడు సుమేరు తనచేతికఱ్ఱ నాడించుచు, దళసరిముక్కుగ్రద్దములలో చూచుచు తనబోసినోటితో "వినతులు, విజ్ఞప్తులుకాక మనము చేయగలిగినదేమున్నది? మనవలన నేమియగును?" అనెను.

మురళీఖటక్ తనపెద్దపెద్ద మీసములు దువ్వుకొనుచు "నలన మేల కాదు? మనము మనుష్యులముకామా? మనవాలు బిడ్డలులేరా? కొందరికి మంచిమంచి భవనములు కావలసివచ్చిన, మనకుచితములగు నిండ్లయిన నుండకూడదా? నాయింట నేవురు మనుష్యులున్నారు- అందు నలువురు నెలల తరబడి రోగులు. ఆకటికి చీకటికి చీకటికొట్టులో జబ్బు చేయక నేమగును? ఎదుట మురికికాలువ ప్రవహించుచుండును. ఊపిరి పీల్చుకొందమనిన ముక్కు పగులుచుండును"యనెను.

ఈదూకుంజడా, జారిపోవుచున్న నడికట్టుబిగించుకొనుచు మన భాగ్యమున సుఖజీవనమే వ్రాయబడియుండిన మనముకూడ నేదైన నున్నతకుటుంబమునసే జన్మింపకపోతిమా? హాఫిజ్‌హాలీమ్ నేడు పెద్దవాడైపోయెను. ఇపుడు ధనికుల యాడంబరము! మొదట కేగిన నిప్పుడు గుర్తింపనే గుర్తింపడు. లేనిచో పూర్వముకాకికి, ఏగానికి దుంపలు, కూరగాయలు, అప్పుడపుడు పట్టుకుపోవుచుండెడివాడు. దైనము కడు కార్యసాధకుడు. ఇపుడు కుమారుడుగూడ పెద్దయధికారియైపోయినాడు. ఏమిచెప్పుదును?" యనెను.

జంగలీ ఘూసీ పూర్తిగ నల్లనివిగ్రహము. పట్టణమంతటికిని ప్రసిద్ధుడగుమల్లు.

"నాకు మొదటనే తెలియును. కొంచెమును జరిగెడిది పెట్టెడిది లేదని, అధికారులముందు మనజోలి యేరికికావలె"నని నాతడు.

అమీర్‌బేగు తనకొంగమెడను పైకెత్తి "సంఘమువారి తీర్పుపైన అప్పీలుండును కాబోలు. హైకోర్టులో అప్పీలు చేయవలెను. హైకోర్టు నిరాకరించిన రాజుగారికి విన్నవించుకోవచ్చు" ననెను.

సుఖద నవ్వుచు "సంఘమువారితీర్పుపై నభియోగమిప్పుడు మీ సమక్షమున నున్నదియే. మీరే హైకోర్టు. మీరే న్యాయాధిపతులు. సంఘమువా రధికారుల ముఖము చూచును. అధికారుల భవనములు నిర్మించుటకొరకు పేటలు త్రవ్వివేయుదురు. పేదల కైదో పదియో రూప్యముల నష్టపరిహార మొసగి, యాస్థలములకే వేలకొలది రూప్యములు గైకొందురు. ఆసొమ్ముతో నధికారులకు పెద్దపెద్ద వేతనము లొసగుదురు. ఏస్థలముకొరకు మనము తగవులాడు చుంటిమో యది లాలాధనీరామున కిచ్చివేయబడినది. అచట వారిభవనము నిర్మింప బడును. బోర్డుకు రూప్యములనిన ప్రీతి. బోర్డుదృష్టిలో మీప్రాణముల కెంతమాత్రము విలువలేదు. ఈస్వార్థులనుండి న్యాయముల నభిలషించుట వర్జింపుడు. మీకెంత శక్తికలదో వారికి దెలియదు. ఈపేదలు మనలను చేసెడిదిమాత్రి మేమికలదని వారుతలంతురు. నేను చెప్పెడి దేమనిన సమస్తము మీచేతులలోనే యున్నది. మనము యుద్ధము చేయనక్కరలేదు. ఉపద్రవము సేయ నవసరములేదు. బోర్డుతీర్పు మీ కంగీకారము కాదని చూపించుటకు మీరు హరతాళముమాత్రము చేయువలసియున్నది. ఇది యొకటి రెండుదినముల హరతాళముకాదు. బోర్డువారు తమ నిర్ణయమును రద్దుపఱచుకొని, యాస్థలములను మన కిచ్చువరకు నది సాగుచునే యుండును. అట్టి హరతాళము జరుపుట సులభము కాదని నేను మీకు తెలియచెప్పుచున్నాను. మీలో చాల మంది యొక్కనాటికైన సరిపడు భోజనము లేనివారున్నారు. కాని కష్ట పడనిదే సుఖము కలుగజాలదని మాత్రము మీరు తెలిసికొనుడు." అనెను.

సుమేరుకు జోళ్ళదుకాణ మున్నది. ముప్పురు నలుగురు మాదిగ నౌకర్లుండిరి. ఆతడు స్వంతముగ చెప్పులు కత్తిరించును. కూలీలువానిని నాయకుని గావించిరి. పచ్చగడ్డి నమ్ముకొను వారికి, నశ్వపాలకులకు నాతడు పెట్టుబడులు పెట్టుచుండును. అతడు తన ముక్కుద్దములలోనుండి

అమీరాబేగు తనకొంగు మొకపైకెత్తి "దేవీ! నేను చట్టముల రీతు లెఱుగను. కాని తప్పక రాజు ప్రజలకు న్యాయము చేయునని మాత్ర మెఱుగుదును రాత్రులు వేషములు మార్చుకొని ప్రజల కష్ట నిష్ఠురము లెరుగుటకు బయలు వెడలుచుండునట మనమెల్లరము సంతకములుచేసి యొకపెద్ద విన్నపమును పైకి పంపితిమేని దానిని తప్పక మన్నింతురు" అనెను.

సుఖద జగన్నాథునివంక నాశామయములగు దృష్టులుబఱపుచు "నీ వేమనెదవు జగన్నాథ్! వీరెల్లరు ప్రత్యుత్తరము నిచ్చివైచినారా?" యని ప్రశ్నించెను.

జగన్నాథుడు ప్రక్కచూపులు చూచుచు "దేవీ! ఒంటరిగ నేను శనగలు గుండకొట్టగలనా? అందఱు సాయపడినచో నేను సిద్ధము. మాకెల్లరకు జీవనాధారము నౌకరి కొందరు పల్లకులు మోయుదురు. కొందఱు బిచ్చమెత్తుదురు. కాని విశేషసంఖ్య పెద్దపెద్దవారికడ సేవకులుగ నుందురు. రెండుమూడు దినములలో కలవారి యింటిస్త్రీలుకూడ యింటి పనిపాటలు చేసికొన నలవడుదురు. మాకు వినాశము తప్పదు" అనెను.

సుఖద వానినుండికూడ ముఖము మఱల్చుకొని మతయీతో "నీ వేమనెదవు? నీవుకూడ సాహసము కోలుపోయితివా?" అనెను.

మతయీ వక్షస్థలము చఱచుకొనుచు "మాటయిచ్చి తప్పి పోవుట పనికిరానివారిపని దేవీ! మీయాజ్ఞ యెట్టిదైనను నడుగు దాటను. ప్రాణము లుండిననుసరియే పోయినను సరియే. దేవునిదయ వలన మావాండ్రలో నాకింతమాత్రము గౌరవమున్నది. ఏదిచెప్పినను వారు కాదనిమాత్రము నిరాకరింపరు" అనెను.

సుఖద నిశ్చయభావముతో "మంచిది. రేపటినుండి మీసంఘము వారి నెల్లరను హరతాళము గావింపజేయుము. నేను స్వయముగనిల్లిల్లు తిరిగెదను. ప్రతిగుమ్మము నెక్కి దిగెదను. ఒక్కొక్కనికాళ్ళు పట్టు

కొనెదను. హరతాళము చేయించి వదలి పెట్టెదను. హరతాళమే జరుగనిచో నవమానముతో మునిగి చత్తును. నాకు మీయెల్లరిపై నెంతో యాశయుండెడిది. మీతీవ్రత మెక్కువగ నుండెడిది. అభిమానముండెడిది. మీరు నాయభిమానమంతయువీటిగలిపివైచినారు" అనిపలుకుచు వర్షములో తడియుచు, నామె విసవిస నడచి వెడలిపోయెను. చౌదవర్గమువారు సాపరాధులగుటచే నమముఖములను వ్రేలవైచుకొని కూర్చుండిరి

ఒక క్షణకాలానంతరము జగన్నాథ్ "ఈమెకు పులివంటిధైర్యమున్నది" అనెను.

సుమేరు తన బోటినోటిని తాటించుచు "యిచ్చిమి అవతారము కాని అన్నా! వృత్తి వదలిపెట్టలేము. అధికారుల నెవ్వడు ధిక్కరింపగలడు? పది పదునైదు దినములవరకు సాగినచో నిచట చావుమూడును." అనెను.

దూర మాలోచించి యీదూపలికెను. "చావుమూడదు. పేదలను చెరలో పారవేయుదురు. ఏమనుకొను చున్నారో? అధికారులతో పోట్లాట వేళాకోళముకాదు" అనెను.

జంగలీ"మనమేమితిని ధనికులతో పోట్లాడగలము? ఆమెకై నధనమున్నది. విద్యయున్నది. అధికారులతో రెండుముక్కలు మాటాడగలదు. అన్నివిధముల నష్టములు భరింపగలదు. మనకైనచో నెద్దు పండుకొనును" అనెను.

కాని యెల్లరును రణక్షేత్రమునుండి వెన్నిచ్చి పాటివచ్చిన యోధులవలె మనసులో లజ్జించుచుండిరి. యోధునకు ప్రాణము లమ్ముకొనుట యెంత మోదావహముగ నుండునో, రణరంగమునుండి పాటివచ్చుట కంత సిగ్గగుచుండును. అతడు మాటలతో తాను పాటిపోయి వచ్చినందుల కెంతసమర్థించుకొన బ్రయత్నించినను మనసునకుమాత్రము రియగు నమాధానము చెప్పుకొనజాలడు.

కొంతవడికి వర్షము వెలిసెను. పత్రిజయు నచటినుండి వెడలి పోయెను. కాని వారి విచారయుక్తములగు విలాసములు, వారి మంద గమనము, వారినతమస్తకములు, వారిచింతామయువదనము, వారి హృదయావస్థను సూచించుచునే యుండెను.

13వ ప్రకరణము.

సుఖద యిల్లుచేరునరికి నిశ్శేషవిషాదగ్రస్థయై యుండెను. సార్వ జనికకార్యముల యందామె కపజయము కల్గుటకిదియేతొలియనుభవము. ఆమె కొఱడా దెబ్బలుతినిన యశిక్షితాశ్వకిశోరము, కట్టుత్రాళ్ళు తెంచుకొని యెంద్రైన పాఱిపోవలెనని యత్నించుచువదువున నారడిపడు చుండెను. విహ్వలితయగుచుండెను. ఇట్టి కార్యశూరులవలన నామె యేమి యాసింపగలదు? ఎవరుస్థాయిా లబ్ధికొఱకు కొద్దినూత్రిప్పు కష్ట ములను సహింపజాలరో వారికొఱకు ప్రపంచమున నవమానము, దుఃఖము సహించుటకన్న వేరేద్దియుండును?

నైనా యీయోటమికి చాల నంతసించుచుండెను. ఇంట నామె నడిగెడువారు పెట్టెడువారు లేరు. ఆమె కింతవరకు నవమానమేగాని వేరొండు లభింపలేదు. కాని యామె భవిష్యత్తుకూడ ఈకుటుంబ ముతో బంధింబజడి యున్నది. తనకన్ను బాధించినను దానిని పెకలించి పారవైచుకొన జాలదు, శేఠ్ ధనీరామ్ తాను వేలువెచ్చించి విలిచిన స్థలము లక్షలకు విక్రయింపవలెనని యాసించుచుండెను. నైనాసుఖదతో నెద్దియు చెప్పజాలకుండినను, ఈయాందోళన నూత్రమామెకు తప్పుగా దోచుచుండెను. సుఖదపై నామెకు పూర్వమంతటి భక్తిలేకుండెను. సుఖద తనద్వేషతృష్ణ నుపశమింప జేసికొనుటకే నగరమున నిప్పువెట్టు చుండెను. ఈతుచ్ఛభావములచే నతియైన సుఖద నైనాదృష్టియందు రవంత నీచస్వభావము గలదిగ దోచుచుండెను.

ఆలోచించుచు నైనా "ఇచటిజనుల నెల్లరిని కట్టుకట్టించుట సులువేయైనచో, నేడిట్టి దుర్దశ యేలకలుగును?" అనెను.

ఆవేశముతో సుఖద "చౌదరీవర్గము వారికియ్యకొన్నను లేకున్నను, హరతాళము జరిగితీరును. చౌదరీ మోటుమనిషి. అట్టివాడు స్వార్థిగానే యుండును అనుటయు, నైనా "భయము మనుజులకు స్వాభావిక లక్షణము. ఎవనికిపౌరుషము, జ్ఞానము, బలము నుండునో వాడు బాధలను దృణీకరింపజాలును, భక్ష్యములపట్లెర మొదనిముందుండునో వాడు తక్క లోకముకక్క పాఱునైనజాలును. ఎవనికొక్కతునుకమాత్రమే కలదో వాడు దానిని కఱచిపట్టుకొని కూర్చుండును." అనెను.

ఈమాట సుఖద వినలేదు. "ఈ దేవాలయపు విషయమైన జగడములో నెల్లరకు సాహసమెట్లువచ్చినదో తెలియదు. మరల నా కాండయే యొకసారి చూపింపవలెనని కోరుచున్నాను" అనెను.

నైనా కంపించుచు "వలదు వదినే! అంతభారము నీనెత్తిని బెట్టుకొనకు. తరుణమాసన్నమైనపుడు సర్వము తనంతతానే జరుగును. చూడలేదా మనకండ్లయెదుటనే బాల్యవివాహములు అంటుదోషపు పద్ధతులు నెంతతగ్గిపోయినవో? శిక్షయొక్క ప్రచార మెంత విస్తృతమై పోయినది! కాలము ప్రాప్తించినచో పేదలకు నట్టిలే గృహములును నిర్మితములు కాగలవు" అనెను.

"అది భీరువులనీతి! సమయమును తమకనుకూలవర్తిగ నొనర్చుకొనుటయే పురుషార్థము"

"దీనికి ప్రచార మొనరించుట యావశ్యకము"

"అది ఆరునెలలక్రింది పద్ధతి"

"కాని, అరిష్టములేదు"

"ప్రజకు నాయెడల విశ్వాసములేదు." అని మరల నొకక్షణ కాలానంతరము "వారికి నాపై నంతవిశ్వాసము కలుగుటకు నేనిప్పు డే

మంతఘనమగు సేవచేసితిని? రెండుమూడుగంటలు సందులు గొందుల వెంట తిరుగుట యొకపెద్దసేవకాదు.'' అనెను.

"ఇప్పుడు హరతాళము గావించుటచే ప్రజలపైగల రవంత సానుభూతియు దొలగిపోవు ననుకొందు'' ననెను నైనా.

సుఖద నడుమున చెయ్యివెట్టుకొని "సానుభూతిచే పనిజరిగినచో ఏడ్చుటయెందుకు? ప్రజ తమంతతామే యిష్టపడి ఋజుమార్గవర్తులై సంచరించిన శిక్షాశాసనములేల? ఈయింటనేయుండి, ధనికుల యాడంబరములన్నిటిని గ గియుంటినేని, నేను జనులను వశపరచుకొనజాలను. త్యాగమొనరింపవలెను. ఇన్నినాళ్లనుండి యాలోచనతోనే గడిపివైచితిని అనెను.

మఱునాడు నగరమున ప్రబలమైన హరతాళము ప్రారంభమయ్యెను. పాకీవాడొక్కడును కంటబడుటలేదు. బండితోలువారు పని కట్టివైచిరి. కూరగాయలయంగళ్ళు సగమునకుపైగా మూసివేయబడెను. పెక్కురగృహములనుండి పాలకయి హాహాకారములు బయలువెడలెను. రక్షకభటు లంగళ్లను బలిమిని తెఱిపించుచుండిరి. పాకీవాండ్రను పనిలోజొప్పింప ప్రయత్నములు గావించుచుండిరి. అచట మండలాధికారవర్గమున నీయవస్థను దొలగించుటకు వలయునాలోచనలు గావింపబడుచుండెను. నగరమందలి యధికారులు, ధనికులు గూడ ఆసమావేశమున పాల్గొనుచుండిరి.

మధ్యాహ్నము ఆకసమున పసుపలందినట్లు మేఘ మలముకొనుచుండెను. బాటలయందు, సందులందు నీరు నిలచియుండెను. ఆరాంపిలోనే ప్రజలటునిటు పరువులెత్తుచుండిరి. సుఖద విడిగిముందొక పెద్దగుంపుచేరెను. ఇంతలో శాంతికుమారుడు మోకాలివరకు బురదతోవచ్చి వసారాలో నిలువబడెను. కడచిన నాటిప్రసంగమునకుబిగప, నేడిచటికి వచ్చుటతోడనే వానికి సంకోచము గలుగజొచ్చెను. నైనా యాతనిని చూచినది. కాని లోనికి బిలువలేదు. సుఖద తనతల్లితో

మాటలాడుచుండెను. శాంతికుమారుడు ముహూర్తకాలము నిలిచి, హతాశుడై, వెనుకకు దిరిగిపోనుద్యుక్తుడయ్యెను.

సుఖద విచారగ్రస్తమగు వానివదనము నవలోకించెను. కాని వ్యంగ్యప్రహారణము లొనరింపక విడువలేదు. "మీరిచటికి వచ్చుచుంట నెవరును చూచియుండలేదుగదా డాక్టరుగారు?" అని.

శాంతికుమారుడీవ్యంగ్యప్రహారమును పరిహాసముతో వారించుకొనుచు "జాగ్రత్తగ చూచుకొనుచునే వచ్చితిని. ఒకవేళ ఎవరైన చూచినప్పటికి, నించుక యప్పుడిసికొనిపో వచ్చితినని చెప్పెదను." అనెను.

రేణుక డాక్టరుతో నల్లునిసంబంధమును జోడించెను. నిన్నటి సంగతి తల్లికిచెప్పి సుఖద డాక్టరును వ్యంగ్యోక్తిచే సిగ్గిలజేయదగిన సామగ్రి సమకూర్చి యుంచినది. కాని డాక్టరు నీమమును భేదించుటకు రేణుకయే కారణమై యుండెను. వానికి శాశ్వతసంస్థాభారమును దగిలించి, యొకింత యాలోచనలో పడవైచుట కామెయే హేతువు.

డాక్టరును చేయిపట్టుకొని కుర్చీలో కూర్చుండబెట్టుచు, రేణుక "గాజులు తగిలించుకొని, కూర్చుండరాదా? ఇంతగా నీమీసలు పెంచుటేటికి?" అని యెగతాళి మొదలిడెను.

నవ్వుచు శాంతికుమారుడు "నేను సిద్ధమే. కాని నన్ను పెండ్లి చేసికొనుటకు మీరుమాత్రము తయారుగా నుండుడు" మిమ్ములను పురుషునిగా మార్చవలసివచ్చును" అనెను.

రేణుక చప్పటులు చఱచుచు "ముసలిదాని నైపోయితిని. కాని రాణివాసమున నునిచి, చీవాట్లతో ప్రసంగము ప్రారంభించెడి పతినే వెదకి తెచ్చెదను. మోమున కుంకుమతిలకముదిద్ది, మేల్ముసుగు దాల్పవలెను. ముందుగా పతిభుజించును. వానియుచ్ఛిష్టము మీకు లభించును. అదియే దేవతాప్రసాదముగ నారగింపవలెను. ఆపంత భూములన్నియు, నాకే, ది ంచినచో నవలక్షణముగ భావింపబడును.

వాని పదసంవాహనము గావింపవలెను. మడుగుద్దోవతు లుదకవలెను. ఎచటనుండియైన లోనడుగిడునేని, పాదప్రక్షాళనగావించి శిరమున జల్లుకొనవలెను. విశేషించి, శిశువులను కనవలెను. పిల్లలు పుట్టకున్న నతడు మారుపెండ్లి చేసికొనగలడు. అపుడు సవతికి సేవకురాలై బ్రతుక వలసి వచ్చును.” అని యెడతెగని మొగతాళి మొదలిడెను.

శాంతికుమారు డీపరిహారణములతో నవ్వుటాలమాట మఱచి పోయెను. వానికి నంతదుఃఖము వచ్చెను. ముఖమున ప్రేతకళ యావ హించినట్టులయ్యెను. వాక్కు కట్టువడిపోయెను పెదవులు కదల్తు మన్నను మెదలలేదు. రేణుక పలుతడవలు వాని నెగతాళియొనరించి యుండెను. గాని నేడు వానినేడ్పించి విడిచిపెట్టెను. పరిహాసమున స్త్రీ, అందుముఖ్యముగ, వృద్ధస్త్రీ యగునేని అజేయయగును.

డాక్టరెట్టకేలకు గడియారమువంక చూచుచు “ఒంటిగంటయగు చున్నది. నేను సమ్మెకట్టు బాగుగా జరుగుచున్న” దనెను.

రేణుక మరల దెబ్బతీసెను, “మీరింటిలో శయనించియుండ, మీ కెట్లు తెలియు”నని.

శాంతికుమారుడు తనకార్యపరత్వమును దెలుపుచు అట్లు “విశ్రమిం చువారిలో నొకడనుకాను. ప్రతియాందోళనయందును గుప్తరూపము సాయ మొనర్చువార యావశ్యకత యుండును. నేను నానీతిని మార్చు కొంటిని. ఈరీతిచే నెంతమాత్రము తక్కువసేవ జరుగదని నాకుబోధ పడినది. నేను నవయువకసభలో పదిమందిని సిద్ధముగావించి వచ్చితిని లేకున్నచో నింతలో నాల్గవనంతు హరతాళమైనను జరిగియుండెడిది కాదు.” అనెను.

రేణుక తకుచూర్తెపిఫును చఱచుచు “అట్లయిన వీరికి నీవేటికి పయశ ముగలిగించుచుంటివి? పాపము! ఇంతప్రాణము కష్టపెట్టుకొన్నను చెడ్డపేరు వచ్చినది. ఈరీతి నాకును నచ్చినది. ఎల్లరును నగ్నిలో దూకుట యుచితకాదు.” అనెను.

శాంతికుమారుడు మఱునాటి కార్యక్రమమును ముచ్చటించి, సుఖదకు తనపైగల యవిశ్వాసమును ఆలింగించుకొని వెడలిపోయెను.

సాయంతనమయ్యెను. మబ్బువిడెను. బాలచంద్రుని స్వర్ణ జ్యోత్స్నలు, వర్షబిందువులచే నార్ద్రమైయున్న వృక్షముఖమండలములపై మాతృస్నేహముగా జీర్ణి..., వర్షించుచుండెను. “సుఖద సంధ్యవార్చుకొన నాసీనయై యుండెను. గభీరముగ నాత్మవిమర్శలో నామెయొక్క— మనోదౌర్బల్యము, శరించిన బాలకునికి గిది నేర్పుచుండినట్లామెకు దోచుచుండెను. మణీరామే తన్నవమానించియుండనిచో తానీవిధముగు తీవ్రప్రహారతాళమును ప్రోత్సహించి యుండెడిదా?

అనె యభిమానము చెప్పసాగినది; “ఔను! తప్పక చేయుదువు. ఈయాలోచన చాలకాలముక్రితమె నీమనసులో నుండియున్నది.” అని.

ధనీరామునకు హానికలిగిన గలుగుగాక! ఆభీతిచేత నామె తన కర్తవ్యము నెట్లుల్లంఘింపగలదు? ఎన్నడు తనసర్వస్వము నీయుద్యమము కొఱకాహుతిసేయ సంసిద్ధయై యున్నదో, అట్టితరుణమున పరుల హాని లాభములచింత తానెట్లు పెట్టుకొనగలదు.

ఇట్లు మనసు సరిపెట్టుకొని, సంధ్యపూర్తి గావించుకొని సుఖద మేడదిగెను. ఇంతలో లాలాసమరకాంతు డెదుటనిలచెను. వానిముఖమున విషాదచ్ఛాయ లలముకొనెను. ఆంతరిభావములు వెలువరించుటకు విహ్వాలుడగుచుండినను, ప్రబలప్రయత్నము గావించి నిరోధించుకొనుచున్నట్లు పెదవులు గట్టిగ కఱచిపెట్టుకొనియుండెను. సుఖద...

“మీరేదో భయవిహ్వాలులుగ నున్నట్లున్నది. సంగతియేమి మామగారు?” అనియడిగెను.

సమరకాంతుని తనువు కంపించుచుండెను. అశ్రుధారనతికష్టపు విశ్వప్రయత్నము గావించుచు “పోలీసు కర్మచారియొకడు సూచన గావించినాడు. ఏమిచెప్పను?......”

అని పలుకుచుండగనే వానికంఠస్వరము లోతునీటిలో మునకలు వేయుచున్నట్లులైపోయెను.

సంశయించుచు సుఖద "ఏమనెదో చెప్పరాదా? హరిద్వారమున నెల్లరకు కుశలమేకదా?" అనెను.

సమరకాంతు డామెసందియములు వేరొకపక్కకు ప్రవహించుచుండుటగాంచి వడివడి "కాదు ... కాదు! అచట నేరిసంగతియుకాదు. నీవిషయమే. నిన్ను చెఱబెట్ట నుత్తరువైనది" అనెను.

నవ్వుచు సుఖద "మేలు. నన్ను నిర్బంధింప నాజ్ఞయైనదా? దానికి మీరింతగా కంగారుపడనేల? కాని తుదకు నాయపరాధమేమి?" అని ప్రశ్నించెను.

సమరకాంతుడు హృదయమును కుదుటబఱచుకొని "ఈసమ్మె కట్టే అధికారులు మంతనముండిరి. చౌదరీలను నిన్నును పట్టుకొని నిశ్చయించిరి. దమనమొక్కటియే శరణ్యమని వారికి తోచినది. అసంతృప్తి హేతువును వారు నిర్మూలింపజాలరు. కావున పట్టుకొనియో, గిట్టుకొనియో కార్యము సానుకూలము గావించుకొన నూహించుచున్నారు. ఆకలిగొని యేడ్చుశిశువును బెదరించుచు నూరడింపజూచు తల్లివడువున" అనుటయు సుఖద ప్రశాంతచిత్తముతో

"ఏసంఘమునకు అన్యాయమే యాధారమో దానికిదండన గాక వేరేమి సాధనయుండును? కాని, ఈయాందోళన యింతమాత్రముచే నణగిపోవునని మాత్రము తలంపకుడు. కందుకము నెంతగట్టిగతన్నిన నంతటివేగముతో తిఱిగివచ్చునట్లు ఎంతయొత్తిడి గలిగింతురో అంతతీవ్రతతో నీయుద్యమము ప్రబలము కాగలదు" అనెను.

ఒకక్షణమువెనుక నామెయుద్విగ్నయై "నన్ను చెఱగావింతురుగాక! కాని ఆకసమున కెగయునట్లార్తనాదము గావించు నాలక్షల కొలంది దరిద్రుల నెచటికి గొనిపోగలరు? ఆయార్తియే యొకనాడగ్నిపర్వతముమాడ్కి ప్రేలి, యావత్సంఘమును ప్రభుత్వమును నాశము

గావింపగలదు. ఎవరికికన్నులు విశినను, విడకున్నను నాకర్తవ్యము నేను నెఱవేర్చితిని. నేటిదేవతలు కంకఱరాళ్ళవగిది సందుగొందులలో విసరి వేయబడుటయు, కాళ్ళతో ద్రొక్కబడుటయు, తన్నబడుటయు జరుగు దినము తప్పక రాగలదు. నన్ను బంధించివేయుటచే కొంతకాలమువఱకు నధికారుల కర్ణకుహరములలో ప్రజల హాహాకారములు ప్రతిధ్వనింపక పోవచ్చును. కాని యీయగ్నిపుర్లే నిప్పుకలై యన్యాయమును భస్మీ పటలము గావించి, యాకసమునంటు మహోజ్వల జ్వాలామాలికలై' గడగడ లాడింపజేయునట్టియాదినమువిశేషముదూరవముగలేదు', అనెను.

సమరకాంతునిపై నీప్రలాపముయొక్క ప్రభావము పనిచేయ లేదు. ఆతడీసంకటమును దప్పించుకొను నుపాయమాలోచించుచుండెను. భయపడుచు "నీవు తప్పుపట్టుకొనకున్న నొకమాట చెప్పుదునా? జామీను..." అనబోవుచుండ, సుఖద మోము నావలకుద్రిప్పుకొని "వలదు. ఎన్నటికిని వలదు. నేను ధరావతునేల ఇచ్చెదను? ఇకముందు నానోరు విప్పకుండుటకు, నాకనులకు గంతలుకట్టుకొనుటకు, నావాయికి చిక్కము తగిలించుకొనుటకునా? అంతకన్న నాకన్ను లూడబెఱికించు కొనుట నానాలుక తెగగోసివైచుకొనుటయు మేలు." అనెను.

సమరకాంతుని సహిష్ణుత మేరదాటజొచ్చినది. అతడుగర్జించుచు "నీనాల్క నీవశములో లేకున్నచో తఱిగివైచుకొనుము. నేనుబ్రతికి యుండగా నాకోడలు చెఱగావింపబడుచుండ చూచుచుండుట నావల్ల గాదు. నీవు హరతాళము గావింపించుటకు ముందు నన్నేటికడుగలేదు? నీకుపేరు పెద్దఱికమునుగూర్చి లజ్జలేకపోవచ్చును. కాని నాకున్నది. ఏగౌరవసంరక్షణార్థమై నేను నాతనయుని త్యాగి మొనరించివైచితినో ఆమర్యాద నీచేతులలో నాశనము కానీయజాలను" అనెను.

వీధిలో మోటారుహారను ధ్వని వినవచ్చెను. సుఖద చెవులు, నిక్కబడెను. ఆమె యావేశముతో గుమ్మమువంక కేగెను. తిరిగివచ్చి నైనా చంకలోనుండి బాలకునెత్తుకొని యక్కునజేర్చుకొని తనగదిజొచ్చి

తనభూషణముల నొలిచివైవజొచ్చెను. సమరకాంతుని కోపమంతయు నీళ్ళుపడుటతోడనే వెలిసిపోవు పచ్చరంగువిధమునవెగిరిపోయెను. ఒక్క పరుగున బయటికేగి తిరుగ లోనికేతెంచి కళవళపడుచు "కోడలా! డిప్యూటీ వచ్చివేసినాడు. నేను ధరావతునిచ్చుటకు పోవుచున్నాను. నాయీ ప్రార్థన మంగీకరింపుము. నన్ను మరణింపనీ;ఆపిదప నీయిచ్చ వచ్చినట్లు చేతువుగాక" అనెను.

సుఖద గదిగుమ్మములో నిలిచి దృఢముగ "నేనేజామీనీయను. నేనీకేసు వాదింపను. నేనే యపరాధమును చేయలేదు" అనెను.

సమరకాంతుడు తన జీవితమున నింతవఱకు నేయోటమిని లక్ష్య పెట్టలేదు. కాని నేడీయభిమానవతి యగు రమణిచే నాతడుజితుడై పోయెను. ఆమెపలుకు లాతనినోటికి చిక్కములయ్యెను. అతడు "ప్రపంచము స్త్రీల నబలలనుచుండును. అది యెంతయాశ్చర్యము! మనుష్యుడు ప్రాణములకన్న నెద్దిప్రియముగభావించుచుండునో అదిస్త్రీల పిడికిలిలో నున్నది" అని తలచెను. సవినయముగ నతడు "కాని నీవింకను భోజనమైన చేయలేదు. నైనా! నిలువబడి ఏమిచూచుచున్నావు. తెల్లబోయి భంగుతాగితివా? పొమ్ము. కోడలికిభోజనముపెట్టుము. ఓరీ! ఓమహారా ఈభడవా ఎచట చచ్చినాడో తెలియదు. సమయమున కొక్కడును కనబడడు. నీవు వదినెను వెంటయింటిలోనికి తీసికొనిపొమ్ము నైనా. నేను పరుగుపరుగునపోయి మిఠాయితెచ్చెదను. ఆమె వెంటనే పైన తినుబండములు తీసికొని పోవలసియుండును." అనుచుండ మేడపైన పంకావేయుచుండిన సేవకుడు పరుగెత్తుకొనివచ్చి యెదుటనిలచెను. సమరకాంతుడు వానినూచిపుచ్చుకొని యొకలెంపకాయవైచి "ఎచటనుంటివిరా? ఇంతసేపటినుండి పిలుచుచుండ వినబడలేదా? ఎవరికి వేయుచుంటివిరా పంకాలు భడవా? కోడలు వెళ్లిపోవుచున్నది. పో. బజారునుండి మంచిమిఠాయి పట్టుకొనిరా. నీవుపెద్దబజారులో మొగదలనున్న అంగడిలో తెమ్ము" అని యాజ్ఞాపించెను.

సుఖద యనురోధపూర్వకముగ "నాకు మిఠాయి బొత్తిగ నక్కరలేదు. తినుటకు హితవులేదు. కొన్ని బట్టలుమాత్రము పట్టుకు పోయెదను. అవియేచాలు" అనెను.

వెలుపటినుండి పిలుపు వినవచ్చెను. "సేఠ్ జీ! దేవిగారిని త్వరగా పంపుడు. ఆలస్యమగుచున్న"దని.

సమరకాంతుడు బయటికేగి, నేరమొనరించినవానివలె నిలువ బడెను.

"డిప్టీ" రెండుమడతలుగలగడ్డము, తేజోయుక్తములగు కను గవ నవ్వుముఖముగల యాజానుబాహువు. ఇతరశాఖలయందే యుద్యోగమును లభింపమి, రక్షకభటశాఖజొచ్చెను. అనవసరమగు నసభ్యవర్తన నాతని కసహ్యము. సాధ్యమైనంతవరకు లంచములు తీసికొనడు. అతడు సమరకాంతుని "చెప్పుడు. ఏమినిశ్చయమైనది?" అని ప్రశ్నించెను.

చేతులు కట్టుకొని సమరకాంతుడు "ఎంతమాత్రము వినుటలేదు స్వామీ! చెప్పి, చెప్పి విఫలుడనైతిని. ఆమెకు నేనేమి బోధింప గలను? ఆమెనాకేలచెప్పును ఇక మీదయయే ఆధారము. మీరెట్టిసేవ యాజ్ఞాపించినను సిద్ధముగ నున్నాను. జైలరుగారికికూడ దయయుంచి యొకింత చెప్పుడు. మీకును వారికిని పరిచయము, గిరిచయము నుండ వచ్చును. కష్టపెట్టరాదు. నేను తమకు పరాయివాడనుకాను. పాపము. నాజూకుపిల్ల!" అనెను.

శేఠ్జీని 'డిప్టీ' కుర్చీలో కూర్చుండబెట్టుచు "శేఠ్ జీ! ఏదైన దురాచరణవలన గలిగిన నేరములలో ఈమాటలు వర్తించును. దేవీజీ తనకొఱకెద్దియు చేయుచుండలేదు. ఆమెసంకల్పము సత్యమైనది. పేదలయధికారముకొఱకామె పోరాడుచున్నది. ఆమె కేవిధమగు కష్టము కలుగదు. సేవావృత్తిచేత నేనశక్తుడను, కాని ఈమె పదముల

కడ మోకరిల్లవలసినయంత మహానుభావురాలు! భగవంతు డఖిల ప్రపంచమునకును నీమములు ఘటించినాడు. కాని వానినన్నిటిని తృణీకరించివైచి, యీమె సత్త్వములకొఱకు, సర్వము సహింప సంసిద్ధయై యున్నది! అందుకు సాహసము కావలెను. అది సామాన్యసంగతి కాదు'' అనెను.

శేఠ్ జీ తనచందువానుండి పది మొహిరీలుతీసి సవ్వడికాకుండ డిప్టీజేబులో పడవైచుచు "ఇవి తమపిల్లలకు మిఠాయి కొనిపెట్టుట'' కనెను.

డిప్టీ మొహిరీలు జేబునుండి వెలికిదీసి, బల్లపైనిడి "తాము, రక్షకభటులు కేవలము పశుప్రాయులుగా భావించుచుండిరా శేఠ్ జీ, ఎట్టిపాగా నెత్తిబెట్టినంతమాత్రమున మనుషత్వము జంపుకొనుటయేనా? దేవీజీకిసుమంతయు కష్టముకలుగదని నేను మీకు నమ్మకము గలిగించుచున్నాను. ఒరులను కష్టపెట్టువారికే కష్టములొదవుచుండును. నిరుపేదల హక్కులకై సర్వస్వమును త్యాగమొనరించు నామెను హింసించువాడు మనుష్యుడుకాడు. పశువునుకాడు. కేవలము సైతాను. మావృత్తిలో నట్టివారు నున్నారు. కాని వారు దౌర్భాగ్యముచేత నున్నారు. నేనును దేవతనుకాను. గాని, ఇట్టిసందర్భములో తమలపాకు తొడిమనైన స్వీకరించుట మహాపాతకముగ దలతును. దేవిజీ దేవాలయ సందర్భములో నెంతటిసాహసముతో క్షేత్రమున బ్రవేశించి తుపాకుల గుండ్లకు వక్షఃస్థలమునొడ్డి, నిలచెనో, అది యామెకే చెల్లును!

ఇంటిమెదుట ప్రజాసమూహము క్షణక్షణ మభివృద్ధి యగుచుండెను. మాటిమాటికి జయజయధ్వనులు మిన్నుముట్టుచుండెను. స్త్రీలు, పురుషులును దేవిజీని సందర్శించుటకు పఱువులెత్తుకొనివచ్చి వ్రాలుచుండిరి.

ఇంటి, సుఖద సైనాలమధ్య ద్వంద్వయుద్ధము జరుగుచుండెను

ఎదుటి పళ్ళెరమును త్రోసివైచుచు సుఖద నే చెప్పివైచినాను. నేను తిననని'' అనెను,

ఆమె చేయిపట్టుకొని నైనా "రెండు మూడు కబళములు తిను వదినే! నీకాళ్ళపై బడుదును. మరల నిట్టియద నెన్నటికివచ్చునో'' అనెను.

ఆమె కనులనీరు చిప్పిలుచుండెను. సుఖద నిష్ఠురముగ "నీవు నన్నూరక ధిక్కరించుచుంటివి వదినే. నేనింకను చాలయేర్పాటు గావించుకొనవలసి యున్నది. అటు డిప్టీ తొందరచేయుచున్నాడు? కన బడుటలేదా? గుమ్మములో డోలీ సిద్ధముగనున్నది. ఈసమయములో తినుటకెవ్వరికి హితవుండును?'' అనెను.

ప్రేమవిహ్వాలిత కంఠస్వరమున నైనా "నీపని నీవు చేసికొను చుండుము. నేను ముద్దలుచేసి నీకు తినిపించుచుందును'' అనెను.

ఆటలాడుకొనుచున్న బిడ్డకి వెనుక వెనుకనే పరుగిడుచు తిని పించు తల్లిచందమున వదినెకు నైనా ముద్దలు నోటికందించుచుండెను. ఒకపరి ఈబీరువాదగ్గరకు ఒకసారి ఆయలమారుకడకు సుఖద పోవు చుండును! ఒకపెట్టెనుండి కుంకుమబరిణెతీయును వేరొకపెట్టెనుండి చీరవెలికీడ్చును. నైనాచేత నొకముద్దబెట్టుకొని, నోటికందించి, మరల పళ్ళెము సమీపించుచుండును, మరల ముద్దచేసివదినెవెంట పరుగెత్తును.

సుఖద నైదారుకబళములు మింగి, "చాలు! ఇక మంచినీరు పట్టించు''మనెను.

నైనా యామెనోటికడకు ముద్దనందించుచు "సరి. ఈ యొక్క ముద్దతినుము. నాబంగారువదినెవుకావు?'' అనెను. సుఖద నోరు తెఱచి, కన్నీటిబిందువులతోగూడ లోనికి జొప్పించుకొనెను.

"ఇంకొక్కటిమాత్రమే'' అనెను నైనా.

"ఇక నొక్కటికూడ వలదు''

"నాసంతోషముకొఱ కొక్కటి''

సుఖద యాకవళముకూడ నారగించెను.

"మంచిసీళ్ళిత్తువా, లేక నోట గ్రుక్కుచునే యుందువా?"

"అట్టులే. ఇక నొక్కకబలము మాఅన్న పేర తినవలెను."

"ఊహుం ఎవరిపేరునను వలదు"

నైనా కండ్లు తడిసిపోయి, యశ్రులు ప్రత్యక్షమైనవి. సుఖద కనులలోను జలబిందువులున్నవి కాని గుప్తరూపమున నైనాశోకవిహ్వలయై యున్నది. సుఖద యాత్మబలముచే దానినణచిపెట్టియుంచినది. ఆమె నిష్ఠురతదాల్చి, ఒక్కసారిగ నైనాయొక్క మోహపాశముల దుంచివేయదలచుచున్నది. ములుకులవంటి పాషణములతో తన హృదయము చుట్టుకందకముద్రవ్వికంచెవైవ యత్నించుచున్నది. మోహమును, శోకము, వియోగవ్యధల యాక్రమణమునుచే రక్షించుకొనగోరుచున్నది. అగడ్త నిర్మించుకొనగోరుచున్నది. కాని నైనాయొక్క సమ్మోహనకరములగు దృష్టులు, ఆవినయవినమితదైన్యముఖశ్రీయు ఆమెను నిశ్శస్త్రగా నొనరించి వైచుచున్నవి.

వడివడి తమ్మలపుటాకు చిలుకలు చుట్టి నైనా కోటికందించుచుండెను. అశ్రులు వఱదవలె నుప్పొంగసాగెను. ముఖము చేతులతో కప్పుకొని యేడువజొచ్చెను. లోలోని సన్నసన్నని దుఃఖము ఘనతరమై కంఠ పూర్తియయ్యెను.

ఆమె నక్కున జేర్చికొని, సుఖద సజలకంఠస్వనమున "ఏల యేడ్తువు? ఛీ! ఛీ! మధ్య మధ్య కలసికొనుచుండవచ్చును. చెఱసాలకు నన్ను చూడవచ్చినపుడెల్ల మంచిమంచి వస్తువులుచేసితీసికొనిరావలెనుసుమా! రెండుమూడు మాసములలో తిరిగి వచ్చివేయుదును" అనెను.

నైనా మునిగిపోవుచున్న నావపైనుండి పలుకుచున్నదానివలె "నేను దుర్భాగ్యురాలను, నేను మునిగియే యున్నాను. నిన్నుకూడ ముంచివేయుచున్నాననె.

సుఖద చెఱగొనిపోబడునని వినినప్పటినుండియు, విశేషముగ నామె వేదన యతిశయిల్లుచు, పుండువలె నామెహృదయమును గారించుచుండెను.

ఆశ్చర్యముతో సుఖద యామెను దిలకించుచు నీవేమనుచుంటివి నైనా? పోలీసువారిని నీవు రావించితివా యేమి?'' అని ప్రశ్నించెను.

గ్లానిభరితకంఠముతో నైనా ''ఇది యూపాపాణభవనమువారి కుచ్చితము. (శేర్ ధనీరామును పట్టణములో నీవరికారను వాకొను చుందురు.) నే నెవరిని దూషించుటలేదు. కాని వారొనర్చినది వారికే యనుభవనీయము కాగలదు. ఎవరికొక్క నోటినుండియైన నాశీర్వచన శబ్దము వెలువడదో వారిజీవితము వృథా! అనెను.

ఉదాసీనముతో సుఖద ''ఇందు వారిదోష మేమున్నది వదినే! ఇది మనసంఘముయొక్క దోషము, మన యెల్లరిదోషమును మంచిది రమ్ము ఇక మనము విడిపోవలెను. నేను వెడలిపోయినవెనుక దుఃఖింపనని బాసచేయుము'' అనెను

ఆమెను గౌగలించుకొని నైనా, సజలారుణలోచనములతో ఏడువను వదినే'' అనెను.

''నీవేడ్చుచుంటివని వింటినేని, నాశిక్షాకాలము వృద్ధిగావించుకొనెద'' ననెను సుఖద.

''అన్నకీసమాచారము దెలుపుదునా!''

''నీ యిచ్చవచ్చినట్లు చేయుము. అమ్మ నూరడించుము''

ఆమెయొద్ద కెవరినయిన పంపిరా లేదా?

''ఆమెను పిలిపించిన మఱింత యాలస్యమగును. గంటలకొలది వదిలిపెట్టదు.''

''వినిన పరుగెత్తుకొని వచ్చును''

''అగుచు వచ్చును'' కాని, విచారించగు. ఆమె ప్రేమ కనుల లోనేయుండును హృదయముపఱు దానిప్రేళ్ళు పాఱవు.

ఇరువురును ద్వారము సమీపించిరి. నైనా బాలకుని మాతృహస్తములనుండి తీసికొని, లాలింపబోయెను. కాని పిల్లవాడు చంక దిగనొల్లడయ్యెను. వానికి నైనాకడ నెక్కుడు చనవే. కాని నేడువాడు తనయబోధనయనములతో నవలోకించుచు "అమ్మ యెచటికో పోవుచున్నది. ఆమె చంకనుండి యెట్లు దిగను?" అని తెలుపుచుండెను. అతనిని వదలి యామె యెచటికైన పోయినచో పాపము వాడేమి చేయగలడు?

నైనా వానిని ముద్దుపెట్టుకొని "పిల్లలు కడు నిర్దయులు" అనెను,

"సుఖద నవ్వుచు "ఎవరికోడుకు?" అనెను.

ద్వారము సమీపించినంతనే యిరువురును మఱల కౌగలించుకొనిరి. నమరకాంతుడును ముంగిట నిలచియుండెను. సుఖద యాతని చరణముల కెఱగెను. ఆతడు కంపితహస్తద్వయి నామెను లేవనెత్తి యాశీర్వదించెను. తదుపరి బాలుని నక్కున జేర్చుకొని, వెక్కి-వెక్కి యేడువసాగెను. అది యింటిలో నెల్లరకు నేడ్చుటకు సూచనయయ్యెను. కన్నీరు మొదటినుండియు రాలుచునే యున్నది. ఆమూగరోదనము కట్లు దెంచుకొని బయటపడెను. శీతల, ధీర, గభీరవృద్ధాప్యమెన్నడు విహ్వలితమగునో, యపుడు పంజరద్వారము విడిపోయి, పక్షుల నడ్డగించుట యసంభవమైపోవును. డెబ్బదియేండ్లవఱకు సాంసారికసంగరమున సాహసముతో పోరాడిన వృద్ధయోద్ధు,అస్త్రసన్యాసము గావించినపుడు నూత్నసైనికుల నెవ్వ డాపుచేయగలడు?

సుఖద మోటారుకారులో గూర్చుండెను. జయజయధ్వనులు మిన్నువియ మ్రోసెను. పుష్పవృష్టి గురిసెను.

మోటారు వెడలిపోయెను.

వేలకొలది జనులు శకటమువెనుక బరువిడుచుండిరి. సుఖదహస్తములనుసారించి, వారికి ప్రణామము లొనర్చుచు పోవుచుండెను.

ఈశ్రద్ధ, ఈప్రేమ, ఈసమ్మానమును ధనముచే చేకూరగల్గునా? లేక విద్యచేత? దీనికొక్కటే సాధనగలదు. అది సేవ! మరి సుఖదయాక్షేత్రమున ప్రవేశించిమాత్ర మెన్నిదినములైనది?

బాట కిరుగెలకుల స్త్రీ, పురుషులు కుడ్యము నిర్మించిన వడువున నిలువబడి యుండిరి. మోటారు వారిహృదయములను జినుగగొట్టుచు, పిండిచేయుచు బోవుచున్నట్లుపయనించెను.

కొంతదూరమునకు పిదప, బాటనిశ్శబ్దముగ నుండెను. శ్రావణమందలి నిద్రాదేవివంటి కాళరాత్రి సంసారమును నిజ చేలాంచలమున విసరి నిదురబుచ్చుచుండెను. అనంతమున నాయమోమయశకటము స్వప్నముబాతి నెగిరిపోవుచుండెను. దేహమునకు కేవల శీతలవాయు స్పర్శమాత్రమున గమనవేగజ్ఞానము గలుగుచుండెను. ఈయంధఃకారమున సుఖద యంతఃస్థలమున నొక ప్రకాశమువంటిది యుదయమయ్యెను. అది మనజీవితపు టంతిమపు గడియలలో నుదయించు వెలుగువంటిది. ఆప్రకాశమున మనసుయొక్క కాలుష్యములు, గ్రంథులు, వైషమ్యములును, యథార్థరూపమున ప్రత్యక్షమగును. అపుడు మనమెద్దానిని కాళసర్పమని భావించితిమో యది రజ్జువు మాత్రమేయనియు, దేనిని కాళవిగ్రహమని భ్రమించితిమో యది తృణరాసి యనియు తెలియబడగలదు.

సుఖదకు నేడు తనపరాజయముయొక్క జ్ఞానముకలిగెను. ఆ యపజయము అన్యాయసమక్షమునకాదు; అసత్యము నెదుటకాదు, కేవలము సేవయెదుట త్యాగముసమక్షమున సేవ, త్యాగముల విషయముననే సుఖదకు పతితోడ మతభేదము కలిగెను. అదియే వారి వియోగమునకు హేతువయ్యెను. యీసిద్ధాంతములయెడ భక్తిలేకుండియు, నామె యీవంక కీడ్వబడి, నేటికి పతిపథానుగామి యయ్యెను. అమరుడు రచించి శాంతికుమారున కనిపిన యీలేఖ సుఖదకు జ్ఞాపకము

వచ్చెను. తొలిసారి పతియెడ క్షమయొక్క భావ మామెహృదయమున స్ఫురించెను యీ క్షమయందు దయలేదు. సహానుభూతి కలదు. సహయోగము కలదు. ఇప్పుడిరువురు నేకపథమున చనుచున్న పథికులు. ఏకాదర్శోపాసకులు. వారియందెట్టిభేదమును లేదు. వైషమ్యములేదు. నేడామెకుభర్తతో మానసికమగు సామరస్యము సిద్ధించినది. ఏదైవమును పూర్వమమంగళకారియని యామె భావించుచుండెనో నేడు వానిని పూజాపురస్కారము లొనర్చి యామె యారాధింపజొచ్చినది.

ఇంతలో మోటారాగిపోయెను. డిప్యూటీ సూపరింటెండెంటు దిగి సుఖదతో "దేవీజీ! జైలువచ్చినది. నన్ను క్షమింతురుగాక!" అనెను.

సుఖదాదేవి తనజీవధనముతో గలసికొనివచ్చినట్లు సుప్రసన్నయై యుండెను.

మూడవభాగము—సంపూర్ణము.

శ్రీనివాసా ప్రెస్, రాజమండ్రి.